ఈనాడు
హైదరాబాద్
HMDA

బుధవారం 3 జనవరి 2018 24 పేజీలు





జనవరి 6న దిల్‌సుఖ్‌నగర్ లో శుభప్రారంభం
KEEP LOVING MORE
Lowest Prices Guaranteed
అబ్బురపరిచే అంతర్జాతీయ ఫ్యాషన్స్,
2 లక్షలకు పైగా వెరైటీలు
ఇప్పుడు కేవలం రూ. 250 నుండే.
KLM FASHION MALL ™
AMEERPET | KUKATPALLY

ఈనాడు హైదరాబాద్

HMDA

బుధవారం 3 జనవరి 2018 | 24 పేజీలు



- ఠాణా చుట్టూ తిరిగే పనిలేదు
- మహిళల ఫిర్యాదులు... గృహహింస కేసుల సత్వర పరిష్కారం
- 90 రోజుల్లో నిందితులపై అభియోగ పత్రాలు

"2016లో నమోదైన కేసుల్లో విచారణ, పరిష్కారానికి 190 రోజులు పట్టగా... 2017లో 87 రోజుల్లో కేసు విచారణ ప్రక్రియను ముగించి న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పించాం. భవిష్యత్తులో విచారణ రోజులను మరింత తగ్గించేందుకు ప్రణాళికను అమలు చేయనున్నాం."

– అవినాశ్ మహంతి, డీసీపీ

ఫిర్యాదులు... కేసులు (2017)

- ఫిర్యాదులు... 922
- కౌన్సెలింగ్‌తో పరిష్కారం... 386
- ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రంలో ఫిర్యాదులు.. 286
- నమోదైన కేసులు... 250

ప్రదక్షిణలొద్దు!

ఈనాడు, హైదరాబాద్

నగరంలోని మహిళా పోలీస్ ఠాణాకు నిత్యం పదుల సంఖ్యలో బాధితులు వస్తూనే ఉంటారు. వేధింపులు, చిత్రహింసలు... ఇతరత్రా సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు యువతులు, గృహిణులు, వారి కుటుంబ సభ్యులు వచ్చి పోలీసులను కలుస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. దర్యాప్తు ప్రక్రియ ప్రారంభమయ్యేసరికి సమస్యలు తెరపైకి వస్తున్నాయి. నిందితులు తప్పించుకుని పోవడం, సాక్షులు పోలీస్ ఠాణాకు వచ్చేందుకు ఇష్టపడక పోవడంతో కేసుల విచారణ, పరిష్కారం నెలల తరబడి కొనసాగుతోంది. బాధితుల ఆవేదనను పరిగణనలోకి తీసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు 498ఏ కేసుల్లో సాధ్యమైనంత వేగంగా కేసులను పరిష్కరించాలని నిర్ణయించారు. వెంటనే కార్యాచరణ ప్రారంభించడంతో ఏడాదిలో మార్పులు కనిపించాయి. సీసీఎస్, బేగంపేట మహిళా పోలీస్ ఠాణాల్లో 90 రోజుల్లో నిందితులపై న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు సమర్పిస్తున్నారు.

సుప్రీం మార్గదర్శకాలు... ఆలస్యం

భార్యాభర్తల గొడవలు, 498ఏ కేసుల్లో సుప్రీంకోర్టు కొద్దినెలల క్రితం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. భార్యాభర్తలు పోలీస్ ఠాణాల్లో ఫిర్యాదులు చేయగానే... కేసులు నమోదు చేస్తే వారి కాపురాలు విచ్ఛిన్నమయ్యే అవకాశాలున్నాయని... దీన్ని నివారించేందుకు మూడుసార్లు భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని పేర్కొంది. అప్పటి నుంచి పోలీస్ అధికారులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేస్తున్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, భరోసా కేంద్రంలో మూడుసార్లు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. భార్యాభర్తల మధ్య భేదాభిప్రాయాలు సహజమని, కలిసి ఉండటం వల్ల పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ప్రతి కౌన్సెలింగ్‌లో చెబుతున్నారు. మూడుసార్లు కౌన్సెలింగ్ చేసినా ...మిగతా 2లో



ఆనంద నిలయం

పాఠాలు... పరీక్షలతో క్షణం తీరికలేని చిన్నారులు మంగళవారం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆనందంగా గడిపారు. చూడచక్కని పచ్చదనం, పూలమొక్కలు, ఫౌంటెయిన్‌లను చూస్తూ మైమరచిపోయారు. నిలయం లోపలి అందాలకు ముగ్ధులయ్యారు. ఆ క్షణాల్ని సెల్ఫీల్లో బంధించారు.

పరిపూర్ణమ్మకు ఎందుకీ పరీక్ష?



ఎనభై అయిదేళ్ల ఈ వృద్ధురాలి పేరు పరిపూర్ణమ్మ. అనారోగ్యంతో బాధపడుతోంది. ఈమె కుమారుడు డేవిడ్ నూతన ఏడాది తొలిరోజున మద్యం తాగి వాహనంపై వెళ్తూ మూసారాంబాగ్ దగ్గర పోలీసులకు చిక్కాడు. కుటుంబ సభ్యులు మంగళవారం బేగంపేటలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని, లేదంటే జైలు కెళ్లాల్సిందేనని పోలీసులు సూచించారు. చేసేది లేక డేవిడ్ తన తల్లి పరిపూర్ణమ్మను స్టేషన్‌కు రప్పించాల్సి వచ్చింది.

మనం సాధించాం!

- శుద్ధ నగరం(ఓడీఎఫ్)గా హైదరాబాద్
- ప్రకటించిన స్వచ్ఛభారత్ మిషన్



ఈనాడు, హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్వచ్ఛభారత్ మిషన్ హైదరాబాద్‌ను బహిరంగ మల విసర్జన రహిత (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ-ఓడీఎఫ్) నగరంగా ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన బృందం మంగళవారం ఓడీఎఫ్ గుర్తింపును ఇచ్చింది. ప్రతి ఆరు నెలలకోసారి ఈ గుర్తింపు ఇస్తారు. రెండేళ్లుగా చేపట్టిన కార్యక్రమాలతో బహిరంగ మల విసర్జనను అదుపు చేశామని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది. ఓడీఎఫ్ గుర్తింపుతో స్వచ్ఛ సర్వేక్షణ్-2018 ర్యాంకుల్లో హైదరాబాద్ మంచి స్థానం దక్కించుకుంటుందని మేయర్ రామ్మోహన్, కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రేటర్ వ్యాప్తంగా 1,500 మురికివాడలు, అనేక కాలనీలు, బస్తీలు ఉన్నాయి. మెజార్టీ ప్రాంతాల్లో బహిరంగ మల విసర్జన సర్వసాధారణం. రైల్వేలైనుకు ఇరువైపులా ఉండే కాలనీల్లో పరిస్థితి మరీ అధ్వానం. ఆయా ప్రాంతాలన్నీ ప్రభుత్వ, దేవాదాయశాఖ, నాలాలు, ...మిగతా 2లో

బల్దియాకు ముగ్గురు ఐఏఎస్‌లు

జీహెచ్ఎంసీకి ముగ్గురు ఐఏఎస్ అధికారులను కేటాయిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మెదక్ జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, నిజామాబాద్ జిల్లా సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్, జగిత్యాల సబ్ కలెక్టర్ ముషరఫ్ అలీ ఫరూఖిని అదనపు కమిషనర్లుగా నియమించింది. త్వరలో వారు బాధ్యతలు తీసుకోనున్నారు.

– ఈనాడు, హైదరాబాద్



నెట్‌లో చూస్తున్నారు రోడ్లపై చేస్తున్నారు

...వివరాలు మధ్యపేజీల్లో



సకుటుంబ సపరివారంగా...

కౌన్సెలింగ్‌కు పోటెత్తిన మందుబాబులు



కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసు అధికారి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన మందుబాబులు మంగళవారం కౌన్సెలింగ్ కోసం తరలిరావడంతో బేగంపేటలోని ట్రాఫిక్ శిక్షణా కేంద్రం కిటకిటలాడింది. మద్యం తాగి పోలీసులకు పట్టుబడిన వారితో పాటు వారి కుటుంబ సభ్యుల్లో ఒకరు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని నిబంధన ఉండటంతో వారి వారి కుటుంబ సభ్యులను తీసుకుని వచ్చారు. 31వ తేదీ అర్ధరాత్రి కొత్త సంవత్సరం జోష్‌తో పరిమితికి మించి మద్యం తాగి వాహనాలను నడిపిన సుమారు 800 మందిని పోలీసులు బేగంపేటకు పిలిచారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఎప్పుడైనా కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అవకాశం ఉన్నప్పటికీ తొలిరోజు సుమారు 250 మంది మందుబాబులు వారి కుటుంబ సభ్యులతో వచ్చారు. ట్రాఫిక్ అదనపు డీసీపీ అమరకాంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతి గంటన్నరకోసారి పోలీసులు మద్యపాన ప్రియులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం తాగి వాహనాలను నడపడం వల్ల తలెత్తే ప్రమాదాలు, నడిపే వారితో పాటు వారితో ఉన్నవారికి కలిగే అనర్థాలు తదితర విషయాలను వివరించారు. మద్యం అలవాటును మాన్పించాలని, తాగి వాహనాలను నడపకుండా అడ్డుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. తాగే అలవాటున్న వారికి ఇంట్లో అనుమతివ్వడం వల్ల తక్కువగా మద్యం తీసుకునే అవకాశం ఉందని, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని హితబోధ చేశారు. తాగి వాహనం నడుపుతూ దొరికితే చట్టంలోని నిబంధనల ప్రకారం పడే శిక్షలు, అంతకంటే ఎక్కువగా పరువుకు భంగం కలిగే ఆస్కారం ఉందని హెచ్చరించారు.

బావురుమన్న కుటుంబ సభ్యులు...

కౌన్సెలింగ్ సందర్భంగా మద్యపాన ప్రియులతో కలిసి వచ్చిన వారి కుటుంబ సభ్యులు బావురుమన్న సంఘటనలు వెలుగుచూశాయి. ఓ తల్లి తన కుమారుడిని పట్టుకుని ఎందుకు మద్యం తాగి వాహనం నడిపావంటూ విలపించింది. మరో సంఘటనలో భార్య చేత ఓ భర్త తిట్లు తిన్నాడు. ఇంకోసారి తాగనని ఓ తండ్రి తన కుమారుడితో ఒట్టు వేయించాడు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తలెత్తిన అవమానంతో పలువురిని కుటుంబ సభ్యులు అక్కడే చివాట్లు పెట్టారు.

వ్యాఖ్యాత ప్రదీప్ గైర్హాజరు...

మద్యం తాగి ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన ప్రముఖ వ్యాఖ్యాత మాచిరాజు ప్రదీప్ కౌన్సెలింగ్ నిమిత్తం హాజరు కావలసి ఉన్నప్పటికీ మంగళవారం ఆయన రాలేదు. ప్రదీప్ వస్తున్నట్లు సమాచారంతో మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ శిక్షణ కేంద్రం వద్ద మాటువేశారు. పలు ఎలక్ట్రానిక్ ఛానళ్లు తమ ప్రత్యక్ష ప్రసార వాహనాలతో సిద్ధంగా ఉన్నాయి. మీడియా ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న ప్రదీప్ తొలిరోజు హాజరు కాకపోయి ఉంటారని పలువురు భావించారు. శుక్రవారం వరకూ ఆయన ఎప్పుడైనా కౌన్సెలింగ్‌కు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యే అవకాశం ఉంది. కౌన్సెలింగ్ అనంతరం కోర్టు ముందు ప్రవేశపెట్టిన తరువాతనే ఆయన నుంచి స్వాధీనం చేసుకున్న బీఎండబ్ల్యూ కారును అప్పగించే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు. ప్రదీప్ మద్యం రీడింగ్ 178గా నమోదైన నేపథ్యంలో ఆయనకు శిక్ష పడే అవకాశం ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు.

గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో...

గోషామహల్: గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణ కేంద్రం (టీటీఐ)లో మంగళవారం డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో చిక్కిన నిందితులకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. డిసెంబరు 31న అర్ధరాత్రి పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన నిందితులకు కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ట్రాఫిక్ నగర సంయుక్త కమిషనర్ రవీందర్, డీసీపీ రంగనాథ్ పర్యవేక్షించారు. ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఇన్‌ఛార్జి హరీష్‌తోపాటు ఇతర అధికారులు సైతం పాల్గొన్నారు.



టీటీఐ క్లాస్‌రూంలో నిందితులు, వారి కుటుంబసభ్యులు

అన్నం తినమని మందలించినందుకు ఆత్మహత్య



అరవింద్‌గుప్త (17) మృతదేహం

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: అన్నం తినమని తల్లి, సోదరుడు మందలించడంతో క్షణికావేశానికి గురైన ఓ యువకుడు నీటి గుంతలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై కిష్టారెడ్డి కథనం ప్రకారం...రమేష్‌గుప్త, రీతాదేవి దంపతులు కైసర్‌నగర్‌లో నివాసముంటున్నారు. వీరికి ప్రవీణ్‌గుప్త, అరవింద్‌గుప్త(17) ఇద్దరు కుమారులు. అందరూ ప్రైవేటు పరిశ్రమల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో తల్లి, సోదరుడు అరవింద్‌గుప్తను అన్నం తినమని మందలించారు. దీంతో క్షణికావేశానికి గురైన అరవింద్‌గుప్త సోదరుడిపై చేయి చేసుకొని ఇంటికి సమీపంలో ఉన్న పినాకిని క్వారీ గుంతలో దూకాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మంగళవారం ఉదయం రెస్క్యూటీం సహాయంతో మృతదేశాన్ని బయటకు తీశారు.

చోరీ సొమ్ముతో జల్సాలు

నిందితుడి అరెస్టు.. నగదు, నగలు స్వాధీనం



రమేష్

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: పాత నేరస్థుడిని అరెస్ట్ చేసి, నగలు, నగదును స్వాధీనం చేసుకున్న సంఘటన చిలకలగూడ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం...సికింద్రాబాద్ ఓల్డ్ జైలుఖానా ప్రాంతానికి చెందిన రమేష్(30) పదో తరగతి వరకు చదువుకుని తర్వాత క్యాటరింగ్ పని చేసేవాడు. జల్సాలకు అలవాటుపడి త్వరగా డబ్బులను సంపాదించాలే దురాశతో చోరీలను ప్రవృత్తిగా చేసుకున్నాడు. బేగంపేట, గోపాలపురం ఠాణాల పరిధిలో పలు చోరీలు చేసి పోలీసు చిక్కి జైలుకు కూడా వెళ్లివచ్చాడు. అయినా తన బుద్ధిని మార్చుకోకుండా చోరీల వైపునకే మొగ్గాడు. ఇటీవల చిలకలగూడ పీఎస్ పరిధిలోని మహ్మద్‌గూడలోనిఓ ఇంట్లో రూ.50 వేలు చోరీ చేశాడు. ఈ సంఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, చేసిన నేరం తీరును పాత నేరస్థుడే దీనికి పాల్పడి ఉంటాడని అనుమానించారు. మంగళవారం గాంధీ ఆసుపత్రి సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న రమేష్‌ను గమనించి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, మహ్మద్‌గూడతోపాటు, నవంబరులో లాలాగూడ పరిధిలోనూ మరో చోరీకి పాల్పడినట్లు ఒప్పుకొన్నాడు. నిందితుడి నుంచి మూడు తులాల బంగారు నగలు, రూ.50 వేల స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించినట్లు డీఎస్సై వెంకటాద్రి తెలిపారు.

ప్రదక్షిణలొద్దు!

(మొదటి పేజీ తరువాయి) అభిప్రాయాలు మార్చుకోని దంపతులను మళ్లీ పోలీస్ ఠాణాకు పంపుతున్నారు. అప్పుడు పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. దర్యాప్తు చేసేటప్పుడు వివిధ కారణాలతో ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది.

90 రోజుల్లో అభియోగ పత్రాలు

బేగంపేట మహిళా పోలీస్ ఠాణాలో భార్యాభర్తల కేసుల దర్యాప్తు, విచారణ ప్రక్రియలో మార్పులు తీసుకురావాలని డీసీపీ సుమతి మహిళా పోలీస్ ఠాణా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎలాంటి సమస్యలతో బాధితులు ఫిర్యాదు చేసేందుకు వస్తున్నారు? భార్యాభర్తల మధ్య విభేదాలను కౌన్సెలింగ్‌లో పరిష్కరించవచ్చా? ఇద్దరూ ఎడముఖం... పెడముఖంగా మారేందుకు దారి తీసిన కారణాలేమిటి? అన్న అంశాలతో ఒక విశ్లేషణ పత్రాన్ని రూపొందించారు. బాధితులు ఫిర్యాదు చేయగానే... ఆ ఫిర్యాదు ఏ విభాగంలోకి వెళ్తుంది? ఏ స్థాయిలో వీరికి కౌన్సెలింగ్ ఇవ్వాలి? అని వెంటనే నిర్ధరణకు వస్తున్నారు. ఫిర్యాదు దశలోనే కేసులు కాకుండా కొన్నింటిని పరిష్కరిస్తున్నారు. భార్యభర్తల మధ్య ఏర్పడ్డ స్పర్థలను తొలగిస్తే కనీసం 30 శాతం ఫిర్యాదులు ప్రాథమిక దశలోనే తగ్గిపోతున్నాయని ఇన్‌స్పెక్టర్ జానకమ్మ తెలిపారు. ఇక నమోదైన ప్రతి కేసులో 90 రోజుల్లోపు న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పిస్తున్నామని వివరించారు.

చట్టంపై నమ్మకం పెంచేందుకే

– అవినాశ్ మహంతి, డీసీపీ(నేర పరిశోధన)

వరకట్న వేధింపులు, వివాహ సంబంధ కేసుల్లో బాధితులు చివరగా మా దగ్గరకు వస్తారు. ఫిర్యాదులు స్వీకరించాక వాటిని వేగంగా పరిష్కరిస్తే చట్టంపై నమ్మకం పెరుగుతుందన్న లక్ష్యంతో 498ఏ కేసులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాం. ఇందులో భాగంగా కేసులు నమోదై ఎక్కువ రోజులు విచారణకు రాని వాటిని పరిశీలించాం. సాక్ష్యాధారాలున్నా సాక్షులను తీసుకురావడం, నిందితులకు సమన్లు జారీ చేయడంలో లోపాలున్నాయని గ్రహించాం. ప్రతికేసులో విచారణ, పరిశోధన ఎక్కడ ఆగిపోయిందో గుర్తించి ప్రత్యేకంగా వాటిపై దృష్టి సారించాం.

మనం సాధించాం!

(మొదటి పేజీ తరువాయి) చెరువులు, ఇతర అనధికార స్థలాల్లో ఉండటంతో అక్కడున్న నివాసాలకు ప్రభుత్వం మరుగుదొడ్లను మంజూరు చేయని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యరంలో రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి లేఖ రాశారు. అన్ని రకాల ఇళ్లకు మరుగుదొడ్డి మంజూరు చేసేలా ఒప్పించారు. జీహెచ్‌ఎంసీ గత రెండేళ్లలో 3వేల వరకు మరుగుదొడ్లు నిర్మించింది. బస్తీల్లో సామాజిక మరుగుదొడ్లు, ప్రీఫ్యాబ్రిక్ టాయిలెట్లను ఏర్పాటు చేసింది. ప్రజా మరుగుదొడ్ల సిబ్బందికి ప్రత్యేక దుస్తులు ఇచ్చి, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేలా శిక్షణ ఇచ్చింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నగరవ్యాప్తంగా సుమారు వంద ప్రజా మరుగుదొడ్లను ఏర్పాటు చేసింది. స్థానికంగా ఉండే మరుగుదొడ్ల నిర్వహణకు అక్కడున్న వారితో రోజువారీ నిర్వహణ వ్యయం ఇప్పించేలా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. సర్కిల్ అధికారులు దాతల నుంచి రోజుకు రూ.500లు తీసుకుని ఆయా మరుగుదొడ్డి సేవల్ని ప్రజలకు ఉచితంగా అందించారు. మరుగుదొడ్డిని పట్టించుకోకుండా పక్కన మూత్రం పోసే వాళ్లని మందలించేందుకు 'లాఠీ.. సిటీ' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇలా ఎన్నో కార్యక్రమాల ఫలితంగా నగరానికి ఓడీఎఫ్ గుర్తింపు లభించిందని కమిషనర్ డాక్టర్.బి.జనార్దన్‌రెడ్డి వెల్లడించారు.

హర్షం వ్యక్తం చేసిన మేయర్

అనేక కోణాల్లో సమస్యను విశ్లేషించే బృందాన్ని నగరం మెప్పించిందని, కఠినమైన పరీక్షను నెగ్గి ఓడీఎఫ్ గుర్తింపు సాధించామని మేయర్ రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలు, నగరవాసుల సహకారంతోనే ముందడుగు సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజలు బహిరంగ మల విసర్జన, మూత్ర విసర్జనకు వ్యతిరేకంగా పనిచేయాలన్నారు.



వేగంగా వెళ్తే... పడతారు!

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు మంగళవారం బషీర్‌బాగ్ ఫ్లైవోవర్‌పై వేగంగా వెళ్తూ అదుపు తప్పి కింద పడ్డారు. అదృష్టవశాత్తూ వారికి ఎలాంటి దెబ్బలూ తగల్లేదు. కొద్దిసేపు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.



యెల్లా అభిషేక్‌ను సన్మానిస్తున్న అతిథి

ఆకట్టుకున్న మృదంగ వాదన

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: యువ మృదంగ వాద్యకళాకారుడు యెల్లా అభిషేక్ త్యాగరాయగానసభ కళాసుబ్బారావు కళావేదికలో మంగళవారం మృదంగ వాద్యవాదన నిర్వహించారు. గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అభిషేక్ తాత ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు పద్మశ్రీ యెల్లా వెంకటేశ్వర్‌రావు, ప్రముఖ లలితసంగీత దర్శకులు విన్నకోట మురళీకృష్ణ, గాయకుడు మురళీధర్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ పాల్గొన్నారు.

ఆత్మీయ అభినందన సత్కారం

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభ సౌజన్యంతో మంగళవారం కళాదీక్షితులు కళావేదికలో అలనాటి ప్రసిద్ధ జానపద చిత్రం సువర్ణసుందరి ప్రదర్శించారు. అగ్రేసర సినీ నటులు అక్కినేని నాగేశ్వర్‌రావు, అంజలీదేవిల వర్ధంతులను పురస్కరించుకొని వారు నాయక, నాయికలుగా నటించిన ఈ చిత్రం ప్రదర్శనను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇదే చిత్రంలో అభినయించిన ప్రఖ్యాత హాస్య నటుడు రేలంగి వెంకట్రామయ్య మనవడు రేలంగి అభిషేక్‌గౌడ్‌కు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. సత్కార స్వీకర్తలను అభినందించారు. కళానిలయం సారథులు సురేందర్, పుష్పలత పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు డా.కేవీ కృష్ణకుమారి, వైఎస్సార్‌మూర్తి, యాదగిరి, కళా జనార్దనమూర్తి, వై.మల్లికార్జునం, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిపుణులు కావలెను

- త్వరలో అందుబాటులోకి ఆధునిక ఆపరేషన్ థియేటర్లు
- ఎంఎన్‌జేకు మరింత మంది సిబ్బంది అవసరం
- నియామకాలు చేపడతాం: డాక్టర్ జయలత



రోగిని పరీక్షిస్తున్న ఆసుపత్రి డైరెక్టర్ డా.జయలత

ఈనాడు, హైదరాబాద్

పేద కేన్సర్ రోగులకు ఉచిత చికిత్సలు అందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎంఎన్‌జేకు పెద్ద సంఖ్యలో నిపుణుల అవసరం ఉంది. నిత్యం వందల సంఖ్యలో కేన్సర్ రోగులకు లక్షల ఖరీదైన వైద్యం అందిస్తున్న ఈ దవాఖానాలో త్వరలో అదనపు భవనం కూడా అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రత్యేకంగా ఏడు వరకు ప్రత్యేక శస్త్ర చికిత్స థియేటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అదనపు సంఖ్యలో మెడికల్ అంకాలజిస్టులు, సర్జికల్ అంకాలజిస్టుల తోపాటు టెక్నీషియన్లు, ఇతర పారామెడికల్ సిబ్బందితోపాటు నాలుగో తరగతి సిబ్బంది సేవలు అవసరం ఉంది. కొత్త నియామకాల కోసం ఇప్పటి నుంచే ఆసుపత్రి ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించినట్లు ఎంఎన్‌జే డైరెక్టర్ డాక్టర్ ఎన్.జయలత తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద కేన్సర్ రోగులకు ఎంఎన్‌జే ఆసుపత్రి పెద్ద దిక్కుగా ఉంది. ప్రస్తుతం రోజూ 500 మంది వరకు ఔట్ పేషెంట్లు చికిత్స కోసం వస్తుంటారు. మరో 450 మంది వరకు ఐపీ సేవలు అందిస్తుంటారు. వీరే కాక సమీక్ష కోసం మరో 200-300 రోగులు విచ్చేస్తుంటారు. ఈ నేపథ్యంలో విపరీతంగా ఆసుపత్రిపై ఒత్తిడి పెరుగుతోంది. కేవలం రేడియషన్ చికిత్స కోసం సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఈ ఆసుపత్రికి వచ్చే రోగులు మాత్రమే కాకుండా.. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ తదితర ప్రభుత్వ దవాఖానాల నుంచి వివిధ వ్యాధి నిర్ధరణ పరీక్షల కోసం ఎంఎన్‌జేను ఆశ్రయిస్తుంటారు. దీంతో అన్ని విభాగాలపై ఒత్తిడి పెరుగుతోంది. టెక్నీషియన్లు, నాలుగో తరగతి సిబ్బందికి సంబంధించి ఇప్పటికీ కాంట్రాక్టు సిబ్బంది పనిచేస్తున్నారు. వేర్వేరు కారణాలతో ఒకేసారి ఇద్దరు ముగ్గురు స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్లు సెలవులు పెట్టిన సందర్భాల్లో ఆ భారం ఇతరులపై పడుతోంది. త్వరలో రానున్న ప్రత్యేక థియేటర్లకు పది మంది శస్త్ర చికిత్సలు నిపుణులు అవసరం ఉంది. మరో 80 మంది వరకు పారామెడికల్ సిబ్బంది నియమించాలి. త్వరలో పెట్‌సీటీ, సైబర్‌నైఫ్ ఆధునిక యంత్రాలు రానున్న నేపథ్యంలో 20-30 టెక్నీషియన్లు, 50 మంది వరకు నాలుగో తరగతి సిబ్బంది అదనంగా కావాలని అధికారులు చెబుతున్నారు. కొత్త భవనం వచ్చేలోపు నియామకాలు పూర్తి చేస్తామని డైరెక్టర్ డాక్టర్ జయలత వివరించారు.

ఇదీ రోగుల లెక్క...

రోజూ ఓపీ	500
ఐపీ చికిత్సలు	450
రేడియన్ చికిత్స(సిట్టింగులు)	400-500
కీమోథెరపీలు	300
వివిధ రకాల పరీక్షలు	1000
సీటీస్కాన్‌లు	40
ఎంఆర్ఐ పరీక్షలు	20
మెమెగ్రామ్	10-20
అల్ట్రాసౌండ్	50-60
బోన్‌మ్యారో టెస్టులు	10-15



రూ.లక్షల విలువైన వైద్యం...

ప్రస్తుత రోజుల్లో కేన్సర్‌కు వైద్య చికిత్సలు అంటే మాటలు కాదు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేరితే రూ.లక్షలు వదిలించుకోవాల్సిందే. ఎంఎన్‌జే ద్వారా మాత్రం పేద ప్రజలకు రూ.లక్షల విలువైన వైద్యం ఒక పైసా ఖర్చు లేకుండా అందిస్తున్నారు. కేన్సర్ చికిత్సలో రేడియన్ ప్రక్రియ కీలమైనది. అయితే ట్రూబీమ్ యంత్రం వచ్చిన తర్వాత ఈ పని చాలా సులువు అయింది. గతంలో 20-30 సిటింగ్స్‌లో పూర్తి చేస్తే...ట్రూబీమ్ యంత్రంపై 5-6 సిట్టింగ్‌ల్లోనే చికిత్స అందిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఎలాంటి ప్రభుత్వ కార్డులు లేని వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇక్కడ చికిత్స అందిస్తుండటం విశేషం.



బ్యానరులో బస్టాపు

బస్టాండు అంటే.. షెల్టర్ ఉండాలి.. కూర్చునేందుకు కుర్చీలు ఉండాలి.. రూటు మ్యాపు ఉండాలి.. అయితే.. అక్కడ అవేమీ ఉండవు. ఓ బ్యానర్ కట్టి వదిలేశారు అధికారులు. హైటెక్స్ మెటల్ చార్మినార్ సమీపంలో బస్టాపు దుస్థితితో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

'ఈఈసీ 2018' ఫిబ్రవరి 16న

ఈనాడు, హైదరాబాద్: 'ఎమర్జింగ్ ఎన్విరాన్‌మెంటల్ ఛాలెంజెస్: ఆన్ ఇంజినీరింగ్ అప్రోచ్' అనే అంశంపై ఫిబ్రవరి 16న బిట్స్ పిలానీలో జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు సీఎస్ఐఆర్ - నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(నీరి) హైదరాబాద్ జోనల్ హెడ్ డాక్టర్ షేక్ భాషా తెలిపారు. 'ఈఈసీ 2018' పేరిట జరిగే ఈ ప్రత్యేక సదస్సులో జల, నేల, నీటి వనరుల కాలుష్యం, వాహనాల నుంచి వెలువడున్న కాలుష్య ఉద్గారాలు, నగరాల్లో రవాణా వ్యవస్థ, వాతావరణ మార్పులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు వివరించారు. 'నీరి' డైమండ్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక కార్యశాలలు, అవగాహన సదస్సులు, ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు.

INTERNATIONAL EDUCATIONAL ACADEMY
INTERNATIONAL SCHOOL
ADMISSIONS NOTICE
ADMISSIONS ARE OPEN for Academic Year 2018-19
ICSE CURRICULUM
Application forms & Prospectus are available from 3rd to 10th Jan.2018 at School Premises between 9:00 am - 3:00 pm.
8-1-300/1, Shaikpet (Near Tolichowki), Hyderabad- 500 008.
Ph: 2356 1086, 2356 0983. E-mail: international_school@rediffmail.com
www.internationalschooliea.com

Progress towards Perfection .....

RAMADEVI PUBLIC SCHOOL
Affiliated to Council for the Indian School Certificate Examinations, New Delhi

Future Perfect... We do it

At Ramadevi Public School, we believe in taking pupils' minds and shaping them as good and successful citizens.

A strong commitment towards academics, best of faculty, special focus on extra & co-curricular activities, perfect ambience and privileged infrastructure... altogether have carved themselves into Ramadevi Public School. The School is striving to lay strong foundation to the future of children honing personality and offering a congenial atmosphere for education and multifaceted holistic development.

- ICSE Curriculum
- Well equipped labs (English/Maths/Sceince/Comp.)
- Lush settings of 17 acres along the national high-way
- Student/teacher exchange programmes
- Collaborative interest based learning
- Structured study path and technological initiatives
- Comprehensive and continuous evaluation (both scholastic and non-scholastic)
- Excellent sporting facilities (400 mtrs., 8 lane Athletic track, Basket Ball, Tennis, Throw ball & Volley ball courts)
- Scouts and Guides / NCC (Army wing)
- Transport facility

ADMISSIONS OPEN
LKG, UKG & Class I

Application forms are available from January 3rd to 9th 2018
Office Timings : From 10 am to 3 pm

Near Ramoji Film City Main Gate, Hayathnagar, Hyderabad, Telangana - 501512
Contact: +91-7670820885/884, 9989990738 www.ramadevipublicschool.com

రాజేంద్రనగర్

శంషాబాద్ మార్కెట్‌లో కూరగాయల ధరలు

శంషాబాద్: (మంగళవారం నాటి ధరలు) కిలో రూ.లలో టమోట 8, ఆలుగడ్డ 12, బెండకాయ 40, దొండకాయ 30, సొరకాయ 20, కాకరకాయ 30, వంకాయ తెల్లవి 15, వంకాయ నల్లవి 15, పొట్లకాయ 10, కీరా 20, క్యాబేజీ 20, క్యాప్సికం 40, క్యారెట్ 40, కాలీ ఫ్లవర్ 30, ముల్లంగి 10- 5, చేమగడ్డ 40, పూదీన 10కి 6, పచ్చిమిర్చి 30, మోరంగడ్డ 25, బఠాణీ (గ్రీన్) 40, జాజర్‌గడ్డ 30, ములక్కాడ 80, గోకర 40, పుంటికూర 10.

నిధులు కరిగె.. దోమలు పెరిగె..!

అత్తాపూర్, న్యూస్‌టుడే

- ఏటా రూ. కోటిన్నర వ్యయం
- మూసీ పరివాహక ప్రాంతాల్లో సమస్య తీవ్రం

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో దోమల సమస్య తీవ్రంగా మారింది. ప్రధానంగా సర్కిల్‌లోని అత్తాపూర్, రాజేంద్రనగర్ డివిజన్లలోని పలు బస్తీలు మూసీని ఆనుకొని ఉన్నాయి. ఆయా బస్తీల్లో సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతాలతో పాటు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క కారణంగా ఇంద్రానగర్, హసన్‌నగర్, ఉడంగడ్డ, ప్రేమావతిపేట్ తదితర చెరవులున్న పరిసర ప్రాంతాలలో సమస్య తీవ్రంగా ఉంది. గడిచిన నెల రోజులుగా గతంలో ఎన్నడూ లేనంతగా దోమల సమస్య తీవ్రమైందని అత్తాపూర్ రాజపుష్ప అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్య కారణంగా రాత్రి వేళ కంటి మీద కునుకు లేకుండా పోతోందని వాపోతున్నారు. గడిచిన పది సంవత్సరాలుగా ఇదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నా ఇంత తీవ్రంగా సమస్య ఎన్నడూ లేదని అక్కడి వారు పేర్కొంటున్నారు. మూసీ పరివాహక ప్రాంతం ఉండటం కారణంగా ఇక్కడ సమస్య తీవ్రంగా ఉందని అధికారులు అంగీకరిస్తున్నారు. మూసీలో నిల్వ ఉన్న నీరు, విచ్చలవిడిగా పెరిగిన గడ్డి దోమలకు ఆవాసంగా మారుతోంది. దీంతో సమస్య అంతకంతకు పెరిగి ఆందోళన కలిగిస్తోందని అధికారులు గుర్తించారు. అయితే దోమల నివారణపై దిక్కుతోచక తలలు పట్టుకుంటున్నారు.

పనిచేయని నివారణా మందులు

దోమల నివారణకు వివిధ కంపెనీలకు చెందిన విలువైన ఉత్పత్తులు వాడుతున్నా దోమల నివారణ సాధ్యం కావడంలేదని రాజపుష్ప అపార్ట్‌మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని రకాల మందులు ప్రయోగించి చూసినా ఫలితం లేక పాత కాలపు పద్ధతులను పాటిస్తున్నారు. కుండిల్లో చెత్తను వేసి పొగబెట్టి దోమలను తరిమేస్తున్నామని పేర్కొంటున్నారు. సాయంత్రం వేళ ఈ ప్రాంతంలో ఆరు బయట ఉండాలంటే పొగ ఏర్పాటు చేసుకోవాల్సిందేనని వాపోతున్నారు. అత్తాపూర్, హైదర్‌గూడ, లక్ష్మీనగర్‌కాలనీ, న్యూఫ్రెండ్స్ కాలనీ, ఫోర్ట్ కాలనీలో సమస్య తీవ్రంగా ఉందని అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మొర పెట్టుకున్నా తూతూ మంత్రంగా నివారణ చర్యలు తీసుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లోనే సమస్య ఉందంటుండగా.. సర్కిల్‌లోని ఐదు డివిజన్ ప్రజలు ఆయా బస్తీలల్లో గతంతో పోల్చితే సమస్య అధికంగా ఉందని ఆరోపిస్తున్నారు.



రూ.కోట్ల ఖర్చు..

దోమల నివారణకు సంబంధించి సర్కిల్ పరిధిలో అధికారులు ఏటా రూ. 1.5 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. అందులో ఫాగింగ్ కోసం ఖర్చు చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలున్నాయి. సర్కిల్ పరిధిలో అసలు ఫాగింగ్ ఎప్పుడు చేస్తున్నారో ఏ బస్తీలో చేస్తున్నారో కూడా తెలియడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లో దోమల నివారణ చర్యలకు సంబంధించి ప్రణాళికలు రూపొందించడం.. బిల్లులు స్వాహా చేయడంతోనే సరిపెడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దోమల నివారణకు ఖర్చు చేయాల్సిన సొమ్ములో సగం వరకూ పక్కదారి పడుతుండటంతోనే నిధులు ఖర్చవుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని పలువురు వాపోతున్నారు.

సమస్య ఉన్న మాట వాస్తవమే.. – గణేష్‌జాదవ్, ఏఈ, సర్కిల్ ఎంటమాలజీ విభాగం

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గడిచిన నెల రోజులగా దోమల సమస్య అధికంగా ఉన్న మాట వాస్తవమే. మూసీ పరివాహక ప్రాంతాల నుంచి వస్తున్న ఫిర్యాదులతో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. అయితే మూసీలో అక్కడక్కడా నిలిచిన నీటిలో దోమల బెడద తీవ్రమవుతోంది. ఆయా చెరువుల్లో పేరుకు పోయిన గుర్రపు డెక్క కారణంగా కూడా దోమలు అధికంగా వృద్ధి చెందుతున్నాయన్నారు. దోమల నివారణ చర్యల్లో ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం అన్ని డివిజన్ల బస్తీలలో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ఇంటింటికి తిరిగి దోమల నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. మూసీ పరివాహక బస్తీల మినహా ఇతర ప్రాంతాల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందడం లేదన్నారు.

‘ఆంగ్లం జీవితంలో భాగంగా మారింది’



ధ్రువపత్రాలు సాధించిన విద్యార్థులు

అత్తాపూర్, న్యూస్‌టుడే: ప్రస్తుతం ఆంగ్ల భాష మాట్లాడం జీవితంలో భాగంగా మారిందని అత్తాపూర్‌లోని రవీంద్రభారతి పాఠశాల డీన్ అర్చనాసురేష్ అన్నారు. మంగళవారం పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంగ్ల భాషపై కనీస అవగాహన లేకుండా ఉద్యోగం సాధించడం కష్టంగా మారిందన్నారు. మాతృభాషపై మమకారం చూపుతూనే ఆంగ్లంపై పట్టుసాధించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఆంగ్లంపై ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ఇంగ్లిష్‌క్లబ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను తల్లిదండ్రుల చేతనే అందజేశారు. ఆంగ్లంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

పాఠశాలలో కంటి వైద్య శిబిరం



వైద్య శిబిరంలో విద్యార్థులను పరీక్షిస్తున్న డా.శాలిని

శంషాబాద్: చిన్నారుల్లో దృష్టి లోపాలను ముందే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే చూపు కోల్పోకుండా కాపాడుకోవచ్చని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా.శాలిని అన్నారు. శంషాబాద్ మండల కేంద్రంలో మంగళవారం శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్, హెల్త్ అండ్ వెల్త్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.శాలిని మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే దృష్టిలోపంతో బాధ పడుతుంటారని, వారిని తల్లిదండ్రులు చదువుకొనే సమయంలో గమనించి ఇబ్బంది ఉంటే గమనించి వైద్యులకు చూపించాలన్నారు. పాఠశాలల యాజమాన్యాలు కూడా చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు వైద్య శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపల్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారులు వివిధ సమస్యలతో బాధపడుతుంటారని, వారికి ఇలాంటి వైద్య శిబిరాలతో ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మదీక్ష గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధనాన్ని అమలు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 7న గజ్వేల్, సిద్దిపేటలో నిర్వహించనున్న ధర్మదీక్షకు మద్దతిస్తున్నట్లు ఉద్యోగ సంఘం ప్రతినిధులు తెలిపారు. దీక్షకు సంబంధించి గోడపత్రికను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు జయరాం, జహంగీర్, శ్రీనివాస్‌యాదవ్, అమృత్‌రెడ్డి, భిక్షపతి, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఉప ఎన్నిక ఏకగ్రీవానికి అవకాశం

శంషాబాద్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోత్వాల్ గూడా ఎంపీటీసీ అభ్యర్థిగా కరణం అనురాధ నామపత్రాలు దాఖలు చేశారని ఎంపీడీఓ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కొత్వాల్‌గూడ ఎంపీటీసీ కరణం జయమ్మ మృతిలో ఖాళీ ఏర్పడిన ఎంపీటీసీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నామపత్రాల దాఖలుగా మంగళవారం చివరి రోజు కావడంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో మండల అన్ని పార్టీల నాయకులతో కలిసి కొత్వాల్‌గూడ గ్రామానికి చెందిన కరుణం అనురాధ నామపత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంపీటీసీ మరణంతో ఖాళీ అయిన ఎంపీటీసీ స్థానానికి అనురాధ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి ఆమెతో నామపత్రాలు దాఖలు చేయించామన్నారు. అన్ని పార్టీల నేతలు అంగీకారంతో మృతిచెందిన ఎంపీటీసీ కుటుంబంలోని వారికే అవకాశం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు చంద్రా రెడ్డి, బుక్కా వేణుగోపాల్, డా. ప్రేమ్‌రాజ్, భూర్కుంట సతీష్, దర్శన్, మోహన్‌రావు, రాములు, వేణుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేతో కలిసి నామపత్రాలు దాఖలు చేస్తున్న అనురాధ



ఎమ్మెల్యేతో సంక్షేమ సంఘం సభ్యులు

కాలనీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

కాటేదాన్: కొత్త సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ మైలార్‌దేవుపల్లి డివిజన్ భవానీకాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని వేర్వేరుగా కలిసి విన్నవించారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సంక్షేమ సంఘం సభ్యులు బస్తీల సమస్యలను వివరించారు. ఆయా సమస్యలు పరిష్కరించి కాలనీ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు వేము వందనం, ప్రతినిధులు నరసింహ, షేక్ మహబూబ్‌బాషా, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్య సంరక్షణ

కాటేదాన్: వ్యాయామంతో ఆరోగ్య సంరక్షణ సాధ్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మైలార్‌దేవుపల్లి ఠాణా ముందు ఏర్పాటు చూసిన ఓ వ్యాయామశాలను ఆయన ప్రారంభించారు. యువకులు వ్యాయామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆరోగ్యంగా ఉంటూ దేశ సేవకు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు, వ్యాయామశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 14829 80085 53002 80087 09756
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 9908016959
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8008001785 9652535305 7995564231
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

నగరంలోని జేఎన్‌టీయూహెచ్ అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న ఒక ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులపై సర్వే చేయగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.

చరవాణిని తరగతిలో వినియోగించారా?
- ఎ. వినియోగించిన వారు: 60శాతం
- బి. వినియోగించలేదు: 30శాతం
- సి. అప్పుడప్పుడు వినియోగిస్తాను: 10శాతం

ఎప్పుడెప్పుడు చరవాణి వినియోగిస్తారు?
- ఎ. ఖాళీగా ఉండి బోర్ కొట్టినప్పుడు: 60 శాతం
- బి. కాలక్షేపం కోసం: 20శాతం
- సి. అవసరమైనప్పుడే: 20శాతం

చరవాణుల్లో నెట్ వినియోగం
- ఎ. వినియోగించే వారు: 72శాతం
- బి. నెట్ సౌకర్యం లేదు: 28శాతం

చదువులపైనా తీవ్ర ప్రభావమంటున్న నిపుణులు

విద్యార్థులు.. చరవాణులకు బందీలు!



- ఎప్పుడూ ఆన్‌లైన్‌లోనే..
- తరగతి గదినుంచే సంక్షిప్త సందేశాలు
- వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లోనే నిత్యం నిమగ్నం

ఈనాడు, హైదరాబాద్

చాలామంది విద్యార్థులు చరవాణులను అతిగా వినియోగిస్తూ వాటికి బందీలుగా మారుతున్నారు. విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. తరగతి గదుల్లో ఉండి కూడా కొందరు సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నారు. డిగ్రీ, పీజీ విదార్థుల్లో 70 నుంచి 80శాతం మంది చేతుల్లో చరవాణులు ఉంటున్నట్లు సమాచారం. వీరిలో సగంమంది నిత్యం వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటున్నారు. కొందరైతే వీడియో గేమ్‌లు ఆడుతూ, చిత్రాలు చూస్తూ, పాటలు వింటూ గడుపుతున్నారు. చరవాణుల వినియోగానికి అలవాటుపడి చదువుపై శ్రద్ధ పెట్టట్లేదని వారి తల్లిదండ్రులే మానసిక నిపుణులకు వివరిస్తున్నారు. ఈ రుగ్మతనుంచి తమ పిల్లలను ఎలా బయటపడేయాలని అడుగుతున్నారు. మానసిక నిపుణుల వద్దకు వస్తున్న కేసుల్లో ఈ తరహా ఎక్కువగా ఉంటున్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి.

నిత్యం చాటింగ్‌ల్లోనే..



తరగతి గదిలో ఉన్నప్పుడు చాలామంది విద్యార్థులు పుస్తకాలు పెట్టుకొనే బల్లల కింద చరవాణులు పెట్టుకొని సంక్షిప్త సందేశాలు, వాట్సాప్‌లలో చిత్రాలు పంపింస్తున్నట్లు అధ్యాపకులు గుర్తిస్తున్నారు. కొందరు అధ్యాపకులు ఇలాంటి వారిని తరగతి గదినుంచి బయటకు పంపిస్తున్నారు. మరికొందరు ఏవీ పట్టించుకోకుండా బోధన పూర్తి చేసి వెళ్లిపోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. విధుల్లో ఉన్న అధ్యాపకులు చరవాణులను వినియోగించకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకుంటున్నాయి. విద్యార్థుల విషయంలో కూడా ఆయా విద్యాసంస్థలు చరవాణుల వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నిబంధనలను చాలామంది విద్యార్థులు పెద్దగా పట్టించుకోవట్లేదనే ఆరోపణలున్నాయి.

ఓ సంస్థ అధ్యయనం ప్రకారం...

● పట్టణాలు, నగరాల్లో డిగ్రీ, పీజీ విద్యార్థులు 80 శాతం మంది చరవాణులను విపరీతంగా వినియోగిస్తున్నారు. ● గ్రామీణప్రాంతాల్లో విద్యార్థులు 50 నుంచి 60 శాతం ఉపయోగిస్తున్నారు. ● కొందరు తిండితిప్పలు మానేసి అదేపనిగా ఆన్‌లైన్‌లో ఉంటున్నారు. ● సెల్ఫీలు తీసి సామాజిక మాధ్యమాల ద్వారా పంపించడం కొందరికి అలవాటుగా మారింది. ● వీడియో గేమ్‌లు ఆడుతూ, చాటింగ్ చేస్తూ, చిత్రాలు చూస్తూ ఎక్కువ సమయం గడపడం చేస్తున్నారు. ● ఒంటరితనంతో ఉన్న వారు మరింత ఎక్కువగా చరవాణులకు దగ్గరవుతున్నారు.



ఇలాగైతే భవిష్యత్తు అంధకారం

విద్యార్థులకు ప్రతిక్షణం ఎంతో విలువైనది. దీనిని వృథా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుంది. చరవాణులతో అధిక సమయం గడిపితే వచ్చే నష్టాన్ని కుటుంబ సభ్యులు వివరించాలి. రూ.కోట్లు వెచ్చించినా దొరకనిది సమయం అనే విషయాన్ని పిల్లలకు తెలియజెప్పాలి. కాలాన్ని ఎలా వినియోగించాలనేది విద్యార్థులే ఒక ప్రణాళికను తయారుచేసుకోవాలి. అది అమలవుతోందా? లేదా? అనేది రోజూ పరిశీలించుకోవాలి. తల్లిదండ్రులు చరవాణులను పిల్లల ఎదురుగా ఎక్కువగా వినియోగించకూడదు. ఎక్కువ సమయం కుటుంబ సభ్యులందరూ గడిపేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి.

–సుధీర్‌కుమార్, మానసిక వికాస నిపుణుడు

నష్టాలు ఇవీ..

- కళ్లపై విపరీతమైన ఒత్తిడి పెరిగి చూపు సమస్యలు రావచ్చు.
- నిత్యం చాటింగ్ చేస్తే వేళ్ల నొప్పులతో బాధపడాల్సివస్తుంది కొంతకాలానికి వేళ్లు పట్టుతప్పుతాయి.
- పాటలు వింటూ వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటుచేసుకుంటాయి.
- తరగతి గదుల్లో చెప్పే పాఠాలపై ఏకాగ్రత పెట్టలేరు.
- విలువైన సమయం వృథా అవుతుంది. భవిష్యత్తుపై ఈ ప్రభావం పడుతుంది.
- ఆశయ సాధనకు ఆమడదూరంలో ఉండిపోతారు. పాఠ్యాంశాలపై ఏకాగ్రత కొరవడుతుంది.
- బంధువులు, తల్లిదండ్రులతో సంబంధాలు సన్నగిల్లుతాయి.

సూచనలు ఇవీ..

- విద్యార్థులకు అవసరమైతే తప్ప చరవాణులను కొనివ్వవద్దు.
- నెట్ సౌకర్యం..కుటుంబ యజమాని చరవాణికి మాత్రమే ఉండేలా చూసుకోవాలి.
- పిల్లలు ఎంత సమయం దేనికి కేటాయిస్తున్నారో తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలి.
- విలువైన సమయం వృథాచేస్తే లక్ష్యసాధనకు దూరమవుతారనే విషయాన్ని వారికి తల్లిదండ్రులే వివరించాలి.
- ఎక్కువ సమయం చరవాణులతో గడిపేవారిని దీనినుంచి క్రమంగా బయటకు వచ్చేలా చేయాలి. రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే వినియోగించేలా ప్రణాళిక రూపొందించి అమలుచేసేలా చూడాలి.
- తరగతి గదుల్లో చరవాణి వినియోగించవద్దని వివరించాలి.
- పిల్లలను ఒంటరిగా ఉంచవద్దు. కుటుంబసభ్యులు వారికి సన్నిహితంగా ఉండాలి.





జ్యోతి వెలిగిస్తున్న సీపీ శ్రీనివాసరావు

అగ్రగామిగా హైదరాబాద్ పోలీసు

నగర పోలీస్ కమిషనర్ వి.వి.శ్రీనివాస్‌రావు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: దేశంలోని ముఖ్యనగరాల్లో హైదరాబాద్ పోలీస్ నంబర్‌వన్ అని నగర పోలీస్ కమిషనర్ వి.వి.శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. త్వరలో పోలీస్ కానిస్టేబుల్ నియామకాల ప్రకటన రానున్న నేపథ్యంలో తూర్పుమండలం పోలీసుల ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ప్రీ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్‌కు మంగళవారం శ్రీకారం చుట్టారు. కోఠిలోని ఉస్మానియా వైద్య కళాశాల (ఓఎంసీ) ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి నగర సీపీ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై తూర్పుమండలం డీసీపీ శశిధర్‌రాజు, అదనపు డీసీపీ టి.గోవింద్‌రెడ్డి తదితరులతో కలిసి శిక్షణ శిబిరాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ వృత్తి, ఉద్యోగంలో లేని సంతృప్తి, గుర్తింపు, పోలీస్ వృత్తిలో ఉందన్నారు. త్వరలో హైదరాబాద్ పోలీస్ విభాగంలో సుమారు 3 వేలకుపైగా కానిస్టేబుల్ నియామకాలకు ప్రకటన రాబోతున్న నేపథ్యంలో యువతకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీసీపీ శశిధర్ రాజు మాట్లాడుతూ యువకులకు కోఠిలోని ఆంధ్రా బ్యాంక్ చౌరస్తాలోని కోఠి బస్ టర్మినల్, అమ్మాయిలకు కోఠి మహిళా కళాశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏసీపీలు చక్రవర్తి, నర్సయ్య, శివభాస్కర్, పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బందితోపాటు ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.అరుణారామయ్య, శిక్షణ సంస్థ డైరక్టర్ భాగ్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశయం నెరవేరాలంటే మనస్ఫూర్తిగా కృషి చేయాలి

– ఎస్మా, మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా



కార్యక్రమంలో మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా

మహేశ్వరం, న్యూస్‌టుడే: ఏదైనా ఆశయం నెరవేర్చుకోవాలంటే మనం చేసే ప్రతి పనిని మనస్ఫూర్తిగా చేస్తే తప్పకుండా విజయం సొంతమవుతుందని మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా అన్నారు. మహేశ్వరం మండలం తుక్కుగూడలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. . పాఠశాల విద్యార్థులతో మమేకమవడం ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. తన చిన్నతనంలో తమ కుటుంబం ఎంతో కష్టపడిందని, తనకు ఆడుకోవడానికి అవసరమైన బొమ్మలు కొనుగోలు చేయడానికి డబ్బులు కూడా ఉండేవి కాదని, సొంతంగా బొమ్మలు తయారు చేసుకొని ఆడుకొనే వాళ్లమని తెలిపారు. ప్రిన్సిపల్ సుబ్బారావు, విజయ్‌బాబు, సంపూర్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉస్మాన్‌గంజ్ రోడ్డులో మంగళవారం ఫుట్‌పాత్ ఆక్రమణలను బల్దియా సిబ్బంది తొలగించారు. ఆ వ్యర్థాలను అలాగే వదిలేయడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.

రైతు సోదరులకు విజ్ఞప్తి
కొత్తగా డైరీఫామ్, గొర్రెలు, మేకలు, దేశీకోళ్ళ (నాటుకోళ్ళు) ఫారమ్‌లు పెట్టదలిచే వారికి ప్లానింగ్ మేలైన గడ్డి విత్తనాలు, దేశీకోడిపిల్లలు, బ్యాంక్‌లోన్ కు సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా ఇవ్వబడును.
సం॥ 9848489936

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

FOR SALE

15 Lakh Monthly Business, National Brand Beauty Saloon for Sale in Hyderabad. Please Contact: 9985892844

HOME NEEDS

PEST CONTROL

Golden Pest Control Termit TRMT-2B/R 2,000/- 3B/R-2500/- 10 Yrs Guarantee. Cockroach Bite TRMT. Ph: 9618034224/ 9676211260

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీహనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీమండే T.R.శాస్త్రిగారు ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ హనుమాన్ ఉపాసకులు గత 30సం॥గా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తు శాస్త్రోక్తముగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం, ఆరోగ్యం, ప్రేమ వివాహం, స్త్రీ, పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారము తెలుపగలరు. ప్లాట్ నెం॥ 203, కింగ్స్ రెసిడెన్సీ, Opp: వెంకటేశ్వర స్వామి గుడి, శ్రీనగర్ కాలనీ ✆ 040-48541004/ 8296664051

REAL ESTATE

PLOT FOR SALE

గ్రా॥ రుద్రారం (మం॥) పటాన్‌చెరు (జిల్లా) సంగారెడ్డిలో సాయినత్ గార్డెన్ (GPR) & సాయిపార్థ రుద్రారంలో ప్లాట్లు కొనబడును Ph: 9618833107, 8897616054



JOBS

WANTED JOB

శుభకార్యములు/ అపకార్యములు చేయుటకు పురోహితులు కావలెను. 7995506387.

SECURITY GUARDS

మియాపూర్, బాచుపల్లి, బొల్లారం, లింగంపల్లి, కొండాపూర్ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీగార్డ్స్, లేడీగార్డ్స్ కావలెను. జీతం: 10,000 - 15,000 ✆ 040-23041597, 9346306827, 8008663999.

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 372/- చిల్లర ధర రూ॥ 4.30 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 48/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

BUSINESS OFFER

Wanted Funds for a Civil Engineer & Builder urgently for Construction work. Repayment will be within 1 year time upto 10 lakhs.✆ 9160750057.

E-Book Projects & Call Centre Projects with Minimum 10 Systems are available for Outsourcing. Contact: 9652438681.

CABINDIANS కు Vendor గా మారి ప్రతినెల అపరిమిత ఆదాయం సంపాదించండి. T & C Apply ఫోన్: 8978857816/ 17.

జిల్లాల వారిగా "Clean" కంపెనీస్ నాప్కిన్స్ (Napkins) శాంపిల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం. ఇంటర్నేషనల్ పార్టీస్ Call: 8099089989/ 8008686993

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 97039 43094.(నోఛార్జెస్)

మీ ఇంట్లోనే క్యాండిల్స్ తయారుచేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయారుచేసిన క్యాండిల్స్ మేమే కొంటాము. శిక్షణ ఫీజు 500/- ✆ 9618775639

PACKERS & MOVERS

SAILAXMI PACKERS & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

Sri Sai Borewells 4' 1/2"- 800 and 6' 1/2"- 1800 Fts Drilling, Flushing Cont: Ravinder Reddy Ph: 9949952772, 9491789772

Sri Sujala Borewells: 6 1/2, 2000 Ft, 4 1/2, 600 Ft Drilling, Flushing & Rebore with Latest Technology ✆ 9948318666/ 9948329666

BEAUTY PERSONAL CARE

WANTED

Beauticians (F) For Ladies Beauty Parlour, Exp: Min 4 Years, Posts: 10, Hair Dressers-2 no's, Working At KPHB, Sal: 10K- 20 K , ✆ 9912033339.

HEALTH CARE

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసుల పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషధం నరాలకు శక్తి కలిగించి దృఢత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200

YOGA & MEDITATION

వ్యాస బెంగళూరు అనుబంధంతో యోగా ఇన్‌స్ట్రక్టర్స్ కోర్సు (YIC) జనవరి 7న 6వ బ్యాచ్ ప్రారంభమవుతుంది. సంప్ర: 9394460982/ 9440220644.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

Om Swasthik White Ants & Woodbores Tremt. 10 Yrs Guarantee. Cockroach Gel & Spray Tremt. Rs. 499/- ✆ 9542212700, 9542212800.

Pest Master India (Bayer Network Partner & ISI Certified) Call: 9959599888 for Pest Control Services (Termite, Cockroach etc.).

K.S. పెస్ట్ కంట్రోల్ టెర్మైట్ 2B/R 1800, 3B/R 2300/- 10 సం॥లు గ్యారంటీ. చెదలు, బొద్దింకలు, బల్లులు, దోమల నుండి విముక్తి పొందండి. స్ప్రే జెల్ 450/-. 8074500886 /8686101598.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I R Kushal Resident of H.No:16-10-27/9, 63/2RT, Flat No:101, Municipal Colony, Malakpet, Hyd. Changed my Name as R KUSHAL SAI

LOST

I, T.Sirisha W/o D.Rajesh on 27/12/17 Lost My Bag Which Contain Sale Deed Document (No:10359/2003) While Travelling in the Bus from Erragadda to Chandanagar If anybody found Pls Cont: 9866405164

I, Adari Rama Karthik S/o: Rajababu Adari Lost My Passport (No: M7408362) While My Journey, If Anybody Found Pls Contact: ✆ 9043032415

REAL ESTATE

FLAT FOR SALE

Hi-Tech City GHMC Approved. Ready to Occupy 3 BHK Flats for Sale in Kakitya Hills Nr.Jubilee Hills ✆ 9848612224/ 9966688227

HOUSE FOR SALE

Indp 22,50,000/- Near Hayathnagar Gated Comm. with All Developments Loans HMDA, LRS R. Laxmareddy. ✆ 9290009902/ 9441091936/ 9000139851

Indp 30 Lack & Duplex Houses HMDA on Hayathnagar H/W Gated Comm with All Developments Loans B. Bheemreddy. ✆ 8885060742/ 9700974808

PLOT FOR SALE

Appa Junction @ Chevella, Residential Zone Low Cost, Fruit Plantation, Malabar Trees, Model Farm House, Farm Plots. Ph: 9849096826.

Adibatla ITIR Zone HMDA Approved Plots close to TCS, CTS, ORR Junction. Fully developed. Spot Regd. Loans ✆ 9618882020.

DTCP Approved 147, 200, 267 (Sq.Yds) Sandalwood Plots @ Shad Nagar, Swarga Seema Sandal Wood Farm (P) Ltd., ✆ 9849012500

Krishnareddypet, sultanpur Commercial Plot Outer Ring Road face 1500/ 1000 (Sq.Yds) Prime Location for Malls/ Petrol Pumps/ Restaurants etc. ✆ 9030033207.

Vizag Dorathota (In Vicinity of Anandapuram & Bheemili) VUDA Plots in Gated Community, Bank Loan avble. ✆ 8367626789.

Mount Opera Valley @ 4999/- Per Sq.Yd 33' Roads, 25 Mts Drive from L.B.Nagar, 1/2 Km from Main Road Near Ramoji Film City, Outer Ring Road & Hayathnagar Near Adibatla, TCS & Cognizant. Spot Registration. ✆ 9133447694.

Adibatla HMDA ప్లాట్లు సాగర్ హైవే TCS, వండర్‌లా పార్కు BDL దగ్గరలో All Dev. రెడీ టు కన్‌స్ట్రక్షన్, స్పాట్ రిజి॥ లోన్ సౌకర్యం. ✆ 9866227875.

శంషాబాద్‌కు దగ్గర 200 చ॥గ॥ ప్లాటు 3,00,000/- మాత్రమే "EMI 30x7000" RTC Bus రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్. M.S. ఎస్టేట్ ✆ 9949190981

" ఆదిభట్ల " అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతం TCS, ORR, WONDERLA RR Dist Near కలెక్టరేట్ Indo UK Hospital కు దగ్గరలో HMDA Open ప్లాట్స్ ✆ 9059336139

యాదగిరిగుట్ట వరంగల్‌హైవే @ వంగపల్లి J.S.R గ్రూప్ సమీపంలో హైవే ఫేసింగ్‌కు 8 వెంచర్‌లలో ప్లాట్లు కలవు. రిజి॥ + రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. సంప్ర॥ 9440697029

యాదాద్రి సురేంద్రపురి వెనక 1Km, యాదాద్రి టెంపుల్‌కి 2Km, యాదాద్రి MMTS కి 1Km & WGL హైవేకి 0.5Km గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్ గ॥ రూ॥ 3999/- ✆ 9949973873

ఆదిభట్ల HMDA అప్రూవ్డ్ మెగా వెంచర్, అండర్‌గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ, క్లబ్‌హౌస్, అన్ని Dev's, Nr. TCS, BDL, ORR, వండర్ లా, 70% లోన్. స్పాట్ రిజి॥. ✆ 9603444402

రాజేంద్రనగర్ రింగురోడ్ (హిమాయత్‌సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్ల దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు) స్పాట్ రిజి॥ ★ సైట్ విజిట్ ఫ్రీ ★ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ Maathru Bhoomi Housing Pvt Ltd. 8374445619

ఇల్లు కట్టుకోవడానికి 60గ॥ 69వేలకే Nr.ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr.సువర్ణభూమి 70% కే రిజి.& మిగతా లోన్ ఆఫర్ 9 కస్టమర్లకు ✆ 9542877779

షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే (నెలకు 5 వేలు EMI) ★ ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ ★ Mathrubhoomi Housing Pvt. Ltd., ✆ 8185936389

వరంగల్‌హైవే ఫేసింగ్ LP.No: 96/2016 గేటెడ్ లేఅవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు సంప్ర॥ 7702113618.

మంగళగిరి నుండి రాజధాని వైపు గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ప్లాట్లు, విల్లాలు, LEPL వారి సౌజన్యంతో శ్రీసిటీ ఫేజ్ -1,2,3, లోన్ సౌకర్యం, శ్రీసాయిప్రగతి ఇన్‌ఫ్రా & డెవలపర్స్ లి. ✆ 99661 49858.

గృహ నిర్మాణానికి అనుకూలం 99 వేలకే 100 చ॥గ॥ ప్లాటు Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే రిజి॥ & 50% వాయిదాలు. ఆఫర్ 7 కస్టమర్లకు Ph: 9542967615

కేవలం రూ: 2,99,000/- లకే 150 చ॥గ॥ ఐటిస్థలం శ్రీగంధం, మలబార్, వేప, ఎర్రచందనం ప్లాంటేషన్‌తో (రామోజీఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ టౌన్‌లో 9948078062, 9989832727

విజయవాడ కేసర టోల్‌గేట్ దగ్గర గ॥ 1900/- ★ ఇబ్రహీంపట్నం - ఫెర్రీ దగ్గర CRDA గ॥ 9000/- ఇన్‌స్టాల్‌మెంట్‌లో ★ మంగళగిరి టెక్నోటవర్స్ వెనుక CRDA గ॥ 10,000/- రూ॥ ✆ 95333 45555.

300 గజాల ఓపెన్ ప్లాట్స్, ఉప్పల్ నుండి 8Km, హైవే ప్రక్కన, పడమటి సాయిగూడలో అమ్మకమునకు కలదు. Mr. గౌడ్ ✆ 8897888999/ 9440901399

WANTED

Required 8000 Sft to 20,000 Sft, Constructed Building for a reputed Group of School Organisation in and around Jubilee Hills, Srinagar Colony, Yousufguda, Sanjeev Reddy Nagar, Ameerpet, Banjara Hills, Kukatpally, Nizampet, Miyapur, Madapur, Gachibowli. ✆ 8897910707.

TO-LET

COMMERCIAL

1000- 7500Sft Godown Avail with Industrial Flooring & 5 Acers land, 100 HP Power, 24Hrs Water, Near Autonagar, Free Zone. ✆ 9603636363

JOBS

Part/Full Time Home Based On/Offline, DataEntry, Ad-Posting, Copy-Paste, SMS Send, Form Filling, Page Type Convert to Words, No Target, Earn:25-40K. 6Y.Old Govt.Reg. Co. AN ISO:9001-2015 Certified Co, Daily/Weekly Pay. Free Trng.& 9502750123/ 7095750123/ 040-42000192/ 94.

Job @ Hyd. Delhi Based M.N.C. Req. Trainee Managers, Qly: 10th, Inter, Degree & Above Earn: 10,000/- - 15,000/- Free Training + Hostel. ✆ 9246222604

Required (Graduate - U.Graduate) Boys & Girls For Vacancies Of Supervisor, Checker, Loader Driver Position. Direct Joining, Good Salary Incentive. Stay Food Insurance. Call: 7550663199

Ameerpet: Female Telecallers Food & Accmd. Free Fix Sal + Inc. F.No.5, 1st Flr, Khemson Aprts, Beside Shesha Mahal Theatre Ameerpet. 9959151789

Wanted Delivery & Pickup Exe (P/Full) (Kukatpally, Patancheru, RTC 'X' Rd, Amberpet, Mehdipatnam, Rajendernagar) Operation Manager, Piago Drivers with Licence for Ondot Courier ✆ 9848019269/ 040-66306006

Earn Extra Income! Daily 2-3 Hrs using Simple Tools. Training &Support Provided. Interested Message Name & Age ✆ 7794914426

Gachibowli wanted Sales Managers, Executives Good Looking Female for a Reputed Real Estate Company 15K Sal + Incentives ✆ 8519957172

OASIS Govt Regd.Co. Direct Job Urgently Reqd. Office Staff/ Manager M/F Age: 18-28 Q: 10-PG. Income: 12,500- 25,500 + Hostel 7207774778/ 040- 23344919

Wanted Boys & Gents work for Pest Control Technician City' area Riding & Writing. Rs 9000/- + B.Pass. 9hrs Duty ✆ 9652702424, 9553600120

Wanted MBA Freshers, Coral Draw Designers, Marketing Executives for a Pvt. Ltd Company at Nacharam. Contact: 8008002265

Wanted Survey Executes Male & Female Team Leaders (Male & Female) Qly: Degree and above Office @ Srinagar Colony. ✆ 9550626803/ 7703286788

Wanted SBI, HDFC Credit Card Collection Executives. Area: Ameerpet, Kukatpally, Mehdipatnam. ✆ 9948339259, 9346607856.

Wanted Veg Cook And Domestic Help (Male/ Female Or Couple) In Banjara Hills. Contact: 9160111105, 9160180000.

Management Trainees for e-commerce Co., Training Period: 8 months in e-commerce management. Call: 8008831019.

DTH Technicians and System Operators (Female) Required. Send your Resumes: alpha_kiran@yahoo.com. Whatsapp ✆ 9676929505

Wanted Cashier for New HP Petrol Bunk Fattulaguda, Bandlaguda, Nagole Opp: Rajiv Swagruha. Apts Cell: 9246540603

Wanted Female Telecallers & Marketing Executives Sal: 8K-12K + Incentives @ Himayat Nagar ✆ 7780156640/ 8886236436

Wanted Telecallers Freshers & Exp. Marketing & Area Survay Executive Pick Up Boys @ Malkajgiri Ph: 9618045067

Wanted 50 Document Pickup Executive & 15 Female Telecallers Sales, No Targets Ph: 8328008061, 9505186636

Wanted Jr. Advocates and Computer Operator for Advocates Office at Ramkoti. For details Cont: 9849361096, 9290781142.

Wanted Urgently Marketing Executive, Intermediate Telugu Speaking with English and Ready to Visit Districts for an Aviation (Airline Academy) Contact: 9908924442/ 9949151011

Wanted DME For Production Supervisor, Clerk Cum Computer Operator with Two Wheeler, Tool & DIE Maker NTTF, ITI Electrician & ITI Fitter, Driver For Goods Auto/ Tata ACE at Erragadda. Also Driver for MD Car at Banjara Hills. Walk in Interview: 11AM-4PM, Auric Engineering, Next to ECE Industries, Erragadda, Moti Nagar Road. ✆ 8639043574/ 9866028060/ 9133869101 E-Mail: auricengg@hotmail.com

Required Collection Executives, Tellecallers Urgently (DRA Certified or Non DRA) to work NBFS Reach us on 8143708066/ 9966000012.

Wanted Telecallers Fre/ Exp, Good Sal & Inctv. Spot Joining @ Thirumalagiri, Sec-bad. Ph: 9912909159/ 8686474132

Wanted Exp. Male Computer Operator to Work at ECIL Area Pref. From Local Area Contact: 9866270709.

Wanted Executive for Internet Centre & Online Services in KPHB with Computer Knowledge, Work Time 8.30 to 3pm / 3 to 9pm Sal:7500/- ✆ 9393583197

Reputed Tiles Company Required Sales Manager, Account Manager (ICWA) CA Gowdown Operater Showroom, Sales Executives. Qly: Degree Hindi & English must. ✆ 9966252220/ 8309289292

ఆఫీస్ బాయ్ వెంటనే కావలెను. జీ. 10 వేలు. బైక్, లైసెన్స్ వుంటే పెట్రోల్ అలవెన్స్ అదనం. 2 సం॥ Exp. ఇంటర్ (పాస్/ఫెయిల్). వయస్సు 30లోపు, సోమాజిగూడ. ఫో: 9133386507

UBER BIKE TAXI: మీ 2-వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

వంట మాస్టర్ 300 మంది, పది సంవత్సరముల అనుభవము, వయసు: 30+ మంచి జీతము+ వసతి+ భోజనము, గోల్డ్‌ఫిష్ ఆశ్రమం సైదాబాద్. ✆ 9248445590/ 1/3

సువర్ణవకాశం మీరు VRS/ రిటైర్డ్ అయ్యి బోర్ ఫీలౌతున్నారా? మరలా మేనేజర్‌గా పనిచేస్తూ నెలకు అధిక సంపాదన కొరకు 35 సం॥పై బడిన స్త్రీ/పు అంకితులు, DGM. Ph:9000184542

DSNR డైరెక్ట్ జాబ్ వెంటనే కావలెను. కాల్ సెంటర్, కస్టమర్ కేర్, టెలికాలర్స్, డేటా ఎంట్రీ, M/F జీ: 8-15k Q: SSC-PG, కోఆర్డినేటర్ లేన్ ✆ 9390055414

ఉ॥8 నుండి సా॥8 గం॥ల వరకు డోర్ To డోర్ మార్కెటింగ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. Q:10th+, A:18-30 yrs, ఫిక్సిడ్ సాలరీ 10,000/- + ఇన్సెంటివ్స్, మియాపూర్ ✆ 9030095027

యాదాద్రి 4&6లైన్ రోడ్డు ఫేసింగ్ YTDA & HMDA వెంచర్లో మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమిషన్ +ఇన్సెంటివ్స్ కలవు. ✆ 8332933333.

అగర్‌బత్తి/ ఫ్లోరిడా/ టికిలీ ప్యాకింగ్‌చేస్తూ రోజు రూ॥3100/- స్త్రీ/పు॥, సంపాదించుకోవచ్చు (హోంఅడ్రస్) ధన్వి నాంపల్లి ✆ 9030444383, 9704086431.

అర్జెంటుగా డైరెక్ట్ (తెలుగు) మాట్లాడే కాల్‌సెంటర్ M/F స్టాఫ్, DSNR, ఉప్పల్, సికింద్రాబాద్, అబిడ్స్, Ecil, KP, MP, B.హిల్స్, D/N జీ: 14-25K Q: 10th-P.G. ✆ 7032473870.

జూబ్లీహిల్స్, బేగంపేట్ మరియు తార్నాక ఏరియాలలోని ప్రముఖ ఆఫీసులలో పనిచేయుటకు అనుభవం కలిగిన హౌస్‌కీపింగ్ బాయ్స్/ ఆయాలు వెంటనే కావలెను. ✆ 9666111048.

EEE ఇంజనీర్స్ వెంటనే కావలెను. 3సం॥ Exp, కూకట్‌పల్లి ఏరియావారికి ప్రాధాన్యత. సూపర్‌వైజర్స్ 2సం॥ అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 9966620387 / 9912122156

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2 సం॥ల అనుభవం, జంట నగరాలలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్‌లు పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, అమీర్‌పేట్. ✆ 7995599940

గనెట్ రాయి కొట్టుటకు మాదాపూర్ & కొండాపూర్ ఏరియాలో చాలా మంది పనివారు కావలెను. ఏరోజు పేమెంట్ ఆరోజు ఇవ్వబడును. ఇంట్రస్ట్ ఉన్నవారు ✆ 7036630673.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్ని, పిల్లలను చూసుకోవడాన్ని 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

KPHB బాలానగర్ ఏరియాలలో డెలివరీ చేయుటకు కొరియర్ స్టాఫ్ కావలెను. 2 వీలర్ Must Salary 10K+ పెట్రోల్ అలవెన్స్ Cont: 9030411877

పెద్దవారికి సేవచేయుటకు ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+ భోజనం+ వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్పర్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ: 8000-16500/- + బోనస్. 7799087387/ 9966310431

సబ్ కాంట్రాక్టర్స్ కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి రోడ్ ప్రోజెక్ట్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కల్గిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

ECIL లో ప్రముఖ కన్సల్టెన్సీలో పనిచేయడానికి (Female) టెలికాలర్స్ కావలెను జీతం: 8000-15000 + ఇన్సెంటివ్స్. ✆ 9573692991/ 7997136462

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ M/F కావలెను. జీతం+ కమీషన్ కలవు. ఫోన్: 9290826832

అర్జంటుగా కావలెను. సివిల్ కాంట్రాక్టర్స్, RCC కాంట్రాక్టర్స్, స్టీల్ వాటర్ ప్రూఫర్స్, ప్లంబర్స్, పెయింటర్స్ Sr. ఎలక్ట్రీషియన్స్ Cont: మోడీ బిల్డర్స్- 7093280937.

అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్ ఖైరతాబాద్ (ఫ్రాంచైజ్ బిజినెస్) లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, డెలివరీ బాయ్స్ కావలెను 2వీలర్ (Activa) Must. భోజనం + ఫోన్ బిల్లు, బండి మెయింటెనెన్స్ ఇవ్వబడును ✆ 8008987341



EENADU CLASSIFIEDS

JOBS

జీడిమెట్ల మెస్‌లో పనిచేయుటకు అసిస్టెంట్ మాస్టర్లు, సప్లయర్స్, క్లీనింగ్ బాయ్స్ కావలెను. జీతం+ వసతి కలదు. ఫోన్: 9000140140, 8008140140.

వెల్లంకి ఫుడ్స్‌లో పనిచేయుటకు డెలివరి బాయ్స్ కావలెను. (2 వీలర్స్, లైసెన్స్ తప్పనిసరి) అమీర్‌పేట్ & మాదాపూర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యం. సంప్ర: 9652521951.

హబ్సిగూడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ & ఏజెంట్స్ (M/F) కావలెను. జీతం+ కమీషన్. Ph: 9948683189

L.B నగర్‌లో గల KPR ఫ్యామిలీ రెస్టారెంట్‌కు పాసింజర్స్ స్టివార్డ్స్ కెప్టెన్స్ మరియు హౌస్ కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. ✆ 9640140430, 8142754356

మియాపూర్, IDA బొల్లారంలోని ప్రముఖ ఫార్మాకంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం: 8500/- + ESI & PF, 8 గం॥ డ్యూటీ. ✆ 9666111048

Wanted: ITC బిస్కెట్/చిప్స్, FMCG సేల్స్‌మెన్స్ మరియు సూపర్‌వైజర్స్, ఆటోడ్రైవర్స్ కావలెను. మంచిజీతం. సికింద్రాబాద్. ✆ 9949499142/ 7674084488.

రామోజీఫిల్మ్‌సిటి ఏరియాలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. మంచి జీతం, బోనస్ +ESI, PF. Ph: 9840320700/ 8919858582

ఆపరేటర్స్, ల్యాబ్‌బాయ్స్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. Q: 7th - డిగ్రీ. జీతం: 9,000 నుండి 16,000/- రూం, భోజన సౌకర్యము కలదు. Ph: 8465005382.

బోడుప్పల్‌లో హస్పిటల్‌లో పనిచేయుటకు అకౌంటెంట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. Qul: Degree. ✆ 8142187102, 9908999992.

Welders/ Welding Asst. కావలెను. ఓల్డ్ అల్వాల్ సూర్యనగర్‌లో గల వెల్డింగ్ షాపులో పనిచేయుటకు కావలెను. ✆ 9160672023

తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్‌కై టెలికాలర్స్, డెటాఎంట్రీ, ఎకౌంటెంట్, రిసెప్షనిస్టు, కలెక్షన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్, సూపర్‌వైజర్స్ కావ॥ జీతం:8-18K ✆ 8978885987

MARKETING / SALES

MBA Freshers: Wanted MBA/ BBA (Marketing Freshers) Sal: 10K-15K. 2nd year MBA's for Part time. careers@bitetresearch.com, L.B.Nagar. 8309922724, 8309923773.

Jayalakshmi Motors. SML ISUZU Authorised Dealer Wanted Minimum 3 years Exp. "Marketing Executives" @ Hyderabad, Ranga Reddy & Medak Districts. Q: Any Degree & Above. ✆ 040-64586969, Send Your Resume to E-Mail: info@jayalakshmimotors.com

Wanted Marketing Executive. Minimum 2 Yrs Experience. 2 Wheeler Is Compulsory. Salary: Best In Industry. Location : Punjagutta.Contact : 040-42018181, 9948435839

HMDA అప్రూవ్డ్ వెంచర్స్‌లో ఓపెన్‌ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ (M/F) కా॥ను @ ఇన్నాపూర్, సుల్తాన్‌పూర్, తుక్కుగూడ, పోచారం. రామలింగారెడ్డి: 9573611677

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపనీ HMDA/ DTCP అప్రూవ్డ్ Plots వెంచర్స్‌లో (LP.No's) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 7287952591.

శివం ప్రాజెక్ట్ పై లిమిటెడ్ నందు కమీషన్‌పై పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, టీంలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి: 10 AM to 6 PM, 040-23815688/ 23815677.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 3సం॥ అనుభవం, 2 wheeler, కూకట్‌పల్లి ఏరియావారికి ప్రాధాన్యత. ✆ 9966620387 / 9912122156

FACULTY / TEACHERS

Wanted Experienced/ Trained Candidate to teach 6th to 10th English (Sal: 18K to 25K), Hindi (Sal: 15K to 20K) Subjects. Wanted Experienced Primary Teachers also. Contact: Sri Sairam High School, Main Road, V.V. Nagar, Borabanda. 040 - 65354338/ 7337385622.

Wanted Experienced/ Trained Candidates to Teach 6th to 10th English, Biology & Hindi Subjects, Wanted Experienced Primary Teachers Also, Contact: Sri Sai Ram High School, Main Road, V.V.Nagar, Borabanda. ✆ 040-65354338/ 7337385622

(PPTTC) PRE-PRIMARY Teacher Training Course. Regular/ Correspondence (Govt. of India Certification) Placements. ✆: Secunderabad 9866302527, Nallakunta 9391187818, Dilsukhnagar 9246206576, Chandanagar 9866302527.

Wanted Trained Teachers To Teach V. VII, Hindi. English III, V. Contact; RahmathNagarhigh School. Yousufguda ✆ 9160445600/ 9036405766

DRIVERS

Wanted Heavy Licence Drivers to Drive School Buses at Sanathnagar Area Interview on 3/01/2018 at 10 to 3 Noon Ph: 8885577227, 040-23700415

కారు డ్రైవర్లు వెంటనే కావలెను. జీ॥ 18-20 వేలు, ఓనర్ వద్ద ఆటోమేటిక్ లగ్జరీకార్లకు సిటీ, హైవేల్లో 8 సం॥ల అనుభవం. లైసెన్స్, 40 సం॥లోపు వయస్సు, సోమాజీగూడ, ఫో: 9133386531

డ్రైవర్‌కమ్ ఓనర్‌గా మహీంద్ర వెరిటో క్యాబ్‌ను అతి తక్కువ డౌన్ పేమెంటుతో కేవలం 20 నెలల్లో స్వంతం చేసుకునే అవకాశం. షరతులు వర్తిస్తాయి ✆ 40520197/ 7675909909

DCM, BOLERO వెహికల్స్ నడుపుటకు బ్యాడ్జి నెం., హెవిలైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాస్వెల్డింగ్, రోడ్‌నెం. 5, నాచారం. ✆ 7032999117

స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజి, నాదర్‌గుల్ అశోక్ లేల్యాండ్, స్వరాజ్‌మజ్దా బస్సులు నడుపుటకు హెవిలైసెన్సు, బ్యాడ్జినంబర్ గల డ్రైవర్లు కావలెను. IDPL, మెహిదీపట్నం, ECIL, రామంతాపూర్, JBS ప్రాంతముల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును, భోజనం, PF, ESI, సదుపాయములు కలవు Ph: 9392119522/ 9966631090

వ్యాలెట్ పార్కింగ్ డ్రైవర్లు కావలెను. కొండాపూర్‌లోని రెస్టారెంట్ కొరకు వ్యాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను జీతం + వసతి + భోజనం ✆ 9666934949

ACCOUNTING

Walk-in Accountants with Tally Exp: 2-5yrs for Advocates & Tax Consultants firm @ Mallapur, Manikonda Ph: 9848512879, 9542184777

B.Com/M.Com/ MBA as Accountants Without Exp. Sal:Upto 12,000/- Job Thru 45 Days Training for Details STPL,Tarnaka ✆ 98855 67344.

MEDICAL

FMS డెంటల్ హాస్పిటల్ యొక్క బ్రాంచెస్ నందు పనిచేయుటకు డెంటల్ అసిస్టెంట్స్ కావలెను. అర్హత: 10th పాస్. సంప్ర: 8885060770.

SECURITY GUARDS

Urg. Req. Sec. Guards, Sup's @ Santosh Nagar Vanasthalipuram Q: 7th to Degree T/Hindi Known. Sal. 10-12k ESI/PF ✆ 9515387534/ 8464879610

అర్జంట్‌గా సెక్యూరిటీగార్డ్స్ స్త్రీలు/ పురుషులు కావలెను. హాఫీజ్‌పేట్‌లో పనిచేయుటకు మంచిజీతం 20-45 సం॥లోపు 12 గం॥ 69996992/ 7675980499/ 7675980498.

DSF సంస్థ నందు కొండాపూర్, కర్మన్‌ఘాట్, అత్తాపూర్ & పంజాగుట్ట ప్రాంతాలల్లో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను. జీతం: 11 వేలు + PF + ESI ✆ 8019999636 (రత్నం)

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక టూర్: గోకర్ణ, శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, ముకాంబికా, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

మహారాష్ట్ర జ్యోతిర్లింగాల యాత్ర శిరిడి, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృష్ణేశ్వర్, ఔండానాగనాథ్, పర్లీవైద్యనాథ్ + 21 క్షేత్రాలు 8 రో॥ జనవరి 30న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, పళణి, 9 రో॥వ॥భో॥ 6300/- 3-1 & 22-1 ★ కాశి, గయ, ప్రయాగ, నైమిశారణ్యం, అయోధ్య వ॥భో॥ 6600/- 9 రో॥ 5-3 (నేపాల్ అదనం) సత్యసాయి టూరిజం 9618933189.

మహాశివరాత్రికి రామేశ్వరం యాత్ర, అరుణాచలగిరి ప్రదక్షిణ, త్రివేండ్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు + 30 క్షేత్రాలు, 10 రో॥, ఫిబ్రవరి 7న లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

శ్రీలంకశాంకరీదేవి 20/3,11/4 రూ32999/- సింగపూర్, మలేషియా 2/2, 26/3,15/4. రూ49,999/- నెపాల్ ముక్తినాద్ 25/3, 5/4 రూ22500 చార్‌ధామ్ 25/4, 7/5 ✆ 9849747093

శ్రీ మానస ట్రావెల్స్ 20/1 కాశి, వైద్యనాద్ 11 రో॥లు 9,000/-, 11/2 9 జ్యోతిర్లింగాలు 3 ద్వారకలు 15 రో॥లు 15,000/-, 3/3 నేపాల్ 11 రో॥లు 12,500. మే నెలలో ఆగ్రా, ఢిల్లి 10 రో॥లు 10,000/- సం॥ 9493609403

24 మార్చి, సోమనాథ్, ఉజ్జయిని 13రో॥ 26,000/- ★ Feb రాజస్థాన్‌యాత్ర 13రో॥ 24,500/- ★ 23 Jan గౌహతి, కామాఖ్య, గంగాసాగర్, కలకత్తా, షిల్లాంగ్ 12రో॥ 27,000/- @ రామకృష్ణ 9640683549 భవానిటూర్స్.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పలకలు నేర్పిన ఆదా పాఠం

నల్లకుంట ఫీవరాసుపత్రిలో సౌర పలకలు ఏర్పాటు చేయడంతో విద్యుత్తు ఛార్జీల భారం నెలకు రూ.50 వేలు తగ్గింది. 18 నెలల క్రితం వీటిని ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు రూ.9 లక్షల ప్రజాధనం ఆదా అయ్యింది.



ఈనాడు-ఈటీవీ తెలంగాణ
ముత్యాల ముగ్గు పోటీలో జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం.నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.



ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న రమణాచారి, సీఎస్ రావు, తదితరులు

సి.ఎస్.రావుది వైవిధ్యమైన వ్యక్తిత్వం

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: వైవిధ్యమైన వ్యక్తిత్వం సి.ఎస్.రావుది అని వక్తలు కొనియాడారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ప్రముఖ నాటక రచయిత సి.ఎస్.రావు సహస్రచంద్ర దర్శన మహోత్సవం సందర్భంగా ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి మాట్లాడుతూ.. 'ఊరుమ్మడి బతుకులు' సీఎస్‌రావుకు మంచి పేరు తెచ్చిపెట్టిందన్నారు. సీఎస్‌రావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. శాంతా బయోటెక్ అధినేత డాక్టర్ కె.ఐ.వరప్రసాదరెడ్డి సభను ప్రారంభించారు. ప్రముఖ సాహితీవేత్త డా.పాలకుర్తి మధుసూదనరావు, ప్రముఖ రచయిత డా.వి.కొండలరావు, ప్రముఖ రంగస్థల ప్రముఖ నటులు డా.దుగ్గిరాల సోమేశ్వరరావు, డా.వోలేటి పార్వతీశంలు అభినందనలు తెలిపారు. ప్రముఖ నాటక ప్రయోక్త డి.ఎస్.దీక్షిత్ సభాసమన్వయం చేశారు. కిన్నెర అధ్యక్షులు డా.ఆర్.ప్రభాకరరావు, కార్యదర్శి మద్దాళి రఘురామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రయోజకుడిగా మారడానికి దైనందిని దోహదం

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: మంచి పుస్తకాలు చదివే, దైనందిని రాసే అలవాటు ఉన్న వ్యక్తి ప్రయోజకుడుగా మారడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు డా.కేవీ రమణాచారి అన్నారు. మంగళవారం సాధన సాహితీస్రవంతి వారు రూపొందించి ప్రచురించిన అక్షరసేన దైనందినిని, పుస్తక నేస్తాలు కరదీపికలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభ సౌజన్యంతో కళాసుబ్బా రావుకళా వేదికలో జరిగింది. ముఖ్య అతిథి కేవీ రమణాచారి మాట్లాడుతూ విద్యార్థులు, యువజనులు తప్పనిసరిగా దైనందిని రాసే అలవాటు చేసుకోవాలన్నారు. ప్రముఖ కవి, రచయిత సుధామ అధ్యక్షత వహించారు. నిర్వహణ సంస్థ ముఖ్యులు నర్సింహాచార్య పర్యవేక్షణ చేశారు. కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో అతిథులు జయజయశంకర్ టీవీ ఛానల్ సీఈఓ డా.ఓలేటి పార్వతీశం, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి పాల్గొన్నారు.



దైనందినిని విడుదల చేస్తున్న కేవీ రమణాచారి తదితరులు

హత్య కేసులో మాజీ కానిస్టేబుల్‌కు జీవిత ఖైదు

కాచిగూడ, న్యూస్‌టుడే: రెండో భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన ఘటనలో మాజీ కానిస్టేబుల్‌కు జీవిత ఖైదు శిక్ష పడింది. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే బానావత్ వెంకటేశ్వర నాయక్ (44) ఆర్టీసీ కాచిగూడ బస్ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంకు చెందిన జమునారాణిని రెండో వివాహం చేసుకున్నాడు. అతను తరచూ విధులకు గైర్హాజరవుతుండడంతో 2003లో ఉద్యోగం నుంచి తొలగించారు. దీంతో అతను ఆటో నడిపేవాడు. గొడవల కారణంగా జమునారాణి బర్కత్‌పురలోని మహిళా వసతిగృహంలో ఉండేది. కక్ష పెంచుకున్న వెంకటేశ్వర నాయక్ 2014 జూన్ 1న కాచిగూడ బస్ టెర్మినల్ వద్ద జమునారాణిని గొంతు, ఛాతి, శరీరంపై పలు చోట్ల కత్తితో దారుణంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. నిందితుడైన మాజీ కానిస్టేబుల్‌కు నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్ జడ్జి జీవిత ఖైదు శిక్షతోపాటు రూ. 5 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. జరిమానాను చెల్లించని పక్షంలో అదనంగా మరో 3 నెలల జైలు శిక్ష అమలు చేయాలని తీర్పులో పేర్కొన్నారు.

ఓయూ డిగ్రీ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల సప్లిమెంటరీ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో ఈ పరీక్షలను నిర్వహించారు. పూర్తి ఫలితాల కోసం ఓయూవెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు ఒక ప్రకటనలో సూచించారు.

17 నుంచి ఎంబీఏ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల తేదీలను మంగళవారం ప్రకటించారు. ఎంబీఏ (సీబీసీఎస్) కోర్సు మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు, ఎంబీఏ (సాయంత్రం కోర్సు) మొదటి, మూడో, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

నేటి నుంచి దూరవిద్య తరగతులు

తెలుగు వర్సిటీ వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: దూరవిద్య ద్వారా చదువుతున్న విద్యార్థులకు ఈనెల 3 నుంచి 11 వరకు తరగతులు జరుగుతాయని తెలుగు విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు. ఎంఏ తెలుగు, సంస్కృతం, జ్యోతిషం, ఆంగ్లం, టూరిజం మేనేజ్‌మెంట్, బీఏ కమ్యూనికేషన్ జర్నలిజం తదితర కోర్సులకు సంబంధించి రెండో ఏడాది విద్యార్థులకు తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

తొలి రెండు రోజుల్లో ఎగ్జిబిషన్ సందర్శకులు పది వేలకుపైనే

అబిడ్స్: నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం ప్రారంభమైన 78వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను రెండు రోజుల్లో పది వేల మందికిపైగా సందర్శకులు తిలకించినట్లు ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ చార్యులు తెలిపారు. తొలి రోజున నాలుగు వేల మంది, రెండో రోజైన మంగళవారం రాత్రి తొమ్మిది గంటల వరకు ఆరు వేల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించినట్లు తెలిపారు. ఈసారి సుమారు ఇరవై అయిదు లక్షల మంది సందర్శకులు ఎగ్జిబిషన్‌ను తిలకించే అవకాశం ఉందని చెప్పారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ఎగ్జిబిషన్ సొసైటీ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

బాకర్ హుస్సేన్ కుటుంబ సభ్యులకు వీసా

చంచల్‌గూడ: అమెరికాలో చికాగోలో చికిత్స పొందుతున్న షేక్‌పేటకు చెందిన సయ్యద్ బాకర్ హుస్సేన్‌ను పరామర్శించేందుకు ఆయన కుటుంబ సభ్యులకు వీసా మంజూరైందని ఎంబీటీ అధికార ప్రతినిధి అమ్జదుల్లాఖాన్ తెలిపారు. అమెరికాలోని డోల్టన్ క్లార్క్ గ్యాస్ స్టేషన్ వద్ద జరిగిన దోపిడీ సమయంలో దుండగుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన సయ్యద్ బాకర్ సయ్యద్ క్రిస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని కుటుంబ సభ్యుల్లో ముగ్గురికి విదేశాంగ శాఖ వీసాను మంజూరు చేసినందుకు అమ్జదుల్లా ఖాన్ మంత్రి సుష్మాస్వరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చెత్తకుప్పలో.. చందన పరిమళం

పాతబస్తీ కిషన్‌బాగ్‌లో ఉద్యానవనం

భారీ డంపింగ్‌యార్డు స్థానంలో బల్దియా అభివృద్ధి

రూ.6 కోట్లతో 120 కాలనీలకు ఆహ్లాదం



ఈనాడు, హైదరాబాద్

నిర్వహణ కొరవడి ఉద్యానవనాలు చెత్త కుప్పలుగా మారుతుంటే.. పాతబస్తీలోని అతిపెద్ద డంపింగ్ యార్డు అధికారుల చొరవతో పచ్చనివనంగా రూపుదిద్దుకుంటోంది.. ఒకప్పుడు ఆ దారిలో వెళ్తుంటే ముక్కు మూసుకొని పోవాల్సిందే.. జంతు వ్యర్థాలు, చెత్తతో నిండి ఉండేది. వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. ఇప్పుడా దుస్థితి లేదు. చెత్తకుప్పలు మాయమయ్యాయి. సుందరమైన ఉద్యానవనానికి తుది మెరుగులు అద్దుతున్నారు. పారిజాతం, గంధపు చెట్లు సుగంధ పరిమళాలు వెదజల్లుతున్నాయి. ఆహ్లాదకర వాతావరణంతో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

కాలక్రమంలో... మహానగరంలో పాతబస్తీది ప్రత్యేక చరిత్ర. నిజాం పాలనలో మూసీ పరివాహక ప్రాంతాలన్నీ అందమైన వనాలుగా ఉండేవి. ఫౌంటెయిన్లు, కళాకృతులు, అద్భుతమైన నిర్మాణాలతో విదేశీయులూ ఆశ్చర్యపడేలా అప్పటి పాలకులు పార్కులను అభివృద్ధి చేశారని చరిత్రకారులు చెబుతున్నారు. ఉస్మానియా ఆస్పత్రి, హైకోర్టు భవనం నుంచి ఫలక్‌నుమా వరకు ఆ రోజుల్లో లెక్కకు మించిన వనాలు నిర్మించారు. కాలక్రమంలో కొన్ని ఆక్రమణలకు గురికాగా.., మరికొన్ని మురికివాడలు, చెత్తకుప్పల్లా మారాయి. ఈ నేపథ్యంలో కిషన్‌బాగ్‌లోని ఐదెకరాల డంపింగ్ యార్డును జీహెచ్ఎంసీ అన్ని వసతులున్న పార్కుగా మార్చడం స్థానికులను ఆనందానికి గురిచేస్తోంది.

> రాజేంద్రనగర్ నుంచి మొదలుపెడితే రోడ్డుకు ఇటువైపు అత్తాపూర్, బహదూర్‌పుర, పురానాపూల్ తదితర ప్రాంతాల్లో ఒక్క పార్కు లేదు. సేద తీరాలంటే నెహ్రూ జంతు ప్రదర్శనశాల ఒక్కటే దిక్కు. లేదంటే ఇతర ప్రాంతాలకు వెళ్లాలి. కుటుంబంతో కలిసి దూర ప్రాంతాలకు వెళ్లడం కష్టం. కిషన్‌బాగ్ పార్కుతో ఆ లోటు తీరినట్లయింది. చుట్టూ ఉన్న 120 కాలనీల్లోని పదివేల కుటుంబాలకు ఈ ఉద్యానవనం ఉపయోగపడుతుంది.
>
> - 'ఈనాడు'తో కిషన్‌బాగ్‌వాసులు

సువాసన వెదజల్లే మొక్కలు..

-అన్నపూర్ణ, సహాయ సంచాలకులు, ఉద్యానవన విభాగం



స్థానిక ప్రజల ఆసక్తికి తగ్గట్లు పచ్చదనాన్ని అభివృద్ధి చేశాం. సువాసన కోసం పారిజాతం, లెమన్‌గ్రాస్, నైట్‌క్వీన్, ఆకాశ మల్లి, గంధపు మొక్కలు నాటాం. నీడ కోసం కదంబ, మహాగని, పతోడియా వంటి మొక్కలు, స్థానికుల కోరిక మేరకు ఖర్జూర చెట్లు నాటి, వాటి చుట్టూ పచ్చిక బయళ్లను అభివృద్ధి చేశాం.

వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదు..

- శ్రీనివాసరెడ్డి, జోనల్ కమిషనర్, దక్షిణమండలం



ఈ వనం ఏర్పాటు చేసిన స్థలం ఒకప్పుడు పెద్ద గుంత. మాంస, నిర్మాణ వ్యర్థాలు, చెత్తతో నిండి కొండ మాదిరి తయారైంది. ఇక్కడే కొందరు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేవారు. వీరి నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా.. అందరిని ఒప్పించి స్థలాన్ని శుభ్రం చేశాం. టన్నులకొద్దీ వ్యర్థాలను ఇతర ప్రాంతానికి తరలించాం. రూ.6 కోట్లతో అభివృద్ధి చేశాం. చుట్టూ 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ నిర్మించాం. పిల్లలు ఆడుకునే సామగ్రి, వేడుకల నిర్వహణకు ఓపెన్ గ్యాలరీ, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాం.



పతంగి చరితం... ఆసక్తి భరితం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్

ప్రస్తుతం అందరూ నయాసాల్ జోష్‌లో ఉన్నారు. బంధువులతో ఆప్యాయ పలకరింపులు, స్నేహితులతో చిన్నచిన్న పార్టీలు.. ఆనందోత్సాహాల నడుమ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆ జోష్ ఇంకా అయిపోలేదు.. ఈ నెలంతా పండగ వాతావరణమే ఉండబోతోంది. కొద్ది రోజుల్లో సంక్రాంతి.. ఇప్పటి నుంచే మహిళలు రంగవల్లుల మీద దృష్టి పెడుతున్నారు. కుర్రకారు పతంగుల సందడికి సిద్ధమవుతున్నారు. నగరంలోని పలుచోట్ల అప్పుడే పతంగుల దుకాణాలు వెలిశాయి. ఏటా మాదిరిగానే కోలాహలం మొదలైంది. ఈ నేపథ్యంలో.. గాలిపటాల సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది.. ఎవరు మొదలు పెట్టారు.. చరిత్రేంటి.. తదితర విషయాలను తెలియజెప్పే కథనం ఇది..



ఆహ్లాదానికే కాదు.. ఆవిష్కరణలకూ తోడ్పడిన గాలిపటం


ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన సంస్కృతి

చైనా నుంచి మొదలై...

గాలి పటాలను ఐదో శతాబ్దంలో చైనా తత్వవేత్తలు మోజీ, లూబన్ కనిపెట్టారు. ప్రాచీన, మధ్య యుగాల్లో వీటిని సమాచార చేరవేతకు ఉపయోగించేవారని తెలుస్తోంది. దూరాలను కొలవడానికి, గాలి ఎటువైపు వీస్తుందో అంచనాకూ సాధనాలుగా ఉండేవి. మొదట్లో ఇవి దీర్ఘచతురస్రాకారంగా ఉండేవి.. తర్వాత చతురస్రాకారంగా.. అనంతరం వివిధ డిజైన్లలో అందుబాటులోకి వచ్చాయి. చైనాలో మొదలైన వీటి ప్రస్థానం కాలక్రమంలో కంబోడియా, థాయిలాండ్, ఇండియా, జపాన్, కొరియాతో పాటు ఇతర దేశాల్లో విస్తరించింది.



పరిశోధనలకు ఊతం..



బెంజిమిన్ ఫ్రాంక్లిన్

1750లో బెంజిమిన్ ఫ్రాంక్లిన్ ఆకాశంలో మెరిసే మెరుపుల ద్వారా విద్యుత్తు పుడుతుందని తెలుసుకొనేందుకు పతంగులను వాడారట. 1752లో ఫ్రాన్స్‌కు చెందిన థామస్ ఫ్రాంకోయిస్ డాలీబార్డ్ అనే శాస్త్రవేత్త ఈ తరహా ప్రయోగం చేశారు. ఆయన గాలిపటానికి బదులుగా 40 అడుగుల ఇనుపరాడ్‌ను ఉపయోగించారు. విమానాన్ని కనిపెట్టే సమయంలో రైట్ సోదరులకు గాలిపటం ఎంతగానో ఉపయోగపడింది. 1910వ సంవత్సరం గాలిపటాలకు స్వర్ణయుగం అని చెప్పవచ్చు. వాతావరణశాస్త్రం, వైమానిక గమనశాస్త్రం, వైర్‌లెస్ సమాచార వ్యవస్థ పలు ఇతర పరిశోధనలకు ఇవి ఉపయోగపడ్డాయి. లారెన్స్ హర్‌గ్రీవ్స్ అనే శాస్త్రవేత్త ఒక బాక్స్ కైట్‌ను సిద్ధం చేసి అందులో వైజ్ఞానిక పరికరాలను అమర్చి ఎన్నో పరిశోధనలు చేశారు.

ఆసియా దేశాల్లో ...



గాలిపటాలు ఎక్కువగా ఆసియా దేశాల్లో ప్రాచుర్యం పొందాయి. 'కైట్ ఫైటింగ్' పేరుతో అనేకచోట్ల పోటీలు జరుగుతాయి. ఎక్కువ సంఖ్యలో ప్రజలు వీటిలో పాల్గొంటారు. ఆఫ్ఘనిస్థాన్‌లో 'దరి' పేరుతో ఈ పండగ జరుగుతుంది. తాలిబన్ల ఆధిపత్యం పెరిగిన తర్వాత ఈ పోటీలను నిషేధించారు. పాకిస్థాన్‌లో గుడి-బాజీ, పతంగ్ బాజీ అని పిలుస్తారు. ఇండోనేషియాలో ప్రజలు రకరకాల గాలిపటాలను ఎగరేస్తారు. పక్షుల ఆకారం, సీతాకోక చిలుక, డ్రాగన్, పడవల ఆకారంలో ఉండేవి ఎగరేస్తుంటారు. వియత్నాంలో తోకలు లేని పతంగులు ప్రత్యేకం. మనదేశంలో బిహార్, జార్ఖండ్, గుజరాత్, పశ్చిమబంగ, రాజస్థాన్, పంజాబ్, హైదరాబాద్ ప్రాంతాల్లో కైట్ ఫెస్టివల్స్ జరుపుతుంటారు. మన నగరంలో ఒక నెల ముందుగానే ఈ సందడి కనిపిస్తుంది.



నెట్‌లో చూస్తున్నారు రోడ్లపై చేస్తున్నారు..

అంతర్జాలంలో అశ్లీల దృశ్యాలు చూసేందుకు మైనర్ల ప్రాధాన్యం

అమ్మాయిలను వేధించడంలో ఈ ప్రభావమే అధికం

పోలీసుల కౌన్సెలింగ్‌లో వెల్లడిస్తున్న ఈవ్‌టీజర్లు

ఈనాడు, హైదరాబాద్

తల్లిదండ్రులు విద్యావంతులు... చదువుకొంటోంది పేరున్న కళాశాలల్లో... చదువుల్లో... ఆటల్లో చురుకుదనం... ఈ లక్షణాలన్నీ మంచి విద్యార్థులకు ఉంటాయని అనుకొంటాం. ఇందుకు భిన్నంగా వీరిలో కొందరు పోకిరీలు (ఈవ్‌టీజర్లు) ఉన్నారని పోలీసులు పట్టుకున్నప్పుడే తెలుస్తోంది. అంతర్జాలంలో ఎక్కువసేపు గడపడం... ఫేస్‌బుక్... వాట్సాప్..యూట్యూబ్‌లలో అశ్లీల దృశ్యాలు వీరు ఇలా మారేందుకు ఊతం ఇస్తున్నాయని పోలీసులు గుర్తించారు. నగరంలో ఈవ్‌టీజింగ్, వేధింపులను అరికట్టేందుకు పని చేస్తున్న 'షి'బృందాలకు మూడునెలల నుంచి మైనర్లు, విద్యార్థులే ఎక్కువగా దొరుకుతున్నారు.

పోకిరీలు ఇలా... (అంకెలు శాతాల్లో)

సింగిల్ పేరెంట్ (తల్లి లేదా తండ్రి మాత్రమే ఉన్న వారు) సంతానం, సంపన్న కుటుంబాల మైనర్లు:	38
చదువు పక్కన పెట్టేసి విందులు, వినోదాల కోసం అప్పుచేసి... యువతులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్న వారు:	17
సామాజిక మాధ్యమ ప్రభావం, స్నేహితుల ప్రోద్బలంతో ఆకతాయిలుగా మారడం :	38
విద్యార్థినులు, యువతులను తాకేందుకు ప్రయత్నించడం:	7

ఫోన్లతోనే కాలక్షేపం...

కౌమారదశలోనే వీరెందుకు ఈవ్‌టీజర్లుగా మారుతున్నారనే కోణంలో పోలీసులు విచారించారు. తల్లిదండ్రులతో సహా మైనర్లను పిలిపించి ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడారు. కౌన్సెలర్లు... పోలీస్ అధికారులు ఊహించని విషయాలు తెలిశాయి. అమ్మాయిలను వేధించే మైనర్లలో 95 శాతం మందికి స్మార్ట్‌ఫోన్లే స్నేహితులని, వీటిలో సినిమాలు, అశ్లీల దృశ్యాల ప్రభావంతోనే విద్యార్థినులు, మహిళలను ఏడిపిస్తున్నారని గుర్తించారు. మానసిక నిపుణులతో కౌన్సెలింగ్ చేయించి ఆలోచనల్లో మార్పు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు.



అతిగా ఊహించుకొని...


ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న మైనర్లలో విపరీత ధోరణి నెలకొంది. సహ విద్యార్థినులు, పరిచయస్తులు, పక్కింట్లో ఉన్నవారు, అపార్ట్‌మెంట్‌లో ఉన్న యువతులు చనువుగా మాట్లాడితే చాలు... వారు తమను ఇష్టపడుతున్నారని భావిస్తున్నారు. వీరి ప్రవర్తనలో తేడాను గమనించి సదరు వ్యక్తులు హెచ్చరిస్తే కసి పెంచుకొంటున్నారు. అప్పటి నుంచి వేధించడం ప్రారంభిస్తున్నారు. తల్లిదండ్రులకు ఏమాత్రం అనుమానం రాకుండా ఇవన్నీ చేస్తున్నారు.

బంజారాహిల్స్‌లో ఉంటున్న ఇంటర్మీడియెట్ విద్యార్థి కళాశాలలో తరగతులకు, ట్యూషన్లకు వెళ్లకుండా కళాశాల ప్రాంగణంలోనే ఉంటూ స్మార్ట్‌ఫోన్ ద్వారా సహ విద్యార్థినులపై ఫేస్‌బుక్‌లో అసభ్యంగా వ్యాఖ్యలు పోస్ట్‌చేస్తున్నాడు. ఒక విద్యార్థిని ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల రాతలు రాస్తున్నాడు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మాదాపూర్‌లోని ఒక కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ తొలిసంవత్సరం చదువుతున్న విద్యార్థి సహ విద్యార్థినులకు ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడుతున్నాడు. ఒక విద్యార్థిని వేధింపులు భరించలేక... 'మా అమ్మకు చెబుతా'అంటూ బెదిరించగా... ఆమె తల్లి నంబరు తెలుసుకొని నేరుగా ఫోన్ చేసి అతిగా మాట్లాడాడు. ఆమె ఫిర్యాదుతో 'షి'బృందం కుర్రాడిని పట్టుకుంది.



మా పిల్లలు ఇలా చేస్తున్నారా..!



ఈవ్‌టీజర్లుగా మారిన మైనర్లలో అత్యధికులపై సామాజిక మాధ్యమాలు (ఫేస్‌బుక్, యూట్యూబ్, ట్విట్టర్, వాట్సప్), అశ్లీల వెబ్‌సైట్ల ప్రభావం అధికంగా ఉంది. వీరిలో చాలా మంది ఇళ్లలో తల్లిదండ్రుల ముందు బుద్ధిమంతుల్లా నటిస్తున్నారు. రాత్రుళ్లు ఆలస్యంగా రావడం, చదువులో కొంత వెనుకబడటం మినహా తమ పిల్లలు మంచివారేనని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. కొందరు మాత్రం తమ పిల్లలు చెడు స్నేహాలకు అలవాటు పడ్డారని, అప్పుడప్పుడూ మద్యం తాగుతున్నారని గుర్తించారు. పార్టీలు, సినిమాలంటూ అర్ధరాత్రి దాటాక ఇంటికి రావొద్దంటూ హెచ్చరిస్తున్నారు. ఒక్కోసారి కొడుతున్నారు. ఈ లక్షణాలతో పాటు అమ్మాయిలను వేధిస్తున్నారనే విషయం వారికి తెలియదు. పోలీసులు చెప్పాక.. 'షి'బృందం చిత్రీకరించిన దృశ్యాలు చూశాక .. మా పిల్లలు ఇలా చేస్తున్నారా?... అంటూ ఆశ్చర్యపోతున్నారు.

నైతిక విలువల పాఠాలేవీ?

-డి.కవిత, ఏసీపీ, 'షి'బృంద నాయకురాలు

విద్యార్థులు, మైనర్లను కౌన్సెలింగ్‌కు పిలిపించినప్పుడు వారు చెప్పే విషయాలు వింటే మాకు చాలా ఆశ్చర్యం వేసింది. అసభ్యత, అశ్లీలం అంశాలకు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇంటర్నెట్ విరివిగా వినియోగిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ చూపడం లేదు. పాఠశాలలు, కళాశాలల్లో మానసికోల్లాసాన్ని కలిగించే క్రీడా పోటీలు లేవు. నైతిక విలువలను బోధించే పాఠాలు చెప్పడం లేదని గుర్తించాం. ఆటపాటలు లేకుండా పూర్తి సమయం చదువు.. చదువు అంటున్నారని.. ఒత్తిడి తట్టుకోలేక ఈవ్‌టీజింగ్‌పై ఆకర్షితులయ్యామంటూ కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న కొందరు చెప్పారు.

60 శాతం అలవాటుగా మార్చుకున్నారు..



ఈ పరిస్థితికి కుర్రాళ్ల మనోభావాల్లో వస్తున్న మార్పులే కారణమని 'షి' బృందాలు గుర్తించాయి. రోజులో పది గంటల పాటు కళాశాలలో ఉండడం, ఇంటికి రాగానే మళ్లీ చదువుకోవాలన్న ఆంక్షలతో. . ఒకరకంగా వారి మానసిక సమతుల్యత దెబ్బతింటోంది. తల్లిదండ్రులు స్మార్ట్‌ఫోన్లు కొనివ్వడంతో అంతర్జాలంలో అశ్లీల దృశ్యాలు చూస్తున్నారు. స్నేహాల ప్రభావం..సాయంత్రం వేళల్లో ఈవ్‌టీజింగ్‌కు సమయం లభించడంతో కట్టుతప్పుతున్నారని పలువురితో మాట్లాడినప్పుడు అర్థమైంది. అమ్మాయిలను వేధించడం, వెంటపడటం యుక్తవయస్సు వచ్చినవారిలో 60 శాతం మంది అలవాటుగా మార్చుకున్నారు. చాలామంది మైనర్లు తమ స్నేహితులు ప్రోత్సహించడం వల్లే ఇలా చేస్తున్నామని చెప్పారు.



రైలు నిలయం ఆవరణలో కొనసాగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం

మనసు పెట్టారు.. మార్గం దొరికింది..

రైలు నిలయంలో విభిన్నంగా ఇంకుడు గుంతలు

జల సంరక్షణకు కొత్త పాఠాలు

ఈనాడు, హైదరాబాద్

ఇంకుడు గుంతల తవ్వకం కేవలం వర్షాకాలానికి ముందు చేసే కసరత్తుగానే భావించడం లేదని చెబుతోంది దక్షిణ మధ్య రైల్వే. ఏడాదిపొడవునా జల సంరక్షణ చర్యలపై దృష్టి సారిస్తోంది. తాజాగా నగరంలోని రైలు నిలయం ఆవరణలో వినూత్నంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతలే ఇందుకు నిదర్శనం. స్థలం కొద్దిగానే ఉంది.. ఎక్కడ తవ్వుతామని ప్రశ్నించే వారికి తగిన జవాబు ఇస్తోంది. ఉన్న స్థలంలోనే వాన నీటిని ఇంకించే విధానాన్ని కళ్లకు కడుతోంది. ప్రధాన మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తోంది.

నిర్మాణం ఇలా...

ఆవరణలో రాకపోకలు సాగే ప్రధాన మార్గంలో ఇంకుడు గుంతలు బయటకు కనబడకుండా నీటిని భూమిలోకి పంపే ఏర్పాట్లు చేశారు. 10 అడుగుల నిలువు, 6 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు గుంతలు తీసి.. శాస్త్రీయంగా ఇసుక, రాళ్ల పొరలుగా పరిచి.. రెండు అడుగుల గుంత ఉండేలా నిర్మించారు. తర్వాత దానిపై బలమైన ఇనుప రాడ్లను అమర్చి.. వాటిపైన సిమెంటు పలకలను రహదారికి సమాంతరంగా వేశారు. రోడ్డు కింద గుంత ఉన్న ఆనవాళ్లే లేకుండా చేశారు. ఇలా 258 చదరపు మీటర్ల మేర తాజాగా ఇంకుడు గుంతలను నిర్మించారు.

వాడిన నీటిని పార్కులకు..

సికింద్రాబాద్‌లోని 'రైలు నిలయం' పర్యావరణహిత భవనంగానూ పేరు తెచ్చుకుంది. 8.71 ఎకరాల విస్తీర్ణంలోని కార్యాలయ ఆవరణలో పలుచోట్ల ఇంకుడు గుంతలతో.. వర్షపు నీటిని భూగర్భానికి మళ్లిస్తున్నారు. వాడిన నీటిని.. నాలాల్లోకి పంపించకుండా.. ప్రతి రోజు 50 వేల లీటర్లని మొక్కలకు, పార్కులకు వినియోగిస్తున్నారు. అందుకే సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య), ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ- భారత పర్యావరణ భవనాల మండలి) వారి ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ బిల్డింగ్ - గోల్డ్ రేటింగ్ అవార్డు' సొంతమైంది.

ఎటు చూసినా పచ్చదనం..



మహావృక్షాలు.. పూల మొక్కలతో పార్కులు, భవనంపైనా పూలవనం.. కార్యాలయంలో ఎక్కడికక్కడ కుండీల్లో మొక్కలు ఇలా ఎటు చూసినా పచ్చదనంతో.. స్వచ్ఛమైన గాలి రైలు నిలయం సొంతం. 8.71 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కార్యాలయంలో 27.5 శాతం మేర పార్కులున్నాయి. ఇక భవనంలో ఉన్న కుండీల్లోని మొక్కలనూ కలుపుకొంటే మొత్తం పచ్చదనం 46 శాతంగా నమోదైంది. సూర్యకాంతిని ఒడిసి పట్టి.. భవనంలోకి ప్రతిబింబాల ద్వారా వెలుగులు ప్రసాదించే మొట్టమొదటి కార్యాలయంగానూ ఇది పేరుగాంచింది. భవనం పైకప్పు అంతా సౌరపలకలతో నిండిపోయి కనిపిస్తుంది. వీటి నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తుతో ఏటా రూ. 13.02 లక్షలను ఆదా చేస్తున్నారు.

ఆట విడుపు



యాచారం మండలం మేడిపల్లి గ్రామ ఆలయ ప్రాంగణంలో వృద్ధులు అష్టాచెమ్మా ఆట ఆడారు. వారిని భక్తులు ఆసక్తిగా తిలకించారు.

హరిత పందిరి



మేడిపల్లిలో చిరు వ్యాపారి ఇంటి ముందు షెడ్డు వేశాడు. దాన్ని తీగ జాతి మొక్క అల్లుకుంది. చల్లదనంలో స్థానికులు సేద తీరుతున్నారు.

కర్కశ తండ్రి

అడ్డగుట్ట: తరచూ పడుకొనే దుస్తుల్లో మూత్ర విసర్జన చేస్తుందని ఎనిమిదేళ్ల బాలికకు తండ్రి పప్పుగంటెతో వాతలు పెట్టిన సంఘటన తుకారాంగేట్ పీఎస్ పరిధిలో చోటు చేసుకొంది. సీఐ కిషన్ కథనం ప్రకారం.. అడ్డగుట్ట డీ సెక్షన్‌లో సుజాత, రాజు దంపతులు ఉంటున్నారు. రాజు ప్రైవేటు బస్సు డ్రైవర్‌గా పనిచేస్తుండగా, సుజాత ఇళ్లలో పాచీపని చేస్తోంది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు. పెద్ద కూతురు (8) తరచూ నిద్రలోనే మూత్రవిసర్జన చేస్తుండటంతో రాజు పలుమార్లు చిన్నారిని బెదిరించాడు. డిసెంబర్ 31న తడిచిన దుస్తులను చూసిన తండ్రి తీవ్ర కోపంతో పప్పుగంటెను వేడిచేసి బాలిక తొడలపై భాగం, వెనుక భాగంలో పలుచోట్ల వాతలు పెట్టాడు. విషయం తెలియక ఆమె పెద్ద కూతురికి స్నానం చేయిస్తుండగా తీవ్రంగా ఏడవటం.. కాలిన గాయాలు బుగ్గలు రావడంతో అసలు విషయం తెలిసింది. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. సమాచారం బాలల హక్కుల సంఘం అధ్యక్షుడు అచ్యుతరావుకు చేరడంతో ఆయన మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'ఔషధ నగరి' అభ్యంతరాలపై విచారణ నేటితో ముగింపు

మేడిపల్లి(యాచారం): యాచారం మండలం మేడిపల్లి సమీపంలో 'ఔషధ నగరి' భూసేకరణ అభ్యంతరాలపై విచారణకు నేడు ఆఖరు రోజు. గత ఏడాది ఆగస్టు 28న భూసేకరణకు జిల్లా కలెక్టర్ ప్రాథమిక ప్రకటన విడుదల చేశారు. దీనిపై 95మంది అభ్యంతరం వ్యక్తం చేస్తూ భూములు ఇవ్వమని రాతపూర్వకంగా తెలిపారు. ఈ 95 మంది జేసీ ఎదుట తమ అభ్యంతరాలను తెలియజేయాలని సూచిస్తూ గత నెల 28న తాఖీదులు జారీ చేశారు. 30 నుంచి 3వతేదీలోగా అభ్యంతరాలు తెలియజేయాలని తాఖీదుల్లో సూచించారు. 2వ తేదీ వరకు రైతులు వెళ్లలేదు. నేడు తుది గడువు.

నేడు అండర్‌పాస్‌ను ప్రారంభించనున్న మంత్రి



సిద్ధమైన అండర్‌పాస్ మార్గం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: మాదాపూర్ దగ్గరలోని అయ్యప్ప సొసైటీ దగ్గర ట్రాఫిక్ ఇబ్బందులకు మోక్షం కలగబోతోంది. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం(ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద చేపట్టిన భూఅంతర్గత రహదారి(అండర్‌పాస్) నిర్మాణం పూర్తయింది. దీన్ని బుధవారం రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కె.టి.రామారావు ప్రారంభించబోతున్నారు. 450 మీటర్ల పొడవున చేపట్టిన ఈ నిర్మాణానికి సుమారు రూ.44.30కోట్లు ఖర్చుచేశారు. అయ్యప్ప సొసైటీ మార్గంలో 220మీటర్లు, కొండాపూర్ వైపు 160మీటర్ల పొడవుతో నిర్మించిన అండర్‌పాస్‌ను 7మీటర్ల క్యారేజ్‌వేతో కలుపుకొని మొత్తం 10మీటర్ల వెడల్పుతో చేపట్టారు. అయ్యప్ప జంక్షన్ ప్రాంతంలో ప్రస్తుతం గంటకు 9వేలకు పైగా వాహనాలు ప్రయాణిస్తున్నాయి. 2035 నాటికి ఈ సంఖ్య 19 వేలకు పెరుగుతుందన్న అంచనాతో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. 2016 ఆగస్టు 8న ప్రారంభమైన అండర్‌పాస్ నిర్మాణ పనులు పూర్తి కావడానికి 2018 మార్చి వరకు గడువున్నా ముందుగానే పూర్తయింది. దీంతో మాదాపూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది. విద్యుత్ లైన్ల మార్పిడి, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పనులు ఆలస్యమయ్యాయని, ఈ పరిస్థితిలో కూడా ముందుగానే నిర్మాణం పూర్తిచేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ బి.జనార్దనరెడ్డి చెప్పారు.

అండర్‌పాస్ ప్రత్యేకతలు:

● అండర్‌పాస్ మొత్తం పొడవు 450మీటర్లు ● 70మీటర్ల పొడవు క్లోజ్‌డ్ బాక్స్ ● 380మీటర్ల విస్తీర్ణంలో అప్రోచ్ రోడ్లు ● కొండాపూర్ నుంచి అయ్యప్ప సొసైటీవరకు రెండులైన్ల రహదారి

పాత్రికేయ వృత్తి కత్తి మీద సామే!

● అరుణ్‌సాగర్ స్మారక పురస్కార ప్రదానోత్సవంలో మంత్రి హరీష్‌రావు సూచన
● 'ఈటీవీ' ఆదిలాబాద్ విలేకరి మాణికేశ్వర్‌కు పురస్కారం



బహుమతి అందుకున్న ఆదిలాబాద్ ఈటీవీ రిపోర్టర్ మాణికేశ్వర్

నారాయణగూడ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలోనే కాకుండా ఆరోగ్య పరిరక్షణలో కూడా పాత్రికేయులు అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరమని మంత్రి హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు అరుణ్‌సాగర్ స్మారక ఉత్తమ జర్నలిస్టు పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం రాత్రి హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో నిర్వహించారు. ప్రాణ భయంతో అడవిలో జీవనం సాగిస్తున్న తండ్రి, కూతుళ్ల జీవితాన్ని సజీవంగా ఆవిష్కరించిన 'ఈటీవీ' ఆదిలాబాద్ రిపోర్టర్ మాణికేశ్వర్ తృతీయ బహుమతి అందుకున్నారు. ఇదే వేదికపై ప్రముఖ కవి గోరటి వెంకన్నను సాహితీ పురస్కారంతో సత్కరించారు. ముఖ్యఅతిథి హరీష్‌రావు మాట్లాడుతూ.. పాత్రికేయ వృత్తి కత్తిమీద సామేనన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా చింతూరు మండలంలోని తండాలు, ఆదివాసీల జీవితాలు చూసిన అరుణ్‌సాగర్ తన రచనల్లో వాటిని ప్రతిబింబింపజేశారని కొనియాడారు. తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షులు అల్లం నారాయణ పురస్కార గ్రహీతలను ప్రకటించారు. పత్రికా రంగంలో పర్కులా కిష్టయ్యకు మొదటి బహుమతి, శివరామకృష్ణకు ద్వితీయ బహుమతి, కట్టా నరేంద్రచారి, కోలా నాగేశ్వరరావులకు తృతీయ బహుమతి అందజేశారు. ప్రసార మాధ్యమాల్లో యాజులుకు ప్రథమ బహుమతి, నరేంద్రచారికి ద్వితీయ, మాణికేశ్వర్‌కు తృతీయ బహుమతి అందించారు. ఎంపీ బాల్క సుమన్, పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి, కవులు గోరటి వెంకన్న, శివారెడ్డి, పాలగుమ్మి సాయినాథ్ పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలిపారు. జ్యూరీ సభ్యులు ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, నమస్తే తెలంగాణ సంపాదకులు కట్టా శేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

భక్తిపారవశ్యంలో ముంచెత్తిన ప్రవచనాలు



అమ్మవారి జీవిత చరిత్రను వివరిస్తున్న వేమసుబ్రమణ్యం , సత్యదీప

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య మహిళా సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మ వారి జీవిత చరిత్ర పురాణ ప్రవచనాలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు పెండ్యాల సరస్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన బెంగళూరుకు చెందిన వేమ సుబ్రహ్మణ్యం గుప్త గారిచే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర పురాణ ప్రవచనాలు, పోలమడ సత్యదీపతో వాసవి గానామృతం మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా సమాజంలో ఆర్యవైశ్య ఆవిర్భావ విశిష్టతను, సమాజంలో ఆర్యవైశ్యులకు ఉన్న ప్రత్యేక గుర్తింపును వివరించారు. అంతకు ముందు వాసవికన్యకాపరమేశ్వరి దేవిని గాజులతో అలంకరించి ప్రత్యేక పూజలను చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, ఆగిరు వెంకటేష్, బెజుగం రమేష్, యంసాని శ్రీనివాస్, మలిపెద్ది రంగయ్య, మలిపెద్ది శంకర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నం.31 రద్దు చేయాలి




మాట్లాడుతున్న పున్నమాచార్యులు, సంఘం నేతలు

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: కలపపై ఆధారపడే వృత్తులను దెబ్బతీసేలా ఉన్న జీవో నం.31 రద్దు చేయాలని 'ఉలి -బాడిసె' ఉద్యమం ఉద్ధృతం చేయనున్నట్లు అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్తు డిమాండ్ చేసింది. సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షులు రాచమల్ల పున్నమాచార్యులు మాట్లాడుతూ.. గ్రామాల్లో సొంత చెట్లనూ ఇంటి అవసరాలకు కొట్టుకోలేకుండా ఈ జీవో చేస్తోందని ఆరోపించారు. అలా చేస్తే కలపపై ఆధారపడే వడ్రంగి వంటి వృత్తిదారులు, రైతులు ఇబ్బందిపడతారని పేర్కొన్నారు. జీవోను నిరసిస్తూ ఇప్పటికే జిల్లాల్లో 'ఉలి-బాడిసె' ఉద్యమం చేపట్టామని, ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సమస్యపై మంత్రి జోగు రామన్నను కలిసినా ఎలాంటి స్పందన రాలేదన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివపల్లి రాజేశం, కార్యనిర్వాహక అధ్యక్షుడు యాదగిరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు భాస్కరాచారి, ప్రధానకార్యదర్శి బాలకృష్ణాచారి పాల్గొన్నారు.



నగర పోలీస్ కమిషనర్ వి.వి.శ్రీనివాసరావుకు మంగళవారం తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అధ్యక్షులు నల్లా శంకర్‌రెడ్డి, సిటీ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులు పి. మాధవరెడ్డి, రఘురామరాజు, ఐవీ రమణ, కె.జనార్దన్‌రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. – హైదరాబాద్, న్యూస్‌టుడే



హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న ఉద్యోగులు

ఢీకొట్టి..దబాయింపు





నాంపల్లి చౌరస్తాలో వేగంగా వస్తున్న ట్రాలీ ఆటో ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. వృద్ధుడు తన బండిని పక్కన ఆపి చూస్తుండగా ఢీకొట్టిన డ్రైవర్ అతనితో వాదనకు దిగాడు.



వాణిజ్య పన్నుల శాఖ హైదరాబాద్ గ్రామీణ డివిజన్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

నాడు కొంటే మోత..
నేడు అమ్మితే వాత



● టమాటా ధరలో నెల రోజుల్లో ఎంతో వ్యత్యాసం
● దళారుల మాయాజాలంతో నగరవాసికి దెబ్బ

చేవెళ్ల, న్యూస్‌టుడే

నగర శివారు ప్రాంతాలైన చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో ఈసారి రబీలో టమాటా సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. రెండు నెలల క్రితం వరకు టమాటాకు మార్కెట్‌లో మంచి ధర ఉండటంతో ఎక్కువ మంది రైతులు ఆ పంట సాగు చేయడానికి మొగ్గు చూపారు. పక్షం రోజులుగా కోతలు ప్రారంభమయ్యాయి. ఒక్కసారిగా టమాటా మార్కెట్‌ను ముంచెత్తడంతో ధర పడిపోయింది. 25కిలోల పెట్టె టమాటాలు రూ. 60-100 ధర పలుకుతున్నాయి. కూలీ ఖర్చులు, రవాణాఛార్జీలు కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. వినియోగదారులకు వచ్చే సరికి కిలో రూ. 15-20 చొప్పున విక్రయిస్తున్నారు. మార్కెట్‌లోకి పంట దిగుబడులు వచ్చి ధర తగ్గినా రిటైల్ మార్కెట్‌లో అధిక ధరకే విక్రయిస్తుండటంతో వినియోగదారులు నష్టపోతున్నారు. వ్యాపారులు, దళారుల మాయాజాలంతో అటు రైతులు, ఇటు వినియోగదారులకు నష్టాలే మిగులుతున్నాయి.

దిగుబడి పెరిగితే అంతేనా..?

కొన్ని నెలలుగా టమాటాకు మంచి డిమాండ్ ఉంది. నెల రోజుల వరకు పెట్టె టమాటాలు రూ. 1500కు అమ్ముడుపోయాయి. నగరంలో కిలో రూ. 80--100 మధ్య పలికింది. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది రైతులు టమాటా సాగు చేశారు. చేవెళ్ల మండలంలో సగం గ్రామాల్లో ప్రస్తుతం టమాటా పంట ప్రధానంగా ఉంది. షాద్‌నగర్, రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాల్లో ఎక్కువ విస్తీర్ణంలో టమాటా సాగైంది. జిల్లాలో ప్రస్తుతం 1200 హెక్టార్ల వరకు పంట సాగులో ఉన్నట్లు అధికారుల అంచనా. ఎక్కువ మంది రైతులు పంట సాగు చేయడం, అందరి పంట ఒకేసారి కోతకు రావడంతో ధర పడిపోయింది.

ఆరుగాలం శ్రమ వృథా

కూరగాయల సాగుకు రైతులు ఒక్కో ఎకరాకు పెట్టుబడి రూపంలో రూ. 30వేలకు పైనే ఖర్చు చేస్తున్నారు. తీరా పంట చేతికి వచ్చాక సరైన ధర రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. వారం రోజులుగా నగరంలోని గుడిమల్కాపూర్, బోయిన్‌పల్లి మార్కెట్‌లతో పాటు చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌లో 25 కిలోల పెట్టె టమాటా రూ. 100 లోపే అమ్ముడుపోతోంది. ఒక్కోసారి కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో అలాగే వదిలి రావాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.



చేవెళ్ల మార్కెట్‌లో విక్రయించడానికి తెచ్చిన టమాటాలు

లాభపడేది దళారులే..!

నగరంలోని మార్కెట్‌లకు శివారు మండలాల నుంచే ఎక్కువగా కూరగాయలు ఎగుమతి అవుతుంటాయి. బోయిన్‌పల్లి, గుడిమల్కాపూర్ మార్కెట్‌లతో పాటు మెహిదీపట్నం, ఎర్రగడ్డ రైతు బజార్‌కు ఇక్కడి రైతులే కూరగాయలు తరలిస్తుంటారు. డిమాండ్ లేదని సాకు చెప్పి రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు వాటినే వినియోగదారులకు చిల్లర మార్కెట్‌లో రెండుమూడు రెట్లు అధిక ధరకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధర లేదని రైతులు ఆందోళనలో ఉంటే రిటైల్ మార్కెట్‌లో వ్యాపారులు కిలో టమాటా రూ. 12-20 చొప్పున విక్రయిస్తున్నారు. రైతులకు మాత్రం కిలోకు రూ. 3, 4 కూడా గిట్టుబాటు కావడం లేదు. దళారులు మాత్రం కొన్ని గంటల వ్యవధిలో రైతు కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు.

శీతల గిడ్డంగులు నిర్మిస్తే ప్రయోజనం

కూరగాయలను నిలువ చేసుకోవడానికి స్థానికంగా శీతల గిడ్డంగులు నిర్మించకపోవడం రైతులకు శాపంగా మారింది. ధర లేని సమయంలో నిలువ చేసుకొని ధర వచ్చినప్పుడు విక్రయించే అవకాశం ఉంటే రైతులకు మేలు జరుగుతుంది. ప్రస్తుతం ఆ సదుపాయం లేకపోవడంతో రైతులు వ్యాపారులు చెప్పిన ధరకే అమ్మాల్సి వస్తోంది. ఒక్కోసారి వ్యాపారులు లేక కొనుగోళ్లు నిలిచిపోయి టమాటాలు పాడవుతున్నాయి. శీతల గిడ్డంగి ఉంటే టమాటాను 15-20రోజుల వరకు నిలువ చేసుకునే అవకాశం ఉంటుంది.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం



కుంతియా, ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బిలాల్ అహ్మద్

అబిడ్స్: మజ్లిస్ పార్టీలో మూడు దశాబ్దాలపాటు కొనసాగిన మాజీ కార్పొరేటర్ ఖాజా బిలాల్ అహ్మద్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాతబస్తీ కేంద్రంగా మజ్లిస్‌లో కీలక నేతగా ఎదిగిన ఆయన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి కుంతియా, పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంజే మార్కెట్ నుంచి సుమారు 2 వేల బైకులతో భారీ ర్యాలీగా గాంధీభవన్‌కు చేరుకున్న ఆయనకు గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు స్వాగతం పలికారు. పార్టీలో చేరిన అనంతరం ఖాజా బిలాల్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ ఒక కుటుంబ పార్టీ అని, పాతబస్తీ కేంద్రంగా మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ ఎవరినీ ఎదగనీయకుండా ముందుకు సాగుతోందని ఆరోపించారు. పాతబస్తీకి మెట్రో రైలు సేవలు అందించాలని ఎంతో కాలంగా పోరాడుతూ వస్తోన్న తనపై ఎంఐఎం నేతలు విమర్శనాస్త్రాలు సంధించడంతో బయటకు వచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ వచ్చిందని, తెలంగాణ అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని, కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు.



నిరసన తెలుపుతున్న వైద్యులు

జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: వైద్యవిద్యతోపాటు ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా ఉన్న జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) ఏర్పాటును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఎన్ఎంసీకి వ్యతిరేకంగా ఐఎంఏ చేపట్టిన దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఐఎంఏ నగర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కోఠిలోని ఐఎంఏ భవనంలో చేపట్టిన నిరసనలో భారీ సంఖ్యలో వైద్యులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా. టి. నర్సారెడ్డి, నగర సెక్రటరీ జనరల్ డా. ఓరుగల్లు రవిశంకర్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన భారత వైద్య మండలి (ఎంసీఐ)ని రద్దు చేసి కొత్తగా తీసుకువచ్చిన ఎన్ఎంసీని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యుల ప్రమేయం లేకుండా ఇష్టారాజ్యంగా రూపొందించిన ఎంసీఐ లోపభూయిష్టంగా ఉందని, ఇది వైద్యవిద్యతో పాటు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డా. ఆవుల భరత్‌ప్రకాష్, మోహన్ గుప్తా, పుల్లారావు, హరిబాబు, టి. ప్రభావతి, సూర్యప్రతాప్ సింగ్, ఎస్ఎస్ యాదవ్, శ్రీలత, రామకృష్ణ, బిడ్డ వెంకటేశ్వర్లు, రామకృష్ణ సత్వాలేకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం 'చెత్త' పని..?



సాధారణంగా రోడ్డు పక్కన చెత్త వేసి తగలపెట్టడం చూస్తుంటాం.. ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్యం మాత్రం మాటల్లో చెప్పనక్కర్లేదు. ఏకంగా జీహెచ్ఎంసీ ఇచ్చిన చెత్త సేకరణలో రిక్షాలోనే వ్యర్థాలు ఉంచి కాల్చివేస్తున్నారిలా.. మెహిదీపట్నం వద్ద కనిపించిందీ దృశ్యం.

నకిలీ బేరింగులు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: నకిలీ బేరింగులు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహంకాళి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఎస్సై మురళి కథనం ప్రకారం.. సికింద్రాబాద్ రాణిగంజ్‌లో యోగేష్‌బాబు సుప్రీం బేరింగ్స్, సత్యనారాయణ వెంకటేశ్వర ఏజెన్సీస్ పేరుతో బేరింగ్‌లు విక్రయిస్తున్నారు. వీరు తమ దుకాణాల్లో మల్టీనేషనల్ కంపెనీలకు చెందిన ఎస్‌కేఎఫ్, ఎఫ్ఏజీ, ఎన్‌బీసీ పేర్లతో నకిలీ బేరింగులు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న కంపెనీ ప్రతినిధులు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వారి సమక్షంలోనే రెండు దుకాణాల్లో సోదా చేయగా పెద్దఎత్తున నకిలీ బేరింగ్‌లు బయటపడ్డాయి. వారి నుంచి సుమారు రూ. 35నుంచి రూ. 40లక్షల విలువైన బేరింగ్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



విద్యుత్తు సౌధ వద్ద మంగళవారం నిరుద్యోగ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ధర్నా నిర్వహించారు. గత నెల 31న ప్రభుత్వం ప్రకటించిన ఏఈ పోస్టుల భర్తీ ప్రకటనలో కొత్త సబ్జెక్ట్‌లను మూడింటిని జత చేసినట్లు పేర్కొన్నారని, పాత సబ్జెక్టులతోనే పరీక్ష నిర్వహించాలని కోరారు. పోలీసులు అభ్యర్థులను జన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావును కలిపించారు. – న్యూస్‌టుడే, పంజాగుట్ట

చాత్తాద శ్రీవైష్ణవులకు శిక్షణ ఇప్పిస్తాం



వేణుమాధవ్‌ను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

రామానుజం

మీర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చాత్తాద శ్రీవైష్ణవుల్లోని అర్చకులకు దేవాదాయశాఖ సహకారంతో శిక్షణ ఇప్పించి ధ్రువపత్రాలు అందించేలా కృషి చేస్తామని చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అఖిల భారత అధ్యక్షులు టి. రామానుజం పేర్కొన్నారు. చాత్తాద శ్రీవైష్ణవ సంఘం మహేశ్వరం నియోజకవర్గంశాఖ ఆధ్వర్యంలో మీర్‌పేట పురపాలిక పరిధి బాలాజీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామానుజం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సంఘం నియోజకవర్గ కమిటీ కాలమానినిని ఆవిష్కరించారు. అనంతరం విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామానుజం మాట్లాడుతూ రాష్ట్రంలోని చాత్తాద శ్రీవైష్ణవుల్లోని అర్చకులు తమ వివరాలను అందజేస్తే దేవాదాయశాఖతో మాట్లాడి శిక్షణ ఇప్పిస్తామన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశ్వాపురం వేణుమాధవ్ మాట్లాడుతూ.. మూడు లక్షల మందితో హైదరాబాద్‌లో చాత్తాద శ్రీవైష్ణవ గర్జనను త్వరలో నిర్వహిస్తామన్నారు. ఇటీవల ఎన్నికైన సంఘం రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో పి. వెంకటేశ్వర్లు, బి. పరాంకుశం, అమరేష్, విష్ణు, పుష్పాంజలి, శశిప్రభ, మహేశ్వరం శాఖ ప్రతినిధులు టి. వి. రమణ, కె. నర్సింహాచారి, శేషుబాబు, శశికళ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయం నుంచి వ్యవసాయ క్షేత్రానికి..!

రైతులతో మమేకమై సాగులో సూచనలు, సలహాలు ● ఆధునిక పద్ధతులు వివరిస్తున్న ఉద్యాన వర్సిటీ విద్యార్థులు

చేవెళ్ల, న్యూస్‌టుడే

కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థులు రైతులతో మమేకమయ్యారు. గ్రామాల్లో రైతులతో పాటే ఉంటూ వారికి పంటల సాగులో సలహాలు, సూచనలు ఇస్తున్నారు. కూరగాయలు, పూల పంటల సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించడమే కాకుండా పంటల సాగును లాభదాయకంగా ఎలా మార్చుకోవాలో అన్న విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆధునిక సాగు పద్ధతులను వివరిస్తూ నాణ్యమైన దిగుబడులు సాధించేలా ప్రోత్సహిస్తున్నారు.



పల్గుట్ట గ్రామ పఠం వేసిన విద్యార్థులు



చన్‌వెళ్లిలో క్యారెట్ పంట సాగు చేసిన రైతుకు సలహాలిస్తూ..

ఉద్యాన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న వనపర్తి జిల్లా మోజర్ల ఉద్యాన కళాశాలలో బీఎస్సీ (హార్టికల్చర్) చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్టు పనిలో భాగంగా చేవెళ్ల మండలంలోని పల్గుట్ట, చన్‌వెళ్లి, ఇక్కారెడ్డిగూడ గ్రామాలకు వచ్చారు. నెలన్నర రోజులుగా ఆయా గ్రామాల్లోనే ఉంటూ రైతులతో మమేకమై ఉదయం నుంచి సాయంత్రం వరకు క్షేత్రస్థాయిలో పంటల సాగును పరిశీలిస్తున్నారు. కూరగాయలు, పూలతోటల సాగులో రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలిస్తున్నారు. దాదాపు మూడున్నరేళ్ల పాటు తరగతి గదిలో పాఠాలు వింటూ, అధ్యాపకులు చెప్పిన విషయాలను ఆకళింపు చేసుకున్న విద్యార్థులు వాటిని క్షేత్రస్థాయిలో రైతులకు వివరిస్తున్నారు. కూరగాయలు, పూల సాగును మరింత లాభదాయకంగా ఎలా మార్చుకోవచ్చో సలహాలిస్తూ ప్రోత్సహిస్తున్న తీరు రైతులను అమితంగా ఆకట్టుకుంటోంది.

ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం

రైతులకు సాగులో మెలకువలు చెప్పడంతో పాటు వారి ఆర్థిక స్థితిగతులపై విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారు. పంటలు సాగు చేసే క్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను తెలుసుకుంటున్నారు. ఏ పంటకు ఎంత పెట్టుబడి పెడుతున్నారు.. ఎంత దిగుబడి సాధిస్తున్నారన్న విషయాలను నిశితంగా పరిశీలించి నివేదిక తయారు చేస్తున్నారు. ఎలాంటి చర్యలు చేపడితే పెట్టుబడి వ్యయాన్ని తగ్గించవచ్చు అనే దానిపై ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడులు సాధించడంపై దృష్టి సారిస్తున్నారు.

అలాగే ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి జనాభా, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారులు, అక్షరాస్యత, ఏ రకమైన పంటలు సాగు చేస్తున్నారు.. వివరాలు సేకరిస్తున్నారు. ఆయా గ్రామాల ముఖచిత్రాన్ని సిద్ధం చేయడానికి సర్వే ఉపకరిస్తుందని విద్యార్థులు చెబుతున్నారు. ప్రాజెక్టు పనిలో భాగంగా మూడు నెలల పాటు విద్యార్థులు గ్రామాల్లోనే బస చేయాల్సి ఉంది. దీంతో ఆయా గ్రామాల్లోనే విద్యార్థులు గదులు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. ఉదయమే రైతులతో పాటు పొలాలకు వెళ్లడం, పంటలను పరిశీలించడం, రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం దినచర్యలో భాగంగా పెట్టుకున్నారు.

పూలతోటలతో లాభాల బాట

– ఉప్పుల రవళి, బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థిని, హుజూరాబాద్



క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పల్గుట్ట గ్రామంలో బస చేశాం. ఇక్కడి రైతులు గతంలో సంప్రదాయ పంటలు సాగు చేసేవారు. దశాబ్దకాలంగా పూలసాగు చేపడుతూ లాభాల బాట పట్టారు. గ్రామంలోని రైతుల జీవన విధానంలో చాలా వరకు మార్పు వచ్చింది. ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. లిల్లీ పూల సాగులో పల్గుట్ట గ్రామం ముందు వరుసలో ఉంది.

ఆధునిక పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడులు

స్వాతి, బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థిని, సిద్దిపేట



రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుంది. యంత్ర పరికరాల వినియోగం పెరిగితే కూలీల కొరతను ఎదుర్కొనవచ్చు. రాబోయే రోజుల్లో జనాభా అవసరాలకు అనుగుణంగా పంట దిగుబడులు సాధించాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులే మేలైన మార్గం. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించి వారిని నూతన సాగు విధానాలు అవలంబించేలా ప్రోత్సహిస్తున్నాం.

లాభదాయక పంటలు వేయాలి

వి.మౌనిక, బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థిని, నెక్కొండ



రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాటిపై దృష్టి పెట్టాలి. కొత్త రకం పంటలు సాగు చేస్తే మంచి లాభాలుంటాయి. అలాగే విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. రసాయన ఎరువులతో దిగుబడులు ఎక్కువగా వస్తాయన్నది అపోహ మాత్రమే.

కవిత్వంతో సమాజాన్ని చైతన్యం చేయాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా.ఎన్‌గోపి తదితరులు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: కవిత్వంతో సమాజాన్ని చైతన్యం చేయాలని కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, ప్రముఖ కవి, తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి డా. ఎన్. గోపి అన్నారు. మంగళవారం రాత్రి సుందరయ్య కళానిలయంలో డా. యశోద పెనుబాల రాసిన సగం తెగిన చంద్రుడు (కవిత్వం) పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రచయిత్రి యశోద రాసిన పుస్తకం పాఠకులను ఎంతో ఆకట్టుకునే విధంగా ఉందన్నారు. ప్రేమ, ప్రేరణ, స్ఫూర్తి తదితర భావ కవిత్వాన్ని ఆమె చక్కగా రాశారని కొనియాడారు. అనంతరం నిర్వాహకులు వక్తలను సత్కరించారు. కార్యక్రమానికి రచయిత, సీనియర్ పాత్రికేయులు బిక్కి కృష్ణ అధ్యక్షత వహించగా ప్రభాకర్‌జైనీ, బైస దేవదాస్, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, వై. రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ కవిత్వానికి శ్రీశ్రీ ఆద్యుడు



నివాళులర్పిస్తున్న జూలూరి గౌరీశంకర్ తదితరులు

వివేక్‌నగర్: మహాకవి శ్రీశ్రీ అభ్యుదయ కవిత్వానికి ఆద్యుడు, శక్తిమంతమైన తన కవిత్వంతో యువతరాన్ని ఉగ్రూతలూగించిన ప్రముఖ కవి అని వక్తలు కొనియాడారు. త్యాగరాయగానసభ, శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కళాలలితకళావేదికలో జరిగిన శ్రీశ్రీ జయంతి సభలో వారు ప్రసంగించారు. ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ కదిలించే కవిత్వం రాసి చైతన్యం కలిగించి స్ఫూర్తి, ప్రేరణనిచ్చిన శ్రీశ్రీ కవిత్వం అజరామరమైందన్నారు. త్యాగరాయగానసభ అధ్యక్షులు కళాజనార్దనమూర్తి అధ్యక్షత వహించారు. బాపిరాజు, ఉషశ్రీ, శ్రీమణి, వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్, రాములు శ్రీశ్రీ సినీ గీతాలను పాడారు.

నిర్లక్ష్యం 'కంచె' దాటింది!



పోలీసులు ఆందోళనకారుల్ని నియంత్రించేందుకు వాడే ముళ్ల కంచెను మెహిదీపట్నంలో ఇలా పడేశారు. దీన్ని తొలగించకపోతే ప్రమాదం పొంచి ఉంది

రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలి: ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

నల్లకుంట: పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టి బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 5న హైదరాబాద్‌లో రాష్ట్ర బీసీ విద్యుత్తు ఉద్యోగుల మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యానగర్ బీసీ భవన్‌లో జరిగిన బీసీ విద్యుత్తు ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వెంకన్నగౌడ్, గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమాచార వాహిని

మార్గదర్శి చిట్టి గ్రూపుల వివరాలివీ

హైదరాబాద్: మార్గదర్శి చిట్‌ఫండ్ సికింద్రాబాద్ బ్రాంచిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టి గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం సి.హెచ్. శివలింగ ప్రసాద్, మేనేజరు, సికింద్రాబాద్‌ను సంప్రదించవచ్చు. ఫోన్ నెంబర్లు: 040-23449300/301/302, మొబైల్ నెంబరు: 8008001653.

చిట్టి గ్రూపు	నెలలు	నెలసరి చిట్టి	చిట్టి విలువ
LT VS	50	1,00,000	50,00,000
LT DS	50	50,000	25,00,000
LT XS	50	20,000	10,00,000
LT TS	50	10,000	5,00,000
LT BS	50	5,000	2,50,000
FT ZS	40	25,000	10,00,000
FT WS	40	2,500	1,00,000
TT XS	30	20,000	6,00,000
TT TS	30	10,000	3,00,000

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	96–00	96–00
రిటైల్	118–00	116–00
డ్రెస్డ్	171–00	168–00
స్కిన్‌లెస్	195–00	197–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

6, 7 తేదీల్లో రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కొందుర్గు, న్యూస్‌టుడే: ఈ నెల 6, 7 తేదీల్లో కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలని పోటీల కన్వీనర్ సున్నాల శ్రీనివాస్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లెళ్ల ప్రవీణ్ కోరారు. మంగళవారం జిల్లా స్థాయి వాలీబాల్ సన్నాహక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు గ్రామీణస్థాయి పోటీలతోపాటు ఓపెన్ కేటగిరీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ కేటగిరీలో ప్రథమ బహుమతిగా రూ. 30వేలు, ద్వితీయ రూ. 15 వేలు, గ్రామీణ స్థాయిలో ప్రథమ బహుమతిగా రూ. 10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో తెరాస పార్టీ అధ్యక్షులు కోనేరు నర్సింగ్‌రావు, రాజేశ్ పటేల్, నాయకులు శ్రీధర్ రెడ్డి, రాంచంద్రయ్య, రెడ్డి నర్సింహులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వలస వెళ్లిన కూలీ దుర్మరణం



మృతుడు శంకర్

కొందుర్గు(చౌదరిగూడెం): పొట్ట కూటి కోసం పుణెకు వలస వెళ్లిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. జిల్లేడు చౌదరిగూడెం మండలం వేపకుచ్చ తండాకు చెందిన శంకర్(28) పుణెకు వెళ్లి భవన నిర్మాణ కూలీగా పనిచేస్తున్నాడు. గత నెల 31 తేదీన రాత్రి 11 గంటల సమయంలో అక్కడే రోడ్డు దాటుతుండగా శంకర్‌ను ఆటో ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పుణె నుంచి స్వగ్రామానికి మంగళవారం సాయంత్రానికి మృతదేహం తీసుకువచ్చారు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు కుమారులున్నారు.

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!



ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!

■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ - గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

'మిషన్' నాలుగో విడత

● 42 చెరువుల మరమ్మతులకు టెండర్లు ● మరో 330 చెరువులకు త్వరలోనే ఆమోదం

ఈనాడు, హైదరాబాద్



మిషన్ కాకతీయ నాలుగో విడత కింద మరో పక్షం రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి 42చెరువుల మరమ్మతులకు టెండర్లు పిలిచేందుకు అనుమతులు లభించాయి. సుమారు రూ. 4. 43కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి ఉంది. అలాగే మూడో విడతలో కొన్ని చెరువుల మరమ్మతుల పనులు జరగలేదు.

త్వరలో పూర్తి..

మిషన్ కాకతీయ నాలుగో విడతలో భాగంగా నగర శివారు సహా రంగారెడ్డి జిల్లా పరిధిలో మొత్తం 370 చెరువులను మరమ్మతు చేసేందుకు నీటిపారుదల శాఖ జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇందులో 320 చెరువులకు సంబంధించిన పనులకు ఆమోదానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారు. ఇందులో ఇప్పటి వరకూ 42 చెరువులకు ఆమోదం లభించింది. అంటే చెరువులకు తక్షణం టెండర్లు పిలిచి పనులు అప్పగించవచ్చు. మొత్తం రూ. 4. 35కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతారు. ఇక మిగిలిన చెరువులకు మరో వారంలోగా ఆమోదం లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చెరవుల వివరాలు ఇలా..

- 100 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న చెరువులు... **138** ఉన్నాయి. ఈ చెరువుల పరిధిలో **29,710** ఎకరాల ఆయకట్టు ఉంది.
- 100 ఎకరాల కంటే తక్కువ విస్తీర్ణం ఉన్న చెరువులు... **2339** ఉన్నాయి. వీటి పరిధిలో **69,198** ఎకరాల ఆయకట్టు ఉంది.

ఈ చెరువుల మరమ్మతు పనులు చేపట్టేందుకు ఆమోదం రాగానే ఎట్టి పరిస్థితుల్లో ఈ నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేసి ఎట్టి పరిస్థితుల్లోనే ఫిబ్రవరి నాటికి పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశాలు వచ్చాయి.

మూడో విడతలో పనులు ఇలా..

మూడో విడతలో కూడా దాదాపు రూ. 40కోట్ల వ్యయంతో 370 చెరువుల మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించినా దాదాపు 200 చెరువుల మరమ్మతు పనులు పూర్తి కాలేదు. ఈ పనులన్నీ పూర్తైతే సుమారు 10వేల ఎకరాలకు నీరు అందుతుంది. అయితే గత ఏడాది వానలు జోరుగా పడటంతో చాలా మేరకు చెరువలు నిండుకుండల్లా ఉన్నాయి. సుమారు 75శాతం చెరువుల్లో నీరు అలుగుపారింది. చెరువుల మరమ్మతులు చేపట్టడం సాధ్యం కాలేదు. రబీ పంటకు నీటిని వినియోగించుకున్నాక ఈ చెరువులను మరమ్మతు చేయాలని భావించారు. మళ్లీ ఇప్పుడిప్పుడే ఈ పనులు ప్రారంభమవుతున్నాయని తెలిసింది. అలాగే కొన్ని చోట్ల బిల్లుల చెల్లింపులో కొంత జాప్యం జరగడంతో పనులు జరగలేదని తెలిసింది. కొన్ని చెరువులకు సంబంధించి స్థానికుల నుంచి కూడా అభ్యంతరాలు వ్యక్తం కావడంతో చెరువుల మరమ్మతులు చేపట్టలేకపోయారు. ఈ చెరువులు పట్టా భూముల్లో ఉన్నాయని చెప్పి కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ చెరువుల పనులు పూర్తి చేయాల్సి ఉంది. అంటే మూడో విడతలో మిగిలి పోయిన 200 చెరువుల మరమ్మతులతోపాటు నాలుగో విడతలో చేపట్టాల్సిన 370 చెరువుల పనులను ఈ వేసవి పూర్తయ్యే నాటికి పూర్తి చేయాలి. అంటే కేవలం రానున్న ఐదారు నెలల్లో సుమారు 570 చెరువుల మరమ్మతులు పూర్తి చేయాల్సి ఉంటుంది.





అమ్మో.. ఉద్యానవనం

ఇది నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్. చెరువు సమీపంలో నిత్యం యువతీయువకులు ఫొటోలు దిగుతూ సందడి చేస్తుంటారు. ఇక్కడికి సమీపంలోనే పొదల్లో ఓ పాము తిరుగుతోంది. అప్రమత్తంగా ఉండటం మంచిది.

'గంగిరెద్దుల వారి అరెస్టులు ఆపాలి'



గంగిరెద్దులు ఆడించే వారితో మాట్లాడుతున్న శ్రీనివాస్

రాంనగర్, న్యూస్‌టుడే: గంగిరెద్దుల వారిని అరెస్టు చేయడం ఆపాలని సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ కోరారు. మంగళవారం గోల్కొండ చౌరస్తాలోని సీపీఎం నగర కార్యాలయంలో గంగిరెద్దుల వారితో కలిసి ఆయన మాట్లాడారు. నగరంలో భిక్షాటన చేసే వారిని నిరోధించడం కోసం కొన్ని వారాలుగా మున్సిపల్, పోలీసు అధికారులు వారితోపాటు గంగిరెద్దుల వారిని కూడా అరెస్టు చేయడం దారుణమన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో అనేక మంది గంగిరెద్దుల వారిని అరెస్టు చేసి చంచల్‌గూడ, చర్లపల్లి జైళ్ల శాఖ ఆధ్వర్యంలోని పునరావాస కేంద్రాలకు తరలించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దులు ఆడించి జీవనోపాధి పొందుతారన్నారు. అరెస్టులతో వారి కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నాయన్నారు. గంగిరెద్దుల కులస్థులు అత్యంత వెనుకబడిన తరగతికి చెందిన వారన్నారు. తరతరాలుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గంగిరెద్దులను ఆడించడం జానపద కళగా గుర్తింపు పొందిందన్నారు. గంగిరెద్దులవారిని యాచక వృత్తి కింద పరిగణించడమే చట్ట విరుద్ధమన్నారు. భిక్షాటన నిరోధించే చట్టం- 1977 ప్రజాసమూహంలో భిక్షాటన చేయడం నేరంగా పరిగణిస్తుందే తప్ప గంగిరెద్దులు ఆడించడం ఏ రకంగాను ఆ చట్టం పరిధిలోకి రాదన్నారు. ప్రభుత్వం వారికి ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట నరేశ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరణ



కాలమానినిని ఆవిష్కరిస్తున్న గవర్నర్ నరసింహన్

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానినిని గవర్నర్ నరసింహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. యాదన్న, కోశాధికారి డి. రాములు, హైదరాబాద్ నగర అధ్యక్షులు పెగడ రాజు, పాషా, గీతమ్మ, దుర్గాప్రసాద్, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు



ఈనాడు డిజిటల్, హైదరాబాద్: విద్యుత్తుశాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రాలకు వారి కార్యాలయాలకు వెళ్లి... ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి ఏజీ రమణప్రసాద్ మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గొల్ల, కురుమల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తలసానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

గోల్నాక, న్యూస్‌టుడే: గొల్ల, కురుమల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ యాదవ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, తెరాస నేత గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, తెలంగాణ శ్రీకృష్ణ భవన్ ట్రస్ట్ అధ్యక్షుడు సి. రవీందర్‌యాదవ్‌తో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల, కురుమలను ఐక్యం చేసి వారికి పదెకరాల భూమి, భవనాల నిర్మాణానికి రూ.10 కోట్లను కేటాయించేలా మంత్రి తలసాని కృషి చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో గొల్ల, కురుమలు ఆర్థికంగా మరింత రాణిస్తారని పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం 30న మాదిగ విద్యార్థి గర్జన

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఈ నెల 30న మాదిగ విద్యార్థి గర్జన సభను నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ డా. పిడమర్తి రవి తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం మాదిగ విద్యార్థి జేఏసీ ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. జేఏసీ నాయకుడు అంజిబాబు అధ్యక్షతను నిర్వహించిన సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రాష్ట్రంలో 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన భాజపా, ఇప్పటికీ మూడేళ్లైనా వర్గీకరణ బిల్లు తేలేదని ఆరోపించారు. తెలంగాణలో మాదిగలను మోసం చేసిన బీజేపీకి తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు.



విలేకరులతో మాట్లాడుతున్న పిడమర్తి రవి



దేవయ్యకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధనకు కృషి

నల్లకుంట, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధనకు కృషి చేస్తానని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు సుంకపాక దేవయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ప్రభుత్వం తనను నియమించిన నేపథ్యంలో బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తానన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆయనను నేతలు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వంగపల్లి శ్రీనివాస్, యాతాకుల భాస్కర్, దండు సురేందర్, పి. రమేష్, శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

BANK EXAMS
GENERAL AWARENESS

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?

★ Bank of Maduhra Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger

★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).

★ Foreign phraseology can be learnt through translation.

★ Word-for word translation is the focus.

★ Vocabulary is taught through bilingual list.

★ Grammar is taught deductively (Rules first-Examples next).

★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.

★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.

★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.

★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.

✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.

✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.

✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.

★ Translation in every form is banished from the class room.

★ Attaing oral fluency (speech training) is the prime focus.

★ Vocabulary is taught by means of objects/ natural context.

★ Grammar is taught inductively (Examples first Rules-next)

★ Unit of teaching is a sentence.

★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.

★ Cramming of words is discouraged (memorisation).

★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.

✪ Laborious method as it needs lot of preparation by the teacher.

✪ Complete banishment of use of M.T is not possible.

✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.

✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.

★ Mother tongue is used to activate the target language by the teacher.

★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.

★ Rules of grammar are not taught separately.

★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.

★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.

★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.

★ Not necessary to use costly aids.

★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.

✪ May be suitable for adult learners.

✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.

★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.

★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.

★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.

★ It gives due importance to Text Books and Readers.

★ Permits the use of mother tongue wherever necessary.

★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.

★ It helps to increase the vocabulary of the students.

★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.

✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.

★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.

★ Imperative drills (command) make the learners to acquire the language.

★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.

★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.

★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.

★ Learning is made permanent as it is experienced.

★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.

✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

స్టార్ క్రీడాకారుల జోరు

హరియాణా, ఉత్తరాఖండ్ ముందంజ

ఈనాడు, హైదరాబాద్: కాసాని కృష్ణ స్మారక జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో స్టార్ క్రీడాకారుల జోరు కొనసాగుతుంది. దీంతో అగ్రశ్రేణి ఆటగాళ్ళు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా జట్లు దూసుకుపోతున్నాయి. అనూప్‌కుమార్, మంజీత్ చిల్లార్‌లతో కూడిన హరియాణా వరుస విజయాలతో హోరెత్తిస్తోంది. స్టార్ రైడర్ ప్రదీప్ నర్వాల్ సారథ్యంలో ఉత్తరాఖండ్ సైతం ముందంజ వేసింది. నితిన్ తోమర్, సుర్జిత్‌సింగ్ (సర్వీసెస్), దీపక్ హుడా, వజీర్‌సింగ్ (రాజస్థాన్) ఆయా జట్ల విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇక ఇండియన్ రైల్వేస్, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక జట్లు కూడా సత్తాచాటుతున్నాయి. మంగళవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పురుషుల మ్యాచ్‌ల్లో మహారాష్ట్ర 68-20తో గుజరాత్‌పై, రైల్వేస్ 45-15తో ఆంధ్రప్రదేశ్‌పై, ఉత్తరాఖండ్ 51-23తో పంజాబ్‌పై, రాజస్థాన్ 45-43తో ఝార్ఖండ్‌పై, హిమాచల్‌ప్రదేశ్ 44-18తో బీఎస్ఎన్ఎల్‌పై, బిహార్ 39-27తో తమిళనాడుపై, ఒడిశా 49-39తో అసోంపై, గుజరాత్ 44-37తో పాండిచ్చేరిపై, పంజాబ్ 60-15తో త్రిపురపై, బిహార్ 45-43తో చండీగఢ్‌పై, బీఎస్ఎన్ఎల్ 41-34తో మణిపూర్‌పై, ఆంధ్రప్రదేశ్ 44-43తో చత్తీస్‌గఢ్‌పై నెగ్గాయి. మహిళల్లో హరియాణా 65-10తో పాండిచ్చేరిపై, ఉత్తర్‌ప్రదేశ్ 27-26తో బెంగాల్‌పై, పంజాబ్ 17-13తో కేరళపై, కర్ణాటక 20-19తో చండీగఢ్‌పై, హిమాచల్‌ప్రదేశ్ 39-21తో దిల్లీపై, గుజరాత్ 35-11తో ఉత్తరాఖండ్‌పై, మధ్యప్రదేశ్ 54-27తో ఝార్ఖండ్‌పై, తెలంగాణ 44-40తో అసోంపై గెలుపొందాయి.



తమ జట్టు ఓడటంతో విలపిస్తున్న బెంగాల్ క్రీడాకారిణి



తెలంగాణ, అసోం మహిళల జట్ల హోరాహోరీ



తెలంగాణ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ గోడ పత్రికను విడుదల చేస్తున్న శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరెడ్డి

హైదరాబాద్ శుభారంభం

ముంబయి: అఖిల భారత ఫెడరేషన్ కప్ క్యారమ్ టోర్నమెంట్లో హైదరాబాద్ శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన బాలుర టీమ్ ఛాంపియన్‌షిప్ పూల్-సి మ్యాచ్‌లో హైదరాబాద్ 2-1తో గోవాపై విజయం సాధించింది. ఈ రెండు జట్లు చెరో సింగిల్స్ మ్యాచ్‌లను గెలుచుకోగా.. కీలకమైన డబుల్స్‌లో సబీర్ జమీల్-గిరివర్ధన్ జోడీ.. వినయ్ కేకర్-విశ్వేశ్వర్‌లను ఓడించి హైదరాబాద్‌కు విజయాన్ని అందించింది. మరో మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్.. దిల్లీ చేతిలో ఓటమి పాలైంది. మహిళల డబుల్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఓడిపోయింది. తొలి రౌండ్లో భవాని-షేక్ హుస్నా జోడీ 25-16, 7-25, 11-25తో తుబా సెహర్-నిధి గుప్తా చేతిలో పరాజయం చవిచూశారు.

స్నేహిత్ ర్యాంకు 64



ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ కుర్రాడు ఫిదెల్ ఆర్. స్నేహిత్ 64వ స్థానం సాధించాడు. మంగళవారం ప్రకటించిన అండర్-18 బాలుర ర్యాంకింగ్స్‌లో 24 స్థానాలు మెరుగై 64వ ర్యాంకులో నిలిచాడు. భారత్ తరఫున మానవ్ ఠక్కర్ (18), మానుష్ షా (47) మాత్రమే స్నేహిత్ కంటే మెరుగైన స్థానాల్లో ఉన్నారు.

నిర్యాణం



అనురాగస్మృతిలో
మా అందరికి ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు పంచిన మీరు మా హృదయాలలో కలకాలం నిలిచే వుంటారు. భగవంతుని దివ్యసన్నిధి నుండి మమ్ము సదా ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ....
అక్క : పింజర్ల ప్రమీల యాదవ్
కుమారులు - కోడళ్ళు
కుమార్తెలు- అల్లుళ్ళు
మనుమలు- మనుమరాండ్రు
మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ గెంటి శ్రీశైలం యాదవ్
మరణం : 03.01.2015
కీ॥శే॥ గెంటి ఉమా యాదవ్
మరణం : 15.03.2012
12-2-823/ఎ/155 సంతోష్‌నగర్ కాలనీ మెహిదీపట్నం హైదరాబాద్ నందు జరుగును.

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
పై సమాచారం సంబంధీకులందరికి చేరాలి ఎలా ?
మీ ప్రయత్నానికి ఒక సులభ మార్గం...
ఈనాడు లో ప్రకటన ఇవ్వడం ద్వారా మీ సమస్యకు పరిష్కారం లభించును.
GST 5% అదనం
ఈనాడు హైదరాబాద్ సిటీలో కలర్ ప్రకటన రేటు చాలా తక్కువ వివరాలకు :
L.B.Nagar: 99899 97624, Ameerpet: 80085 14911
Sec-bad : 80085 97633 , Kukatpally: 80085 15142
Mehdipatnam & Chevella: 80081 14462, Charminar: 99590 97638

ఎదురులేని సర్దార్ పటేల్

☛ డిఫెండింగ్ ఛాంపియన్ విజయం

☛ స్ప్రైట్ ఈసీసీ కప్-2017

Supported by

ఈనాడు, హైదరాబాద్: స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో డిఫెండింగ్ ఛాంపియన్ సర్దార్ పటేల్ కళాశాలకు ఎదురులేకుండా పోయింది. నారాయణ విద్యాసంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో ఎస్.పి. కళాశాల ముందంజ వేసింది. మంగళవారం ప్రసాద్ మైదానంలో జరిగిన సీనియర్స్ మ్యాచ్‌లో ఎస్.పి. కళాశాల 15 పరుగుల ఆధిక్యంతో హిందీ మహావిద్యాలయపై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్.పి. కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. వినీత్‌రెడ్డి (38; 24 బంతుల్లో 4x4, 2x6) రాణించాడు. బదులుగా హిందీ మహావిద్యాలయ 10 ఓవర్లలో 3 వికెట్లకు 92 పరుగులు చేసింది.

రాణించిన ప్రేమ్, భీమ్: డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల 13 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ డెంటల్ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన లాల్ బహదూర్ కళాశాల 10 ఓవర్లలో ఒక వికెట్‌కు 78 పరుగులు సాధించింది. ప్రేమ్ (38 నాటౌట్; 32 బంతుల్లో 2x4, 2x6) మెరిశాడు. అనంతరం ప్రభుత్వ కళాశాల 10 ఓవర్లలో 6 వికెట్లకు 65 పరుగులకే చేయగలిగింది. లాల్ బహదూర్ బౌలర్ భీమ్ (3/6) మూడు వికెట్లతో రాణించాడు.

చెలరేగిన గురు, అయూబ్: గురు (55; 27 బంతుల్లో 6x4, 3x6), అయూబ్ (46; 18 బంతుల్లో 4x4, 3x6) చెలరేగడంతో విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (వీజేఐఏఎస్) 71 పరుగుల ఆధిక్యంతో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (వీఐటీఎస్)పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వీజేఐఏఎస్ 10 ఓవర్లలో 5 వికెట్లకు 116 పరుగులు చేసింది. గురు, అయూబ్ సత్తాచాటారు. బదులుగా వీఐటీఎస్ 10 ఓవర్లలో 5 వికెట్లకు 45 పరుగులు చేసింది. వీజేఐఏఎస్ బౌలర్ అవినాష్ (3/2) మెరిశాడు.



గురు (55)



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల



నారాయణ ఐఏఎస్ అకాడమీ

Title Sponsor: Sprite | Main Sponsor: NARAYANA EDUCATIONAL INSTITUTIONS | Associate Sponsor: SRM Institute of Science and Technology | Health Partner: Endura MASS | Driven by: Hero | Medical Partner: MaxCure Hospitals | Online Associate: eeYuva | TV Partner: ETV తెలంగాణ | Organised by: EENADU The Largest Circulated Telugu Daily

★ **సీనియర్స్:** ★ **అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (సీవీఎస్ఆర్):** 84/1 (భరత్ 28 నాటౌట్, వినీత్ 23), **మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 71/4 (రాకేశ్ 26, అఖిల్ 2/14, మణిదీప్ 1/6), ★ **విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్:** 116/5 (గురు 55, అయూబ్ 46, రాంచందర్ 2/10), **విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 45/5 (రాము 11 నాటౌట్, అవినాష్ 3/2), ★ **లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల:** 78/1 (ప్రేమ్ 38 నాటౌట్, మల్లేష్ 21, భువన్ 1/13), **ప్రభుత్వ డెంటల్ కళాశాల:** 65/6 (శ్రీమంత్ 19, పవన్ 13, భీమ్ 3/6), ★ **నారాయణ ఐఏఎస్ అకాడమీ:** 110/5 (మోహన్ 27, తరుణ్ 27 నాటౌట్, సాయికుమార్ 15, రాహుల్ సాగర్ 2/13, తరుణ్ 1/14), **కేశవ్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 56/7 (రాహుల్ సాగర్ 10, కృష్ణ 10 నాటౌట్, ప్రదీప్ 2/6, హర్ష 2/7), ★ **సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల:** 65/6 (నిరంజన్ 16, అనికేత్ 21, ప్రవీణ్ 1/7, వివేక్ 1/11, సతీశ్ 1/11), **హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్:** 66/4 (సతీశ్ 22, వినయ్ 2/21, అనికేత్ 1/6), ★ **మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 72/5 (లోహిత్ 22, ఆకాశ్ తివారి 17, ప్రసన్న 2/8, సాయి భాస్కర్ 1/9), **డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల:** 73/4 (విజయ్ 23, దినేశ్ 14, అరవింద్ 11, రాకేశ్ 2/12, ప్రశాంత్ 1/8, కుమార్ 1/11), ★ **సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 83/9 (విష్ణు నాయక్ 38, అక్షయ్ 13, సాయికుమార్ 2/9, అక్షయ్ 2/15, మధు 2/17), నిజాం కళాశాల: 86/3 (సాయికుమార్ 23 నాటౌట్, అక్షయ్ 23, ప్రణయ్ 1/14, సుమన్ 1/18), ★ **అవంతి కళాశాల:** 77/8 (హరీశ్ 16, నజీం 12, హేమంత్ 3/17, హర్షిత్ 2/11, శ్రీరాజ్ 2/14), **శ్రీచైతన్య డిగ్రీ కళాశాల:** 79/6 (తరుణ్ 11, విజయ్ 10 నాటౌట్, పురుషోత్తం 10, అభిషేక్ 3/19, గౌతమ్ 2/4), ★ **శ్రీఇందు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 74/5 (అఖిల్ 19 నాటౌట్, కల్యాణ్ 13, మణిదీప్ 12, అర్షద్ 2/11, అంకిత్ 2/15, వివేక్ 1/19), **అరోరా కళాశాల:** 76/4 (అర్షద్ 32, మహేశ్ 24 నాటౌట్, నాగార్జున 2/14, సాయికిరణ్ 1/13, శివసాయి 1/21), ★ **సర్దార్ పటేల్ కళాశాల:** 107/3 (వినీత్‌రెడ్డి 38, చందన్ సహాని 15 నాటౌట్, భగత్ వర్మ 15, విశాల్ 2/9, ఫజల్ 1/27), **హిందీ మహావిద్యాలయ:** 92/3 (మహ్మద్ తాహా 34, వరుణ్‌గౌడ్ 28, కృపాచరణ్ 19, భగత్ 2/19, భరత్‌రాజ్ 1/7)

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ చాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: **అతడు, సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 **నీలికలువలు,** 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: **పెళ్లిచేసుకుందాం,** 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: **ఆర్య, సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: **నేనున్నాను.**

ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

ఏ సినిమా ఏ హాల్లో...!

2 కంట్రీస్: ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్: మూసాపేట్ 11:15, 02:45, 6:15, 9:45, కార్నివల్: అమీర్పేట్ 4:40, ఏషియన్ సినీస్క్వేర్ : ఉప్పల్ 1:30, 4:35, 7:50, 11:00, ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్: అత్తాపూర్ 10:40, 1:30, 4:30, అంజలి: 11:15, 2:15, 6:15, 9:15, ఏషియన్ రాధిక : ఈసిఐఎల్ 7:25, ఏషియన్ శాహెన్షా: చింతల్ 2:45, ఏషియన్ స్వప్న 70: కాటేదాన్ 06:00, ఏషియన్ శివ: 6:15, అంబ: 11:30, 2:30, 6:30, 9:30, కార్నివల్: లియోనియా, శామీర్‌పేట్ 4:10, సినీపోలిస్: మంత్ర మాల్, 1:05, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 06:55, సినీప్లానెట్ : కొంపల్లి 1:40, 7:45, సినీపోలిస్: మంజీర మాల్, 1:15, ఐనాక్స్: జివికె వన్, 7:50, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, 1:50, కోణార్క్: 11:15, 2:15, 6:15, 9:15, కళ్యాణి మూవీ మ్యాక్స్: 11:15, 2:30, 6:15, 9:30, కుమార్ : కాచిగూడ 11:15, 2:15, 6:15, 9:15, లక్ష్మి థియేటర్: శంషాబాద్ 11:30, 2:30, 6:15, 9:15, మెట్రో : బహదూర్‌పుర 11:30, 2:30, 6:00, 9:00, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 10:30, 4:55, ప్రసాద్స్: 11:00, 5:00, 11:00, పివిఆర్: పంజాగుట్ట, 1:30, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 11:20, 4:20, రాఘవేంద్ర 35: మల్కాజ్‌గిరి 11:15, 2:15, 6:15, 9:15, సత్యం: 11:45, 2:45, 6:45, 9:45, శ్రీదేవి: 11:30, 2:30, 6:30, 9:30, శ్రీలత మరియు శ్రీదేవి కాంప్లెక్స్: చందా నగర్ 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ మయూరి: 11:15, 2:15, 6:15, 9:15, సూపర్ : బాలాపూర్ 11:15, 2:15, శ్రీ ప్రేమ: తుక్కుగూడ 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ రమణ డిజిటల్ : అంబర్‌పేట్ 11:15, 2:15, శ్రీనివాస : ఉప్పల్ 11:30, 2:30, 6:30, 9:30, సంతోష్ : అబిడ్స్ 11:30, 2:30, 6:00, 9:15, శ్రీ సాయి పూజ: సూరారం 11:00, 2:00, 6:00, 9:00, శివ పార్వతి: 11:15, 2:30, 6:15, 9:30, తాళ్లూరి థియేటర్స్: కుషాయిగూడ 11:15, 2:15, 6:15, 9:15, విష్ణు : 11:15, 2:15, 6:15, 9:15, యాదగిరి : 11:30, 2:30, 6:00, 9:00.

ఎంసిఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి): ఏషియన్ షా: చింతల్ 2:30, 9:30, కార్నివల్: అమీర్పేట్ 10:30, 1:30, 7:45, 10:45, ఏషియన్ జిపిఆర్ : కూకట్‌పల్లి 10:40, 4:40, 7:30, 10:40, ఏషియన్ సినీస్క్వేర్ : ఉప్పల్ 10:30, 1:40, 4:40, 7:40, 10:35, ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్: 10:45, 1:45, 4:50, 7:35, 10:20, ఏషియన్ రాధిక : ఈసిఐఎల్ 10:45, 1:40, 7:35, 10:35, ఏషియన్ గంగా: దిల్సుఖ్ నగర్ 6:00, ఏషియన్ శాహెన్షా: చింతల్ 11:30, ఏషియన్ స్వప్న 70 : కాటేదాన్ 11:15, 2:15, 9:00, ఏషియన్ శివ: దిల్సుఖ్ నగర్ 11:15, 2:00, కార్నివల్: లియోనియా, శామీర్‌పేట్ 4:15, 7:30, 10:30, భుజంగ 70 : జీడిమెట్ల 11:00, 2:00, 6:00, 9:00, బివికె మల్టీప్లెక్స్ విజయలక్ష్మి: ఎల్‌బి నగర్ 11:10, 2:00, 4:45, 7:30, 10:30, భ్రమరాంబ 70: కూకట్‌పల్లి 11:30, 2:45, 6:30, 9:45, సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్ 10:00, 2:20, 3:50, 7:55, 9:40, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 09:45, 1:10, 3:55, 7:55, 10:15, సినీప్లానెట్ : కొంపల్లి 10:30, 1:35, 4:40, 7:30, 10:20, సినీపోలిస్: మంజీర మాల్, 10:15, 1:50, 4:30, 7:15, 10:45, పివిఆర్: ఇనార్బిట్, 10:00, 1:05, 4:10, 7:15, 10:20, పివిఆర్: ఆర్‌కె సినీప్లెక్స్, 10:00, 7:30, 11:00, గెలాక్సీ: టోలిచౌకీ 11:00, 2:00, 6:00, 9:00, గణేష్ 70 : శంషాబాద్ 11:15, 2:15, 6:00, 9:00, గోకుల్ 70 : 11:15, 2:15, 6:15, 9:15, బిఆర్ హైటెక్ 70 : 11:00, 2:15, 6:00, 9:15, ఐనాక్స్: జివికె వన్, 10:00, 1:40, 4:15, 7:05, 10:40, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, 9:30, 12:25, 4:40, 7:35, 10:30, జగదాంబ: ఘట్కేసర్ 10:45, 2:15, 5:45, 9:15, జ్యోతి : ఐడిఏ బొలారం 11:15, 2:15, 6:15, 9:15, కృష్ణ సినిమా: నాగారం 11:00, 2:00, 6:00, 9:00, లక్ష్మి కళా మందిర్: అల్వాల్ 11:30, 2:30, 6:30, 9:30, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 1:30, 4:30, 7:30, 11:00, మంజు: 11:00, 2:00, 6:00, 9:00, పద్మావతి : కాచిగూడ 11:30, 2:30, 6:00, 9:15, ప్రసాద్స్: 10:00, 12:45, 3:30, 6:00, 8:35, 11:15, పివిఆర్: పంజాగుట్ట, 10:05, 1:25, 4:20, 7:55, 10:50, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 10:05, 11:05, 1:10, 4:50, 7:55, 10:30, 11:00, సుష్మ: 11:15, 2:15, 6:15, 9:15, సెన్సేషన్ సన్‌షైన్: 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ కృష్ణ : అలియాబాద్ 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ లక్ష్మి డీలక్స్ : కర్మన్ ఘాట్ 12:00, 3:00, 7:00, 10:00, శ్రీలత మరియు శ్రీదేవి కాంప్లెక్స్: చందా నగర్ 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ రమణ 70: 11:00, 2:00, 6:00, 9:00, సాయి రంగా: 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ కృష్ణ 70 : ఉప్పల్ 11:15, 2:15, 6:15, 9:15, శ్రీ రాములు 70 : 11:30, 2:30, 6:30, 9:30, శ్రీ సాయి రామ్ : 11:15, 2:15, 6:15, 9:15, సంతోష్ : ఇబ్రహింపట్నం 11:00, 2:00, 6:00, 9:00, సుదర్శన్ 35: 11:00, 2:15, 5:45, 9:15, శ్రీ వెంకట సాయి 70 : కీసర 11:00, 2:00, 6:00, 9:00, ఎస్‌వీఆర్‌స్ శివ శక్తి థియేటర్: కాప్రా 11:00, 2:00, 6:00, 9:00, మేఘ: దిల్సుఖ్‌నగర్ 11:15, 2:15, 6:15, 9:15, తాళ్లూరి థియేటర్స్: కుషాయిగూడ 11:00, 6:00, టివోలి : ఎక్స్‌ట్రీమ్ 01:50, 7:50, టివోలి: 10:40, వైజయంతి : 11:00, 2:00, 6:00, 9:00, ఎస్వీ సినీస్క్వేర్: పటాన్‌చెరువు 11:00, 2:00, 6:00, 9:00, విశ్వనాథ్ 70: 11:45, 2:45, 6:45, 9:45.

ఒక్క క్షణం: ఏషియన్ షా: చింతల్ 11:15, 6:15, ఏషియన్ లక్ష్మీకళ: మూసాపేట్ 11:00, 2:30, 6:00, 9:30, కార్నివల్: అమీర్పేట్ 10:00, 4:15, ఏషియన్ జిపిఆర్ మల్టీప్లెక్స్: 10:40, 1:35, 4:30, 7:25, 10:25, ఏషియన్ సినీస్క్వేర్ : ఉప్పల్ 10:35, 1:30, 4:35, 7:35, 10:35, ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్: 10:30, 4:45, 7:40, 10:40, ఏషియన్ రాధిక : ఈసిఐఎల్ 10:35, 4:35, 10:30, అరాధన: 11:00, 2:00, 6:00, 9:00, ఏషియన్ గంగా: దిల్సుఖ్‌నగర్ 11:00, 2:15, ఏషియన్ స్వప్న 35: కాటేదాన్ 2:15, కార్నివల్: లియోనియా, శామీర్‌పేట్ 2:00, 7:40, బివికె మల్టీప్లెక్స్ విజయలక్ష్మి: ఎల్‌బి నగర్ 11:00, 4:50, సినీపోలిస్: మంత్ర మాల్, 09:50, 4:20, 10:15, సినీ టౌన్: 11:15, 2:30, 6:00, 9:15, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 10:00, 12:45, 7:45, సినీప్లానెట్ : కొంపల్లి 10:35, 4:20, 7:35, 10:20, సినీపోలిస్: మంజీర మాల్, 10:40, 1:45, 7:45, పివిఆర్: ఇనార్బిట్, 11:00, 4:30, 7:45, 11:00, పివిఆర్: ఆర్‌కె సినీప్లెక్స్, 10:35, 1:00, 7:25, ఇంద్ర: కర్మన్ ఘాట్ 12:00, 3:00, 7:00, 10:00, ఐనాక్స్:జివికె వన్, 10:50, 3:30, 11:00, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, 10:40, 3:20, 10:10, మల్లికార్జున 70: కూకట్‌పల్లి 11:15, 2:30, 6:15, 9:30, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 1:45, 8:00, నర్తకి : అల్వాల్ 11:30, 2:30, 6:30, 9:30, ప్రసాద్స్: 10:00, 12:30, 2:00, 8:00, పివిఆర్: పంజాగుట్ట, 11:30, 5:15, 7:20, 11:00, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 10:00, 1:15, 4:30, 7:45, 11:00, రాజధాని డీలక్స్ : 11:00, 2:00, 6:00, 9:00, రుక్మిణి : పటాన్‌చెరువు 11:00, 2:00, 6:00, 9:00, రాఘవేంద్ర మినీ: 11:15, 2:15, 6:15, 9:15, సపన : అబిడ్స్ 11:30, 2:30, 6:00, 9:00, సెన్సేషన్ ఇన్సోమ్నియ: 11:15, 2:15, శారద 70 : కాప్రా 11:00, 2:00, 6:00, 9:00, సంధ్య 35 : 11:00, 2:00, 6:00, 9:00, సూపర్ : బాలాపూర్ 06:15, 9:15, శ్రీ రమణ డిజిటల్: 06:15, 9:15, తాళ్లూరి థియేటర్స్: కుషాయిగూడ 11:15, 2:15, 9:15, టివోలి: 11:00, 4:45, 7:40, 10:20, విమల్ 70 : 11:15, 2:15, 6:15, 9:15, విజేత 70 : 11:00, 2:00, 6:00, 9:00.

గృహం: టివోలి: 11:00.

జ్యూమంజి: వెల్కమ్ టూ ది జంగల్: సప్తగిరి : ఆర్‌టిసి ఎక్స్ రోడ్స్ 11:00, 2:00, 6:00, 9:00.

ప్రాజెక్ట్ జెడ్: ఏషియన్ సినీస్క్వేర్ మల్టీప్లెక్స్: ఉప్పల్ 10:40, ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్: మూసాపేట్ 11:30, 2:45, ఏషియన్ రాధిక మల్టీప్లెక్స్: ఈసిఐఎల్ 10:40, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 11:00, 10:40, సినీప్లానెట్ : కొంపల్లి 10:45, దేవి 70: 11:00, 2:15, 5:45, 9:15, వెంకటాద్రి 70 : 11:15, 2:15, 6:15, 9:15, తాళ్లూరి థియేటర్స్: కుషాయిగూడ 06:15.

మళ్ళీ రావా: పివిఆర్ ఫోరమ్ మాల్: 4:15.

హలో!: ఏషియన్ లక్ష్మీకళ : మూసాపేట్ 11:30, 2:45, 6:30, 9:45, కార్నివల్: అమీర్పేట్ 2:00, 7:45, 10:25, ఏషియన్ జిపిఆర్ మల్టీప్లెక్స్: 11:00, 1:40, 4:45, 7:40, ఏషియన్ సినీస్క్వేర్ మల్టీప్లెక్స్: ఉప్పల్ 10:45, 1:45, 4:50, 7:40, 10:40, ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్: 1:50, 7:45, 10:40, అర్జున్ 70 : 11:30, 2:30, 6:30, 9:30, ఏషియన్ రాధిక: ఈసిఐఎల్ 1:50, 4:45, 7:45, ఏషియన్ గంగా: 9:00, ఏషియన్ శాహెన్షా: చింతల్ 6:30, ఏషియన్ జ్యోతి: ఆర్‌సి పురం 11:15, 2:15, 6:00, 9:00, ఏషియన్ స్వప్న 35 : కాటేదాన్ 11:15, 6:00, కార్నివల్: లియోనియా, శామీర్‌పేట్ 1:30, 10:20, బివికె మల్టీప్లెక్స్ విజయలక్ష్మి: ఎల్‌బి నగర్ 11:20, 1:50, 4:40, 7:15, 10:00, సినీపోలిస్: మంత్ర మాల్, 10:20, 1:00, 4:10, 7:25, సినీ టౌన్: 11:30, 2:45, 6:30, 9:30, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 10:45, 5:00, 11:00, సినీప్లానెట్ మల్టీప్లెక్స్: కొంపల్లి 10:40, 1:50, 4:50, 7:40, 10:35, సినీపోలిస్: మంజీర మాల్, కూకట్‌పల్లి 11:00, 5:00, 11:00, పివిఆర్: ఇనార్బిట్, 10:40, 5:25, 8:10, 10:50, పివిఆర్: ఆర్‌కె సినీప్లెక్స్, 1:50, 10:50, ఐనాక్స్: జివికె వన్, 2:00, 5:20, 10:30, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, 2:00, 7:15, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 10:30, 4:45, 11:00, నాగేంద్ర: కర్మన్‌ఘాట్ 12:00, 3:00, 7:00, 10:00, ప్రశాంత్: 11:00, 2:00, 6:00, 9:00, ప్రసాద్స్: 10:00, 3:30, 8:45, 11:15, అలంకార్: లంగర్‌హౌస్ 11:00, 2:00, 6:00, 9:00, పివిఆర్: పంజాగుట్ట, 10:40, 4:50, 7:40, 10:30, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 10:00, 1:35, 4:25, 8:00, 10:50, రాజధాని 70 : 11:00, 2:00, 6:00, 9:00, రాజ్యలక్ష్మి 70 : ఉప్పల్ 11:00, 2:00, 6:00, 9:00, రాఘవేంద్ర 70 : 11:15, 2:15, 6:15, 9:15, రంగా 70 : 11:00, 2:00, 6:00, 9:00, సెలెక్ట్ టాకీస్: బొలారం 12:00, 3:00, 7:00, 10:00, శాంతి: 11:00, 2:00, 6:00, 9:00, సంపూర్ణ 70 : 11:15, 2:15, 6:15, 9:15, తాళ్లూరి థియేటర్స్: కుషాయిగూడ 02:00, 9:00, టివోలి: 2:00, 4:45, 10:40.

హిందీ

జ్యూమంజి: వెల్కమ్ టూ ది జంగల్ - 3డి: వెంకటరమణ : కాచిగూడ 11:30, 2:30, 6:00, 9:15,రామకృష్ణ 70 - ఇంద్ర సినిమాస్: అబిడ్స్ 11:30, 2:30, 6:00, 9:15.

టైగర్ జిందా హై: ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్: మూసాపేట్ 6:15, 9:50, కార్నివల్: అమీర్పేట్ 11:00, 1:00, 4:30, 7:20, 10:35, ఏషియన్ జిపిఆర్ మల్టీప్లెక్స్: 1:45, 10:35, ఏషియన్ సినీస్క్వేర్ మల్టీప్లెక్స్: ఉప్పల్ 10:30, 1:40, 4:40, 7:45, 10:45, ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్: అత్తాపూర్ 10:35, 1:30, 4:35, 7:35, 10:25, ఏషియన్ రాధిక మల్టీప్లెక్స్: ఈసిఐఎల్ 1:25, 4:25, 10:40, ఏషియన్ శాహెన్షా: చింతల్ 9:45, ఏషియన్ స్వప్న 35 : కాటేదాన్ 09:00, ఏషియన్ శివ: దిల్సుఖ్‌నగర్ 9:15, కార్నివల్: లియోనియా, శామీర్‌పేట్ 10:20, 1:00, 7:15, బివికె మల్టీప్లెక్స్ విజయలక్ష్మి: ఎల్‌బి నగర్ 1:50, 7:45, 10:45, సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్ 09:00, 10:50, 12:30, 4:00, 7:00, 7:30, 10:30, 11:00, సినీ టౌన్: మియాపూర్ 11:00, 2:15, 6:00, 9:15, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 09:30, 1:10, 1:30, 4:15, 7:10, 10:50, సినీప్లానెట్ మల్టీప్లెక్స్: కొంపల్లి 1:25, 4:40, 10:45, సినీపోలిస్: మంజీర మాల్, కూకట్‌పల్లి 10:30, 12:40, 4:00, 7:20, 7:30, 10:40, పివిఆర్: ఇనార్బిట్, 10:45, 1:30, 4:45, 7:25, 10:40, 11:00, పివిఆర్: ఆర్‌కె సినీప్లెక్స్, 1:05, 4:20, 11:10, ఐనాక్స్: జివికె వన్, 10:20, 1:00, 2:05, 4:45, 6:45, 7:20, 10:00, 10:45, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ 10:10, 1:25, 3:45, 5:00, 6:35, 7:00, 9:50, 10:20, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 10:15, 1:15, 7:30, 10:30, ముక్త ఎ2 సినిమాస్: అబిడ్స్ 11:15, 2:30, 6:00, 9:30, ప్రసాద్స్ : 10:45, 1:45, 4:45, 7:45, 10:45, ప్రసాద్స్:లార్జ్ స్క్రీన్ 4:00, 7:00, 10:00, ప్రియా : మల్లేపల్లి 12:00, 3:00, 6:30, 9:30, పివిఆర్: పంజాగుట్ట, 10:00, 1:00, 4:30, 7:25, 11:00, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 10:10, 11:15, 1:00, 2:10, 4:35, 7:05, 7:25, 10:30, 11:00, సెన్సేషన్ ఇన్సోమ్నియ: ఖైరతాబాద్ 07:00, 10:00, సంధ్య 70 : 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ రామ థియేటర్: బహదూర్‌పుర 11:30, 2:30, 6:00, 9:00, శ్రీ సాయి రాజా : ముషీరాబాద్ 11:30, 2:30, 6:00, 9:00, తారకరామా : కాచిగూడ 11:00, 2:15, 5:45, 9:00, శ్యామా: 11:45, 2:45, 6:00, 9:00, టివోలి : ఎక్స్‌ట్రీమ్ 10:45, 4:45, 10:45, టివోలి: 1:40, 7:15, 7:30.

ఫుక్రే రిటర్న్స్: సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్ 01:05.

ఇంగ్లీష్

కోకో - 3డి: ప్రసాద్స్: 4:00, పివిఆర్: ఇనార్బిట్, 2:15, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 5:05.

జ్యూమంజి: వెల్కమ్ టూ ది జంగల్: సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్ 11:40, 2:25, 5:05, 6:50, 8:00, 10:40, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 11:00, 1:35, 4:10, 7:40, 10:15, సినీపోలిస్: మంజీర మాల్, 10:10, 2:00, 5:20, 8:00, 10:45, పివిఆర్: ఇనార్బిట్, 11:10, 11:35, 1:50, 5:05, 7:50, 10:30, పివిఆర్: ఆర్‌కె సినీప్లెక్స్, 10:20, 4:30, 7:40, ఐనాక్స్:జివికె వన్, 10:20, 11:05, 1:45, 4:25, 8:05, 10:10, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, 10:40, 1:10, 8:10, 10:40, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 11:25, 4:30, 7:00, 10:00, ప్రసాద్స్: 6:15, 8:45, 11:05, ప్రసాద్స్:లార్జ్ స్క్రీన్ 11:00, 1:30, పివిఆర్: పంజాగుట్ట, 11:20, 2:00, 4:40, 10:40, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 11:15, 2:00, 2:40, 5:20, 8:00, 10:40, టివోలి: 11:30, 5:00.

ది గ్రేటెస్ట్ షోమ్యాన్ : కార్నివల్: అమీర్పేట్ 7:40, సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్ 05:30, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 04:50, 10:55, సినీపోలిస్: మంజీర మాల్, 4:50, 10:15, పివిఆర్: ఇనార్బిట్, 2:20, 8:15, పివిఆర్: ఆర్‌కె సినీప్లెక్స్, 4:40, ఐనాక్స్: జివికె వన్, 10:40, 8:10, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, 11:40, 4:50, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 2:00, ప్రసాద్స్: 6:30, పివిఆర్: పంజాగుట్ట, 2:45, 8:30, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 1:50, 8:05, టివోలి: 2:00.

ఫెర్డినాండ్ - 3డి: పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 2:40.

వాండర్: ఐనాక్స్: జివికె వన్, 1:00, పివిఆర్: ఇనార్బిట్, 4:45, పివిఆర్ ఫోరమ్ మాల్: 5:35.

స్టార్ వార్స్:ది లాస్ట్ జేడీ - 3డి: ప్రసాద్స్: 1:00, ఐనాక్స్:జివికె వన్, బంజారా హిల్స్ 4:45, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: 10:50.

అమ్మాయిలు నచ్చే డిజైన్లు.. కళాంజలిలో ఫ్యాషన్ దుస్తులు!



ఈనాడు, హైదరాబాద్: ఆధునిక యువతులు మెచ్చే ఎన్నో ఫ్యాషన్ డిజైన్లు కళాంజలిలో కొలువుదీరాయి. ఇప్పటి ట్రెండ్‌కు తగినట్లు వైవిధ్యమైన రంగులు కట్టి పడేస్తున్నాయి. తుస్సార్ ఫ్లోరల్ ప్రింటెడ్ లెహంగా, ఎంబిలైజ్డ్ బ్రౌజ్ ఇన్ పీచ్, షిఫాన్ దుపట్టా ఫ్యాషన్‌కు అద్దం పడుతున్నాయి. వేడుకలు, పండుగల వేళ ధరించేందుకు ఇప్పటి అమ్మాయిలు వీటిని బాగా ఇష్టపడుతున్నారు. అన్నివర్గాలకు నయా డ్రెస్‌లు అందుబాటు ధరల్లో ఉండటం విశేషం.

అవకాశవాది మందకృష్ణ: యాతాకుల భాస్కర్

నల్లకుంట, న్యూస్‌టుడే: సొంత ప్రయోజనాల కోసం ఎస్సీలను వాడుకుంటున్న మందకృష్ణ అవకాశవాదిగా మారాడని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ ఆరోపించారు. మంగళవారం విద్యానగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణ ఉద్యమానికి అండగా ఉన్న మంత్రి కడియం శ్రీహరిని మాదిగల ద్రోహి అని ప్రచారం చేయడం ఎంతవరకు సబబో చెప్పాలన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..మాదిగల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయాడని అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు దేవయ్య, కనకరాజు, సురేందర్ పాల్గొన్నారు.



ఫౌంటెయిన్ వద్ద ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు



సొరంగం నుంచి వస్తున్న విద్యార్థినులు

రాష్ట్రపతి నిలయానికి విద్యార్థుల బారులు



నక్షత్ర వాటిక వద్ద చిన్నారులు



సెంట్రల్ కారిడార్‌లో..



రాష్ట్రపతిని వీవీపీలు కలిసే గది

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించడానికి తొలిరోజు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మంగళవారం ఉదయం పలుచగా ప్రారంభమైన సందర్శకుల సంఖ్య మధ్యాహ్నానికి కొద్దిగా పెరిగింది. మొత్తం 770 మంది సందర్శించారు. చాలా మంది సందర్శకులు సాయంత్రం నాలుగు గంటల తర్వాత రావడంతో నిలయం అధికారులు అనుమతి ఇవ్వలేదు. పనిదినాల నేపథ్యంలో సమయాన్ని సాయంత్రం పొడిగించాలని పలువురు విజ్ఞప్తి చేసినా అధికారులు భద్రత కారణాల దృష్ట్యా అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. సాయంత్రం అయిదు గంటల తర్వాత నిలయం పరిసరాల్లో రక్షణశాఖ నిషేధాజ్ఞలు ఉంటాయని తెలిపారు.

– న్యూస్‌టుడే, అల్వాల్

హుషారుగా పడవ షికారు

హుస్సేన్ సాగర్‌లో 10,100 మంది ప్రయాణం ● ఒకేరోజు రూ. 6.40 లక్షల ఆదాయం



పర్యాటకులకు రక్షణ జాకెట్‌లు వేస్తున్న సిబ్బంది



బోటు ప్రయాణికుల కోలాహలం

ఈనాడు – హైదరాబాద్

పర్యాటక రంగానికి హుస్సేన్ సాగర్‌లోని పడవ షికారు కొత్త జోష్‌నిచ్చింది. లుంబినీ పార్కులోని బోటు షికారు యూనిట్ పెట్టిన నాటి నుంచి ఎప్పుడూ లేనివిధంగా పర్యాటకులను సాగర్‌లో విహారానికి తీసుకెళ్లి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. కొత్త ఏడాది మొదటిరోజున ఏకంగా 10,100 మంది సాగర్‌లో విహరించారు. ఇది పర్యాటక శాఖ చరిత్రలో సరికొత్త రికార్డు అని అక్కడి బోటు యూనిట్ మేనేజర్ రాజలింగం చెప్పారు. దీంతో రూ.6.40 లక్షల ఆదాయం సంస్థకు సమకూరిందన్నారు. ఈసారి దాదాపుగా అందరికీ లైఫ్ జాకెట్లను సమకూర్చామని చెప్పారు. గోవా, ముంబయి, కాకినాడ నుంచి లైఫ్ జాకెట్లను సంస్థ సమకూర్చుకుంది.

ఎవరూ నిరుత్సాహ పడకుండా..

బోటు షికారుకు రద్దీ డిసెంబరు 31తోనే మొదలైంది. ఏడాది చివరిరోజు 9 వేల మందికిపైగా పర్యాటకులు విహరించారు. ఇలా రూ.5.50 లక్షల ఆదాయం సమకూరింది. ఈ రికార్డుతోపాటు గత రికార్డులన్నీ జనవరి 1న సాగర్ విహారం అధిగమించింది. వంద మంది సామర్థ్యం ఉన్న భాగమతి బోటుతోపాటు.. రెండు స్పీడ్ బోట్లను సాంకేతిక ఇబ్బందుల వల్ల ఆపేసినా ఉదయం నుంచి రాత్రి వరకు 10,100 మందిని విహారానికి తీసుకెళ్లడంలో సిబ్బంది సమష్టి కృషి ఉందని యూనిట్ మేనేజర్ చెప్పారు. అన్ని బోట్లు నడిచినట్లయితే ఆదాయం మరో రూ.లక్ష దాటేదన్నారు.

రాష్ట్రపతి బోటు ఎక్కడంతో ధైర్యం..

కృష్ణా నదిలో పడవ మునక తర్వాత ఎందుకులే ఇబ్బంది పడడం అని కొంత మంది వెనుకడుగు వేసి ఉండొచ్చు. ఇలాంటి తరుణంలో దేశ ప్రథమ పౌరుడు.. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 40 నిమిషాలపాటు.. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు.. బుద్ధుడి దగ్గర ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొనడం అందరిలో భరోసా నింపిందని పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులు చెప్పారు. రాష్ట్రపతి ప్రయాణించిన ఖైరున్నీసా బోటులోనే ప్రయాణించేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపారని సిబ్బంది చెప్పారు. దీనిని అందంగా తీర్చిదిద్దడమే కారణమని తెలుస్తోంది. స్పీడ్ బోట్లు 4, డీలక్స్ బోట్లు 3 ఉన్నాయి. మెకనైజ్డ్ బోట్లు 5 నడుస్తున్నాయి. ఇందులో స్పీడ్ బోట్లలో ఇద్దరు ప్రయాణించవచ్చు.. డీలక్స్ బోటులో 8 మంది ప్రయాణించవచ్చు. ఖైరున్నీసా బోటులో వంద మంది ప్రయాణించవచ్చు. అలాగే భగీరథ బోటులో 150 మంది వరకూ ప్రయాణించవచ్చు.



కలెక్టర్ యోగితారాణాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు

హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలపాలి

జిల్లా కలెక్టర్ యోగితారాణా

నాంపల్లి, న్యూస్‌టుడే: హైదరాబాద్ జిల్లాను అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో అగ్రగామిగా నిలిపేందుకు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ యోగితారాణా అధికారులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం తనను కలిసిన వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఉద్యోగులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను అర్హులకు చేర్చేందుకు నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్‌ను పేద మహిళలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతాన్ని చిన్నారులు అందరికీ అందించాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాకు గురికాకుండా పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ క్యాలెండర్, గెజిటెడ్ అధికారుల సంఘాల క్యాలెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఇంఛార్జి జేసీ నిఖిల, ఇంఛార్జి డీఆర్‌వో సరళావందనం, ఆర్డీవో చంద్రకళ, జిల్లా టీజీవో అధ్యక్షులు కృష్ణాయాదవ్, జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, యూనస్, నాల్గవ తరగతి రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సదానంద్ పాల్గొన్నారు.

జిల్లా తహసీల్దార్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా సైదులు



ఫిలింనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా టి. సైదులు (ఖైరతాబాద్ తహసీల్దారు) నియమితులైనట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం టీజీటీఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లచ్చిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గౌతంకుమార్, రాష్ట్ర కోశాధికారి రాములు సమక్షంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సయ్య (కలెక్టరేట్), ఉపాధ్యక్షులుగా సుజాత (హిమయత్‌నగర్ తహసీల్దారు), అసోసియేట్ ప్రెసిడెంట్స్‌గా శైలజ (ముషీరాబాద్ తహసీల్దారు), సుగుణ (మారేడుపల్లి తహసీల్దారు) నియమితులైనట్లు రాములు తెలిపారు.

అంబర్‌పేట

గోల్నాక మార్కెట్‌లో వైద్య శిబిరం నేడు

నల్లకుంట, న్యూస్‌టుడే: : నల్లకుంట డివిజన్ గోల్నాక మార్కెట్‌లో ఈ నెల 3న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తెలిపారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్తీకి చెందిన మహిళ ఇటీవల డెంగీ వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. వాధులపై అవగాహన కల్పించేందుకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

బాధితురాలికి ఆర్థిక సాయం



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ప్రతినిధులు

కాచిగూడ, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధి బాధితురాలికి కాచిగూడలోని తెలంగాణ ఫర్మార్మింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తోటి కళాకారిణి దుర్గా (28)కు అసోసియేషన్ అధ్యక్షుడు జి.బాబురావు, ఉపాధ్యక్షుడు మువ్వా శ్రీధర్ తదితరులు తమ వంతుగా రూ.81 వేల చెక్కును అందజేశారు. బాధితురాలిని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి కళాకారుడికి తమ అసోసియేషన్‌లో ఉచితంగా సభ్యత్వం ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి అనిల్, కోశాధికారి వీఎల్‌కే చారి, కిరణ్, మహావీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ చౌరస్తాలో ట్రాఫిక్ మళ్లింపు

- బడీచౌడీలో మెట్రో పనుల నేపథ్యం
- రద్దీ వేళల్లో స్తంభించిపోతున్న ట్రాఫిక్

న్యూస్‌టుడే, కాచిగూడ

మెట్రో రైలు నిర్మాణ పనుల నేపథ్యంలో కాచిగూడ చౌరస్తాలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్), మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) మార్గంలో మెట్రో రైలు పనులు జరుగుతున్నాయి. ఈ రైలు మార్గం కాచిగూడ చౌరస్తా మీదుగా వెళుతుంది. ప్రస్తుతం కాచిగూడ చౌరస్తా నుంచి బడీచౌడీ మీదుగా సుల్తాన్‌బజార్ వైపునకు పిల్లర్లు తదితర పనులు జరుగుతున్నాయి. మెట్రో పనుల కారణంగా కాచిగూడ చౌరస్తా నుంచి బడీచౌడీ మీదుగా కోఠి వైపునకు వెళ్లే వాహనాలను ట్రాఫిక్ పోలీసులు నిలిపివేశారు. ఈ వాహనాలను కాచిగూడ చౌరస్తాలోని తారకరామ సినిమా థియేటర్ మీదుగా మళ్లిస్తున్నారు. గతంలో వన్‌వే ట్రాఫిక్ కొనసాగిన ఈ రోడ్డులో టూవేగా అనుమతించడంతో ట్రాఫిక్ స్తంభించిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

2003 లో సర్వే

నగర జనాభా 2021 నాటికి 1.36 కోట్లకు చేరుకుంటుందనే అంచనాతో ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపర్చడానికి చర్యలు చేపట్టారు. వాహనాలతో ఏర్పడే ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి మెట్రో రైలు నిర్మించాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ 2003 అక్టోబరులో నిర్ణయించింది. ఈ మేరకు దిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్‌తో సర్వే చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మించే మెట్రో రైలు ప్రాజెక్ట్‌కు రూ. 4 వేల కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేశారు. అందులో భాగంగా నగరంలో మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టారు. కాచిగూడ చౌరస్తా మీదుగా జూబ్లీబస్ స్టేషన్-ఎంజీబీఎస్ మార్గంలో 10 కిలోమీటర్ల వరకు రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. సుల్తాన్‌బజార్ మార్కెట్ మీదుగా వెళుతున్న మెట్రో రైలు అలైన్‌మెంట్‌ను మార్చాలనే డిమాండ్ కారణంగా ఈ మార్గంలో నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగింది.

నిలిచిపోతున్న వాహనాలు

కాచిగూడ చౌరస్తా నుంచి బడీచౌడీ మీదుగా కోఠి వైపునకు సికింద్రాబాద్ వైపు నుంచి ప్రతి రోజు వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు వన్‌వే పద్ధతిలో సాగుతాయి. కోఠి వైపు నుంచి వచ్చే వాహనాలు రాంకోఠి చౌరస్తా మీదుగా తారకరామ సినిమా థియేటర్ ముందు వన్‌వేగా కాచిగూడ చౌరస్తాకు వచ్చి సికింద్రాబాద్ వైపునకు వెళుతాయి. బడీచౌడీలో జరుగుతున్న మెట్రో రైలు పనుల కారణంగా కాచిగూడ చౌరస్తాలో ఈ మార్గాన్ని మూసివేశారు. ఆర్టీసీ బస్సులు, ఇతర భారీ వాహనాలను టూవే పద్ధతిలో తారకరామ సినిమా థియేటర్ ముందు నుంచి రాంకోఠి చౌరస్తా మీదుగా కోఠి వైపునకు మళ్లించారు. ఈ రహదారి ఇరుకుగా ఉండటం వల్ల ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో వాహనాలు నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



తారకరామ థియేటర్ వైపు టూవే వాహనాలకు అనుమతి



బడీచౌడీ వైపు మూసివేసిన రోడ్డు

వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా

– చంద్రకుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, కాచిగూడ



మెట్రో పనుల కారణంగా కాచిగూడ చౌరస్తాలో చేపట్టిన ట్రాఫిక్ మళ్లింపుతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాం. సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీసులతో కలిసి సమన్వయంతో ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో ట్రాఫిక్ నిలిచిపోకుండా కృషి చేస్తున్నాం. వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చూస్తున్నాం.

పార్కుల సందర్శన



మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీదేవి

నల్లకుంట, న్యూస్‌టుడే: నల్లకుంట కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి పార్కులను సందర్శించారు. మంగళవారం డివిజన్‌లోని తిలక్‌నగర్, ఇందిరానగర్, విజ్ఞాన్‌పురికాలనీ, లింగాలగడ్డ పార్కులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పార్కుల్లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలపై ప్రతిపాదనలు తయారు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు సంజయ్, శ్రీధర్, స్థానికులు భాగ్యలక్ష్మి, లక్ష్మమ్మ, సరోజ, నీరజ, రాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను కళాభిమానులు బహిష్కరించాలి



మల్లం రమేశ్

గోల్నాక: మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన గజల్ శ్రీనివాస్‌ను కళా సంస్థలు, కళాభిమానులు బహిష్కరించాలని ఆనందలహరి సాంస్కృతిక సంస్థ కన్వీనర్, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మల్లం రమేశ్ పిలుపునిచ్చారు. స్వతహాగా గజల్ శ్రీనివాస్ ప్రవర్తన, వ్యవహారశైలి ఎదుటివారికి ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. మంగళవారం అంబర్‌పేటలో ఆయన మాట్లాడారు. కళాకారుడిగా పేరు ప్రతిష్ఠలు, గుర్తింపు రావడం సహజమని దీన్ని దుర్వినియోగం చేస్తూ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడం తగదని హితవు పలికారు. ఈ కేసులో పోలీసులు ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఫీవరాసుపత్రిలో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్

నల్లకుంట, న్యూస్‌టుడే: నల్లకుంట ఫీవరాసుపత్రిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షుడు, ఫార్మసీ ఇన్‌ఛార్జి జలిగామ అశోక్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన వేడుకల్లో వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఐపీఎం సంచాలకులు, ఫీవరాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ కేక్ కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి పండుగ వాతావరణాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ రేణుక, ప్రొఫెసర్ రవీందర్, ఆసుపత్రి పరిపాలనాధికారిణి విజయశాంతి, వైద్యులు సునీల్, ధనుంజయ, సునీత, అనుపమ, అధికారులు సామ్యూల్, పద్మ, గీతాబాయి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలి

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య అన్నారు. చెత్తరహిత డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. మంగళవారం బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు కాలనీలోని అంజయ్య పార్కులో కంపోస్ట్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. అందులో పొడి చెత్త వేసి ఎరువు తయారుచేసే ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్కాల చైతన్య మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్కిల్ సహాయ వైద్యాధికారి హేమలత, ఏఈ ఫరీద్, తెరాస నేతలు ఎక్కాల కన్నా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎక్కాల చైతన్య తదితరులు

అనాథ బాలలకు బొమ్మల పంపిణీ



అనాథ బాలలతో సంస్కార ఫౌండేషన్ ప్రతినిధులు

కాచిగూడ: కాచిగూడ నింబోలిఅడ్డలోని సంస్కార ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథ బాలలకు బొమ్మలను పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం సంస్కార ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జోత్స్న తిరునగరి, డాక్టర్ శ్రీధర్ అనాథ ఆశ్రమ బాలలకు ఆటల పోటీలు నిర్వహించి బొమ్మలను అందజేశారు. బాలలతో కేకు కోయించారు. కృతిక, కార్తీక్, కిరణ్, అఫ్రోజ్, సంజీవ్, హరీష్, రాజు, సందీప్, మహమ్మద్, సంతోశ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్వాగతోత్సవ వేడుకలు

బర్కత్‌పుర : బర్కత్‌పురలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్డ్)లో మంగళవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిఫ్డ్ ఆవరణలో కేక్ కోసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వ్యాఖ్యాత ప్రదీప్తి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎల్.విశాలక్ష్మి మాట్లాడుతూ ఈ వేడుకలు విద్యార్థుల్లో సహృదయమైన వాతావరణానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కె.రాములు, బింధుమాదవి, బిందు మాధురి, స్వప్న పాల్గొన్నారు.



కార్యక్రమంలో విద్యార్థినులు

డాక్టర్ ఓడితల విశ్వనాథ్‌రావు సేవలు మరువలేనివి

విద్యానగర్, న్యూస్‌టుడే : విశ్వ హిందూ పరిషత్ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, సంఘ సేవకుడు డాక్టర్ ఓడితల విశ్వనాథ్‌రావు (76) బ్రాహ్మణ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.సురేష్‌చందర్‌రావు, అధ్యక్షుడు పి.జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శ కె.రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలుగా వందలాది మంది పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారని, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారని, బ్రాహ్మణ సమాజానికి నిరంతరం సేవలు అందించిన మహనీయుడని వారు కొనియాడారు. విశ్వనాథ్‌రావు అకాల మరణం తీరని లోటని వారు పేర్కొన్నారు.

కీళ్ల నొప్పుల శిబిరం నేటి నుంచి

కాచిగూడ : కీళ్ల నొప్పులకు సంబంధించిన వైద్య శిబిరాన్ని ఈ నెల 3 నుంచి వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ మ్యాడం జనార్దన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కాచిగూడలోని మున్నూరు కాపు సంఘం ఆవరణలోని ఛారిటబుల్ క్లీనిక్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని చెప్పారు. కీళ్లు, మోకాళ్లు, నడుము, మెడ, భుజాల నొప్పులు, పక్షవాతానికి ఉచిత చికిత్స అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నంబరు: 040-24659405 ను సంప్రదించాలని సూచించారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 97633 99596 15855
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 8008553018
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9949184442 9676333436
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

అంబర్‌పేట

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (మంగళవారం నాటివి.. కిలో రూపాయలలో) .. . టమాట-7, ఆలుగడ్డ-15, వంకాయ 30, క్యాబేజీ-30, బెండకాయ-35, దొండకాయ-25, కాకరకాయ-40, బీన్స్-35, దోసకాయ-25, సొరకాయ-15, బీరకాయ-35, క్యాప్సికం-30, చామగడ్డ-35, క్యారేట్ -40, పచ్చిమిర్చి- 30, ఉల్లిగడ్డ-35, వెల్లుల్లి-50, అల్లం-40.



శునకాల స్వైరవిహారంతో బెంబేలు

☆ బస్టాపులో నిరీక్షించేందుకు భయపడుతున్న ప్రయాణికులు

న్యూస్‌టుడే, విద్యానగర్

బస్టాపుల్లో శునకాలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తుండడంతో ప్రయాణికులను తీవ్ర భయాందోళన చెందుతున్నారు. వాటి బెడద వల్ల ప్రయాణ ప్రాంగణంలో బస్సుల కోసం నిరీక్షించేందుకు ప్రయాణికులు భయపడుతున్నారు. వాటి బెడద వల్ల దూరంగా నిలిచి ఉండడం వల్ల బస్సులను అందుకోలేకపోతున్నామని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు.

నల్లకుంట డివిజన్ శివం రోడ్డులోని ఎన్‌సీసీ చౌరస్తా బస్టాపులో వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తుంటాయి. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

పెరుగుతున్న వీధి కుక్కలు

డివిజన్‌లోని ఎన్‌సీసీ చౌరస్తాలోని బస్టాపులో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోంది. అధిక సంఖ్యలో శునకాలు ఉంటుండడంతో బస్సుల కోసం వేచి చూసేందుకు ప్రయాణికులు జంకుతున్నారు. అప్పుడప్పుడు మొరుగుతూ ప్రయాణికులపైకి రావడం, భయపెట్టడం సర్వసాధారణంగా మారింది. కుక్కలు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయోనానే భయం ప్రయాణికుల్లో నెలకొంది. రాత్రింబవళ్లు ప్రాంగణంలో తిష్ఠ వేస్తుండడంతో బయట నిరీక్షించాల్సి వస్తోందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో బస్టాపులో ఆగిన బస్సును అందుకోలేకపోతున్నామని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంగణంలో కుక్కలు ఉంటుండడంతో మహిళలు, వృద్ధులు, పిల్లలు బస్టాపులోని నిరీక్షించేందుకు భయపడుతున్నారు. దీంతో వారు బస్టాపునకు ముందు భాగంలో లేదా వెనుక ప్రాంతంలో నిరీక్షించాల్సి వస్తోంది. ఈ క్రమంలో బస్సు ఆగగానే ఎక్కేందుకు వెళ్లేసరికి అందకుండా పోతోందని పలువురు విచారం వ్యక్తం చేశారు.

నివారణ చర్యలు చేపట్టండి

గుంపులు గుంపులుగా వీధి కుక్కలు ప్రాంగణంలో సంచరిస్తుండడంతో ప్రయాణికులు అక్కడ ఉండడానికి భయపడుతున్నారు. పలుసార్లు ప్రయాణికులపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఇటీవల వాటి సంఖ్య పెరిగింది. పది కుక్కలకు పైగా ఉంటాయని, అవి తరచూ పొట్లాడుకుంటూ ప్రయాణికులపైకి వస్తుండడంతో వారు భయపడుతున్నారు. జీహెచ్‌ఎంసీ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ఎన్‌సీసీ చౌరస్తా బస్టాపులో కుక్కలు

టీఎమ్మార్పీఎస్ గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రిక విడుదల చేస్తున్న నేతలు

గోల్నాక, న్యూస్‌టుడే: తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. మంగళవారం అంబర్‌పేట మండల కార్యాలయం వద్ద టీఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బోయ వెంకట రమణ మాదిగ ఆధ్వర్యంలో గోడపత్రికను మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టుడా స్రావు మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బి.నాగేశ్వర్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో టీఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో నేతలు సురేష్, నరేందర్, లక్ష్మయ్య, మధు, రమేష్, బక్కయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నివారించాలి



రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పులిజగన్

గోల్నాక, న్యూస్‌టుడే: రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నివారించాలని అంబర్‌పేట కార్పొరేటర్ పులిజగన్ కోరారు. రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న జాప్యం కారణంగా స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మంగళవారం ప్రేమ్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాదిక్, విష్ణువర్ధన్, శ్రీనివాస్‌గుప్తా, రవికుమార్, లక్ష్మణ్, వెంకట్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

'మేము మీకు తోడుగా ఉంటాం' కార్యక్రమంతో చేయూత

గోల్నాక, న్యూస్‌టుడే: 'మేము మీకు తోడుగా ఉంటాం' (హమ్ ఆప్‌కే సాత్‌హై) కార్యక్రమం ద్వారా నగరవాసులకు చేయూత అందిచామని తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం తాగి వాహనాలను నడిపితే జరిగే ప్రమాదాలను నివారించడానికి తమ వంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. మంగళవారం అంబర్‌పేటలో ఆయన మాట్లాడారు. ఆదివారం రాత్రి నూతన వేడుకల సందర్భంగా మద్యం తాగి ఇంటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్న 1200 మందిని 300 క్యాబ్‌లలో సురక్షితంగా చేర్చామన్నారు.

పోలీసుల దిగ్బంధంలో పార్శిగుట్ట

ముషీరాబాద్, రాంనగర్, బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 48 గంటల ఉపవాస దీక్షకు పిలుపు నివ్వడంతో పార్శిగుట్ట పరిసరాలను పోలీసులు దిగ్బంధించారు. ఎక్కడ చూసినా భారీగా పోలీసులు కనిపించారు. పార్శిగుట్ట చౌరస్తాలో బారికేడ్లను ఏర్పాటుచేశారు. సికింద్రాబాద్ వైపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఎంసీహెచ్ కాలనీ నుంచి పార్శిగుట్ట వైపు రోడ్డుకు బారికేడ్లను అడ్డు పెట్టారు. దీంతో స్థానికులు, వాహనదారులు, పాదచారులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చింది. సికింద్రాబాద్ నుంచి పార్శిగుట్ట మీదుగా గంగపుత్ర వరకు నడిచే 44 నంబర్ ఆర్టీసీ బస్సులను దారి మళ్లించారు.

మంత్రులకు ఆత్మీయ సన్మానం

గోల్నాక, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రులను ఘనంగా సన్మానించారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ కాలేరు వెంకటేశ్ మంత్రి పద్మారావును ఆయన నివాసంలో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భరత్‌రాజ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘం నేతలు రాహుల్‌వీర్, శ్రవణ్, బబ్లూ, అభిలాష్, పవన్, వినీత్‌రెడ్డి తదితరులు మాజీ మంత్రి, తెరాస రాష్ట్ర నేత సి.కృష్ణాయాదవ్‌ను సన్మానించారు.

కాచిగూడ: కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన కార్యాలయంలో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో నేతలు కన్నా, శేషు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



పద్మారావుకు శుభాకాంక్షలు తెల్పుతున్న వెంకటేశ్



తలసానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైతన్య



కృష్ణాయాదవ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నేతలు

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

విద్యానగర్, న్యూస్‌టుడే: షిర్డీ సాయిబాబా సంస్థాన్ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని శాసన సభ్యుడు జి.కిషన్‌రెడ్డి కోరారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ శివం రోడ్డులోని షిర్డీ సాయిబాబా సంస్థాన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాన్ అభివృద్ధికి తాను అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. సంస్థాన్ ఛైర్మన్‌గా ఎస్.రాజు వస్తాద్, అధ్యక్షుడిగా పి.కృష్ణ, ఉపాధ్యక్షులు కొండూరి సాయిబాబా, టి.శంకర్, ఎం.రాజేశ్వర్‌రావు, కె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వీవీ సాయి, సంయుక్త కార్యదర్శులుగా కిషన్‌రావు, ఎంఎస్ఎస్.శర్మ, ప్రసాద్ రావు, కోశాధికారిగా మూల రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులతో కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత కిషన్‌రెడ్డి దంపతులు బాబాకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులు కిషన్‌రెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, దళిత సేవ రాష్ట్ర అధ్యక్షుడు జేబీ రాజు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.గోవర్ధన్ రెడ్డి, ప్రొఫెసర్ ఎస్.రాజిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.



కార్యవర్గ సభ్యులతో కిషన్‌రెడ్డి

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

గోల్నాక, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇచ్చి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మ ప్రజలకు సూచించారు. ఇంటింటికి వచ్చే జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని కోరారు. మంగళవారం గోల్నాక తులసీనగర్ లంకలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో తడి, పొడి చెత్తపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడారు. రహదారులపై చెత్త వేయకుండా పారిశుద్ధ్యానికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, అలకనంద, వీణ, కృష్ణారావు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తారకరాజు, శ్రీధర్, ప్రవీణ్, నేతలు వెంకటు, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో కార్పొరేటర్ కాలేరు పద్మ, విద్యార్థులు

విద్యా సంస్థలను బెదిరిస్తున్న ముగ్గురి అరెస్ట్

గోల్నాక, న్యూస్‌టుడే: డబ్బుల కోసం విద్యా సంస్థలను బెదిరిస్తున్న ముగ్గురిని అంబర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కుమార్ కథనం ప్రకారం... ఆటోనగర్‌కు చెందిన కారు డ్రైవర్ వడ్డేపల్లి రాకేశ్ (31), హయత్‌నగర్ సూర్యవంశీ కాలనీకి చెందిన ఓ ఫైనాన్స్ మార్కెటింగ్ ఉద్యోగి షేక్ అజారుద్దీన్ (21), ఎల్‌బీనగర్‌కు చెందిన నిరుద్యోగి జె.ప్రసాద్ (29) కలిసి బృందంగా ఏర్పడ్డారు. తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక పేరుతో వీరు డబ్బుల కోసం ఫోను ద్వారా విద్యా సంస్థల వారిని బెదిరిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. ఎస్సై సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that M. Kamalamma is the owner of H.no.2-3-18/11, Plot no.44, Land admeasuring 227.6 sq.yds., situated at Tulasinagar Colony, Amberpet, Hyderabad who acquired the same vide Registered sale deed no. 167 of 1981. M Kamalamma has executed Will dated 4-4-2016 and bequeathed the said property to M.Lokashankar and M.Purushotham Goud and expired on 6-4-2016. M.Lokashankar and M.Purushotham Goud has acquired absolute clear and Marketable title over the said property

Whosoever has got any claims or rights over the above mentioned property. Please contact **J.Sivanesan, Advocate, Contact No. 9393099915** within 10 days from date of publication of this notice.



బహదూర్‌పుర

షాదీ ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చార్మినార్: షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను పేద కుటుంబాలు సద్విని యోగం చేసుకోవాలని చార్మినార్ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఖిల్వత్ ఉర్దూమస్కాన్‌హాల్‌లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోహెల్ మహమూద్‌ఖాద్రీ, ముజఫర్‌అలీముస్తఫా, ప్రకాశ్, చాంద్‌బాషా, మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలకు కసరత్తు

250 కుటుంబాలుంటే అనుమతికి నిర్ణయం

బల్దియా, వైద్య శాఖాధికారుల సమాలోచనలు

అనువైన సామాజిక భవనాలపై దృష్టి

సైదాబాద్, న్యూస్‌టుడే: మురికివాడల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు బల్దియా, వైద్య శాఖలు సమాలోచనలు చేస్తున్నాయి. అనువైన సామాజిక భవనాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మలక్‌పేట నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న సామాజిక భవనాలతోపాటు ప్రజలకు అనువుగా ఉండే వాటిపై దృష్టిసారిస్తున్నారు. జనవరి మాసంలోనే బస్తీ దవాఖానాలు ప్రారంభించే అవకాశాలు ఉండటంతో బల్దియా, వైద్య శాఖల అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి కసరత్తు ప్రారంభించారు. గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, కమిషనర్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి బృందం ఇటీవల దిల్లీ పర్యటనలో మెహల్లా క్లీనిక్‌ల పనితీరును పరిశీలించారు. మురికివాడలకు చెందిన ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందుల పంపిణీలు ఉచితంగా అందించేందుకు రాష్ట్ర సర్కార్ సైతం అంగీకరించడంతో మలక్‌పేట క్లస్టర్ పరిధుల్లో పలు ప్రాంతాలు ఎంపిక చేశారు. గ్రేటర్ అధికారులు ఈ మేరకు సైదాబాద్ డివిజన్‌లోని గాంధీనగర్, ఛావునీ డివిజన్‌లోని గుడిబౌలీ, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని శివశంకర్‌నగర్ ఎంపిక చేశారు. అయితే క్షేత్రస్థాయిలో శివశంకర్‌నగర్‌తోపాటు యాఖుత్‌పురాలోని సింగరేణి కాలనీ గుడిసెలు, ఎంబీ హట్స్‌లు కూడా అనుకూలంగా ఉంటాయని వైద్యాధికారులు ప్రతిపాదనలు ఇప్పటికే పంపారు. తాజాగా శివశంకర్‌నగర్ దాదాపు ఖరారయ్యే అవకాలున్నాయని సమాచారం.

స్థాయి సంఘానికి సిఫారసులు..

బల్దియా స్థాయి సంఘానికి వైద్యులు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు దృష్టిసారించాల్సిందిగా కోరుతున్నా పలు ప్రాంతాల్లో సామాజిక భవనాల కేటాయింపు తలనొప్పులుగా మారుతున్నాయి. బల్దియాధికారులు సామాజిక భవనాలు అనువుగా ఉంటాయని భావిస్తుండగా, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందుకు అభ్యంతరం తెలుపుతున్నారు. తమ సూచనల మేరకు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలంటూ ఇప్పటికే మనసులో మాటను ఉన్నతాధికారుల ముందు వ్యక్తం చేశారు. అయినప్పటికీ వైద్య శాఖాధికారుల సూచన పరిగణనలోకి తీసుకుని స్థాయీ సంఘం నిర్ణయాను సారం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 250 కుటుంబాలున్న బస్తీల్లో దాదాపు వెయ్యికి పైగా జనాభా ఉంటే బస్తీ దవాఖానాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోనున్నారు.



గాంధీనగర్‌బస్తీ సామాజిక భవనం

బస్తీ దవాఖానాల్లో ఉచిత సేవలు..

ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నాలుగు కిలో మీటర్ల పరిధిలో ఉండని బస్తీల్లో దిల్లీ తరహా మొహల్లా క్లీనిక్‌లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. మలక్‌పేట క్లస్టర్ పరిధిలో గడ్డిఅన్నారం, మూసారాంబాగ్, మలక్‌పేట, మాదన్నపేట, జాంబాగ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్‌సీ) వైద్య సేవలు అందిస్తున్నాయి. ఇందులో మలక్‌పేట, మాదన్నపేట యూపీహెచ్‌సీ పరిధుల్లో శివశంకర్‌నగర్, సింగరేణికాలనీ గుడిసెలు, ఎంబీ హట్స్ అనువుగా ఉంటాయని వైద్యాధికారులు భావిస్తున్నారు. అయితే బల్దియాధికారులు మాత్రం గాంధీనగర్‌బస్తీ, గుడిబౌలీ, శివశంకర్‌నగర్ ప్రాంతాల్లో తొలి దఫాగా జనవరిలో ప్రారంభించేందుకు నిర్ణయించారు. దశలవారీగా అనువైన బస్తీల్లోనూ ప్రారంభించే అవకాశాలున్నాయి. బస్తీ దవాఖానాల్లో అనారోగ్య సమస్యలకు సేవలు అందించేందుకు ప్రధానంగా దృష్టిసారించనున్నారు. బస్తీవాసులకు ప్రయోజనకరంగా ఉండే తరహాలో వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన పాతనగర కాంగ్రెస్ నాయకులు



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సదానంద్‌ముదిరాజ్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: పాతనగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.ఆర్.సదానంద్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు మామిడి గోపి తదితరులు రేవంత్‌రెడ్డిని గాంధీభవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాతనగర సమస్యలపై పోరాడాలని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని కోరారు.

ఖాజాబిలాల్ ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

మాదన్నపేట, న్యూస్‌టుడే: యాఖుత్‌పురా నియోజకవర్గం రెయిన్‌బజార్ డివిజన్‌లో మంగళవారం ఖాజాబిలాల్ నిర్వహించదలచిన బైకు ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. రెయిన్‌బజార్ మాజీ కార్పొరేటర్ ఖాజాబిలాల్ ఇటీవలే ఎంఐఎం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బైక్‌లపై రెయిన్‌బజార్ నుంచి గాంధీభవన్ వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ఈ ప్రాంతంలో 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీకి అనుమతించమని మీర్‌చౌక్ ఏసీపీ ఆనంద్ తెలిపారు. దీంతో ఒక్కడే బుల్లెట్ వాహనంపై వెళ్లారు. అతని వెనక కొంతమంది వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వారి వాహనాలు ఆపేశారు.



క్రీడలతో మానసికోల్లాసం



జట్టుతో కరచాలనం చేస్తున్న రూప్‌రాజ్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక వ్యాయామానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని భాజపా నగర ఉపాధ్యక్షుడు సి.రూప్‌రాజ్ పేర్కొన్నారు. కందికల్ గేట్‌లోని శ్రీ సరస్వతీ విద్యామందిరం ఉన్నత పాఠశాలలో విద్యాపీఠం సంకుల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం జరిగాయి. ఈ పోటీలను రూప్‌రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూప్‌రాజ్ మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. నిరంతర సాధన, పట్టుదల ఉంటే క్రీడల్లో విజయం సాధించవచ్చునన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు ఓటములను సమదృష్టితో చూడాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని రూప్‌రాజ్ సూచించారు. కార్యక్రమంలో కందికల్ సరస్వతీ విద్యామందిరం ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు ఇ.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న సంకులస్థాయి క్రీడా పోటీల్లో ఆరు పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఛత్రినాక ఎస్ఐ శేఖర్, యజ్ఞానంద్ అగర్వాల్, పుల్లారెడ్డి, నాయిని వెంకటేశ్, ఎం.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠభరితంగా పోటీలు..

కందికల్ శ్రీసరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం సంకుల స్థాయి క్రీడా పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. క్రీడా పోటీల్లో భాగంగా కబడీ, ఖోఖో, చదరంగం, పరుగు పందెం, వాలీబాల్, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కందికల్, వాల్మీకినగర్, అలియాబాద్, ఉప్పుగూడ తదితర పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు సహాయపడాలి

బండ్లగూడ, న్యూస్‌టుడే: నాగోల్ ఆర్య వైశ్య సంఘం నూతన సంవత్సర కాలమానిని సంఘం వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మంగళవారం బండ్లగూడ చౌరస్తా సమీపంలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు ఐకమత్యంగా ఉంటూ సమాజంలోని పేదలకు సహాయపడాలని పిలుపునిచ్చారు. ప్రతినిధులు డి.భిక్షపతిగుప్తా, ఆర్.సుధాకర్‌గుప్తా, ఎ.కృష్ణమూర్తిగుప్తా, పి.శ్రీనివాస్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మేము సైతం..



మొక్కలు నాటుతున్న అయ్యప్ప మాలధారులు

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్టపై చారిత్రక శ్రీస్వయంభువు లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం ఆవరణలో అయ్యప్ప మాలధారులు మంగళవారం మొక్కలు నాటారు. దేవస్థానంలో సన్నిధానం ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప దీక్షాధారులు పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అంటూ మొక్కలు నాటి నీరు పట్టారు. గురుస్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

కేశవగిరి, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కృష్ణయ్య కథనం ప్రకారం... బండ్లగూడ జహంగీరాబాద్‌లోని మిల్లత్‌నగర్‌లో నివసించే మహ్మద్ ఆమిర్(20) ఈ నెల 30వ తేదీన ఇంట్లోకి బయటకు వెళ్లాడు. రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు అన్ని చోట్లా వెతికారు. ఆమిర్ జాడ లేకపోవడంతో అతడి తల్లి అఫ్సర్‌ఖాన్ చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమిర్ జాడ తెలిసిన వారు ఠాణాలో సమాచారం ఇవ్వాలని ఎస్సై కృష్ణయ్య కోరారు.



మహ్మద్ ఆమిర్(20)

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99590 97638 80087 09756

ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9652535305

ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

చాంద్రాయణగుట్ట



షాదీ ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చార్మినార్: షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను పేద కుటుంబాలు సద్విని యోగం చేసుకోవాలని చార్మినార్ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఖిల్వత్ ఉర్దూమస్కాన్‌హాల్‌లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోహెల్ మహమూద్‌ఖాద్రీ, ముజఫర్‌అలీముస్తఫా, ప్రకాశ్, చాంద్‌బాషా, మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలకు కసరత్తు

250 కుటుంబాలుంటే అనుమతికి నిర్ణయం

బల్దియా, వైద్య శాఖాధికారుల సమాలోచనలు

అనువైన సామాజిక భవనాలపై దృష్టి

సైదాబాద్, న్యూస్‌టుడే: మురికివాడల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు బల్దియా, వైద్య శాఖలు సమాలోచనలు చేస్తున్నాయి. అనువైన సామాజిక భవనాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మలక్‌పేట నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న సామాజిక భవనాలతోపాటు ప్రజలకు అనువుగా ఉండే వాటిపై దృష్టిసారిస్తున్నారు. జనవరి మాసంలోనే బస్తీ దవాఖానాలు ప్రారంభించే అవకాశాలు ఉండటంతో బల్దియా, వైద్య శాఖల అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి కసరత్తు ప్రారంభించారు. గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, కమిషనర్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి బృందం ఇటీవల దిల్లీ పర్యటనలో మెహల్లా క్లీనిక్‌ల పనితీరును పరిశీలించారు. మురికివాడలకు చెందిన ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందుల పంపిణీలు ఉచితంగా అందించేందుకు రాష్ట్ర సర్కార్ సైతం అంగీకరించడంతో మలక్‌పేట క్లస్టర్ పరిధుల్లో పలు ప్రాంతాలు ఎంపిక చేశారు. గ్రేటర్ అధికారులు ఈ మేరకు సైదాబాద్ డివిజన్‌లోని గాంధీనగర్, ఛావునీ డివిజన్‌లోని గుడిబౌలీ, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని శివశంకర్‌నగర్ ఎంపిక చేశారు. అయితే క్షేత్రస్థాయిలో శివశంకర్‌నగర్‌తోపాటు యాఖుత్‌పురాలోని సింగరేణి కాలనీ గుడిసెలు, ఎంబీ హట్స్‌లు కూడా అనుకూలంగా ఉంటాయని వైద్యాధికారులు ప్రతిపాదనలు ఇప్పటికే పంపారు. తాజాగా శివశంకర్‌నగర్ దాదాపు ఖరారయ్యే అవకాలున్నాయని సమాచారం.

స్థాయి సంఘానికి సిఫారసులు..

బల్దియా స్థాయి సంఘానికి వైద్యులు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు దృష్టిసారించాల్సిందిగా కోరుతున్నా పలు ప్రాంతాల్లో సామాజిక భవనాల కేటాయింపులు తలనొప్పులుగా మారుతున్నాయి. బల్దియాధికారులు సామాజిక భవనాలు అనువుగా ఉంటాయని భావిస్తుండగా, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందుకు అభ్యంతరం తెలుపుతున్నారు. తమ సూచనల మేరకు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలంటూ ఇప్పటికే మనసులో మాటను ఉన్నతాధికారుల ముందు వ్యక్తం చేశారు. అయినప్పటికీ వైద్య శాఖాధికారుల సూచన పరిగణనలోకి తీసుకుని స్థాయీ సంఘం నిర్ణయాను సారం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 250 కుటుంబాలున్న బస్తీల్లో దాదాపు వెయ్యికి పైగా జనాభా ఉంటే బస్తీ దవాఖానాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోనున్నారు.



గాంధీనగర్‌బస్తీ సామాజిక భవనం

బస్తీ దవాఖానాల్లో ఉచిత సేవలు..

ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నాలుగు కిలో మీటర్ల పరిధిలో ఉండని బస్తీల్లో దిల్లీ తరహా మొహల్లా క్లీనిక్‌లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. మలక్‌పేట క్లస్టర్ పరిధిలో గడ్డిఅన్నారం, మూసారాంబాగ్, మలక్‌పేట, మాదన్నపేట, జాంబాగ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్‌సీ) వైద్య సేవలు అందిస్తున్నాయి. ఇందులో మలక్‌పేట, మాదన్నపేట యూపీహెచ్‌సీ పరిధుల్లో శివశంకర్‌నగర్, సింగరేణికాలనీ గుడిసెలు, ఎంబీ హట్స్ అనువుగా ఉంటాయని వైద్యాధికారులు భావిస్తున్నారు. అయితే బల్దియాధికారులు మాత్రం గాంధీనగర్‌బస్తీ, గుడిబౌలీ, శివశంకర్‌నగర్ ప్రాంతాల్లో తొలి దఫాగా జనవరిలో ప్రారంభించేందుకు నిర్ణయించారు. దశలవారీగా అనువైన బస్తీల్లోనూ ప్రారంభించే అవకాశాలున్నాయి. బస్తీ దవాఖానాల్లో అనారోగ్య సమస్యలకు సేవలు అందించేందుకు ప్రధానంగా దృష్టిసారించనున్నారు. బస్తీవాసులకు ప్రయోజనకరంగా ఉండే తరహాలో వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన పాతనగర కాంగ్రెస్ నాయకులు



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సదానంద్‌ముదిరాజ్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: పాతనగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.ఆర్.సదానంద్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు మామిడి గోపి తదితరులు రేవంత్‌రెడ్డిని గాంధీభవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాతనగర సమస్యలపై పోరాడాలని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని కోరారు.

ఖాజాబిలాల్ ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

మాదన్నపేట, న్యూస్‌టుడే: యాఖుత్‌పురా నియోజకవర్గం రెయిన్‌బజార్ డివిజన్‌లో మంగళవారం ఖాజాబిలాల్ నిర్వహించదలచిన బైకు ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. రెయిన్‌బజార్ మాజీ కార్పొరేటర్ ఖాజాబిలాల్ ఇటీవలే ఎంఐఎం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బైక్‌లపై రెయిన్‌బజార్ నుంచి గాంధీభవన్ వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ఈ ప్రాంతంలో 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీకి అనుమతించమని మీర్‌చౌక్ ఏసీపీ ఆనంద్ తెలిపారు. దీంతో ఒక్కడే బుల్లెట్ వాహనంపై వెళ్లారు. అతని వెనక కొంతమంది వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వారి వాహనాలు ఆపేశారు.



క్రీడలతో మానసికోల్లాసం



జట్టుతో కరచాలనం చేస్తున్న రూప్‌రాజ్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక వ్యాయామానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని భాజపా నగర ఉపాధ్యక్షుడు సి.రూప్‌రాజ్ పేర్కొన్నారు. కందికల్ గేట్‌లోని శ్రీ సరస్వతీ విద్యామందిరం ఉన్నత పాఠశాలలో విద్యాపీఠం సంకుల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం జరిగాయి. ఈ పోటీలను రూప్‌రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూప్‌రాజ్ మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. నిరంతర సాధన, పట్టుదల ఉంటే క్రీడల్లో విజయం సాధించవచ్చునన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు ఓటములను సమదృష్టితో చూడాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని రూప్‌రాజ్ సూచించారు. కార్యక్రమంలో కందికల్ సరస్వతీ విద్యామందిరం ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు ఇ.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న సంకులస్థాయి క్రీడా పోటీల్లో ఆరు పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఛత్రినాక ఎస్ఐ శేఖర్, యజ్ఞానంద్ అగర్వాల్, పుల్లారెడ్డి, నాయిని వెంకటేశ్, ఎం.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠభరితంగా పోటీలు..

కందికల్ శ్రీసరస్వతీ విద్యామందిర్ ఉన్నతపాఠశాల ఆవరణలో మంగళవారం సంకుల స్థాయి క్రీడా పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. క్రీడా పోటీల్లో భాగంగా కబడీ, ఖోఖో, చదరంగం, పరుగు పందెం, వాలీబాల్, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కందికల్, వాల్మీకినగర్, అలియాబాద్, ఉప్పుగూడ తదితర పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు సహాయపడాలి

బండ్లగూడ, న్యూస్‌టుడే: నాగోల్ ఆర్య వైశ్య సంఘం నూతన సంవత్సర కాలమానిని సంఘం వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మంగళవారం బండ్లగూడ చౌరస్తా సమీపంలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు ఐకమత్యంగా ఉంటూ సమాజంలోని పేదలకు సహాయపడాలని పిలుపునిచ్చారు. ప్రతినిధులు డి.భిక్షపతిగుప్తా, ఆర్.సుధాకర్‌గుప్తా, ఎ.కృష్ణమూర్తిగుప్తా, పి.శ్రీనివాస్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మేము సైతం..



మొక్కలు నాటుతున్న అయ్యప్ప మాలధారులు

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్టపై చారిత్రక శ్రీస్వయంభువు లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం ఆవరణలో అయ్యప్ప మాలధారులు మంగళవారం మొక్కలు నాటారు. దేవస్థానంలో సన్నిధానం ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప దీక్షాధారులు పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అంటూ మొక్కలు నాటి నీరు పట్టారు. గురుస్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

కేశవగిరి, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కృష్ణయ్య కథనం ప్రకారం... బండ్లగూడ జహంగీరాబాద్‌లోని మిల్లత్‌నగర్‌లో నివసించే మహ్మద్ ఆమిర్(20) ఈ నెల 30వ తేదీన ఇంట్లోకి బయటకు వెళ్లాడు. రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు అన్ని చోట్లా వెతికారు. ఆమిర్ జాడ లేకపోవడంతో అతడి తల్లి అఫ్సర్‌ఖాన్ చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమిర్ జాడ తెలిసిన వారు ఠాణాలో సమాచారం ఇవ్వాలని ఎస్సై కృష్ణయ్య కోరారు.



మహ్మద్ ఆమిర్(20)

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99590 97638 80087 09756

ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9652535305

ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

చార్మినార్



షాదీ ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చార్మినార్: షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను పేద కుటుంబాలు సద్విని యోగం చేసుకోవాలని చార్మినార్ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఖిల్వత్ ఉర్దూమస్కాన్‌హాల్‌లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోహెల్ మహమూద్‌ఖాద్రీ, ముజఫర్‌అలీముస్తఫా, ప్రకాశ్, చాంద్‌బాషా, మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలకు కసరత్తు

250 కుటుంబాలుంటే అనుమతికి నిర్ణయం

బల్దియా, వైద్య శాఖాధికారుల సమాలోచనలు

అనువైన సామాజిక భవనాలపై దృష్టి

సైదాబాద్, న్యూస్‌టుడే: మురికివాడల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు బల్దియా, వైద్య శాఖలు సమాలోచనలు చేస్తున్నాయి. అనువైన సామాజిక భవనాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మలక్‌పేట నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న సామాజిక భవనాలతోపాటు ప్రజలకు అనువుగా ఉండే వాటిపై దృష్టిసారిస్తున్నారు. జనవరి మాసంలోనే బస్తీ దవాఖానాలు ప్రారంభించే అవకాశాలు ఉండటంతో బల్దియా, వైద్య శాఖల అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి కసరత్తు ప్రారంభించారు. గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, కమిషనర్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి బృందం ఇటీవల దిల్లీ పర్యటనలో మెహల్లా క్లీనిక్‌ల పనితీరును పరిశీలించారు. మురికివాడలకు చెందిన ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందుల పంపిణీలు ఉచితంగా అందించేందుకు రాష్ట్ర సర్కార్ సైతం అంగీకరించడంతో మలక్‌పేట క్లస్టర్ పరిధుల్లో పలు ప్రాంతాలు ఎంపిక చేశారు. గ్రేటర్ అధికారులు ఈ మేరకు సైదాబాద్ డివిజన్‌లోని గాంధీనగర్, ఛావునీ డివిజన్‌లోని గుడిబౌలీ, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని శివశంకర్‌నగర్ ఎంపిక చేశారు. అయితే క్షేత్రస్థాయిలో శివశంకర్‌నగర్‌తోపాటు యాఖుత్‌పురాలోని సింగరేణి కాలనీ గుడిసెలు, ఎంబీ హట్స్‌లు కూడా అనుకూలంగా ఉంటాయని వైద్యాధికారులు ప్రతిపాదనలు ఇప్పటికే పంపారు. తాజాగా శివశంకర్‌నగర్ దాదాపు ఖరారయ్యే అవకాలున్నాయని సమాచారం.

స్థాయి సంఘానికి సిఫారసులు..

బల్దియా స్థాయి సంఘానికి వైద్యులు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు దృష్టిసారించాల్సిందిగా కోరుతున్నా పలు ప్రాంతాల్లో సామాజిక భవనాల కేటాయింపులు తలనొప్పులుగా మారుతున్నాయి. బల్దియాధికారులు సామాజిక భవనాలు అనువుగా ఉంటాయని భావిస్తుండగా, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందుకు అభ్యంతరం తెలుపుతున్నారు. తమ సూచనల మేరకు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలంటూ ఇప్పటికే మనసులో మాటను ఉన్నతాధికారుల ముందు వ్యక్తం చేశారు. అయినప్పటికీ వైద్య శాఖాధికారుల సూచన పరిగణనలోకి తీసుకుని స్థాయీ సంఘం నిర్ణయాను సారం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 250 కుటుంబాలున్న బస్తీల్లో దాదాపు వెయ్యికి పైగా జనాభా ఉంటే బస్తీ దవాఖానాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోనున్నారు.



గాంధీనగర్‌బస్తీ సామాజిక భవనం

బస్తీ దవాఖానాల్లో ఉచిత సేవలు..

ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నాలుగు కిలో మీటర్ల పరిధిలో ఉండని బస్తీల్లో దిల్లీ తరహా మొహల్లా క్లీనిక్‌లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. మలక్‌పేట క్లస్టర్ పరిధిలో గడ్డిఅన్నారం, మూసారాంబాగ్, మలక్‌పేట, మాదన్నపేట, జాంబాగ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్‌సీ) వైద్య సేవలు అందిస్తున్నాయి. ఇందులో మలక్‌పేట, మాదన్నపేట యూపీహెచ్‌సీ పరిధుల్లో శివశంకర్‌నగర్, సింగరేణికాలనీ గుడిసెలు, ఎంబీ హట్స్ అనువుగా ఉంటాయని వైద్యాధికారులు భావిస్తున్నారు. అయితే బల్దియాధికారులు మాత్రం గాంధీనగర్‌బస్తీ, గుడిబౌలీ, శివశంకర్‌నగర్ ప్రాంతాల్లో తొలి దఫాగా జనవరిలో ప్రారంభించేందుకు నిర్ణయించారు. దశలవారీగా అనువైన బస్తీల్లోనూ ప్రారంభించే అవకాశాలున్నాయి. బస్తీ దవాఖానాల్లో అనారోగ్య సమస్యలకు సేవలు అందించేందుకు ప్రధానంగా దృష్టిసారించనున్నారు. బస్తీవాసులకు ప్రయోజనకరంగా ఉండే తరహాలో వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన పాతనగర కాంగ్రెస్ నాయకులు



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సదానంద్‌ముదిరాజ్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: పాతనగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.ఆర్.సదానంద్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు మామిడి గోపి తదితరులు రేవంత్‌రెడ్డిని గాంధీభవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాతనగర సమస్యలపై పోరాడాలని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని కోరారు.

ఖాజాబిలాల్ ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

మాదన్నపేట, న్యూస్‌టుడే: యాఖుత్‌పురా నియోజకవర్గం రెయిన్‌బజార్ డివిజన్‌లో మంగళవారం ఖాజాబిలాల్ నిర్వహించదలచిన బైకు ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. రెయిన్‌బజార్ మాజీ కార్పొరేటర్ ఖాజాబిలాల్ ఇటీవలే ఎంఐఎం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బైక్‌లపై రెయిన్‌బజార్ నుంచి గాంధీభవన్ వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ఈ ప్రాంతంలో 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీకి అనుమతించమని మీర్‌చౌక్ ఏసీపీ ఆనంద్ తెలిపారు. దీంతో ఒక్కడే బుల్లెట్ వాహనంపై వెళ్లారు. అతని వెనక కొంతమంది వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వారి వాహనాలు ఆపేశారు.

క్రీడలతో మానసికోల్లాసం



జట్టుతో కరచాలనం చేస్తున్న రూప్‌రాజ్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక వ్యాయామానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని భాజపా నగర ఉపాధ్యక్షుడు సి.రూప్‌రాజ్ పేర్కొన్నారు. కందికల్ గేట్‌లోని శ్రీ సరస్వతీ విద్యామందిరం ఉన్నత పాఠశాలలో విద్యాపీఠం సంకుల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం జరిగాయి. ఈ పోటీలను రూప్‌రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూప్‌రాజ్ మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. నిరంతర సాధన, పట్టుదల ఉంటే క్రీడల్లో విజయం సాధించవచ్చునన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు ఓటములను సమదృష్టితో చూడాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని రూప్‌రాజ్ సూచించారు. కార్యక్రమంలో కందికల్ సరస్వతీ విద్యామందిరం ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు ఇ.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న సంకులస్థాయి క్రీడా పోటీల్లో ఆరు పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఛత్రినాక ఎస్ఐ శేఖర్, యజ్ఞానంద్ అగర్వాల్, పుల్లారెడ్డి, నాయిని వెంకటేశ్, ఎం.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠభరితంగా పోటీలు..

కందికల్ శ్రీసరస్వతీ విద్యామందిర్ ఉన్నతపాఠశాల ఆవరణలో మంగళవారం సంకుల స్థాయి క్రీడా పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. క్రీడా పోటీల్లో భాగంగా కబడీ, ఖోఖో, చదరంగం, పరుగు పందెం, వాలీబాల్, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కందికల్, వాల్మీకినగర్, అలియాబాద్, ఉప్పుగూడ తదితర పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు సహాయపడాలి

బండ్లగూడ, న్యూస్‌టుడే: నాగోల్ ఆర్య వైశ్య సంఘం నూతన సంవత్సర కాలమానిని సంఘం వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మంగళవారం బండ్లగూడ చౌరస్తా సమీపంలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు ఐకమత్యంగా ఉంటూ సమాజంలోని పేదలకు సహాయపడాలని పిలుపునిచ్చారు. ప్రతినిధులు డి.భిక్షపతిగుప్తా, ఆర్.సుధాకర్‌గుప్తా, ఎ.కృష్ణమూర్తిగుప్తా, పి.శ్రీనివాస్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మేము సైతం..



మొక్కలు నాటుతున్న అయ్యప్ప మాలధారులు

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్టపై చారిత్రక శ్రీస్వయంభువు లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం ఆవరణలో అయ్యప్ప మాలధారులు మంగళవారం మొక్కలు నాటారు. దేవస్థానంలో సన్నిధానం ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప దీక్షాధారులు పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అంటూ మొక్కలు నాటి నీరు పట్టారు. గురుస్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

కేశవగిరి, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కృష్ణయ్య కథనం ప్రకారం... బండ్లగూడ జహంగీరాబాద్‌లోని మిల్లత్‌నగర్‌లో నివసించే మహ్మద్ ఆమిర్(20) ఈ నెల 30వ తేదీన ఇంట్లోంచి బయటకు వెళ్లాడు. రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు అన్ని చోట్లా వెతికారు. ఆమిర్ జాడ లేకపోవడంతో అతడి తల్లి అఫ్సర్‌ఖాన్ చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమిర్ జాడ తెలిసిన వారు ఠాణాలో సమాచారం ఇవ్వాలని ఎస్సై కృష్ణయ్య కోరారు.



మహ్మద్ ఆమిర్(20)



ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
99590 97638
80087 09756
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9652535305
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

మోండా మార్కెట్‌లో కూరగాయల ధరలు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: టమాట 8, వంకాయ 20, బెండ 40, పచ్చిమిర్చి 30, క్యాలీఫ్లవర్ 30, క్యాబేజి 20, క్యారెట్ 40, దొండ 30, ఆలు 15, ఉల్లి 40, సొరకాయ 15, బీన్స్ 30, చిక్కుడు 40, దోస 20, బీర 40, కాకరకాయ 30, బీట్‌రూట్ 40, చామగడ్డ 40, కందగడ్డ 40, కీరా 20, క్యాప్సికం 40, మునగకాయ 15, ఉల్లిపొరక 40, నిమ్మకాయ 10, అల్లం 60, వెల్లుల్లి 80.

కంటోన్మెంట్



హలో ఈనాడు

కంటోన్మెంట్, బోయిన్‌పల్లి	– 8008573361
మారేడుపల్లి	– 8008573365
రెజిమెంటల్‌బజార్	–8008573363
రసూల్‌పురా కార్ఖానా	– 8008902816

కంటోన్మెంట్, మారేడుపల్లి, న్యూస్‌టుడే:

★ **సమస్య:** ఏడో నెంబరు జాతీయ రహదారిలో నందమూరినగర్ బస్తీ ఎదురుగా ఏర్పాటు చేసిన చౌరస్తాలో వీధి దీపాలను ఏర్పాటు చేయకపోవడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

- ప్రభాకర్‌రెడ్డి, నందమూరినగర్.

☞ **సమాధానం:** నందమూరినగర్ బస్తీ ఎదుట కొత్తగా ఏర్పాటు చేసిన చౌరస్తాలో వారం రోజుల్లో ఐమాక్స్ దీపాలను ఏర్పాటు చేయిస్తాం.

- సావన్, వీధి దీపాల నిర్వహణాధికారి.

★ **సమస్య:** అంబేద్కర్‌నగర్ వెనుక బస్తీలో మంచినీరు రావడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా ఉన్న చేతి నీళ్ల పంపు నీటిని ఉపయోగిస్తున్నాం. మంచి నీరు సరఫరా చేయాలి.

- నారాయణ, అంబేద్కర్‌నగర్

☞ **సమాధానం:** సమస్య మా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తాం.

- రమణ, ఏఈ

కలగానే సర్కిల్ కార్యాలయాలు

- ఏళ్ల తరబడి ఎదురుచూపులు
- పరికరాల నిల్వ.. సిబ్బంది భోజనాలకు ఇబ్బంది



బాలంరాయిలోని సర్కిల్ కార్యాలయం

కార్ఖానా, న్యూస్‌టుడే:

కంటోన్మెంట్ ప్రాంతంలో పలు సర్కిల్ కార్యాలయాలు నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఏళ్ల తరబడి సర్కిల్ కార్యాలయాల నిర్మాణాల ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. దీంతో ఏదైనా ఫిర్యాదులు చేయాల్సిన సందర్భంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం ప్రాంతాల్లో సర్కిల్ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. అయితే రసూల్‌పురా, బాలంరాయి, కార్ఖానా ప్రాంతాల్లో వీటి నిర్మాణం అవసరం కాగా కేవలం కార్ఖానా ప్రాంతంలో దీనిని నిర్మిస్తున్నారు. ముఖ్యంగా మురికివాడ ప్రాంతమైన రసూల్‌పురా, బాలంరాయిలో సర్కిల్ కార్యాలయ నిర్మాణ ప్రతిపాదనలు అమలుకు నోచుకోవడం లేదు. ఫలితంగా ప్రజలు ఏదైనా ఫిర్యాదులు చేయాల్సి వస్తే కంటోన్మెంట్ బోర్డుకు, వర్క్‌షాపునకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ విషయంలో మహిళలు, వృద్ధులు ఏదైనా ఫిర్యాదులు చేయాల్సి వచ్చిన సందర్భంలో అంతదూరం వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారు. టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే స్పందన ఉండడం లేదని, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొంటున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

సిబ్బందికీ ఇబ్బందులు..

రసూల్‌పురా, బాలంరాయి ప్రాంతాల్లో సర్కిల్ కార్యాలయాలు లేకపోవడంతో ఇటు ప్రజలతో పాటు అటు పారిశుద్ధ్య సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ రెండు సర్కిల్ కార్యాలయాల పరిధిలో సుమారు 40మందికి పైగా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. వీరు తమ పరికరాలు దాచడానికి అనువైన ప్రదేశం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు మధ్యాహ్నం రోడ్లపైనే బోజనాలు చేస్తున్నారు. ఇక మహిళా కార్మికులు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతం. యూనిఫాం మార్చుకోవడానికి గదిలేకపోవడం, బాత్‌రూం సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే బాలంరాయిలో పాత సర్కిల్ కార్యాలయం ఉన్నప్పటికీ ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఉపయోగించడం లేదు. ఇక్కడ నూతన కార్యాలయం నిర్మించాలని గతంలో ప్రతిపాదనలు రూపొందించినప్పటికీ అది అమలుకు నోచుకోవడం లేదు. అలాగే రసూల్‌పురా పరిధిలో సర్కిల్ కార్యాలయం గది నిర్మించాలని అనుకున్నప్పటికీ ఈ ప్రతిపాదనలు సైతం అటకెక్కడంతో రెండు చోట్ల నిర్మాణం కలగానే మారుతోంది.

బాలంరాయిలో త్వరలోనే నిర్మాణం..

- అనిత, బోర్డుసభ్యురాలు

బాలంరాయి ప్రాంతంలో నూతన సర్కిల్ కార్యాలయాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తొలివిడతగా కార్ఖానా ప్రాంతంలో గత సంవత్సరం ప్రారంభించాం. ప్రస్తుతం ఆ పనులు పూర్తికావచ్చాయి. అనంతరం బాలంరాయిలో నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం నిధులు సైతం మంజూరయ్యాయి.

సీఈవోతో చర్చించి నిర్ణయం..

- సాదాకేశవరెడ్డి

రసూల్‌పురా ప్రాంతంలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు విషయమై సీఈవోతో సమావేశమై చర్యలు తీసుకుంటాం. గతంలో ఘన్‌బజార్ ప్రాంతంలో నిర్మించాలని అనుకున్నప్పటిరీ ప్రస్తుతం ఎక్కడైతే సౌకర్యంగా ఉంటుందో అక్కడే నిర్మించడానికి ప్రయత్నిస్తాం.

రాష్ట్ర మంత్రులను కలిసిన బోర్డు సభ్యులు



మంత్రి తలసానికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న బోర్డు సభ్యులు

కంటోన్మెంట్, మారేడుపల్లి: రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, టి.పద్మారావులను వారి నివాసాల్లో మంగళవారం బోర్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగా ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను పద్మారావు ఆవిష్కరించారు. మంత్రులను కలిసిన వారిలో బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బోర్డు సభ్యులు కె.పాండుయాదవ్, లోకనాథం, మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మాజీ సభ్యులు బి.ప్రభాకర్, పి.వెంకట్‌రావు ఉన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి పద్మారావు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఫీడర్ల మరమ్మతుల కారణంగా 33/11కె.వి సీతాఫల్‌మండి, మోండా మార్కెట్ మారేడుపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని 11కె.వి ఫీడర్ల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కె.వి సీతాఫల్‌మండీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కె.వి ఫీడర్లు గాంధీ విగ్రహం, ఎంసీహెచ్ పార్కు, లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి, హెచ్.పి. పెట్రోల్‌బంక్, గీతారెడ్డి డిటిఆర్, ఈ సేవా, బొందలగడ్డ, నామాలగుండు, నోముల ప్రకాష్ డీటీఆర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బాటా, మేడిబావి, ఇంద్రనగర్ 1అండ్ 2, మీనా కేఫ్ ఏరియా, ఎంపీ రాజయ్య, నామాలగుండు రామాలయం, శ్రీ బాలాజీ ప్రొవిజనల్ స్టోర్, హనుమాన్ ఆలయం, నెహ్రూ హైస్కూల్, సీతాఫల్‌మండి సంక్షేమ సంఘం, ఎల్ఎన్ టవర్స్, ఆంధ్రాబ్యాంకు, త్రినేత్ర ట్రాన్స్‌ఫారం, గణేష్ టెంపుల్, క్లాసిక్ అపార్టుమెంట్, మార్కండేయ నగర్, శుక్రవారం మార్కెట్, ఎస్ఆర్ ఆసుపత్రి, రాఘవ గార్డెన్, ఉప్పర్‌బస్తీ, బ్రహ్మణబస్తీ, త్రినేత్ర సూపర్‌మార్కెట్, రోడ్డు నెంబరు 1 గరూండ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తారు. అలాగే 33/11కె.వి మోండామార్కెట్ ఫీడర్ పరిధిలోని ఆర్పీరోడ్డు, గ్యాస్‌మండీ, బోటనీ స్కూల్, వాటర్ వర్క్స్, బన్సీలాల్‌పేట్, మానస నర్సింగ్‌హోమ్, టెల్లిఫోన్ భవనం, జనార్ధన్ అండ్ క్లాసిక్ బిల్డర్స్ డిటిఆర్, గాంధీనగర్ పోలీసుస్టేషన్, రైల్వే క్వాటర్స్, ఓల్డ్ బోయిగూడ గార్డెన్, మోండామార్కెట్, అంజయ్య కాంప్లెక్స్, రైలు కళారంగ్, జన్మభూమి, ఆదయ్యనగర్, విక్టోరియా గంజ్, హిల్‌స్ట్రీట్, పాలికబజార్, సౌత్ ఇండియా చర్చి, ప్రకాష్ ఆసుపత్రి, ఓల్డ్ గాంధీ ఆసుపత్రి, అఫ్జల్ అల్లావుద్దీన్ క్రిస్టల్ ప్లాజా ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తారు. మారేడుపల్లి ఫీడర్ పరిధిలోని 11కె.వి రాంసర్ కేఫ్ పాంత్రాల్లో ఉదయం 11గంట నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తారు.

ఎల్ఈడీ దీపాల ఏర్పాటుపై ఈఈఎస్ఎల్‌తో ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న రామకృష్ణ, ఈఈఎస్ఎల్ సంస్థ హెడ్ సావిత్రిసింగ్, సీఈవో చంద్రశేఖర్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సోడియం దీపాల స్థానంలో కొత్తగా 10వేల ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేయడంతోపాటు ఏడేళ్లపాటు వాటి నిర్వహణ విషయమై మంగళవారం బోర్డు యంత్రాంగం, మినిస్ట్రీ ఆఫ్ పవర్ ఆధీనంలోని ఈఈఎస్ఎల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు బోర్డు అధికారులతో కలిసి ఈఈఎస్ఎల్ అధికారులు బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని దీపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బోర్డు సీఈవో ఎస్‌వీఆర్ చంద్రశేఖర్, ఈఈఎస్ఎల్ సౌత్ జోనల్ హెడ్ సావిత్రిసింగ్, బోర్డు వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ బోర్డు కార్యాలయంలోని సీఈవో ఛాంబర్‌లో సమావేశమై సుదీర్ఘ చర్చలు జరిపారు. అనంతరం బోర్డు, ఈఈఎస్ఎల్ సంస్థల అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఈఈఎస్ఎల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం... సదరు సంస్థ ఫిబ్రవరి వరకు 10వేల ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసి, ఏడేళ్లపాటు నిర్వహణ బాధ్యతను తానే చూస్తుందని సీఈవో పేర్కొన్నారు. ఇందుకుగాను ఈఈఎస్ఎల్ సంస్థ ప్రత్యేకంగా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, వెలగని ఎల్ఈడీ దీపాలను 48గంటలలోపు పరిష్కరిస్తారని సీఈవో పేర్కొన్నారు.

ఫౌంటెయిన్ మరమ్మతులు చేపట్టండి

మారేడుపల్లి, న్యూస్‌టుడే: వెస్ట్‌మారేడుపల్లి నెహ్రూనగర్ పార్కులోని ఫౌంటెయిన్ చెడిపోయి మరమ్మతులకు నోచుకోక పోవడంతో దిష్టిబొమ్మలా మారింది. సుమారు 40 సంవత్సరాల క్రితం పార్కు అందాలను రెండింతలు చేస్తూ జీహెచ్ఎంసీ అధికారులు ఫౌంటెన్‌ను ఏర్పాటు చేశారు. మొదట్లో బాగానే నడిచేది. కాలక్రమేణా ఫౌంటెయిన్ అడుగుబాగం నుంచి నీరు లీకవుతుండటంతో మరమ్మతులకు లోనైంది. నిత్యం వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇక్కడికి వస్తుంటారు. ఆహ్లాదాన్నిచ్చే ఫౌంటెయిన్ లేకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. కొత్తగా ఎంపికైన పార్కు కమిటీ ప్రతినిధులు కూడా శ్రద్ధకనబర్చక పోవడంతో శిథిలావస్థకు చేరింది. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకొని మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



వృథాగా ఫౌంటెయిన్

చరవాణి చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

రెజిమెంటల్‌బజార్: నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి నుంచి చరవాణిని అపహరించుకుని ఉడాయించిన కేసులో నిందితుడితో పాటు ఇద్దరు మైనర్లను గోపాలపురం పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... బోడుప్పల్‌కు చెందిన పవన్‌కల్యాణ్(20) విలాసాల కోసం చోరీలు చేస్తుంటాడు. ఇతడు గతంలో మేడిపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోరీ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడు. అయితే ఇద్దరు మైనర్లతో కలిసి ద్విచక్ర వాహనంపై గత నెల 26వ తేదీ తెల్లవారు జామున సికింద్రాబాద్‌కు వచ్చాడు. 3గంటల సమయంలో రైల్వేస్టేషన్ వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తున్న తార్నాకలోని సీసీఎంఆర్ ఉద్యోగి ఆసీస్ నుంచి సెల్‌ఫోన్‌ను అపహరించుకుని పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాల్లోని రికార్డుల ఆధారంగా వాహనం నెంబరును గుర్తించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 91770 04835 80087 09974
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 8008553021
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9676333436
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

కంటోన్మెంట్



నిరుద్యోగులకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ

రెజిమెంటల్‌బజార్: నిరుద్యోగ యువతీ, యువకులను కంప్యూటర్ రంగంలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని క్యాడర్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాస్, ఇంటర్, డిగ్రీ/ఫెయిల్ అయిన 18 నుంచి 27 ఏళ్లలోపు ఉన్న యువతీ యువకులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 6వ తేదీ లోపు సికింద్రాబాద్ స్మార్ట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్పోకెన్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ టైపింగ్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్‌నెట్ తదితర కోర్సుల్లో నాలుగు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలను కల్పిస్తున్నట్లు చెప్పారు.



◆ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మంగళవారం మహేంద్రహిల్స్‌లో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలుసుకొని కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

◆ మోండా డివిజన్ కార్పొరేటర్ ఆకుల రూప మంగళవారం మారేడుపల్లిలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు చెప్పారు.

–న్యూస్‌టుడే, మారేడుపల్లి



కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్నను టీఆర్ఎస్వీ కంటోన్మెంట్ మాజీ ఇన్‌చార్జి పెంట శ్రీహరి నేతృత్వంలో మంగళవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నేతలు సాయన్నను సన్మానించి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేశారు. నేతలు నర్సింగ్, రెనాల్డ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, కంటోన్మెంట్

22 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు



వేడుకల్లో ప్రసంగిస్తున్న సీడీఏ రాంబాబు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆర్ఆర్‌సీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22నుంచి 25వరకు డిఫెన్స్ అకౌంట్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో అఖిల భారత డీఏడీ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కంట్రోలర్ డిఫెన్స్ అకౌంట్స్(సీడీఏ) కంట్రోలర్ రాంబాబు తెలిపారని సీడీఏ పీఆర్వో అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీడీఏ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు పాల్గొని కేక్‌ను కట్ చేసి, కార్యాలయ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ... మూడు రోజులపాటు నిర్వహించనున్న బ్యాడ్మింటన్ పోటీల్లో 130నుంచి 140మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో డిప్యూటీ కంట్రోలర్ బండి శివశంకర్, పద్మవాణి, రామమూర్తి, శశిభూషణ్, అంజన్‌కుమార్, లక్ష్మి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ పాఠశాలకు ఐఎస్ఏ పురస్కారం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సృజనాత్మక, అనుభవపూర్వక, సహకార విలువలను రంగరించి తమ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేసిన విద్యా ప్రాజెక్టులకు ద బ్రిటిష్ కౌన్సిల్ అంతర్జాతీయ పాఠశాల అవార్డు(ఐఎస్ఏ)ను అందజేసినట్లు న్యూ బోయిన్‌పల్లిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్ కరెస్పాండెంట్ టీపీ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ద బ్రిటీష్ కౌన్సిల్ ప్రపంచ దేశాలకు సంబంధించిన వివిధ విద్యా అంశాలపై ఇటీవలే చెన్నైలో నిర్వహించిన ప్రదర్శనలో సెయింట్ పీటర్స్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పొందుపరిచారు. పరిశీలించిన బ్రిటీష్ కౌన్సిల్ డైరెక్టర్ మీక్వీ బార్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ దీపా సుందరరాజన్ ఐఎస్ఏ అవార్డును అందజేసినట్లు రెడ్డి తెలిపారు.



బార్కర్ నుంచి పురస్కారం అందుకుంటున్న ప్రతినిధులు

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రెజిమెంటల్‌బజార్: రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు స్వాధీనం చేసుకుని మార్చురీకి తరలించారు. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం...అల్వాల్ క్యావెలరీ బ్యారక్స్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంపై గుర్తుతెలియని వ్యక్తి(40) మృతిచెంది ఉన్నట్లుగా గుర్తించిన స్టేషన్ అధికారులు జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెళ్లి పరిశీలించి అనారోగ్యంతో మృతిచెందినట్లుగా గుర్తించారు. మృతుడి వద్ద చిరునామాకు సంబంధించిన ఎలాంటి వివరాలు లభ్యం కాకపోవడంతో మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి భద్రపరిచారు. వివరాలను గుర్తించే క్రమంలో దర్యాప్తు చేస్తున్నారు.

అల్వాల్ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (మంగళవారంనాటివి.. కిలో రూ.లలో) టమాటా 13, వంకాయలు 13, బెండకాయలు 35, పచ్చిమిర్చి 31, కాలీఫ్లవర్ 31, క్యాబేజీ 13, క్యారెట్ 50, దొండకాయలు 30, ఆలు 13, ఉల్లి 33, సొరకాయ 15, పొట్లకాయ 11, బీన్స్ 28, గోరుచిక్కుడు 38, చిక్కుడు 38, దోసకాయ 20, బీరకాయ 31.



DRIVING SCHOOLS

2 రోజుల్లో టూవీలర్ (సైకిల్ రాకున్నా) 5 రోజుల్లో కారు డ్రైవింగ్ నేర్పబడును Rs.1900/- లకే 100 రూ॥లతో నడిపి చూసి నమ్మండి ✆ 8142189096/ 8374310921

PACKERS & MOVERS

Jai Hanuman Packers & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

Vijaya Packers & Movers. Local & all over India. DSNR: 9550879563, KP: 9491631356, ECIL: 9866689436, Uppl: 9951499356, Vjy, Vizag.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 TARNAKA 9959789555 ECIL: 9000456555 SEC. 64539555 'B' VJA, VSP, GNT, NEL, BNG, CHE, DEL

WEBSITES

Website @ 499/- Mobile App, SEO@Low Price Call V&V (Training & Development) DSNR. Call ✆ 040 - 66639001/ 9052389001.

COMPUTERS

Computer Laptop Service at Your Door Step A.S.Rao Nagar, ECIL, Sainikpuri, Moulali, Malkajgiri. Contact: 8008000212

SPOKEN ENGLISH

Maharshi Spoken English with Guarantee Results Business, All working people, Housewives, Students T/M, E/M. On sundays. 2-3hrs classes. ✆ 7993131239.



HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

Nissi Home Tuitions I to X All Sub & Boards Inter(MPC), BE/B.Tech, Phy, Chem, Maths, Tutors Welcome No Reg. ✆ 8247393244.

Nlight Academy, New Batch starting Short Term-Inter MPC, Bi.PC, MEC& JEE-Mains'18, NEET-2018, 5-10th all sub. Tarnaka.✆ 9705539249.

క్యాపిటల్ హోమ్ ట్యూషన్స్ LKG to PG, B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H, కంప్యూటర్స్ ఆల్ హోం ట్యూటర్స్‌కు. ✆ 7036298104

HAND WRITING COURSE

పరీక్షల్లో మంచిమార్కులు రావడానికి, హ్యాండ్‌రైటింగ్ ముత్యాల్లా& వేగంగా వ్రాయాలి దానికి ఇంగ్లీష్, తెలుగు, లుసిడా, క్యాలిగ్రఫీలో 100%ట్రైనింగ్ గ్యారంటీ. ప్రతి ఆదివారం హోంట్యూషన్.✆ 7993131239.

YOGA & MEDITATION

వ్యాధి వచ్చాకకాదు, రాకముందే వ్యాధి మూలాన్ని నిర్మూలించండి. అందుకు తగిన రోగనిరోధకశక్తిని యోగా ద్వారా పొందండి మీఇంటి వద్దనే పతంజలియోగా నేర్పించబడును. ✆ 9394028619.

OPTICAL STORES

Upto 70%Discount, Free Eye Testing. Sri Gurusai Optical & Eye Clinic, Lal Bazar & ECIL ✆ 9032073687, 8978519081.

HEARING AIDS

ఫ్రీ వినికిడి పరీక్ష 10-20% డిస్కౌంట్ అతి చిన్న బయటకు కనబడని వినికిడి మిషన్లపై ఈ వారం మాత్రమే ఆరో హియరింగ్ క్లినిక్. ✆ 9989819189

MOSQUITO SCREENS

Mosquito Mesh for Your Doors & Windows Quality Nets. Save From Mosquitos. Clothes Dry Hangers ✆ 9000911269. Web: www.luckymosquitomesh.com.

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control : కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు ✆ 9989956152

Biochem Pest కంట్రోల్ చెదలు, బొద్దింకలు, శాశ్వత నివారణ. వాసనరాని కెమికల్స్, ఫ్రీ ఇన్స్‌పెక్షన్ & ఎస్టిమేషన్ కొరకు సంప్ర॥ ✆ 9866773345

GEYSER

HOTWATER Instant Gas Geyser Sales & Home Service Gas Pipeline Instalation Service Vinayaka Ent. DSNR ✆ 9346736141

ASTROLOGY

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు. దయచేసి పత్రాలు సరిగాలేని బండ్లు నడుపవద్దు. కండీషన్‌లేని బండ్లు నడుపవద్దు. ముఖ్యంగా హెల్మెట్ లేని బండ్లు నడుపవద్దు. పండిట్: రామకృష్ణ గురూజీ, (ECIL) చక్రసిద్ధి శ్రీహనుమాన్ జ్యోతిష్కులు (Most Popular Astrologer) ఎటువంటి ప్రశ్నలకైనా సమాధానం ఇస్తారు. మీ "రెండు" హస్తరేఖలు, ముఖ కవళికలు మనిషిలేని యెడల, ఫొటో, జన్మ తేదీ, జాతకచక్రం చూసి మీ సంపూర్ణ భవిష్యవాణి వెంటనే చెప్పగలరు. (గమనిక:) ఉద్యోగం, ప్రేమ వివాహం, శత్రుభయం, కోర్టు కేసులు, ఆస్తి తగాదాలు, మానసిక ఆందోళన, రియల్ ఎస్టేట్, ముఖ్యంగా (Deprotion)లో ఉన్న వాళ్ళు తప్పకుండా కలవండి. మరియు, వ్యక్తిగత స్త్రీ/పురుషుల ఎటువంటి మొండి సమస్యలకైే ఖచ్చితంగా, పరిష్కార మార్గము చూపగలరు. సం॥ భవాణి ప్లాజా F.No. 10, ECIL బస్టాండ్ ఎదురుగా, ECIL, Hyd. ✆ 9849601384/ 9849604719

PERSONAL INT. COURSES

Your Recorded DVD Fashion Rock Dances Music Play Let Serial We Telecast Selected. Gift Remunararation ✆ 8686539122/ 9052375056.

LADIES HOSTEL

P Cube డీలక్స్ లేడీస్‌హాస్టల్: హోమ్‌లీ ఫుడ్ &అకామిడేషన్, స్టూడెంట్స్ &వర్కింగ్ ఉమెన్స్, HDFC బ్యాంక్‌పైన ఈస్ట్ మారేడ్‌పల్లి. ✆ 9949500463/ 040-40074169.

GUEST HOUSE

సుహులేఖ గెస్ట్‌హౌజ్ :అతిథుల కొరకు, ఫంక్షన్స్ కొరకు ఇవ్వబడును. టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి - సికింద్రాబాద్. సంప్ర: 8008206482/ 040-48520182.

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

REPAIRS

LG, Samsung, BPL, Sony, Toshiba. All Company LCD, LED Tv Repairs @ UR Door Step. 20 Yrs Exp. ✆ 9700300422/ 9700300530

TV REPAIR

SAMSUNG, LG, SONY, PANASONIC అన్ని కంపెనీల కలర్ టీవిలు, LCD, LED మీ ఇంటి వద్దనే రిపేర్ చేయబడును. 25సం॥ Exp. 9849694705.

GAS STOVE REPAIR

గ్యాస్‌స్టవ్‌లు రిపేరు చేయబడును. మీ ఇంటివద్దనే Anand Opp: PAI Electronics, Main Road, Dilsukhnagar. ✆: 9246201373.

SOFA REPAIR

Anmol Sofa Works. We undertake all types of Repairs & Manufacturing at your door steps. ✆ 9989937482, 7386599759.

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, పెఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గోషామహల్



మెహిదీపట్నం రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం: (సోమవారం నాటి ధరలు) టమాట 11, వంకాయ 13, బెండకాయ 36, పచ్చిమిర్చి 29, కాకరకాయ 28, బీరకాయ 31, క్యాబేజీ 13, బీన్స్ 25, క్యారెట్ 50, దొండకాయ 11, చిక్కుడుకాయ 38, గోకరకాయ 38, బీట్‌రూట్ 23, క్యాప్సికం 38, ఆలుగడ్డ 13, ఉల్లిగడ్డ 35, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 11, కంద 25, కీరా 11, చామగడ్డ 38.

మూతల్లేని మ్యాన్‌హోళ్లు.. మృత్యుకుహరాలు!



తాళ్లగడ్డ ప్రధాన బస్‌స్టాపు వద్ద ఇలా..



ముస్తయిద్‌పురాలో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్‌



జిర్రాలో కుంగిపోయిన మ్యాన్‌హోల్‌

కార్వాన్, న్యూస్‌టుడే: నిర్వహణ లోపంతో కార్వాన్ ప్రాంతంలోని మ్యాన్‌హోళ్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మరోవైపు రోడ్లపై గుంతలు తవ్వేసి ప్రమాద హెచ్చరికలు కూడా లేకుండా వదిలేస్తుండటంతో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ధ్వంసమైన మ్యాన్‌హోళ్లకు కనీస మరమ్మతులు నిర్వహించేందుకైనా అధికారులు శ్రద్ధ పెట్టడం లేదని కార్వాన్ బస్తీల వాసులు ఆరోపిస్తున్నారు. సమస్య ఉన్న చోట కొత్తవాటిని ఏర్పాటు చేయకుండా మీనమేషాలు లెక్కపెడుతున్నారని జనం దుయ్యబడుతున్నారు. నడిరోడ్లపై సైతం ఉన్న నోరు తెరుచుకున్న మ్యాన్‌హోళ్లు ప్రయాణికుల్ని బెంబేలెత్తిస్తున్నాయి. మరమ్మతుల పేరుతో నెలల తరబడి పనుల్ని సాగదీస్తుండటంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముందు లారీలు, బస్సుల్లాంటి భారీ వాహనం వెళుతుంటే కింద మూతల్లేకుండా ఉన్న మ్యాన్‌హోళ్లు కనిపించక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు



టప్పాచబుత్రలో అడ్డుగా పెట్టిన కొమ్మలు

ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయంటూ ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. తాళ్లగడ్డ, జిర్రా, టప్పాచబుత్ర, సబ్జిమండి, గిర్కపల్లి, గణేశ్‌ఘాట్, ఆర్యసమాజ్, అంబేడ్కర్‌నగర్, ముస్తయిద్‌పురా, పన్నీపురా, బాంజావాడి తదితర ప్రాంతాల్లో ప్రయాణం గుండె దడ తెప్పిస్తోందంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మ్యాన్‌హోళ్ల మరమ్మతులు, కొత్త వాటి ఏర్పాటు తూతూమంత్రంగా సాగుతోందని ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రహదారుల మధ్యలో ఉన్న మ్యాన్‌హోళ్ల నిర్వహణను కూడా గాలికి వదిలేస్తే ఎలా అంటూ జనం ప్రశ్నిస్తున్నారు. రోడ్డుకు ఎగుడుదిగుడుగా ఉన్న మ్యాన్‌హోళ్లు ప్రయాణికుల నడ్డి విరుస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని జనం ఆరోపిస్తున్నారు. నిర్వహణ కరవైన మ్యాన్‌హోళ్లతో రోడ్లపై ప్రయాణించటం ప్రమాదాలకు దారి తీస్తోందంటూ పేర్కొంటున్నారు. సమస్య తీవ్రతను గమనించి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బేగంబజార్, న్యూస్‌టుడే: 11 కె.వి.రంగ్‌మహల్, కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రి, కేంద్రీయ సదన్, ఇసామియాబజార్ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్య విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టీపీసీపీడీసీఎల్ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కోఠి, ఉస్మానియా వైద్యకళాశాల, పోస్టల్ డిపార్ట్‌మెంటల్ సర్వీసు, పుత్లీబౌలి, రంగ్‌మహల్, కామత్ హోటల్, ఇంతియాజ్ కాంప్లెక్సు, హరీమసీదు, బడీచౌడి ప్రధాన రోడ్డు, మున్సిపల్ భవనం, కేంద్రీయ సదన్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ కార్యాలయం, డీఎంహెచ్‌ఎస్ కార్యాలయం, సులభ్ కాంప్లెక్సు, కోఠి బస్‌స్టాపు, ఇసామియా బజార్, బర్రెల పీటీ, పోస్టాఫీసు, కోమటి బస్తీ, కోఠి మహిళా కళాశాల ప్రాంగణం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

కాంగ్రెస్ పార్టీ వెంటే దళితులు

బేగంబజార్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ వెంటే దళితులున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులు వి.జి.పురుషోత్తం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినా దళితుల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకుని రెండేళ్లు గడుస్తున్నప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని తెలిపారు. బ్యాంకుల అధికారులు, ఎస్సీ ఆర్థికాభివృద్ధి సంస్థ అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తామని ఆయన పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి అదృశ్యం

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యాపారి అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వై.లింగారెడ్డి కథనం ప్రకారం బడీచౌడి ప్రాంతానికి చెందిన పారితోష్ జైస్వాల్ (43) పాల వ్యాపారి. ఈ నెల 26న సాయంత్రం పారితోష్ జైస్వాల్ పాల డబ్బులు వసూలు చేసేందుకు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో కంగారు పడ్డ కుటుంబ సభ్యులు.. బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినా జాడ తెలియకపోవడంతో సుల్తాన్‌బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వ్యాపారం నిమిత్తం తన భర్త అప్పు తీసుకున్నాడని, డబ్బు కోసం ముగ్గురు వడ్డీ వ్యాపారులు తమ ఇంటికి వచ్చేవారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పారితోష్ భార్య పేర్కొన్నారు. అదృశ్యం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగారెడ్డి పేర్కొన్నారు.

భాజపా నేత జోగిందర్‌సింగ్ మృతి



జోగిందర్‌సింగ్

ధూల్‌పేట: భాజపా సీనియర్ నేత, లోథ్ క్షత్రియ సమాజ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగిందర్‌సింగ్ మృతితో ధూల్‌పేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మూడు దశాబ్దాల కాలంగా భాజపాలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తోన్న జోగిందర్‌సింగ్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ పార్టీ వర్గాల్లోనే కాదు, ధూల్‌పేట ప్రజల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. 1980లో ఆర్ఎస్ఎస్‌లో చేరిన అతను భాజపాలో అనేక పదవులు చేపట్టి గ్రేటర్ హైదరాబాద్ పార్టీ కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు. లోథ్ క్షత్రియ సమాజ్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జోగిందర్‌సింగ్ మృతి పట్ల ప్రతి ఒక్కరూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధూల్‌పేటలోని మోహన్‌దాస్‌మఠ్‌లోని అతని నివాస గృహం వద్ద రాజకీయ, అధికారిక, అనధికారిక ప్రముఖులు పలువురు నివాళులర్పించారు. మూసీ రివర్ ఫ్రంట్ ఛైర్మన్ ప్రేమ్‌సింగ్ రాథోడ్, కార్పొరేటర్లు ముఖేశ్‌సింగ్, పరమేశ్వరీసింగ్, నేతలు రవీందర్‌సింగ్, లాల్‌సింగ్, మెట్టు వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

బేగంబజార్, న్యూస్‌టుడే: అక్రమ నిర్మాణాలను పోలీసు బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ సిబ్బంది కూల్చివేశారు. జీహెచ్ఎంసీ డీఎంసీ ఇస్లావత్ సేవ్లా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ ప్రణాళికా విభాగం అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది అఫ్జల్‌గంజ్, అశోక్‌బజార్ గురుద్వారా వద్ద రోడ్డును ఆక్రమించి నిర్మించిన షెడ్లను కూల్చివేశారు. స్థానికంగా ఉండే ఓ కుటుంబం ఇక్కడ తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి, స్క్రాప్ వ్యాపారం చేస్తోంది. అసలే ఇరుకైన రోడ్డు కాస్తా కుంచించుకుపోవడంతో పాదచారులు సైతం నడవలేని దుస్థితి నెలకొంది. తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండటం సాధారణంగా మారిపోయింది. స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు నాలుగు షెడ్లను నేలమట్టం చేశారు. అదే విధంగా సిద్ధిఅంబర్‌బజార్, ముక్తార్‌గంజ్ తదితర ప్రాంతాల్లోని కాలిబాట ఆక్రమణలను తొలగించారు. స్థానిక వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వారి సామగ్రిని కాలిబాటలపై నిల్వ చేసి విక్రయిస్తుండటం వల్ల పాదచారులు నడవలేని దుస్థితి నెలకొంటోంది.

సుమారు 30 కాలిబాటల ఆక్రమణలను అధికారులు తొలగించి వేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ కూల్చివేతలు కొనసాగించారు. ఈ కూల్చివేతలను పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సురేందర్‌రెడ్డి, గజానంద్, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టరు పిజి.రెడ్డి, ఎస్సైలు నాగరాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

'పీపీల సమస్యలు పరిష్కరించాలి'



వైజయంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న పీపీలు

అబిడ్స్: తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వైజయంతిని హైదరాబాద్ యూనిట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సంఘం ఆధ్వర్యంలో పీపీ(పబ్లిక్ ప్రాసిక్యూటర్లు)లు మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రజిని ఆధ్వర్యంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల బృందం ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీపీల సమస్యలను ఆమెకు విన్నవించారు.

జలమండలి ఎండీని కలిసిన ఉద్యోగులు

జియాగూడ, న్యూస్‌టుడే: 2018 నూతన సంవత్సర కానుకగా జలమండలి ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అండ్ సీవరేజీ బోర్డు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి డి.అశోక్ జలమండలి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం పలువురు జలమండలి ఉద్యోగులు, కార్మికులతోపాటు లక్ష్మినారాయణ, అశోక్ బృందం జలమండలి ఎం.డి.దానకిశోర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం వైస్‌ఛైర్మన్ శంకర్‌ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.అశోక్, కోశాధికారి ఎ.ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, వరుణ్‌రాజ్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, శంకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత పంచిన అయ్యప్ప పడిపూజ

కార్వాన్: స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు చేసిన పడిపూజ, భక్తిపాటలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. మంగళవారం బాంజావాడిలోని తుల్జాభవాని ఆలయంలో అయ్యప్ప పడిపూజోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న గురుస్వాములు, అయ్యప్ప మాలధారణ చేసిన వారు స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచారు. మాలధారణ చేసిన స్వాములతో పాటు పరిసరాల నుంచి హాజరైన వందలాది మంది భక్తులు అయ్యప్పను పూజించి మొక్కులు తీర్చుకున్నారు. కఠిన నియమాలకు పెట్టింది పేరైన అయ్యప్ప మాలధారణ విశిష్టతను గురుస్వాములు వివరించారు. అయ్యప్ప పాటలు స్వామివారి మహత్యాన్ని వివరించాయి. కార్యక్రమంలో గుడిమల్కాపూర్, జియాగూడ కార్పొరేటర్లు బంగారి ప్రకాష్, మిత్రకృష్ణ, యోగిరాజ్‌సింగ్, అన్నూ యాదవ్, పరమేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99590 97638 99596 15993
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 80087 09979
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9652535305
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ రైతుబజారులో కూరగాయల ధరలు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: (ఇవి మంగళవారం నాటి ధరలు) టమోటా 13, నల్ల వంకాయ 13, పొడుగు వంకాయ 19, బెండ 35, పచ్చిమిర్చి 29, బజ్జి మిర్చి 31, క్యాప్సికం 39, పచ్చ కాకర 28, తెల్లకాకర 19, పందిరిబీర 31, బీర 19, క్యాబేజి 13, క్యారెట్ 50, దొండ 25, గుండు బీన్స్ 25, గింజ చిక్కుడు 38, చిక్కుడు 13, గోకరకాయ 31, కీరా 11, దోస 18, బీట్‌రూట్ 20, ఉల్లి 38, ఆలు 13, చామ 25, మొరంగడ్డ 20.


శిథిలావస్థలో జలమండలి కార్యాలయం

☛ భయాందోళన మధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బంది


రేకుల షెడ్డులో కొనసాగుతున్న మేనేజర్ కార్యాలయం


శిథిలావస్థకు చేరిన జలమండలి కార్యాలయం

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: వెంగళ్‌రావునగర్ దశబ్దాల క్రితం నిర్మించిన సెక్షన్ జలమండలి కార్యాలయం శిథిలావస్థకు చేరింది. కార్యాలయంలోని కొన్ని గదులు ఇప్పటికే కూలిపోయి మట్టిదిబ్బలుగా మారాయి. ఉన్న గదుల్లో పైపెచ్చులు ఊడిపడుతుండటంతో ఎప్పుడు కూలుతుందో తెలియక విధులు నిర్వహిస్తున్న సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. ఎస్సార్‌నగర్ బస్‌స్టాప్ ఎదురుగా ఈ-సేవ కార్యాలయం ఆవరణలో ఉన్న వెంగళ్‌రావునగర్ సెక్షన్ జలమండలి కార్యాలయం 40 ఏళ్ల క్రితం నిర్మించారు. ఈ కార్యాలయంలో ఎలక్ట్రికల్, మెకానికల్ డీజీఎం, మంచినీటి సరఫరా సంబంధించిన మేనేజర్, డ్రైనేజీ, తాగునీరు వర్క్ ఇన్‌స్పెక్టర్స్, బిల్‌కౌంటర్లు కొనసాగుతుంది. కార్యాలయంలో మేనేజర్ ఉండే గదులు శిథిలంగా మారి కూలిపోవటంతో పక్కనున్న ఖాళీ స్థలంలో రేకులు షెడ్డు నిర్మించారు. జలమండలి మేనేజర్, వారి సిబ్బంది రేకులు షెడ్డులోనే విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం మిగిత విభాగాల గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షం పడినప్పుడల్లా కార్యాలయంలో నీళ్లు చేరడమే కాకుండా గోడలపైపెచ్చులు ఊడిపడుతుండటంతో సిబ్బంది భయం భయంతో విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో ఉన్న మరుగుదొడ్లు మరీ అధ్వానంగా తయారయ్యాయి. సుమారు 8 వందలు గజాలు స్థలం కలిగిన జలమండలి కార్యాలయం ఆవరణలో ఖాళీ స్థలం ఉండటంతో పదేళ్ల కిత్రం ఈ-సేవా కార్యాలయం ఏర్పాటు చేశారు. ఎలక్ట్రికల్, మెకానికల్ సంబంధించిన గదులతో పాటు, సామగ్రి ఉంచే గదులు పూర్తిగా తొలగించి ఆ స్థలంలో రెండు అంతస్తులు భవనం నిర్మిస్తే అన్ని విభాగాల సిబ్బంది విధులు నిర్వర్తించుకునేందుకు అనువుగా ఉంటుందని జలమండలి సిబ్బంది చెపుతున్నారు. శిథిలంగా మారిన సెక్షన్ కార్యాలయం ఆవరణలో కొత్త భవనం నిర్మించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని విధులు నిర్వహిస్తున్న అధికారులు తెలిపారు.


కూలిపోయిన కార్యాలయం గదులు

ఈ విషయంపై జలమండలి డీజీఎం చిట్టిబాబు స్పందిస్తూ..

వెంగళ్‌రావునగర్ సెక్షన్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనం నిర్మాణానికి వ్యయం అంచనాలు వేస్తున్నామని చెప్పారు. నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులు మొదలు పెడతామని పేర్కొన్నారు.

సత్తాచాటిన సెయింట్ మేరీస్ విద్యార్థిని


విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల డైరక్టర్, సిబ్బంది

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: డైరక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో గతనెల నిర్వహించిన సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయం (ఇంటర్ యూనివర్శిటీ) టెబుల్ టెన్నిస్ మహిళా విభాగం యూసుఫ్‌గూడలోని సెయింట్ మేరీస్ కళాశాలకు చెందిన విద్యార్థిని వరుణి జైస్వాల్ సత్తాను చాటి టైటిల్‌ను సొంతం చేసుకొంది. ఉస్మానియా యూనివర్శిటీ తరపున పోటీల్లో పాల్గొన్న వరుణి జైస్వాల్ మొదటిస్థానంలో నిలిచింది. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మహేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ మాథ్యుజార్జ్, ఇతర సిబ్బంది వరుణి జైస్వాల్‌ను అభినందించారు.

పచ్చదనం కోల్పోయిన ఉద్యానం


పార్కు ఆవరణలో కొరవడిన పచ్చదనం. పనిచేయని బోరు

యూసుఫ్‌గూడ: ఆహ్లాదాన్ని పంచాల్సిన ఉద్యానవనాలు రోగాలు వ్యాపించే విధంగా మారుతున్నాయి. నడక కొరకు పార్కుకు వెళితే పచ్చగా ఉండాల్సిన పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారడంతో పార్కుకు వెళ్లాలంటే స్థానికులు బయపడుతున్నారు. పార్కు ఆవరణలో పచ్చదనం లేకపోవడం.. చెత్తచెదారం పేరుకుపోతుండటం... పార్కు ప్రహరీ వెలుపలి భాగంలో మూత్రవిసర్జన చేస్తుండటంతో దుర్గంధాన్ని వెదజల్లుతుంది. ఇది యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ కాలనీలో గల పార్కు దుస్థితి. చెట్లు, మొక్కలు లేక పచ్చదనం కరవువడంతో ఉదయం నడకకు వచ్చే కాలనీవాసులు, స్థానికేతరులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే ఆనందం

బోరబండ: ఆరోగ్యంగా ఉంటేనే ఆనందంగా ఉండగలమని స్మైల్ ఆన్ వీల్స్ వైద్యురాలు డాక్టర్ స్వప్న తెలిపారు. బోరబండ డివిజన్ రాజ్‌నగర్ బస్తీలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మైల్ ఆన్ వీల్స్ పేరిట చేపట్టిన సంచార వైద్యశాలలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అల్పాదాయవర్గాల ప్రజలు అధికంగా నివసించే బస్తీల్లో తరచూ వైద్యశిబిరాలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. ఐదుగురు సభ్యులుగల బృందంతో జంటనగరాల్లో ఎంపిక చేసిన 12 ప్రాంతాల్లో నెలకు 2సార్లు చొప్పున శిబిరాలు కొనసాగుతాయని, రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం అవసరమైన మందులను అందిస్తామని తెలిపారు

పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యసేవలు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: వారం రోజుల వ్యవధిలో దాదాపు ఐదు వందల మంది పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యసేవలను అందించినట్లు జూబ్లీహిల్స్‌లోని ఎవీస్ ఆసుపత్రి ఎండీ డా.రాజా వి కొప్పాల తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. . క్రిస్మస్ నుంచి మొదలుకొని ఆరు రోజులపాటు ఆసుపత్రిలో ఉచిత ఓపీ(అవుట్ పేషెంట్) సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వివరించారు. వైద్యసేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఉత్తమ సేవలందించిన వైద్యులకు, సిబ్బందికి ఆయన ప్రశంసాపత్రాలు, అవార్డులను అందజేశారు.

ముఖ్యమంత్రికి అభినందనలు

రహ్మత్‌నగర్: ప్రజా సంక్షేమానికి తెరాస ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ముఖ్యమంత్రి కార్యాలయంలో రహ్మత్‌నగర్, వెంగళ్‌రావునగర్‌ల కార్పొరేటర్లు ఎంఏ షఫి, కిలారి మనోహర్, మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివయాదవ్‌లు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, మంత్రులు నాయిని నర్సింహా రెడ్డి, ఈటల రాజేందర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెరాస ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్పొరేటర్లుకు ముఖ్యమంత్రి సూచించారు.


ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న కార్పొరేటర్లు ఎంఏ షఫి, కిలారి మనోహర్ తదితరులు

రహదారి విస్తరణ పనులు చేపట్టాలి: ఉపమేయర్

బోరబండ, న్యూస్‌టుడే: వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మోతీనగర్ ప్రాంతంలో రహదారిని విస్తరించాలని ఉపమేయర్ ఎం.డి.బాబా ఫసియుద్దీన్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. మూసాపేట డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి మోతీనగర్, పాండు రంగనగర్ ప్రాంతాలలో మంగళవారం పర్యటించిన ఆయన రహదారులపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలన్నారు. మోతీనగర్ చౌరస్తా నుంచి బబ్బుగూడ వరకు మాస్టర్‌ప్లాన్ ప్రకారం రహదారి విస్తరణ చేపట్టవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. రహదారి విస్తరణలో భాగంగా పాండురంగనగర్‌లోని బస్‌షెల్టర్‌ను మార్చాలని సూచించారు. ఆయా చర్యలను త్వరగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు



అడ్డగోలు తవ్వకాలతో అవస్థలు

శ్రీకృష్ణానగర్ బి-బ్లాక్ ప్రాంతంలో కొత్తగా సీసీ రోడ్డు పనుల కోసం రోడ్డును తవ్వి వదిలేశారు. రోజుల తరబడి అలాగే వదిలేయడంతో ఆ మార్గంగుండా నిత్యం ఆటోలో పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం వెళ్తున్న స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే,యూసుఫ్‌గూడ

నేడు విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

యూసుఫ్‌గూడ: విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా దిగువ తెలిపిన ప్రాంతాలలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏడీఈ తెలిపారు. ఉదయం 10గం. నుంచి సాయంత్రం 5గం. వరకు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు ఆంధ్రజ్యోతి దినపత్రిక కార్యాలయ ప్రాంతం, అశ్వినీ హైట్స్, హుడా ఎన్‌క్లేవ్, పావని హోమ్స్, జూబ్లీహిల్స్ రోడ్ నెం.లు: 10,10ఎ,15,18,19,22,25,26,27,31,32,36,41,51, బీఎన్ఆర్ హిల్స్, డీకేనగర్, గాంధీ పీటీ, పెట్రోల్ బంక్ ప్రాంతం, ప్రసాద్ ఐఏఎస్ అధికారి నివాసిత ప్రాంతం, చిరంజీవి నివాసిత ప్రాంతం, జూబ్లీహిల్స్ క్లబ్, ఛటర్జీ నివాసిత ప్రాంతం, పోలీస్ స్టేషన్ ప్రాంతం, నాదేండ్ల భాస్కర్‌రావు నివాసిత ప్రాంతం, పరిసర ప్రాంతాలు. ● బంజారానగర్, శాస్త్రీనగర్, పాండురంగానగర్, ఓల్డ్ సుల్తాన్‌నగర్, ఇండస్ట్రియల్ లేన్, బాలాజీ స్వర్ణపురికాలనీ, సుల్తాన్‌నగర్, శంకర్‌లాల్‌నగర్, నటరాజ్‌నగర్, నేతాజీనగర్, ఎర్రగడ్డ, ప్రేమ్‌నగర్, ఛత్రపతి శివాజీనగర్, బ్రహ్మశంకర్‌లాల్‌నగర్, పూజా స్టోర్ లేన్, పోస్టాఫీస్ లైన్, పోచమ్మ దేవాలయ ప్రాంతం, వెంకటేశ్వరకాలనీ, ఆంధ్రా స్టీల్ ప్రాంతం, ఎర్రగడ్డ మానసిక చికిత్స ఆసుపత్రి వెనకభాగం, జనప్రియ అపార్టుమెంట్స్, శ్రీముఖి అపార్టుమెంట్స్ పరిసర ప్రాంతాలు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80087 76631 80085 53028
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 9000766047
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8008001785 8008371313
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

జూబ్లీహిల్స్



ఇంటి కబ్జాకు యత్నించిన మహిళ అరెస్టు

ఫిలింనగర్: ఇంట్లో అద్దెకు దిగి అదే ఇంటిని కబ్జా చేయడానికి పూనుకొన్న మహిళను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. యూసుఫ్‌గూడ ప్రాంతంలోని లక్ష్మీనర్సింహనగర్‌కు చెందిన దంపతులకు చెందిన ఇంట్లో గౌసియాబేగం అద్దెకు దిగింది. తర్వాత ఆ ఇళ్లు తనదేనంటూ కబ్జా చేయడానికి పూనుకొంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గౌసియాబేగంను అరెస్టు చేశారు.

స్టేట్‌హోమ్ ఆవరణలో ఎల్ఈడీ వెలుగులు

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: వెంగళ్‌రావునగర్ డివిజన్ మధురానగర్‌లోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ విద్యుత్తు దీపాలను మంగళవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్టేట్‌హోమ్ ఆవరణలోని విద్యుత్తు దీపాలు సక్రమంగా లేకపోవడంతో శిశువిహార్, బాలసదన్, సర్వీస్‌హోమ్‌లో చిన్నారులు, బాలికలు ఇబ్బందులు పడుతుండటంతో అధికారులతో మాట్లాడి ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి విజయ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్యాంరావు, తెరాస నాయకులు దినేష్‌చౌదరి, బోడ రాంచందర్, నర్సింహ, నర్సింగరావు, ఆవుల శ్రీనివాస్, అప్సర్, రాములు ముదిరాజ్, పూజారి బాలు, విజయ గౌడ్, శారద, విజయవాణి, లక్ష్మీగౌడ్, అనిత తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఈడీ దీపాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్

కల్యాణలక్ష్మితో పేదలకు మేలు...

రహ్మత్‌నగర్, న్యూస్‌టుడే: నిరుపేద కుటుంబాల్లో షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలతో యువతుల వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. మంగళవారం హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్-1 సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమంలో 84 మందికి షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాల కింద మంజూరైన చెక్కులను కార్పొరేటర్ ఎంఏ షఫీతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు సంక్షేమ పథకాలు పేదలకు లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను నియోజకవర్గంలో అర్హులైన పేదలకు అందించేలా తాము కృషి చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ మండల ఉపతహసీల్దార్ భాస్కర్‌స్వామి, వీఆర్వో బాల్‌రెడ్డి, శేఖర్, తెరాస నాయకులు, బస్తీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



సేవాభారతి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం సందర్భంగా కేక్‌ను కోస్తున్న ఉపమేయర్ ఎం.డి. బాబా ఫసియుద్దీన్.

– న్యూస్‌టుడే, బోరబండ

పరిపూర్ణమ్మకు ఎందుకీ పరీక్ష?



ఎనబై అయిదేళ్ల ఈ వృద్ధురాలి పేరు పరిపూర్ణమ్మ. అనారోగ్యంతో బాధపడుతోంది. ఈమె కుమారుడు డేవిడ్ నూతన ఏడాది తొలిరోజున మద్యం తాగి వాహనంపై వెళ్తూ మూసారాంబాగ్ దగ్గర పోలీసులకు చిక్కాడు. కుటుంబ సభ్యులు మంగళవారం బేగంపేటలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని, లేదంటే జైలు కెళ్లాల్సిందేనని పోలీసులు సూచించారు. చేసేది లేక డేవిడ్ తన తల్లి పరిపూర్ణమ్మను స్టేషన్‌కు రప్పించాల్సి వచ్చింది.

ప్రతిపాదన పనులు వెంటనే చేపట్టాలి

రహ్మత్‌నగర్, న్యూస్‌టుడే: పేదల బస్తీల్లో ప్రతిపాదిత పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ ఈఈ కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం ఇంజినీరింగ్ విభాగం అధికారులు రహ్మత్‌నగర్ డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ ఎంఏ షఫీతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో కొత్తగా 38 పనులకు నిధులు మంజూరైన ప్రారంభించకపోవడంపై కార్పొరేటర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను దక్కించుకున్న గుత్తేదారులు నిర్ణీత వ్యవధిలో పనులను పూర్తి చేయకపోతే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనుల నిర్వహణలో ఉన్న అడ్డంకులపై అధికారులను ఈఈ అడిగి తెలుసుకున్నారు. పనులను తొందరలోనే పూర్తిచేసేలా చర్యలు చేపడుతామని ఆయన వెల్లడించారు. సమావేశంలో డీఈ రహుఫ్, ఏఈ సుధాకర్, తెరాస నాయకులు సంజీవరావు, అడవయ్య, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ఈఈ కృష్ణచైతన్య, కార్పొరేటర్ ఎంఏ షఫీ





SAREES

పాతకంచిపట్టుగద్వాల్,ప్యూర్‌జరీచీరలు 500-25,000 వరకు కొనబడును డోర్‌డెలివరి సౌకర్యం@కలింగభవన్, రోడ్‌నెం12బంజారాహిల్స్ ✆ 9703141777/ 9849977972

PACKERS & MOVERS

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 KP: 9959789555 MADAPUR: 9000456555 AMPT: 64539555 'B' VJA, VSP, GNT, NEL, ONG, MUM, BNG, DEL



HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

Rushi HomeTuitions, Provide Exp Home Tutors for Lkg-X (SSC,CBSE,ICSE)inter(IPE,/IIT/EAMCET/ NEET) Maths, physics &che ✆ 9505533334

AYURVEDIC

స్వాష్య ఆయుర్వేదిక్ సెంటర్ కేరళ పంచకర్మ ట్రీట్‌మెంట్ ట్రైనింగ్, కోర్స్ మరియు Govt Approved ✆ 9246173748/ 7799198851

సంతాన లేమి, చర్మరోగములు, నడుము నొప్పి, క్యాన్సర్, మధుమేహము, అధికబరువు, ఆస్తమా, కామెర్లు, BP, HIV, మూర్ఛ మొ॥ దీర్ఘవ్యాధులకు 40 సం.గా ఆయుర్వేదానుభవమున్న ప్రొఫెసర్, డా॥ ఉప్పలపాటి సుధాకరరావు. MD (Ay); Ph.D, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ గారి ప్రత్యేక వైద్యముకై సంప్ర. ✆ 9866190200.

PHYSIOTHERAPY

సాయి రన్యత ఫిజియో థెరపి క్లినిక్ డా॥ L.V. Siva Reddy గారిచే బ్యాక్, నెక్, భుజాల నొప్పులు, Paralysis, TKR & ACL మొ॥ Laser థెరపి కలదు. ✆ 9700719727/ 48526777, 20% సీనియర్ సిటిజన్స్.

HEARING AIDS

ఫ్రీ వినికిడి పరీక్ష 10-20% డిస్కౌంట్ అతి చిన్న బయటకు కనబడని వినికిడి మిషన్లపై ఈ వారం మాత్రమే ఆరో హియరింగ్ క్లీనిక్. ✆ 9989819189

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control: కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్‌రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనెటీగలు, దోమలు . ✆ 9989956152

ASTROLOGY

Sri Agasthiyar Bhrigunadi & Astrology Beside Bata Nizampet(V) www.agasthiyarbhrigunadi.com ✆ 9652007674 / 8008994154

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అనుభవజ్ఞులైన డా॥రఘు & డా॥ నీలు రఘు గార్లచే మంచి ఇంటిలాంటి వాతావరణంలో 24గంటలు డాక్టర్, ఫిజియో, నర్స్, అటెండర్ మొ॥ సేవలతో సహాయ వృద్ధాశ్రమం. Sahaya Physio & Oldage Home ✆ 9966019930 / 9063124384

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

SOFA REPAIR

Famous: మీఇంటి వద్దనే అన్నిరకాల సోఫాలు, ఇటాలియన్ మలేషియన్ కుషన్స్ రిపేరు చేస్తాం. సిటిలో 12 బ్రాంచీలు ✆ 9652416732/ 9885062480

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, ప్లైఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



కార్వాన్

మెహిదీపట్నం రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: (సోమవారం నాటి ధరలు) టమాట 11, వంకాయ 13, బెండకాయ 36, పచ్చిమిర్చి 29, కాకరకాయ 28, బీరకాయ 31, క్యాబేజీ 13, బీన్స్ 25, క్యారెట్ 50, దొండకాయ 11, చిక్కుడుకాయ 38, గోకరకాయ 38, బీట్‌రూట్ 23, క్యాప్సికం 38, ఆలుగడ్డ 13, ఉల్లిగడ్డ 35, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 11, కంద 25, కీరా 11, చామగడ్డ 38.

మూతల్లేని మ్యాన్‌హోళ్లు..మృత్యుకుహరాలు!


తాళ్లగడ్డ ప్రధాన బస్‌స్టాపు వద్ద ఇలా..


ముస్తయిద్‌పురాలో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్


జిర్రాలో కుంగిపోయిన మ్యాన్‌హోల్

కార్వాన్, న్యూస్‌టుడే: నిర్వహణ లోపంతో కార్వాన్ ప్రాంతంలోని మ్యాన్‌హోళ్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మరోవైపు రోడ్లపై గుంతలు తవ్వేసి ప్రమాద హెచ్చరికలు కూడా లేకుండా వదిలేస్తుండటంతో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ధ్వంసమైన మ్యాన్‌హోళ్లకు కనీస మరమ్మతులు నిర్వహించేందుకైనా అధికారులు శ్రద్ధ పెట్టడం లేదని కార్వాన్ బస్తీల వాసులు ఆరోపిస్తున్నారు. సమస్య ఉన్న చోట కొత్తవాటిని ఏర్పాటు చేయకుండా మీనమేషాలు లెక్కపెడుతున్నారని జనం దుయ్యబడుతున్నారు. నడిరోడ్లపై సైతం ఉన్న నోరు తెరుచుకున్న మ్యాన్‌హోళ్లు ప్రయాణికుల్ని బెంబేలెత్తిస్తున్నాయి. మరమ్మతుల పేరుతో నెలల తరబడి పనుల్ని సాగదీస్తుండటంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముందు లారీలు, బస్సుల్లాంటి భారీ వాహనం వెళుతుంటే కింద మూతల్లేకుండా ఉన్న మ్యాన్‌హోళ్లు కనిపించక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయంటూ ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. తాళ్లగడ్డ, జిర్రా, టప్పాచబుత్ర, సబ్జిమండి, గిర్కపల్లి, గణేశ్‌ఘాట్, ఆర్యసమాజ్, అంబేడ్కర్‌నగర్, ముస్తయిద్‌పురా, పన్నీపురా, బాంజావాడి తదితర ప్రాంతాల్లో ప్రయాణం గుండె దడ తెప్పిస్తోందంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మ్యాన్‌హోళ్ల మరమ్మతులు, కొత్త వాటి ఏర్పాటు తూతూమంత్రంగా సాగుతోందని ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో రహదారుల మధ్యలో ఉన్న మ్యాన్‌హోళ్ల నిర్వహణను కూడా గాలికి వదిలేస్తే ఎలా అంటూ జనం ప్రశ్నిస్తున్నారు. రోడ్డుకు ఎగుడుదిగుడుగా ఉన్న మ్యాన్‌హోళ్లు ప్రయాణికుల నడ్డి విరుస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని జనం ఆరోపిస్తున్నారు. నిర్వహణ కరవైన మ్యాన్‌హోళ్లతో రోడ్లపై ప్రయాణించటం ప్రమాదాలకు దారి తీస్తోందంటూ పేర్కొంటున్నారు. సమస్య తీవ్రతను గమనించి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


టప్పాచబుత్రలో అడ్డుగా పెట్టిన కొమ్మలు

జలమండలి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


జలమండలి ఎండీ దానకిశోర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగ సంఘం నేతలు

జియాగూడ, న్యూస్‌టుడే: 2018 నూతన సంవత్సర కానుకగా జలమండలి ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అండ్ సీవరేజీ బోర్డు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డి.అశోక్ జలమండలి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం పలువురు జలమండలి ఉద్యోగులు, కార్మికులతోపాటు లక్ష్మీనారాయణ, అశోక్ బృందం జలమండలి ఎం.డి.దానకిశోర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం వైస్ ఛైర్మన్ శంకర్‌ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.అశోక్, కోశాధికారి ఎ.ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, వరుణ్‌రాజ్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, శంకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

యోగా కోర్సులో శిక్షణ

మెహిదీపట్నం: జనవరి 7నుంచి వివేకానంద యోగా అనుసంధాన్ సంస్థాన్ విశ్వవిద్యాలయం(బెంగళూరు) ఆధ్వర్యంలో యోగా ఇన్‌స్ట్రక్టర్ కోర్సు(వైఐసీ) శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థాన్ ప్రతినిధి, యోగాచార్య వుయ్యూరు కృష్ణమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో సంతోష్‌నగర్‌కాలనీలోని వాణిజ్య భవనంలో ఉదయం 7:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తామన్నారు. మూడు నెలల పాటు ఈ కోర్సు సాగుతుందని వివరించారు. ఆసక్తి గల వారు చరవాణి సంఖ్య 93944 60982లో సంప్రదించాలని కోరారు.

ఆధ్యాత్మికత పంచిన అయ్యప్ప పడిపూజ

కార్వాన్, న్యూస్‌టుడే: స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు చేసిన పడిపూజ, భక్తిపాటలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. మంగళవారం బాంజావాడిలోని తుల్జాభవాని ఆలయంలో అయ్యప్ప పడిపూజోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న గురుస్వాములు, అయ్యప్ప మాలధారణ చేసిన వారు స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచారు. మాలధారణ చేసిన స్వాములతోపాటు పరిసరాల నుంచి హాజరైన వందలాది మంది భక్తులు అయ్యప్పను పూజించి మొక్కులు తీర్చుకున్నారు. కఠిన నియమాలకు పెట్టింది పేరైన అయ్యప్ప మాలధారణ విశిష్టతను గురుస్వాములు వివరించారు. అయ్యప్ప పాటలు స్వామివారి మహత్యాన్ని వివరించాయి. కార్యక్రమంలో గుడిమల్కాపూర్, జియాగూడ కార్పొరేటర్లు బంగారి ప్రకాష్, మిత్రకృష్ణ, కాంగ్రెస్ నాయకుడు యోగిరాజ్‌సింగ్, భాజపా నాయకుడు అన్నాయాదవ్, ఆలయ ఛైర్మన్ పరమేశ్వర్‌రావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్ప పూజల్లో భక్తులు

భాజపా నేత జోగిందర్‌సింగ్ మృతి

ధూల్‌పేట: భాజపా సీనియర్ నేత, లోధ్ క్షత్రియ సమాజ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగిందర్‌సింగ్ మృతితో ధూల్‌పేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మూడు దశాబ్దాల కాలంగా భాజపాలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తోన్న జోగిందర్‌సింగ్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ పార్టీ వర్గాల్లోనే కాదు, ధూల్‌పేట ప్రజల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. 1980లో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరిన అతను భాజపాలో అనేక పదవులు చేపట్టి గ్రేటర్ హైదరాబాద్ పార్టీ కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు. లోధ్ క్షత్రియ సమాజ్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జోగిందర్‌సింగ్ మృతి పట్ల ప్రతి ఒక్కరూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధూల్‌పేటలోని మోహన్‌దాస్‌మఠ్‌లోని అతని నివాస గృహం వద్ద రాజకీయ, అధికారిక, అనధికారిక ప్రముఖులు పలువురు నివాళులర్పించారు. మూసీ రివర్ ఫ్రంట్ ఛైర్మన్ ప్రేమ్‌సింగ్ రాథోడ్, కార్పొరేటర్లు ముఖేశ్‌సింగ్, పరమేశ్వరీసింగ్, నేతలు రవీందర్‌సింగ్, లాల్‌సింగ్, మెట్టు వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ వెంటే దళితులు

బేగంబజార్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ వెంటే దళితులున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులు వి.జి.పురుషోత్తం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినా దళితుల స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకుని రెండేళ్లు గడుస్తున్నప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని తెలిపారు. బ్యాంకుల అధికారులు, ఎస్సీ ఆర్థికాభివృద్ధి సంస్థ అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తామని ఆయన పేర్కొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

కార్వాన్, న్యూస్‌టుడే: అన్నదానం పుణ్యకార్యమని దర్బార్ మైసమ్మ ఆలయ ఛైర్మన్ అమర్‌సింగ్ అన్నారు. మంగళవారం కార్వాన్‌లోని చారిత్రాత్మక దర్బార్ మైసమ్మ ఆలయంలో జరిగిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహపంక్తి భోజనాలు స్నేహభావాల్ని పెంచుతాయన్నారు. కులాలు, పేదా గొప్పా తారతమ్యం లేకుండా అందరూ కలసి భుజించడం వల్ల సమతాభావం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు దైనందిన జీవితంలోని ఒత్తిళ్లను తగ్గించి అలౌకికానందాన్నిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు యోగిరాజ్‌సింగ్‌తోపాటు సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. దర్బార్‌మైసమ్మ ఆలయంతోపాటు గిర్కపల్లి రాధాకృష్ణాలయం, తాళ్లగడ్డ మల్లన్న, కార్వాన్ శివాలయం తదితర పలు ఆలయాల్లో పౌర్ణమిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాలు, సత్యనారాయస్వామి వ్రతాలు జరిగాయి.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యోగిరాజ్‌సింగ్

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 14829 80085 53002
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 9908016959
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8008001785 9652535305
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

ఘనంగా శతనర్తకి నృత్యార్చన

కూకట్‌పల్లి: ముసునూరి అకాడమీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శతనర్తకి నృత్యార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన సంప్రదాయ నృత్యాలు అలరించాయి. అంతకుముందు ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడారు. మాజీ కౌన్సిలర్ పి.హరీష్‌రెడ్డి, సంస్థ నిర్వాహకురాలు ఇందిర, నిర్మల విశ్వేశ్వరరావు, సత్యవాణి, వై.వి.నాగేశ్వరరావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అన్నీ గుంతల రోడ్లే

లోక్‌సత్తా కూకట్‌పల్లి ఇన్‌ఛార్జి వంశీప్రసాద్

వెంగళ్‌రావునగర్ (అల్లాపూర్), న్యూస్‌టుడే: నగరంలో చాలాచోట్ల రోడ్లు దెబ్బతిని అధ్వానంగా మారడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కూకట్‌పల్లి నియోజకవర్గం లోక్‌సత్తా పార్టీ ఇన్‌ఛార్జి వంశీప్రసాద్ అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా వంశీప్రసాద్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో గుంతలు లేని రోడ్డులేదని, దీంతో ఎక్కడో ఒకచోట రోజుకోప్రమాదమైనా జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో పార్టీ నగర, నియోజకవర్గ నేతలు కొండలరెడ్డి, తిరుపతిరావు, శ్రీనివాస్, రాము, ఆనందరావు, యోగి, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లోక్‌సత్తా నేత వంశీప్రసాద్

నేడు రామాలయానికి చినజీయర్‌స్వామి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లిలోని పునర్‌నిర్మాణమవుతున్న రామాలయాన్ని బుధవారం చినజీయర్‌స్వామి సందర్శించనున్నారు. సాయంత్రం 3గంటలకు ఆయన ఆలయానికి వస్తారని ఆలయ కమిటీ ఛైర్మన్ ఆనందరావు, మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. నిర్మాణ పనులను పర్యవేక్షించి భక్తులనుద్దేశించి మాట్లాడతారని చెప్పారు.

మోతీనగర్‌లో ట్రాఫికర్ దూరమిక..

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపునకు నిర్ణయం

మూసాపేట, న్యూస్‌టుడే: మోతీనగర్ పరిసరాల్లో దీర్ఘకాలికంగా నెలకొన్న ట్రాఫిక్ కష్టాలకు త్వరలో విముక్తి లభించనుంది. డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌లతో పాటు మూసాపేట సర్కిల్ అధికారులు మంగళవారం మోతీనగర్‌లో పర్యటించారు. ఇక్కడి ప్రధాన రహదారులతో పాటు పలు అంతర్గత రహదారుల్లోని పాదచారుల మార్గంలో వెలసిన వ్యాపార సముదాయాల కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ వ్యవహారం వెనుక పలువురు రాజకీయ నేతలు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అన్ని విభాగాల అధికారులు సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమం ద్వారా రహదారులకిరువైపులా వెలసిన వ్యాపార సముదాయాలను తొలగించాలని నిర్ణయించారు. దీనిపై త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని అధికారవర్గాలు పేర్కొన్నాయి. మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ దశరథ్, ఈఈ బాలనర్సయ్య, పట్టణ ప్రణాళికా విభాగం ఏసీపీ మల్లికార్జున్, డీఈ నాగేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఎస్సై మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న ఉప మేయర్ ఫసియుద్దీన్, శ్రావణ్



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యం అవసరం

కేపీహెచ్‌బీకాలనీ: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఆంగ్లభాషపై పట్టు అవసరమని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపల్ శిరీష అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని పాఠశాల ప్రాంగణంలో ఇంగ్లిష్ క్లబ్ పేరిట నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అన్ని తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ అంశాలపై ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

6న త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: సుస్వర సంగీత అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 6వతేదీన సాయంత్రం త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం నిర్వహిస్తున్నట్లు అకాడమీ శిక్షకులు నాగరాజుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పలు త్యాగరాజస్వామి కీర్తనల ఆలాపన ఉంటుందని పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



పడిపూజా మహోత్సవంలో నిర్వాహకులు

ఫతేనగర్, న్యూస్‌టుడే: ఫతేనగర్ ఆల్విన్ సొసైటీలోని భగత్‌సింగ్ పార్కులో మంగళవారం అయ్యప్ప పడిపూజా మహోత్సవం ఘనంగా జరిగింది. సందీప్, రమణ గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప పాటలు, భజనతో ఆ ప్రాంతం మారుమోగింది. కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, తెరాస నేతలు ప్రకాష్, జవహర్, నగేష్‌గుప్తా, ఉపేందర్, సురేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు గోదా కల్యాణ ఆహ్వానపత్రిక



సీఎం కేసీఆర్‌కు ఆహ్వానపత్రికను అందిస్తున్న నరేందర్‌ఆచార్య

బాలానగర్, న్యూస్‌టుడే: గోదారంగనాయక స్వామి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కార్పొరేటర్ కాండూరి నరేందర్‌ఆచార్య సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన్ను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈనెల 10వ తేదీన బాలానగర్ ఫిరోజ్‌గూడలో కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ శ్రీరామనగర్‌లో త్రిదండి చినజీయర్‌స్వామీజీని కూడా కలిసి ఆహ్వానపత్రికను అందించారు.

కాలమానిని ఆవిష్కరణ

మూసాపేట, న్యూస్‌టుడే: ప్రగతినగర్ ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు రూపొందించిన నూతన వత్సర కాలమానిని హనుమాన్ మందిరంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పారిశ్రామికవేత్త జి.నర్సింహ, అశోక్, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణ, నారాయణరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరకాలము యెహోవా మందిరంలో నేను నివాసము చేసెదను.. కీర్తనలు 23:6
నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరమగును. సామెతలు 10:7

3rd Memorial Service



దైవజనులు, ప్రభు పాదదాసులు, ప్రముఖ సమాజ సేవకులు,
భాగ్యనగర్ సెంట్రల్ చర్చ్ వ్యవస్థాపకులు
రెవ.డా.బేతపూడి సామ్‌బాబు అయ్యగారి
తృతీయ జ్ఞాపకార్థ కూడిక
తేది: 3-1-2018 (బుధవారం) సా|| 6 గం||లకు
హైదరాబాద్ కూకట్‌పల్లిలోని బిసిసి ప్రాంగణంలో జరుగును.
శ్రీమతి నిర్మలా సామ్‌బాబు (సతీమణి)
కుమార్తెలు - అల్లుళ్ళు: జాలీసామ్ - విప్పర్తి, జన్సీసామ్ - కిషోర్
మనుమరాలు : కీర్తి జెరూష
మనుమడు : కెవిన్
& సంఘ సభ్యులు, బిసిసి
రెవ. డా. బేతపూడి సామ్‌బాబు (అయ్యగారు)

AUTOMOTIVE BUSINESS BEAUTY CARE COMPUTERS BORE WELLS PERISHABLES PHOTO GRAPHY VIDEOGRAPHY BACKERY EXHIBITIONS

Needs Response

MONDAY TO FRIDAY — CLASSIFIEDS

HOSPITALS FINANCIERS AUTOMOBILES HOME NEEDS HOTELS HEALTH CARE MUSIC ELECTRONICS ELECTRICALS KENNELS

HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

PACKERS & MOVERS

Home Nice Packers & Movers. Local & All over India. Karmanghat, KPHB, Chanda Nagar, Hayath Nagar. ✆ 9912072041, 9533599150.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 KP: 9959789555 MADAPUR: 9000456555 AMPT: 64539555 'B' VJA, VSP, GNT, NEL, ONG, MUM, BNG, DEL

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control: కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్‌రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు . ✆ 9989956152

AYURVEDIC

స్వాస్థ్య ఆయుర్వేదిక్ సెంటర్ కేరళ పంచకర్మ ట్రీట్‌మెంట్ ట్రైనింగ్, కోర్స్ మరియు Govt Approved ✆ 9246173748/ 7799198851

సంతాన లేమి, చర్మరోగములు, నడుము నొప్పి, క్యాన్సర్, మధుమేహము, అధికబరువు, ఆస్తమా, కామెర్లు, BP, HIV, మూర్ఛ మొ|| దీర్ఘవ్యాధులకు 40 సం.గా ఆయుర్వేదానుభవమున్న ప్రొఫెసర్, డా|| ఉప్పలపాటి సుధాకరరావు. MD (Ay); Ph.D, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ గారి ప్రత్యేక వైద్యముకై సంప్ర. ✆ 9866190200.

PHYSIOTHERAPY

సాయి రన్యత ఫిజియో థెరపి క్లినిక్ డా|| L.V. Siva Reddy గారిచే బ్యాక్, నెక్, భుజాల నొప్పులు, Paralysis, TKR & ACL మొ|| Laser థెరపి కలదు. ✆ 9700719727/ 48526777, 20% సీనియర్ సిటిజన్స్.

MOSQUITO SCREENS

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

ASTROLOGY

Sri Agasthiyar Bhrigunadi & Astrology Beside Bata Nizampet(V) www.agasthiyarbhrigunadi.com ✆ 9652007674 / 8008994154

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

OLD AGE HOME

Shiridi Sai Old Age Home Homely Atmosphere 24hrs Personal Medicalcare KPHB, Miyapur, Yadagirigutta ✆ 9391036931 / 9246585901

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం|| సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం|| సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం|| సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం|| సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అనుభవజ్ఞులైన డా||రఘు & డా|| నీలు రఘు గార్లచే మంచి ఇంటిలాంటి వాతావరణంలో 24గంటలు డాక్టర్, ఫిజియో, నర్స్, అటెండర్ మొ|| సేవలతో సహాయ వృద్ధాశ్రమం. Sahaya Physio & Oldage Home ✆ 9966019930 / 9063124384

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం|| సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం|| కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

SOFA REPAIR

Famous: మీఇంటి వద్దనే అన్నిరకాల సోఫాలు, ఇటాలియన్ మలేషియన్ కుషన్స్ రిపేరు చేస్తాం. సిటిలో 12 బ్రాంచీలు ✆ 9652416732/ 9885062480

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, ప్లైఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వేగంగా మీ సమాచారం
కోరుకున్నవారికి చేర్చే ఏకైక మార్గం...
Needs Response
సోమవారం నుండి శుక్రవారం వరకు
చిన్న ప్రకటన - ఖరీదు తక్కువ
కానీ
వే...... గం చా......ల ఎక్కువ
5లైన్ల ప్రకటన రూ. 250/- మాత్రమే
* Selected Categories only
Contact : 8008333015, 9908016959

కూకట్‌పల్లి

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

ఫతేనగర్: డివిజన్ పరిధిలోని లబ్ధిదారులకు మంగళవారం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు. లబ్ధిదారులు అశోక్, స్వప్నల ఇళ్లకు వెళ్లి ఆయన చెక్కులు పంపిణీ చేశారు. తెరాస నేతలు సాగర్‌రావు, వెంకటేష్, బద్రిశంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తారు.. వదిలేస్తారు!



నిలిచిపోయిన కూకట్‌పల్లిలోని హైటెన్షన్ కింద రోడ్డు పనులు

- పడకేస్తున్న అభివృద్ధి పనులు
- గుత్తేదారు వద్ద డబ్బుల్లేవంటున్న అధికారులు
- కూకట్‌పల్లి హైటెన్షన్ రహదారి పరిస్థితి ఇది

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే

● అభివృద్ధి పనులను దక్కించుకునేందుకు గుత్తేదార్లు పోటీపడుతున్నారు. తక్కువగా అంచనాకు వేసి పనులు తీసుకుంటున్నవారు.. సకాలంలో పూర్తిచేయకుండా చేతులెత్తేస్తున్నారు. ఫలితంగా అభివృద్ధికి విఘాతం వాటిల్లుతోంది.

● మరికొందరు గుత్తేదార్లు లెక్కకు మించి పనులు తీసుకొని ఏ ఒక్కపని కూడా పూర్తిచేయకుండా సంవత్సరాలపాటు సమయాన్ని వృథా చేస్తున్నారు.

తాజాగా ఓ పనిని తీసుకున్న గుత్తేదారు డబ్బులు లేవంటూ అర్ధంతరంగా పనులు నిలిపేయడం వెలుగులోకి వచ్చింది. డబ్బులు లేకుండా పనులు తీసుకోవడమేమిటన్నది అర్థంకాని విషయం. ఇక రాబోయే రోజుల్లో పనులు చేసేవారంతా ఈయన్ని ఆదర్శంగా తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇక బిల్లులు జారీ చేస్తేనే తదుపరి పనులు చేసేవారు ఇప్పటికే ఉన్నారు. మరో కొత్త ఆనవాయితీకి శ్రీకారం చుట్టారు. ఇంకేముంది ట్రాఫిక్ సమస్య నివారణకు ప్రత్యామ్నాయంగా రోడ్డును అభివృద్ధి చేసేందుకు చేపట్టిన పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. కూకట్‌పల్లి సర్కిల్‌లో గతేడు ప్రారంభించిన రహదారి అభివృద్ధి పనుల తీరిది.

కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీన్ని విస్తరించినా ఇంకా సమస్య పూర్తిస్థాయిలో తొలగలేదనే చెప్పాలి. దీంతో ఈ రహదారికి అనుసంధానంగా ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధి అనివార్యమైంది. ఇందులో భాగంగానే మూసాపేట ఆంజనేయనగర్ నుంచి హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి జాతీయ రహదారికి అనుసంధానంగా రంగధాముని చెరువు కట్ట రోడ్డు కొన్నేళ్ల కిందట కొత్తగా అందుబాటులోకి వచ్చాయి. ఇలా మరిన్ని రహదారులకు ప్రతిపాదనలు తయారుచేసినా కొన్ని కార్యాచరణకు నోచుకోక కాగితాలకే పరిమితమవుతున్నాయి. అంతర్గతంగా కాలనీలనుంచి వెళ్లే రద్దీ రహదారుల అభివృద్ధిని విస్మరిస్తూవస్తున్నారు. కావాల్సిన విస్తరణ, రహదారిపై సాఫీగా సాగిపోయే ఏర్పాట్లు ఉంటే సమస్య తలెత్తే అవకాశం ఉండదు. అధికారులు దీన్ని వదిలేసి ఎప్పుడుచూసినా వేసిన రోడ్లే ఏదో వంకతో మళ్లీ వేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. దీంతో ఆశించిన స్థాయిలో ప్రత్యామ్నాయ రహదారులు అందుబాటులోకి రావడంలేదు. ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు ఏళ్లుగా అదే కష్టాలు ఎదుర్కొంటూనే ఉన్నారు.

రూ.2కోట్ల నిధుల కేటాయింపు..

ఇక గతేడు ప్రథమార్థంలో హైటెన్షన్ రహదారిని అభివృద్ధి చేసేందుకు కూకట్‌పల్లి సర్కిల్ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందుకు అంచనాలు తయారుచేసి రూ.2కోట్ల నిధులకు ఆమోదం తీసుకున్నారు. తర్వాత ఇక్కడ కూడా విస్తరణ సమస్య తలెత్తగా.. ముందుగా అందుబాటులో ఉన్న రోడ్డును అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నైనాగార్డెన్స్ మెట్రో వెనుక నుంచి మొదలవుతున్న హైటెన్షన్ టవర్ల కిందనుంచి రహదారిని అభివృద్ధి చేసే ఏర్పాట్లు చేశారు. ఈ పనులను తీసుకున్న గుత్తేదారు ప్రకాష్‌నగర్ నుంచి ప్రారంభించి రెండు దారులుగా(టువే) అభివృద్ధికి శ్రీకారం చుట్టాడు. మట్టి రోడ్డుపై కొంతమేర కంకరపోసి బీటీపోసి చేతులెత్తేశాడు. కొన్ని నెలలుగా పనులు నిలిచిపోయాయి. ఎంతో డిమాండ్ ఉన్న రహదారి అభివృద్ధి విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

అధికారి మాట..

ఈ పరిస్థితిపై ఏఈ శివప్రకాష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. గుత్తేదారువద్ద డబ్బులు లేవని పనులు నిలిపేశాడని సమాధానమిచ్చారు. వెంటనే మొదలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

అవసరమైన రహదారి ఇదీ..

కూకట్‌పల్లి జాతీయ రహదారినుంచి జగద్గిరిగుట్టకు వెళ్లే ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఇక సమీపంలోని పదుల సంఖ్యలోని కాలనీవాసులతో పాటు జగద్గిరిగుట్టకు చేరుకోవడానికి దగ్గర దారిని ఎంచుకొని వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. కూకట్‌పల్లి నైనాగార్డెన్స్ పక్కనుంచి విజ్ఞాన్‌పురికాలనీ, సాయిబాబాకాలనీ, ప్రకాష్‌నగర్ దాటి వెళుతుంటారు. జగద్గిరిగుట్టకే కాకుండా పాపారాయుడునగర్, బాలకృష్ణానగర్, వడ్డేపల్లి ఎన్‌క్లేవ్, దీనబంధుకాలనీ, చిత్తారమ్మ దేవాలయం తదితరాలకు ఇది దగ్గరి దారి. దీన్ని అభివృద్ధి చేయాలన్న డిమాండ్ కొన్నేళ్లుగా ఉంది. దీనికి కార్యరూపం ఇచ్చేందుకు గత ప్రభుత్వ హయాంలో ఒకసారి కార్యాచరణ తయారుచేశారు. ఇందులో భాగంగా ఇటుగా ఉన్న హైటెన్షన్ టవర్ల కింద రహదారిని అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రణాళిక అధికారులు విస్తరణకుగాను ఇళ్లకు మార్కింగ్ చేశారు. 200అడుగుల మేర విస్తరించేందుకు మార్కింగ్ చేయడంతో ఒక్కసారిగా స్థానికులనుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో అధికారులు ఆరేళ్లకిందట వెనుకడుగు వేశారు.

5న మహిళా మోర్చా రాష్ట్ర సమావేశం



మాట్లాడుతున్న విజయ, పక్కన ఇతర నేతలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మహిళామోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ పేర్కొన్నారు. మంగళవారం కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీ వన్‌ప్లేస్ హోటల్ సమావేశ మందిరంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 5వ తేదీన వన్‌ప్లేస్ హోటల్‌లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు విజయరహత్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. భాజపా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు మాట్లాడుతూ సమావేశంలో మహిళామోర్చా కార్యచరణ, రాబోయే రోజుల్లో ప్రజలవద్దకు వెళ్లే అంశాలపై చర్చ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మహిళామోర్చా నేతలు నాగపరిమళ, శిల్పారెడ్డి, హేమలత, కల్పన, ధనలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంసీ బిల్లుపై వైద్యుల నిరసన



నిరసన తెలుపుతున్న వైద్యులు

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: భారత వైద్యమండలి(ఎంసీఐ) స్థానంలో జాతీయ వైద్య కమిషన్(ఎన్‌ఎంసీ) ఏర్పాటుచేయడానికి ఉద్దేశించిన బిల్లును వ్యతిరేకిస్తూ కూకట్‌పల్లి అల్లోపతి, ఐఎంఏ అసోసియేషన్ సభ్యులు మంగళవారం నిరసన తెలిపారు. కేపీహెచ్‌బీ నాలుగోరోడ్డులో జరిగిన సమావేశంలో సభ్యులు పాల్గొని ఎన్‌ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు బ్లాక్‌డేగా పరిగణించి నల్లబ్యాడ్జిలను ధరించారు. ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకు వైద్య సేవలను నిలిపివేశారు. ఈ బిల్లుతో ఆయూష్ వైద్యులకు బ్రిడ్జ్ కోర్సు ద్వారా అల్లోపతి వైద్యం చేయడానికి అనుమతి ఇవ్వడాన్ని ఇరు అసోసియేషన్‌ల సభ్యులు ఖండించారు. కార్యక్రమంలో ఐఎంఏ కూకట్‌పల్లి అధ్యక్షుడు ముఖర్జీ, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి చంద్రమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: (కిలో రూపాయల్లో.. మంగళవారం ధరలు) టమాట- 13, వంకాయ- 19, బెండకాయ- 35, పచ్చిమిర్చి- 31, బజ్జి మిర్చి- 28, కాకర- 31, బీర- 31, క్యాబేజీ- 14, బీన్స్- 28, క్యారెట్- 50, గోబీ- 31, దొండ- 30, చిక్కుడు- 38, గోరుచిక్కుడు- 38, బీట్‌రూట్- 20, క్యాప్సికం- 38, ఆలుగడ్డ- 14, ఉల్లిగడ్డ- 40, చింతకాయ- 15, అరటికాయ- 7, 8, చామగడ్డ- 38, ముల్లంగి- 3, 4, గనుసుగడ్డ- 20, నిమ్మకాయ- 12, 16, మునగ- 12, 14.

3rd Anniversary

కస్టమర్ల కోరిక మేరకు జనవరి 10 వరకు పొడిగించబడినది

UPTO 50% డిస్కౌంట్

FLAT 30% DISCOUNT ON ENTIRE STOCK

40% డిస్కౌంట్ శారీస్



✤ కంచిపట్టు శారీస్ ✤ చెంధేరి పట్టు శారీస్
✤ లైట్‌వేట్ పట్టు శారీస్ ✤ మైసూరు పట్టు శారీస్
✤ ప్యూర్ జరీ కోటా శారీస్ ✤ గద్వాల్ శారీస్
✤ బెనారస్ ఫ్యాన్సీ శారీస్ ✤ బెనారస్ జూట్ శారీస్
✤ సూరత్ వర్క్ శారీస్ ✤ టిష్యూ సిల్క్ శారీస్

ఎక్స్‌క్లూజివ్ 50% డిస్కౌంట్ సేల్

కోటా శారీస్ మరియు చెంధేరి డ్రస్ మెటీరియల్స్

LEELA's SAREES & SUITS
WHOLESALE & RETAIL
Leela Concept School Building, Mothinagar, Hyd. Ph: 9849018903

NOTICE FOR EXPRESSION OF INTEREST
PREMISES FOR LEASE TO RUN SCHOOL

Premises admeasuring 1592.50 Sft, is available for Lease, suitable for a Play School at Jalvayu Vihar, KPHB, Hyderabad. Premises consist of 2 Class Rooms, a Staff room, a Principal room and an Assembly room. One parking place and a Children park is also available. Those interested may inspect the premises between 9 am to 4 pm from Tuesday to Saturday. Last date for EOI is 20th Jan 2018. Minimum rent expected is Rs. 30,000/ month.

Sd/- SECRETARY

Contact: Prof. N.CHALAMAIAH, Mobile: 9866136867

'కలుషితనీరు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలి'

వెంగళ్‌రావునగర్(అల్లాపూర్): కలుషితనీరు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ సబిహాబేగం పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్‌కాలనీ ప్లాట్ నెం.188వద్ద కొన్ని రోజులనుంచి మంచినీరు కలుషితమై సరఫరా అవుతుండటంతో స్థానికులు కార్పొరేటర్ సబిహాబేగం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ మంగళవారం నీటిసరఫరా రోజు కావడంతో కలుషితనీటి సమస్య ఉన్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. నీరు కలుషితమవుతున్న విషయాన్ని గమనించి వెంటనే జలమండలి సిబ్బందిని పిలిపించి రెండురోజుల్లో సమస్యను పరిష్కరించాలని సూచించారు. పాతపైపులైన్స్ ఉన్న ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశీలించి కలుషితనీరు సమస్య తలెత్తకుండా చూడాలని చెప్పారు. గాయత్రీనగర్ కార్యదర్శి సుదర్శన్‌గుప్త, వార్డు కమిటీ సభ్యులు సంపత్‌రెడ్డి, ఇస్మాయిల్, నేత జహంగీర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ బ్రాండెడ్ వస్త్రాల అమ్మకం

ముంబయి, బెంగళూరు, పూనె మరియు దుబాయిలలో అఖండ విజయం సాధించిన తర్వాత ఇప్పుడు ప్రప్రథమంగా హైదరాబాద్‌లో

కొలను రాఘవరెడ్డి గార్డెన్ (ఎ/సి)

నిజాంపేట్ రోడ్, నారాయణ్ రెడ్డి హాల్ ఎదురుగ, కూకట్‌పల్లి, హైదరాబాద్ వద్ద.

అమ్మకం 2 రోజులు మాత్రమే, తగ్గింపు 90% వరకు

హైదరాబాద్: విశేషమైన ప్రతిస్పందనతో గత అమ్మకం ముగిసిననాటి నుండి యిదే తరహా అమ్మకాన్ని మరలా నిర్వహించమని హైదరాబాద్ వాసుల నుండి అసంఖ్యాకమైన మెసేజ్‌లు, మెయిల్స్ వెల్లువెత్తుతున్నాయని అమ్మకం నిర్వాహకులు తెలియజేశారు. నగరంలో సెప్టెంబర్ నెలలో అపూర్వ విజయం సాధించిన తన గత సీజన్ అమ్మకం తర్వాత అంతర్జాతీయ బ్రాండెడ్ వస్త్రాల అమ్మకం మరోసారి హైదరాబాద్‌లో 2 రోజులపాటు నిర్వహించబడుతున్నది. ఈసారి ఖాతాదారుల కొరకు విశాలమైన పార్కింగ్ స్థలంతో హైదరాబాద్ ప్రజల షాపింగ్ సౌకర్యార్థం మెట్రో స్టేషన్‌కు అత్యంత సమీపంలో ట్రాఫిక్‌లేని ప్రాంతంలో అమ్మకం నిర్వహించబడుతున్నది. ఈ అమ్మకంలో 100% విశ్వసనీయమైన బ్రాండెడ్ వస్త్రాల మీద 90% వరకు డిస్కౌంట్ ఆఫరు చేయబడుతున్నది. బ్రాండెడ్ జీన్స్, ట్రౌజర్లు, షర్ట్‌లతో మెన్స్ కలెక్షన్ ఆకర్షిస్తుండగా అందమైన కుర్తీలు, లెగ్గిన్స్ మహిళలకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. అదే విధంగా పిల్లలు మరియు యువత కోసం వినూత్నమైన ఫ్యాషన్‌బుల్ కలెక్షన్ కూడా ఉన్నది. ప్రదర్శనలో 30,000కు పైగా ఐటమ్‌లు అందుబాటులో ఉన్నాయి. మీరు ఎంచుకోవటానికి మొత్తం స్టాక్ పూర్తిగా తాజా కలెక్షన్. వాస్తవానికి వేలల్లో ధరలు ఉన్నా, పురుషుల మరియు మహిళల బ్రాండెడ్ వస్త్రాలు కేవలం రూ. 300 నుండి 800కు లభిస్తున్నాయి. అదేవిధంగా పిల్లల బ్రాండెడ్ వస్త్రాలు రూ. 150 నుండి రూ. 400కు లభిస్తున్నాయి. సందర్శించండి: రాఘవరెడ్డి గార్డెన్ (ఏ/సి), నిజాంపేట్ రోడ్, నారాయణ్ రెడ్డి హాల్ ఎదురుగ, కూకట్‌పల్లి, హైదరాబాద్. వేళలు ఉ. 10 గం. నుండి రా. 9 గం. వరకు. అన్ని కార్డుల చెల్లింపులు అంగీకరించబడతాయి. అమ్మకం 2 రోజులు మాత్రమే.

(Advertisement)

ఎల్.బి.నగర్

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

బాలాపూర్, న్యూస్‌టుడే: మంగళవారం నాటి కూరగాయల ధరలు, కిలో రూ.టమోటా (13), వంకాయ (19), బెండకాయ (35), పచ్చిమిర్చి (31), కాకరకాయ (31), బీరకాయ (31), క్యాబేజీ (13), బీన్స్ (28), క్యారెట్ (50), గోబీ (31), దొండకాయ (30), చిక్కుడుకాయ (38), గోకరకాయ (38), బీట్‌రూట్ (20), క్యాప్సికం (38), ఆలుగడ్డ (13), కీర (18), దోసకాయ (20) సొరకాయ (15), పొట్లకాయ (11), చామగడ్డ (38), కంద (28), ఉల్లిగడ్డ (35).

మనం మారుదాం.. మన నగరాన్ని మారుద్దాం

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రత్యేక దృష్టి సారించి 'మనం మారుదాం...మన నగరాన్ని స్వచ్ఛ నగరంగా మారుద్దాం..' అని తూర్పు జోన్ ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బల్దియా తూర్పు జోనల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో మంగళవారం ఎల్బీనగర్, సరూర్‌నగర్, హయత్‌నగర్ ఉప కమిషనర్లు విజయకృష్ణ, కృష్ణయ్య, ముకుంద్‌రెడ్డిలతోపాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మననగరం కార్యక్రమం ద్వారా సమస్యలు గుర్తించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై స్పందించాలన్నారు. సర్కిళ్ల పరిధిలో ఎక్కడెక్కడ పచ్చదనం పెంచినా అక్కడ విధిగా జీహెచ్ఎంసీ అని పలకలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫంక్షన్‌హాళ్లలో కూడా చెత్తను తడి పొడి చెత్త వేరు వేరు చేస్తున్నారా లేదా ప్రశ్నించడంతో వేరు చేస్తున్నారని 7 ఫంక్షన్‌హాల్లోలో చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చే ప్రక్రియ కూడా చేపట్టినట్లు ఏఎంహెచ్‌వోలు తెలిపారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జడ్సీ శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

కాలనీల్లో సమస్యలు పరిష్కరించేందుకు కృషి

వనస్థలిపురం, న్యూస్‌టుడే: డివిజన్‌లోని కాలనీల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని బీఎన్ రెడ్డినగర్ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం సాహెబ్‌నగర్ వీకర్‌సెక్షన్ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలో ఉన్న రోడ్డు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె చెప్పారు.

WANTED TEACHERS
Santhi Nikethan High School, Raghavendranagar, Hayathnagar
Requires Teachers for Middle & Higher Classes having proficiency in English.
Subject : English Language
Also Floor Incharge
040-24203839 | 8143303307

మందుల రహిత ఆరోగ్యమే ఎంతోమేలు

చంపాపేట: మందుల రహిత ఆరోగ్యమే ఎంతోమేలని, నిత్యం వయసుకు తగిన వ్యాయామం చేస్తూ సమతుల ఆహారం తీసుకుంటూ ఆరోగ్య సమస్యలను అధిగమించాలని కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు అన్నారు. లింగోజిగూడ డివిజన్ గ్రీన్‌పార్కుకాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుప్రెషర్ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై, కాలనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్యుప్రెషర్ వైద్య విధానంలో నరాల్లోకి రక్తప్రసరణ జరిగి అవయవాల పనితీరు మెరుగుపడుందని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కె.జగన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, వార్డు కమిటీ సభ్యులు వెంకట్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, ఏరియా కమిటీ సభ్యుడు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్‌పార్కుకాలనీలో ఆక్యుప్రెషర్ వైద్యం చేయించుకుంటున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

పేదలకు సహాయపడాలి



ఆర్య వైశ్య కాలమానిని ఆవిష్కరణలో శ్రీనివాస్‌గుప్తా, ప్రతినిధులు

బండ్లగూడ: నాగోల్ ఆర్య వైశ్య సంఘం నూతన సంవత్సర కాలమానినిని సంఘం వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మంగళవారం బండ్లగూడ చౌరస్తా సమీపంలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు ఐకమత్యంగా ఉంటూ సమాజంలోని పేదలకు సహాయపడాలని పిలుపునిచ్చారు. ప్రతినిధులు డి.భిక్షపతిగుప్తా, ఆర్.సుధాకర్‌గుప్తా, ఎ.కృష్ణమూర్తిగుప్తా, పి.శ్రీనివాస్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వకర్మల భవన నిర్మాణానికి కృషి



కాలమానిని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్

హయత్‌నగర్, న్యూస్‌టుడే: హయత్‌నగర్‌లో విశ్వకర్మ సామాజిక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మద్విరాజ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చెన్నయచారి, శివానందచారి, యాదాచారి, వెంకటాచారి, కుమారచారి, రమేష్‌చారి, నర్సింహాచారి పాల్గొన్నారు.

AUTOMOTIVE PERISHABLES BUSINESS PHOTO GRAPHY BEAUTY CARE VIDEOGRAPHY COMPUTERS BACKERY BORE WELLS EXHIBITIONS

Needs Response

MONDAY TO FRIDAY

CLASSIFIEDS

HOSPITALS HEALTH CARE FINANCIERS MUSIC AUTOMOBILES ELECTRONICS HOME NEEDS ELECTRICALS HOTELS KENNELS

DRIVING SCHOOLS

2 రోజుల్లో టూవీలర్ (సైకిల్ రాకున్నా) 5 రోజుల్లో కారు డ్రైవింగ్ నేర్పబడును Rs.1900/- లకే 100 రూ॥లతో నడిపి చూసి నమ్మండి ✆ 8142189096/ 8374310921

PACKERS & MOVERS

Jai Hanuman Packers & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

Vijaya Packers & Movers. Local & all over India. DSNR: 9550879563, KP: 9491631356, ECIL: 9866689436, Uppl: 9951499356, Vjy, Vizag.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 TARNAKA 9959789555 ECIL: 9000456555 SEC. 64539555 'B' VJA, VSP, GNT, NEL, BNG, CHE, DEL

WEBSITES

Website @ 499/- Mobile App, SEO@Low Price Call V&V (Training & Development) DSNR. Call ✆ 040 - 66639001/ 9052389001.

Explore Your Business/ Services through Online in New Year with your Website/ Web App Developed at Lowest Cost @ www.sgrservices.in ✆ 9573811540

SPOKEN ENGLISH

Maharshi Spoken English with Guarantee Results Business, All working people, Housewives, Students T/M, E/M. On sundays. 2-3hrs classes. ✆ 7993131239.

JCNM Spoken English, New year Special Offer All Working People, Housewives, Students @ Konark Theatre Road, DSNR ✆ 9676441539

వివేకానంద స్పోకెన్ ఇంగ్లీష్ ఎవరికైనా కేవలం 45 రోజుల్లో నేర్పించబడును. లేనిచో మొత్తం ఫీజు వాపసు. 35 Yrs Exp. ఫ్యాకల్టీ DSNR ✆ 9030905737

HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

HAND WRITING COURSE

పరీక్షల్లో మంచిమార్కులు రావడానికి, హ్యాండ్‌రైటింగ్ ముత్యాల్లా& వేగంగా వ్రాయాలి దానికి ఇంగ్లీష్, తెలుగు, లుసిడా, క్యాలిగ్రఫీలో 100%ట్రైనింగ్ గ్యారంటీ. ప్రతి ఆదివారం హోంట్యూషన్.✆ 7993131239.

TAX CONSULTANCY

Pancard Passport Firm Reg Labour Licence GST REG, SSI REG, ESI REG, PF REG IT Returns ✆ 8328442364

Income Tax & GST Returns (Reguler, Compositation) Digital Signater, Reg. GST, Firm, Company Kothapet 9014939322/ 040-40036258

YOGA & MEDITATION

వ్యాధి వచ్చాకకాదు, రాకముందే వ్యాధి మూలాన్ని నిర్మూలించండి. అందుకు తగిన రోగనిరోధకశక్తిని యోగా ద్వారా పొందండి మీఇంటి వద్దనే పతంజలియోగా నేర్పించబడును. ✆ 9394028619.

MOSQUITO SCREENS

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control : కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు ✆ 9989956152

Biochem Pest కంట్రోల్ చెదలు, బొద్దింకలు, శాశ్వత నివారణ. వాసనరాని కెమికల్స్, ఫ్రీ ఇన్స్‌పెక్షన్ & ఎస్టిమేషన్ కొరకు సంప్ర॥ ✆ 9866773345

GEYSER

HOTWATER Instant Gas Geyser Sales & Home Service Gas Pipeline Instalation Service Vinayaka Ent. DSNR ✆ 9346736141

ASTROLOGY

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

MUSIC & DANCE CLASSES

డ్రాయింగ్, పెయింటింగ్, డాన్స్, మ్యూజిక్, అబాకస్ క్లాసులు నిర్వహించబడును. J.R. ఆర్ట్ అకాడమి, సాయినగర్, బాలాపూర్. ✆ 9440911124, 9290519596

LADIES HOSTEL

P Cube డీలక్స్ లేడీస్‌హాస్టల్: హోమ్‌లీ ఫుడ్ &అకామిడేషన్, స్టూడెంట్స్ &వర్కింగ్ ఉమెన్స్, HDFC బ్యాంక్‌పైన ఈస్ట్ మారేడ్‌పల్లి. ✆ 9949500463/ 040-40074169.

GUEST HOUSE

సుహాలేఖ గెస్ట్‌హౌజ్ :అతిథుల కొరకు, ఫంక్షన్స్ కొరకు ఇవ్వబడును. టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి - సికింద్రాబాద్. సంప్ర: 8008206482/ 040-48520182.

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

మధర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోంనందు వృద్ధులకు, బెడ్‌పేషంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్నవారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24 గం॥ డా॥, నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపి సేవలు అందించబడును. బెడ్ పేషంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. ✆ 9248580427/ 9676335813

Biochem Pest కంట్రోల్ చెదలు, బొద్దింకలు, శాశ్వత నివారణ. వాసనరాని కెమికల్స్, ఫ్రీ ఇన్స్‌పెక్షన్ & ఎస్టిమేషన్ కొరకు సంప్ర॥ ✆ 9866773345

GEYSER

HOTWATER Instant Gas Geyser Sales & Home Service Gas Pipeline Instalation Service Vinayaka Ent. DSNR ✆ 9346736141

ASTROLOGY

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు. దయచేసి పత్రాలు సరిగాలేని బండ్లు నడుపవద్దు. కండీషన్‌లేని బండ్లు నడుపవద్దు. ముఖ్యంగా హెల్మెట్ లేని బండ్లు నడుపవద్దు. పండిట్: రామకృష్ణ గురుజీ, (ECIL) చక్రసిద్ధి శ్రీహనుమాన్ జ్యోతిష్కులు (Most Popular Astrologer) ఎటువంటి ప్రశ్నలకైనా సమాధానం ఇస్తారు. మీ "రెండు" హస్తరేఖలు, ముఖ కవళికలు మనిషిలేని యెడల, ఫొటో, జన్మ తేదీ, జాతకచక్రం చూసి మీ సంపూర్ణ భవిష్యవాణి వెంటనే చెప్పగలరు. (గమనిక:) ఉద్యోగం, ప్రేమ వివాహం, శత్రుభయం, కోర్టు కేసులు, ఆస్తి తగాదాలు, మానసిక ఆందోళన, రియల్ ఎస్టేట్, ముఖ్యంగా (Deprotion)లో ఉన్న వాళ్ళు తప్పకుండా కలవండి. మరియు, వ్యక్తిగత స్త్రీ/పురుషుల ఎటువంటి మొండి సమస్యలకై ఖచ్చితంగా, పరిష్కార మార్గము చూపగలరు. సం॥ భవాణి ప్లాజా F.No. 10, ECIL బస్టాండ్ ఎదురుగా, ECIL, Hyd. ✆ 9849601384/ 9849604719

PERSONAL INT. COURSES

Your Recorded DVD Fashion Rock Dances Music Play Let Serial We Telecast Selected. Gift Remunaration ✆ 8686539122/ 9052375056.

LADIES HOSTEL

P Cube డీలక్స్ లేడీస్‌హాస్టల్: హోమ్‌లీ ఫుడ్ &అకామిడేషన్, స్టూడెంట్స్ &వర్కింగ్ ఉమెన్స్, HDFC బ్యాంక్‌పైన ఈస్ట్ మారేడ్‌పల్లి. ✆ 9949500463/ 040-40074169.

GUEST HOUSE

సుహులేఖ గెస్ట్‌హౌజ్ :అతిథుల కొరకు, ఫంక్షన్స్ కొరకు ఇవ్వబడును. టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి - సికింద్రాబాద్. సంప్ర: 8008206482/ 040-48520182.

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

REPAIRS

LG, Samsung, BPL, Sony, Toshiba. All Company LCD, LED Tv Repairs @ UR Door Step. 20 Yrs Exp. ✆ 9700300422/ 9700300530

TV REPAIR

SAMSUNG, LG, SONY, PANASONIC అన్ని కంపెనీల కలర్ టీవిలు, LCD, LED మీ ఇంటి వద్దనే రిపేర్ చేయబడును. 25సం॥ Exp. 9849694705.

GAS STOVE REPAIR

గ్యాస్‌స్టవ్‌లు రిపేరు చేయబడును. మీ ఇంటివద్దనే Anand Opp: PAI Electronics, Main Road, Dilsukhnagar. ✆: 9246201373.

SOFA REPAIR

Anmol Sofa Works. We undertake all types of Repairs & Manufacturing at your door steps. ✆ 9989937482, 7386599759.

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, పెుడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ముషీరాబాద్

అలరించిన సినీ సంగీత విభావరి

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: ప్రవంతి ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాయని చంద్రజ్యోతి నిర్వహణలో త్యాగరాయగానసభ సదనంలో మంగళవారం మధుర గాన ప్రవంతి శీర్షికతో సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయనీగాయకులు చంద్రజ్యోతి, రేణుక, శ్రీనివాసనాయుడు, అంజి తాడూరి, సాయిపావని, రమాదేవి, సుమశ్రీ, శైలజ, రమ, వసుంధర, శారద, నాగేశ్వర్‌రావు, సౌమిత్రి, రామకృష్ణ, ప్రసాద్, శివ, సంజయ్, రాములు పాల్గొన్నారు.

తిరునిలయంలో సిల్క్స్ అండ్ కాటన్ ఎక్స్‌పో



వస్త్రప్రదర్శనను ప్రారంభించిన వీంద్రరెడ్డి, విషురెడ్డి

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: చేనేత కళాకారులను ప్రోత్సహించాలనే తలంపుతో ఏర్పాటు చేసిన 'సిల్క్స్ అండ్ కాటన్ ఎక్స్‌పో'ను వర్ధమాన సినీనటులు రవీంద్రరెడ్డి, విషురెడ్డిలు ప్రారంభించారు. హిమాయత్‌నగర్‌లోని తిరునిలయంలో నెలకొల్పిన వస్త్ర ప్రదర్శనను ఈనెల 13 వరకు కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందన్న ఉద్దేశంతో విస్తృతస్థాయిలో వస్త్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఉప్పాడ, చందేరి, వెంకటగిరి, రాజస్థాన్ కాటన్ చీరలు, హ్యాండ్ బ్లాక్‌ప్రింట్, ఖాదీ డ్రెస్‌మెటీరియల్, ఢాకా ముస్లిన్, లక్నో చికాన్, బనారస్ చీరలు, ఆభరణాలు మొదలైనవి అందుబాటులోకి తెచ్చామన్నారు.

ఆకాశంలో గాలిపటాలు.. తేలిపోతాయి మనసులు

సంక్రాంతి సంబరాలు మొదలు - వీధుల్లో గాలిపటాల దుకాణాలు

న్యూస్‌టుడే, కవాడిగూడ

సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు వీధుల్లో గాలిపటాలు, దారం, మాంజ విక్రయించే దుకాణాలు వెలిశాయి. ప్రమాదకరమైన చైనా టంగూస్ మాంజ నిషేధంతో మార్కెట్ నుంచి మాయమైంది. కొత్త చిత్రాలు, బేటి బచావో - బేటి పడావో నినాదాలు కలిగిన గాలిపటాలు ఆకట్టుకుంటున్నాయి. చీకటి పడిన తర్వాత ఎగురవేసేందుకు చిన్నసైజు బ్యాటరీ లైట్లు అందుబాటులోకి వచ్చాయి.

నగరవాసులు గాలిపటాల ప్రియులు

గాలిపటం ఆకాశంలో పైకి ఎగురుతూ పల్టీలు కొడుతుంటే మనసులు సైతం తేలిపోతాయి. నగరవాసులు గాలిపటాల ప్రియులు. సంక్రాంతి పండుగ సమీపిస్తుందంటే చాలు పిల్లలు, యువకులు గాలిపటాలతో సందడి చేస్తుంటారు. ఇటీవల యువతులు, మహిళలు సైతం పతంగులను ఎగురవేస్తూ సంబురపడుతున్నారు. ఉద్యోగులు, పెద్దలు కూడా ఆదివారం, సెలవు రోజుల్లో స్నేహితులతో కలిసి గాలిపటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 14న(ఆదివారం) సంక్రాంతి పండుగ వస్తోంది. పండుగ రోజున ఇళ్లపై, దాబాలపై సౌండ్ సిస్టం పెట్టుకుని, పిండి వంటలు ఆరగిస్తూ గాలిలో తేలిపోయేందుకు యువత సన్నాహాలు చేస్తోంది.

పండుగల వ్యాపారాలు

ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని పలు వీధుల్లో పండుగల వ్యాపారాలు సాగుతుంటాయి. ఒక్కో పండుగకు ఒక్కో రకమైన వస్తువులు అవసరం అవుతుంటాయి. సంక్రాంతికి గాలిపటాలు, ఉగాదికి వేపపువ్వు, మామిడికాయలు, నూతన సంవత్సరానికి రంగులు, దీపావళికి టపాసులు, వినాయక చవితికి వినాయక ప్రతిమలు, బతుకమ్మకు తంగేడుపూలు ఇలా పండుగవారీగా వీధుల్లో చిరువ్యాపారాలు జరుగుతుంటాయి. సంక్రాంతిని పురస్కరించుకుని కవాడిగూడ, దోమలగూడ, అశోక్‌నగర్, హిమాయత్‌నగర్, రాంనగర్, ముషీరాబాద్, చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో గాలిపటాల చిరు దుకాణాలు వెలిశాయి.



మోదీ, యోగి, చోటాభీం చిత్రాలతో గాలిపటాలు



ముగ్గుల డిజైన్ల అద్దకాలు

గాలిపటాలల పేర్లు

గాలిపటాలకు మంచి పేర్లు పెడుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో నామందార్, లంగోటి, డొప్పన్ లాంటి హైదరాబాద్ పేర్లతో గాలిపటాలు ఉన్నాయి. ఒకప్పుడు కాగితంతో చేసిన గాలిపటాలు మాత్రమే లభించేవి. ప్రస్తుతం ప్లాస్టిక్ పేపర్ పతంగులు లభ్యమవుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి ప్రముఖుల చిత్రాలున్న పతంగులు మార్కెట్లో లభిస్తున్నాయి. బేటి బచావో - బేటి పడావో ప్రధాని మోదీ నినాదంతో గాలిపటాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. పిల్లలు బాగా ఇష్టపడి చూసే కార్టున్ సీరియళ్లలో ఉండే చోటాభీం, మోగ్లీ, మోటూ దుబ్లా బొమ్మలతో కూడిన గాలిపటాలు కూడా ఉన్నాయి. అశోక్‌నగర్ నుంచి హిమాయత్‌నగర్ వైపు మలుపులో విశాలమైన గాలిపటాల దుకాణంలో రూపాయి నుంచి పది రూపాయల వరకు ధరల్లో గాలిపటాలు లభిస్తున్నాయి. తెల్లని దారం 50 మీటర్లకు రూ.5, 100 మీటర్లకు రూ.10, 200 మీటర్ల దారం రూ.20, 900 మీటర్ల దారం కేవలం రూ.60 లభిస్తున్నాయి. పలేరి మాంజ, గుజరాత్ మాంజ, గన్ మార్కు మాంజ, కిరిష్ణ మాంజ, హైదరాబాద్ లోకల్ మాంజ అందుబాటులో ఉన్నాయి.

చైనా మాంజ కనిపిస్తే ఫిర్యాదు చేయాలి

చైనా టంగూస్ మాంజను నగర పోలీసులు నిషేధించారు. చైనా నుంచి దిగుమతి అవుతున్న టంగూస్ మాంజ ఎంత ప్రయత్నించినా తెగదు. ఆ మాంజ వల్ల వేళ్లు, చేతులు చేతులు కోసుకుపోతాయి. టంగూస్ మాంజతో ఎగిరే గాలిపటం కింద పడి పాదచారులను రాసుకుంటే పోతే కోసుకుపోతుంది. గతంలో గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హరికృష్ణ ముఖానికి గాటు పడింది. ఇందిరా పార్కు వద్ద ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ వ్యక్తి మెడలో పడగా దాన్ని చేతితో తొలగించగా చేతి వేలు కోసుకుపోయింది. పాతనగరంలో పాప మెడకు చిక్కుకుని ప్రాణాలు కోల్పోయింది. అందుకే నిషేధం విధించారు. ఎక్కడైనా చైనా టంగూస్ మాంజ కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

దీపం పతంగులు

చీకటి పడిన తర్వాత కొందరు దీపం(లైట్) పతంగులు ఎగరేస్తుంటారు. గతంలో అట్టపెట్ట తయారుచేసి అందులో కొవ్వొత్తి వెలిగించి పతంగి తోకకు కట్టి ఎగురవేసేవారు. ప్రస్తుతం చిన్నసైజులో బ్యాటరీ లైట్లు అందుబాటులోకి వచ్చాయి. కేవలం రూ.40 కే బ్యాటరీ లైట్ లభిస్తోంది. ఈ దీపాన్ని గాలిపటం తోకకు కట్టి చీకట్లో ఎగురవేస్తే ఆకాశంలోకి వెళుతుంది.

పోలీసుల దిగ్బంధంలో పార్సిగుట్ట



పార్సిగుట్ట చౌరస్తాలో పోలీసుల మోహరింపు

ముషీరాబాద్, రాంనగర్, బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 48 గంటల ఉపావాస దీక్షకు పిలుపు నివ్వడంతో పార్సిగుట్ట పరిసరాలను పోలీసుల దిగ్బంధించారు. ఎక్కడ చూసిన భారీగా పోలీసులు కనిపించారు. పార్సిగుట్ట చౌరస్తాలో బారీకేడ్లను ఏర్పాటుచేశారు. సికింద్రాబాద్ వైపు వాహనాల రాకపోకలను నిలిపేవేశారు. ఎంసీహెచ్ కాలనీ నుంచి పార్సిగుట్ట వైపు రోడ్లకు బారీకేడ్లను అడ్డుపెట్టారు. దీంతో స్థానికులు, వాహనదారులు, పాదచారులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చింది. సికింద్రాబాద్ నుంచి పార్సిగుట్ట మీదుగా గంగపుత్ర వరకు నడిచే 44 నంబర్ ఆర్టీసీ బస్సులను దారి మళ్లించారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. బందోబస్తులో చిక్కడపల్లి ఏసీపీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, చిక్కడపల్లి సీఐ భీంరెడ్డి, ముషీరాబాద్ సీఐ రాంచంద్రారెడ్డి, డీఐ సంతోష్‌కుమార్, లేక్‌ఠాణా సీఐ ధనలక్ష్మి, మహిళా పోలీసులు, ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్ తోళ్లు, ప్లాస్టిక్, ఐరన్ మండీలను తొలగించాలి



జనార్దన్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నేతలు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్‌లోని తోళ్లు, ప్లాస్టిక్, ఐరన్ మండీలను తొలగించాలని కోరుతూ భోలక్‌పూర్ అభివృద్ధి కాలుష్య నివారణ, స్థానిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో కమిషనర్ డా.జనార్దన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇళ్ల మధ్య అనధికారికంగా కొనసాగుతున్న తోళ్లు, ప్లాస్టిక్, ఐరన్ తదితర స్క్రాప్ దుకాణాల వల్ల స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని కమిషనర్‌కు వివరించారు. అనంతరం ఐక్యవేదిక ఛైర్మన్ కోక నర్సింహ మాట్లాడుతూ తమ విజ్ఞప్తికి స్పందించిన కమిషనర్ స్క్రాప్ దుకాణాలను త్వరలో నగర శివారుకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారని ఆయన తెలిపారు. భోలక్‌పూర్‌లోని తోళ్ల మండీలను నగర శివారుకు తరలించాలని 2009 నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. తరలింపులో జాప్యం కారణంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఐక్యవేదిక నాయకులు బైరు నిత్యానంద్, మేడి సురేష్, నందగిరి నర్సింహ, లోకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన ఇళ్ల నిర్మాణ పనులు: ఎమ్మెల్యే

ముషీరాబాద్, బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం ఈ ఏడాది విజయ దశమి రోజున ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంనగర్ డివిజన్‌లోని లంబాడి బస్తీ, భోలక్‌పూర్ డివిజన్‌లోని టి.అంజయ్యనగర్ బస్తీలో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. లంబాడి బస్తీలో రెండు పడక గదుల ఇళ్లు నిర్మిస్తున్న గుత్తేదారు అద్దె బోరు ద్వారా నీటిని వినియోగిస్తున్నారని, పిల్లర్లు, బెడ్‌కు వాటర్ క్యూరింగ్ సరిగా కావడం లేదని, జాప్యం జరుగుతోందని బస్తీవాసులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వారంలోగా బోరు వేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మణ్ మాట్లాడుతూ పది నెలలు గడిచినప్పటికీ పునాది దశలోనే ఇళ్ల పనులు కొనసాగడం విచారకమన్నారు. రెండు పడక గదుల ఇళ్ల కోసం నియోజకవర్గంలోని 18 బస్తీలను ప్రభుత్వానికి ప్రతిపాదించామని, కానీ కేవలం 5 బస్తీల్లోనే ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. పెరిగిన స్టీలు, సిమెంట్ ధరలతో సంబంధం లేకుండా ఒప్పందం మేరకు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలన్నారు. సాయిచరణ్ కాలనీలోనూ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద రుణాల కోసం 1500 దరఖాస్తులు వచ్చాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వ స్థలమని అధికారులు మళ్లీ నోటీసులు ఇస్తూ వేధింపులకు పాల్పడం తగదన్నారు. గణేష్‌నగర్‌లోని ప్రజలకు ఇటీవల అధికారులు నోటీసులు ఇచ్చినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. హుస్సేన్‌సాగర్ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. నాలా ఆక్రమణకు గురవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఓటు వేయలేదనే నెపంతో ప్రభుత్వం వారిని సంక్షేమ పథకాలకు దూరం చేయొద్దని కోరారు. వైస్రాయి హోటల్ నుంచి అంబర్‌పేట నాలా వరకు వెలువడుతున్న రసాయనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే గోశాల వద్ద పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తామన్నారు. భోలక్‌పూర్ డివిజన్ టి.అంజయ్యనగర్ బస్తీలోని ప్రజల మధ్య సయోధ్య లేనందున రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో అధికారులు రవీందర్, రఘునందరెడ్డి, వెంకటదాస్‌రెడ్డి, కలకోట అరుణ్‌కుమార్, వెంకటయ్య, ఉదయ్ భగవత్, పీవీ.శ్రీనివాస్, సతీష్, గోపి, సీకే శంకర్, చంద్రమోహన్, నందగిరి నర్సింహ, రేగుల రవికుమార్, కె.మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టి.అంజయ్యనగర్ బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

ముగిసిన అన్నప్రసాదాల వితరణ

కవాడిగూడ, న్యూస్‌టుడే : సుఖీభవ అయ్యప్ప సేవా సమాజం మండలం రోజులపాటు నిర్వహించిన మాలధారులకు అన్నప్రసాదాల వితరణ ముగిసింది. మంగళవారం ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో చివరిరోజు ప్రసాద వితరణ జరిగింది. అయ్యప్పదీక్ష తీసుకున్న స్వాములు రోజులో ఒక్క పూట మాత్రమే భిక్ష చేస్తారు. సుఖీభవ అయ్యప్ప సేవాసమాజం నిర్వహకులకు ముకుందరెడ్డి, సాత్విక్‌శర్మ, మణిగండన్, వినోద్ తదితరులు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి స్వామి మాట్లాడుతూ దేవాలయ సిబ్బందికి, అన్నప్రసాదాలకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

సీఎంను కలిసిన తెరాస నేత

ముషీరాబాద్, న్యూస్‌టుడే: నూతన సంత్సరాన్ని పురస్కరించుకుని భోలక్‌పూర్‌కు చెందిన తెరాస రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎండీ షరీపుద్దీన్ మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రశేఖర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భోలక్‌పూర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99596 15855 80085 97633
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 8008553018
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9676333436
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు
ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

ముషీరాబాద్



గోల్నాక మార్కెట్‌లో వైద్య శిబిరం నేడు

నల్లకుంట, న్యూస్‌టుడే: నల్లకుంట డివిజన్ గోల్నాక మార్కెట్‌లో ఈ నెల 3న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తెలిపారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్తీకి చెందిన మహిళ ఇటీవల డెంగీ వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. వాధులపై అవగాహన కల్పించేందుకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

'అప్సా'.. భవితకు భరోసా

- నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ
- టెక్‌మహీంద్రా సాయంతో నిర్వహణ

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ఎన్ని డిగ్రీలు చేతిలో ఉన్నా.. సామర్థ్యాలు లేనిదే ఎక్కడ కూడా ఉద్యోగం దొరకని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. ఉద్యోగం చేయాలనుకునే వారు తమ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడంపై దృష్టి సారిస్తున్నారు. డబ్బున్న వారు శిక్షణ కేంద్రాలకు వెళ్లి నైపుణ్యాలకు పదును పెట్టుకుంటుండగా.. నిరుపేద అభ్యర్థులు మాత్రం ఏం చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చక్కటి ప్రణాళికతో తమ భవిష్యత్తును రూపుదిద్దుకోవాలనుకునే నిరుపేద విద్యార్థుల కోసం మేం ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తామంటోంది.. ముషీరాబాద్ చౌరస్తాలో అప్సా(అసోసియేషన్ ఫర్ ప్రమోటింగ్ సోషల్ ఆక్షన్) స్వచ్ఛంద సంస్థ. దశాబ్ద కాలంగా ఉపాధి శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్న వీరి ప్రయత్నానికి ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టెక్ మహీంద్రా తమ ఫౌండేషన్‌తో సాయమందించేందుకు ముందుకు వచ్చింది. అప్సాతో కలిసి రెండు చోట్ల స్మార్ట్ వృత్తి శిక్షణ కోర్సులను నిర్వహిస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తోంది. ఈ వృత్తి శిక్షణ కేంద్రాల్లో నిరుద్యోగులకు మూడు నెలలపాటు ఉచితంగా కంప్యూటర్ ప్రాథమిక అంశాలు, ఆంగ్ల భాషా ప్రావీణ్యం, అంతర్జాల పరిజ్ఞానం, టైపింగ్, సేల్స్ రంగంలో శిక్షణ ఇస్తారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలను చూపిస్తారు. ఈ కేంద్రం నుంచి ఏడాదికి సుమారు 600 మందికి పైగా శిక్షణ పొంది వివిధ సంస్థల్లో మంచి ఉద్యోగాలు చేస్తున్నారు.


అప్సా టెక్‌మహీంద్రా స్మార్ట్ వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగులు

కోర్సులకు అర్హతలు...

శిక్షణ కేంద్రాల్లో చేరాలంటే అభ్యర్థులు 18 నుంచి 27 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలి. పదోతరగతి ఉత్తీర్ణులై ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు అర్హులు. ఆసక్తి గలవారు ముషీరాబాద్ చౌరస్తాలోని అప్సా టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ వృత్తి శిక్షణ కేంద్రానికి నేరుగా వెళ్లవచ్చు లేదా 99490 25230, 84980 89786 నంబర్లలో సంప్రదించవచ్చు.

అమేజాన్‌లో ఉద్యోగం చేస్తున్నాం..

– దమయంతి, జ్యోతి.



మేమిద్దం అక్కాచెల్లెళ్లం.. సికింద్రాబాద్ గ్యాస్ మండిలో మా నివాసం. అమ్మానాన్నా సికింద్రాబాద్ మోండా మార్కెట్లో కూరగాయాలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఒక రోజు అప్సా సిబ్బంది మా బస్తీలో ప్రచారం చేస్తుండగా చూశాం. వెంటనే వృత్తి శిక్షణ కేంద్రంలో చేరాం. మూడు నెలల ఉచిత శిక్షణ పూర్తి చేసుకొని అమేజాన్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాం. ఇద్దరికి కలిపి నెలకు రూ.24 వేల వేతనం వస్తోంది. కుబుంబానికి అండగా ఉన్నాం

నలుగురిలో ధైర్యంగా..

– ఎస్.వివేక్



నేను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నా. మాది భోలక్‌పూర్. స్నేహితుని ద్వారా అప్సా టెక్ మహీంద్రా స్మార్ట్ వృత్తి శిక్షణ కేంద్రం గురించి తెలుసుకుని చేరాను. అక్కడి పొందిన శిక్షణతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. శిక్షణ వల్ల బిడియం పోయి ధైర్యంగా మాట్లాడగలుగుతున్నా. బిగ్‌బజార్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగ అవకాశం చూపించారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు సంపాదిస్తున్నాను. సంతోషంగా ఉంది.

ముప్పై ఏళ్లుగా బస్తీ ప్రజల్లో చైతన్యానికి కృషి..

– శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, అప్సా డైరెక్టర్



అప్సా ద్వారా గత 30 ఏళ్లుగా మురికివాడల అభివృద్ధి, బస్తీ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. నిరుపేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయి. ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. మా కృషికి తోడుగా టెక్ మహీంద్రా సాఫ్ట్‌వేర్ సంస్థ సామాజిక బాధ్యతగా తమ ఫౌండేషన్ సహకారంతో రెండు ఉచిత శిక్షణా కేంద్రాలను నిర్వహిస్తున్నాం.

తెరాస నియోజకవర్గ పరిశీలకునికి శుభాకాంక్షలు


మహేశ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ పద్మ నరేష్

గాంధీనగర్, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెరాస ముషీరాబాద్ నియోజకవర్గ పరిశీలకులు వీకే మహేశ్ సూచించారు. స్థానిక కార్పొరేటర్ ముఠా పద్మనరేష్ ఆధ్వర్యంలో వీకే మహేశ్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ముఠా నరేష్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, పీఎస్ శ్రీనివాస్, నవీన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


దామోదర్‌గుప్తాకు పుష్పగుచ్ఛం ఇస్తున్న శ్రీనివాస్‌గుప్తా

తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్‌బోర్డు ఛైర్మన్ కె.దామోదర్ గుప్తాను ఆయన నివాసంలో తెరాస నేత ఎర్రం శ్రీనివాస్‌గుప్తా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు పీఎస్ శ్రీనివాస్, జి.జగదీశ్, రాకేష్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

విద్యానగర్, న్యూస్‌టుడే: షిర్డీ సాయిబాబా సంస్థాన్ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని శాసన సభ్యుడు జి.కిషన్‌రెడ్డి కోరారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ శివం రోడ్డులోని షిర్డీ సాయిబాబా సంస్థాన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాన్ అభివృద్ధికి తాను అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. సంస్థాన్ ఛైర్మన్‌గా ఎస్.రాజు వస్తాద్, అధ్యక్షుడిగా పి.కృష్ణ, ఉపాధ్యక్షులు కొండూరి సాయిబాబా, టి.శంకర్, ఎం.రాజేశ్వర్‌రావు, కె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పీవీ సాయి, సంయుక్త కార్యదర్శులుగా కిషన్‌రావు, ఎంఎస్ఎస్. శర్మ, ప్రసాద్ రావు, కోశాధికారిగా మూల రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులతో కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత కిషన్‌రెడ్డి దంపతులు బాబాకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులు కిషన్‌రెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, దళిత సేవ రాష్ట్ర అధ్యక్షుడు జెబీ రాజు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.గోవర్ధన్‌రెడ్డి, ప్రొఫెసర్ ఎస్.రాజిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

గోల్నాక, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇచ్చి పర్యావరణ పరిరక్షణకు పాడుపడాలని గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మ ప్రజలకు సూచించారు. ఇంటింటికి వచ్చే జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని కోరారు. మంగళవారం గోల్నాక తులసీనగర్ లంకలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో తడి, పొడి చెత్తపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడారు. రహదారులపై చెత్త వేయకుండా పారిశుద్ధ్యానికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, అలకనంద, వీణ, కృష్ణారావు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తారకరాజు, శ్రీధర్, ప్రవీణ్, నేతలు వెంకులు, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి మహా రథయాత్ర


రథయాత్రలో పాల్గొన్న ముఠాగోపాల్


జెమినికాలనీలో రథయాత్ర

రాంనగర్, న్యూస్‌టుడే: అయ్యప్పస్వామి మహా రథయాత్ర మంగళవారం సాయంత్రం వైభవంగా సాగింది. వినోద్‌కుమార్ ముదిరాజ్ గురుస్వామి, మామిడాల శ్రీనివాస్ గురుస్వామి, నరేశ్ గురుస్వామి ఆధ్వర్యంలో రాంనగర్ మీ సేవాకేంద్రం నుంచి రాంనగర్ చౌరస్తా మీదుగా అంబర్‌పేట్ అయ్యప్ప దేవాలయం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాటలు పాడుతూ పాల్గొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, తెరాస ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ముఠా గోపాల్, జయరాంరెడ్డి, ముఠా జయసింహ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో...

శబరి గిరీష అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు 41 రోజులపాటు చేపట్టిన అన్నదాన కార్యక్రమం ముగింపు సందర్భంగా మంగళవారం జెమినికాలనీ నుంచి అయ్యప్పస్వామి రథయాత్ర నిర్వహించారు. భక్తులు, మహిళలు కోలాటం ఆడుతూ రథయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, పూస కృష్ణ, పూస రాజు, భస్వరాజ్, విజయ్, శ్రీను, నరేశ్, భాస్కర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మహా పడిపూజ

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ మహాత్మానగర్‌లో భాజపా సీనియర్ నేత బిజ్జి కనకేష్‌కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవవారం అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం, అర్చనలు, హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పల్లకీ సేవ నిర్వహించారు. అయ్యప్ప భజన, భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, తెదేపా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, తెరాస బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠాగోపాల్, భాజపా ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ, భాజపా నేతలు ఆర్.విశ్వం, బద్రినారాయణ, సదానంద్‌ముదిరాజ్, కాంగ్రెస్ నేతలు మేడి సురేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

కాచిగూడ, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధి బాధితురాలికి కాచిగూడలోని తెలంగాణ ఫర్మార్మింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తోటి కళాకారిణి దుర్గా (28)కు అసోసియేషన్ అధ్యక్షుడు జి.బాబురావు, ఉపాధ్యక్షుడు మువ్వా శ్రీధర్ తదితరులు తమ వంతుగా రూ.81 వేల చెక్కును అందజేశారు. బాధితురాలిని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి కళాకారుడికి తమ అసోసియేషన్‌లో ఉచితంగా సభ్యత్వం ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి అనిల్, కోశాధికారి వీఎల్‌కే చారి, కిరణ్, మహావీర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం కాలమానిని ఆవిష్కరణ


కాలమానిని విడుదల చేస్తున్న ముఠాగోపాల్ తదితరులు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్ గంగపుత్ర సంఘం(బెస్త) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మంగళవారం సంఘం కార్యాలయంలో తెరాస ముషీరాబాద్ ఇన్‌ఛార్జి ముఠా గోపాల్, తెరాస నేత ముఠా జైసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించేందుకు కృషిచేయాలన్నారు. గంగపుత్రల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బైరు వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కాపర్తి శివశంకర్, ప్రధాన కార్యదర్శి కాపర్తి బాలరాజ్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు జగదీశ్‌కుమార్, వేణుగోపాల్, ఉపేందర్, రఘురాం, కాపర్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్వాగతోత్సవ వేడుకలు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: బర్కత్‌పురలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్డ్)లో మంగళవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిఫ్డ్ ఆవరణలో కేక్ కోసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వ్యాఖ్యాత ప్రదీప్తి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎల్.విశాలక్ష్మి మాట్లాడుతూ ఈ వేడుకలు విద్యార్థుల్లో సహృదయమైన వాతావరణానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కె.రాములు, బింధుమాదవి, బిందు మాధురి, స్వప్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఓటరు జాబితా పరిశీలన

చింతల్, న్యూస్‌టుడే: ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్ల పునఃపరిశీలన చింతల్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు చెందిన ఆస్తిపన్నుల విభాగం ఉద్యోగులు, సిబ్బంది ఓటరు జాబితాలతో ఇంటింటికి తిరుగుతూ ఓటర్ల వివరాలు పరిశీలించారు. ఈ పునఃపరిశీలన ప్రక్రియలో స్థానిక ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

వాడివేడిగా దుండిగల్ గ్రామసభ

● ఎఫ్‌టీఎల్‌ను పూడ్చివేస్తున్నారంటూ ఎంపీ అల్లుడిపై గ్రామస్థుల ఆగ్రహం ● అసైన్డ్‌భూముల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలకు డిమాండ్

దుండిగల్, న్యూస్‌టుడే:

దుండిగల్ గ్రామంలో సర్పంచి కె.గణేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామసభ వాడివేడిగా జరిగింది. గ్రామంలోని చిన్నచెరువు ఎఫ్‌టీఎల్‌ను పూడ్చివేస్తున్నారంటూ మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి అల్లుడు రాజశేఖర్‌పై స్థానికులు ఆరోపణలు చేశారు. ఎంపీ మల్లారెడ్డి తమ గ్రామాన్ని దత్తత తీసుకున్నంత మాత్రాన ఆయన అల్లుడిపై చర్యలు తీసుకోకపోతే ఎలా అంటూ పలువురు ప్రశ్నించారు. చిన్నచెరువుకు అనుకుని ఎంపీ అల్లుడు రాజశేఖర్‌కు చెందిన కళాశాలలు ఉన్నాయని ఆ క్రమంలోనే చెరువు ఎఫ్‌టీఎల్‌లో మట్టివేసి చదును చేస్తున్నారంటూ గ్రామసభ దృష్టికి తెచ్చారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని సర్పంచి ఈ సందర్భంగా తెలిపారు. గ్రామపరిధి సర్వేనెం.454లో అసైన్డ్‌భూములకు సంబంధించి రెవెన్యూరికార్డుల్లో అక్రమంగా పేర్లు నమోదు చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక మహిళలు డిమాండ్ చేశారు. వీఆర్వో శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 15 ఎకరాలకు సంబంధించి 12మంది పేర్లు రెవెన్యూ రికార్డుల్లో అనధికారికంగా నమోదయ్యాయన్నారు. బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారని, త్వరలో బాధ్యులపై చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం గ్రామసభలో తీర్మానాలు చేశారు. పారిశుద్ధ్య నిర్వాహణకు సంబంధించి తడి, పొడి చెత్త సేకరణకు బుట్టల పంపిణీ, ప్లాస్టిక్‌ను నిషేధించాలని తీర్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ రవీందర్‌యాదవ్, ఏఎంసీడైరక్టర్ రాజుపటేల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దుండిగల్ సర్పంచి కె.గణేష్



గ్రామసభకు హాజరైన ప్రజలు

సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని తీర్మానం

బౌరంపేట గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సర్పంచి కె.మంగమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రజాప్రతినిధులు తీర్మానం చేశారు. అదేవిధంగా గ్రామంలోని పార్క్‌స్థలాల చుట్టు కంచె నిర్మాణం, ప్రతి ఇంటికి ఇంకుడుగుంత, గ్రామంలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, పార్క్‌ల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గ్రామకార్యదర్శి పర్వతాలు, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యసేవలందించాలి



క్యాత్‌ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ మల్లారెడ్డి

జీడిమెట్ల, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అందరికీ నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఎంపీమల్లారెడ్డి అన్నారు. సూరారంలోని మల్లారెడ్డినారాయణ ఆసుపత్రిలో గుండెవైద్యానికి సంబంధించిన ఆప్టిమా ఐ.జి.320 క్యాత్‌ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఆసుపత్రుల ద్వారా ఇతర జిల్లాల నుంచి వస్తున్న అనేక మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్‌సిటీ డైరక్టర్ డా.భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



చౌడేశ్వరి మాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని లలిత భక్త మండలి సభ్యులు అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఎల్ కాలనీలో లలిత భక్త మండలి ఆధ్వర్యంలో చౌడేశ్వరి అమ్మవారిని నెలకొల్పారు. వారం రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు లలిత భక్త మండలి సభ్యులు ప్రమీల, గాయత్రిదేవి, అరుణ, అనిత, సామ్రాజ్యం, సంక్షేమసంఘం ప్రతినిధులు వీరయ్య, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పూజలు చేశారు.

కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఐలయ్య, ఎస్టీయూ ప్రతినిధులు

జగద్గిరిగుట్ట, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) కుత్బుల్లాపూర్ మండలం కార్యవర్గ నూతన సంవత్సర కాలమానిని, దైనందినిలను మంగళవారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఐలయ్య ఆవిష్కరించారు. జగద్గిరిగుట్టలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. హేతుబద్ధీకరణ పేరుతో పాఠశాలల మూసివేత తగదన్నారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కే.రాములు, భగవంతాచారి, నేతలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ప్రతినిధులు



మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సహకార సంఘ ప్రతినిధులు

దుండిగల్, న్యూస్‌టుడే: మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మంగళవారం జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యసంపద అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం ఛైర్మన్ సీహెచ్.వెంకటేశం, సంఘం సభ్యులు చందర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి గుట్ట వేంకటేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు

జగద్గిరిగుట్ట, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ జగద్గిరిగుట్ట వేంకటేశ్వరాలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 నుంచి నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

హుండీ ఆదాయం రూ.2,34,291

వేంకటేశ్వరాలయ హుండీద్వారా ఆదాయం రూ.2,34,291 వచ్చింది. ఆలయ అధికారులు, స్థానిక నేతల సమక్షంలో మంగళవారం సాయంత్రం లెక్కించారు. 5నెలలగా సందర్శకులు హుండీలో వేసిన మొత్తాన్ని లెక్కించారు. ఆలయ అధికారులు ఆంజనేయులు, అరుణకుమారి, నేతలు అంజిరెడ్డి, సుధాకర్‌రావు, రాములుగౌడ్, రషీద్ పాల్గొన్నారు.

గురువారం ప్రసాదాల వేలం

బ్రహోత్సవాల్లో భాగంగా వేడుకల్లో లడ్డూ, పులిహోర, కొబ్బరికాయల విక్రయాలకు గురువారం వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ప్రాంగణంలో గురువారం జరిగే వేలంలో ఆసక్తి ఉన్నవారు రూ.10 వేలు చెల్లించి పాల్గొనాలని సూచించారు.

పారిశుద్ధ్య సమస్యలపై స్పందనేది: టీమాస్

నిజాంపేట, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం కల్పిస్తుంటే నిజాంపేట గ్రామంలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీ-మాస్) నేతలు ఆరోపించారు. టీమాస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పలువురు నేతలు నిజాంపేట రాజీవ్ గృహకల్ప సముదాయంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బాచుపల్లి మండల కన్వీనర్ బి.వెంకట్రామయ్య మాట్లాడుతూ వీధులు ఇలా ఉంటే వ్యాధులు రావా? అని ప్రశ్నించారు. రాజీవ్ గృహకల్ప పరిసరాల్లో పెద్దఎత్తున చెత్త కుప్పలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి సమస్యలపై అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బాలు, జి.గణేష్, సుందర్‌రావు, మోహినుద్దీన్, వెంకన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



చెత్త కుప్పలను చూపిస్తున్న నేతలు

విద్యార్థులకు రాతపుస్తకాల పంపిణీ



బాచుపల్లి (నిజాంపేట), న్యూస్‌టుడే: బాచుపల్లి ఇందిరానగర్‌లోని డిపెప్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉపసర్పంచి సయ్యద్ సలీం రాత పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. కార్యక్రమంలో కొలను వీరేందర్‌రెడ్డి, దూసకంటి వెంకటేష్, చిట్ల దివాకర్, మహేందర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న సలీం

కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని విద్యార్థి సంఘం కుత్బుల్లాపూర్ జేఏసీ కన్వీనర్ రాజేష్ నాయక్ అన్నారు. మంగళవారం విద్యార్థి సంఘం జేఏసీ చింతల్ డివిజన్ కన్వీనర్‌గా కె.సాయికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాజేష్‌నాయక్ సాయికుమార్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రైవేటు కళాశాలలు అధికంగా ఉన్నాయని యాజమాన్యాల తీరుతో అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జేఏసీ ఛైర్మన్ రవీందర్ గుప్తా, జేఏసీ ప్రతినిధులు రాబిన్, సురేష్, హితీష్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న సాయి

ఈనాడు దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 99596 16474 80085 53016 80085 53023
క్లాసిఫైడ్ యాడ్స్ కొరకు సంప్రదించగలరు 8008333015
ఈనాడు దినపత్రిక, అన్నదాత, తెలుగువెలుగు మరియు బాలభారతం మాసపత్రికలు కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9652535313 8008305963
ఈనాడు టోల్ ఫ్రీ 1800-425-8888 మీకు ఏ ఖర్చూ లేకుండా మాట్లాడవచ్చు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు

కుత్బుల్లాపూర్

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

దుండిగల్, న్యూస్‌టుడే: మతిస్థిమితం సరిగా లేని మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైంది. బౌరంపేట జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయానికి చెందిన కుమార్‌రత్నం, విజయనిర్మల దంపతులు. కొన్ని రోజులుగా. . విజయనిర్మల(40) మతిస్థిమితం సరిగా లేదు. సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికారు. బంధువులను విచారించినా ఆమె ఆచూకీ లభించలేదు. మంగళవారం ఆమె కుమార్తె అనిత ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలోనూ ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

'పంట పొలాల్లోకి మురుగు చేరకూడదు'



మాట్లాడుతున్న సర్పంచి మంగమ్మ, కార్యదర్శి పర్వతాలు

బౌరంపేట(దుండిగల్), న్యూస్‌టుడే: బౌరంపేటలోని శ్రీచైతన్య ఐఏఎస్ అకాడమీ నుంచి నేరుగా మార్కమ్మకుంట చెరువులోకి మురుగు చేరడంతో చేపలు చనిపోతున్నాయంటూ స్థానికులు మంగళవారం గ్రామసభ దృష్టికి తెచ్చారు. కెకెఆర్ గౌతమ్‌స్కూల్ నుంచి మురుగు నేరుగా పంటపొలాల్లో కలుస్తోందని రైతులు ఆరోపించారు. రైతుల విజ్ఞప్తికి స్పందించిన సర్పంచి మంగమ్మ, గ్రామకార్యదర్శి పర్వతాలు కళాశాలతో పాటు స్కూల్ ప్రతినిధులతో చర్చించారు. చెరువు, పంటపొలాల్లోకి మురుగు చేరకుండా శాశ్వతపరిష్కారం చేసుకోవాలని వారికి సూచించారు. రెండువారాల తర్వాత మురుగు పంటపొలాలకు చేరడం లాంటి సమస్య ఉత్పన్నమైతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

NOTICE

General Public is hereby informed that my Clients (1). Mohammed Arif Ali Khan and (2). Mohammed Asif Ali Khan, have Agreed to Purchase Dry Agricultural Land in Sy.No.296/7/7 Admeasuring Ac.0.16.25 Guntas (Comprising of 250 KVA Shed Complete Rolling Mill, Sharings etc.,) Situated at I.D.A Miyapur, Bollaram Village, Jinnaram Mandal, Medak District, from its owner Sri. DARSHAN AGARWAL S/o. Laxmi Narayan Agarwal and has paid a considerable Amount towards Part of Sale Consideration.

Any Person or Persons having any Right or Claim over the said Property may approach within (7) Days with Documentary Evidence and Clear the same, thereafter Sale Deed will be registered and no Claim shall be Entertained.

Sd/- SYED ALTAF MEHDI
Advocate
H.No.18-14-149/ B/1/2
G.M.Nagar, Kanchan Bagh
Hyderabad - 500058, T.S.
Cell No.9849098562.

సగం మంది ఓటర్లు బోగసేనా..!

- ఓటర్ల ముసాయిదా జాబితా సవరణకు స్పందన కరవు
- నియోజకవర్గంలో 46 శాతం మంది ఓటర్ల తొలగింపు
- అభ్యంతరాలు తెలుపుతూ వచ్చిన అర్జీలు 4 శాతమే

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే:

సమగ్ర ఓటరు జాబితా సవరణకు స్పందన కరవైంది. నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి ట్యాబుల సాయంతో అక్కడిక్కడే మార్పులు చేర్పులు చేసిన సిబ్బంది దాదాపు సగం(46 శాతం) మంది ఓటర్లను తొలగింపు జాబితాలో చేర్చారు. తొలగించిన ఓటర్లతో ఇటీవల ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి అభ్యంతరాల స్వీకరణకు 2017 డిసెంబరు 31 వరకు గడువు ఇచ్చారు. భారీ స్థాయిలో ఓటర్లను జాబితా నుంచి తొలగించినందుకు వేల సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతాయని అంతా అనుకున్నారు. కానీ అభ్యంతరాలు వందల సంఖ్యకే పరిమితమయ్యాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు రెవెన్యూ మండలాల్లో మొత్తం 6,61,117 మంది ఓటర్లు ఉండగా సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో 3,08,539 మంది నకిలీ ఓటర్లుగా గుర్తించారు. వారి పేర్లను జాబితా నుంచి తొలగించి ముసాయిదా జాబితా విడుదల చేశారు. సంబంధిత జాబితాలో పేర్లులేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే తుది జాబితాలో పేర్లు చేర్చడానికి అవకాశం ఉండేది. కానీ డిసెంబరు 31 నాటికి నియోజకవర్గం మొత్తం మీద 14,405 మంది మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఓటరు జాబితాలో తమ పేర్ల నమోదుకోసం దరఖాస్తు చేసుకున్నారు.



ఓటర్ల జాబితా (పాతచిత్రం)

గ్రామీణంలోనూ అదే పరిస్థితి..

ప్రస్తుతం రూపొందించే ఓటరు జాబితా ఆధారంగానే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ముసాయిదా జాబితాపై దుండిగల్, బాచుపల్లి రెవెన్యూ మండలాల పరిధిలోని గ్రామాల నుంచి అభ్యంతరాలు బాగా వస్తాయని ఆశించారు. కానీ ఆ గ్రామాల నుంచి కూడా స్పందన కరవైందని అధికారులు చెబుతున్నారు. బాచుపల్లి మండలంలో మొత్తం 1,03,958 ఓటర్లకు గాను 48,908 మంది ఓటర్లను, దుండిగల్ మండలంలో 76,331 మంది ఓటర్లకు 36,048 మంది ఓటర్లను తొలగింపు జాబితాలో చేర్చారు. ఈ రెండు మండలాల్లో 47. 23 శాతం ఓటర్లను తొలగింపు జాబితాలో చేర్చినా.. ఓటర్ల నుంచి ఊహించిన మేరకు స్పందన రాకపోవడం పట్ల సంబంధిత అధికారులు తర్జన భర్జన పడుతున్నారు.

మరోసారి ముసాయిదా జాబితా?

వచ్చిన నాలుగు శాతం అర్జీలను పరిగణలోకి తీసుకొని తుది ముసాయిదా జాబితాను అధికారులు త్వరలో విడుదల చేయనున్నట్లు సమాచారం. అయితే వచ్చిన అభ్యంతరాలను యథతథంగా స్వీకరించి జాబితాలో చేర్చినా. . నియోజకవర్గంలోని మొత్తం ఓటర్ల సంఖ్యకు.. తుది ముసాయిదా జాబితాల మధ్య భారీ స్థాయిలో అంతరం ఏర్పడే అవకాశం కన్పిస్తోంది.

గోదా కల్యాణానికి రావాలని సీఎంకు ఆహ్వానం

బాలానగర్, న్యూస్‌టుడే: గోదారంగనాయక స్వామి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కార్పొరేటర్ కాండూరి నరేందర్‌ఆచార్య సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన్ను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈనెల 10వ తేదీన బాలానగర్ ఫిరోజ్‌గూడలో కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ శ్రీరామనగర్‌లో త్రిదండి చినజీయర్‌స్వామీజీని కూడా కలిసి ఆహ్వానపత్రికను అందించారు.





ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ ఆర్థిక సాయం

శంభీపూర్(దుండిగల్)న్యూస్‌టుడే: శంభీపూర్‌లోని తెరాస కార్యాలయంలో మంగళవారం సూరారం కాలనీ పరిధి విశ్వకర్మకాలనీకి చెందిన ఎండీ. షరీఫ్, ఖుర్బానా దంపతులకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఈ నెల 5న వారి కుమార్తె రెహనా బేగం వివాహం నిశ్చయమవడంతో వారి కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయన సాయమందించారు. శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

WANTED TEACHERS
Wanted Teachers for Maths, Science, Social For Upto 6th Class & Trained Teachers For Nursery. Contact
THE SCHOOL
Shapurnagar, Jeedimetla, Hyd
Ph:- 040-23093036/ 9440928702

S.V. MOTORS
అన్ని టూవీలర్స్ (హోండా, హీరో, బజాజ్, టీవీఎస్) మావద్ద ఒరిజినల్ స్పేర్ పార్ట్స్‌తో నమ్మకమైన రిపేరు చేయబడును. ఆయిల్ మరియు సర్వీసు ఛార్జీలపై 15% డిస్కౌంటు ఇవ్వబడును.
జీడిమెట్ల బస్‌డిపో, 040-23193831





HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

PACKERS & MOVERS

Home Nice Packers & Movers. Local & All over India. Karmanghat, KPHB, Chanda Nagar, Hayath Nagar. ✆ 9912072041, 9533599150.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 KP: 9959789555 MADAPUR: 9000456555 AMPT: 64539555 'B' VJA, VSP, GNT, NEL, ONG, MUM, BNG, DEL

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control: కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్‌రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు . ✆ 9989956152

AYURVEDIC

స్వాస్థ్య ఆయుర్వేదిక్ సెంటర్ కేరళ పంచకర్మ ట్రీట్‌మెంట్ ట్రైనింగ్, కోర్స్ మరియు Govt Approved ✆ 9246173748/ 7799198851

సంతాన లేమి, చర్మరోగములు, నడుము నొప్పి, క్యాన్సర్, మధుమేహము, అధికబరువు, ఆస్తమా, కామెర్లు, BP, HIV, మూర్ఛ మొ॥ దీర్ఘవ్యాధులకు 40 సం.గా ఆయుర్వేదానుభవమున్న ప్రొఫెసర్, డా॥ ఉప్పలపాటి సుధాకరరావు. MD (Ay); Ph.D, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ గారి ప్రత్యేక వైద్యముకై సంప్ర. ✆ 9866190200.

PHYSIOTHERAPY

సాయి రన్యత ఫిజియో థెరపి క్లినిక్ డా॥ L.V. Siva Reddy గారిచే బ్యాక్, నెక్, భుజాల నొప్పులు, Paralysis, TKR & ACL మొ॥ Laser థెరపి కలదు. ✆ 9700719727/ 48526777, 20% సీనియర్ సిటిజన్స్.

MOSQUITO SCREENS

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

ASTROLOGY

Sri Agasthiyar Bhrigunadi & Astrology Beside Bata Nizampet(V) www.agasthiyarbhrigunadi.com ✆ 9652007674 / 8008994154

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

OLD AGE HOME

Shiridi Sai Old Age Home Homely Atmosphere 24hrs Personal Medicalcare KPHB, Miyapur, Yadagirigutta ✆ 9391036931 / 9246585901

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అనుభవజ్ఞులైన డా॥రఘు & డా॥ నీలు రఘు గార్లచే మంచి ఇంటిలాంటి వాతావరణంలో 24గంటలు డాక్టర్, ఫిజియో, నర్స్, అటెండర్ మొ॥ సేవలతో సహయ వృద్ధాశ్రమం. Sahaya Physio & Oldage Home ✆ 9966019930 / 9063124384

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

డాక్టర్లతో With మెడిసిన్స్"శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్స్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

SOFA REPAIR

Famous: మీఇంటి వద్దనే అన్నిరకాల సోఫాలు, ఇటాలియన్ మలేషియన్ కుషన్స్ రిపేరు చేస్తాం. సిటిలో 12 బ్రాంచీలు ✆ 9652416732/ 9885062480

SECONDS SALE

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, ప్లైఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

